‘జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే
నాకు అసలైన పండుగ రోజు’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+6+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00

సంపుటి: 19
సంచిక: 41

ఆదివారం 3-5-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఇక మా 39 ఏళ్ల ఘన చరిత్ర చూపితే...

ఈ పేజీలే పట్టవు.. ఈ నేలపై పోటీనే మిగలదు!

అత్యధిక డాక్టర్ సీట్లు శ్రీచైతన్య విజయవాడ విద్యార్థులవే

Ms. SUSHMA BOPPANA
Academic Director

Sri Chaitanya's NEET 2025 TOP RANKS IN ALL INDIA OPEN CATEGORY

RANK 108 R BRAHMANI
RANK 116 KANDREGULA NITHI
RANK 129 B V ABHINAY CHOWDARY
RANK 132 UTKARSH JHA
RANK 133 S K MAHAMMAD SOHAEL
RANK 158 DIVYA
RANK 170 TANMAY TEJUS
RANK 192 NAGA MANASVINI SIVA
RANK 206 PRATEEK SINGH
RANK 208 A MATAM ANAGHA
RANK 222 PONTHALA TRIVIKRAM
RANK 225 PANSHUL SINGH
RANK 228 CHADA AKSHITH
RANK 233 NIVEDITA GUPTA
RANK 238 TATINENI SREENIDHI
RANK 249 VADAPALLI VALLI DEVASENA
RANK 258 R JAGANNIVASAM
RANK 265 SABBANI LALITH VARENYA
RANK 286 HEM HASITH NATTAVA
RANK 294 NITESH R DIPALI
RANK 298 SAUMYE GOYAL
RANK 308 SHRUTI BOYANI
RANK 311 YASHITA
RANK 336 P RACHALA SHAINAND
RANK 341 MOHAMMED YUSUF
RANK 345 M VAISHNAVI
RANK 358 DASARI JAHNAVI
RANK 363 ANUJ GUPTA
RANK 388 LALIT SAI KOSARAJU
RANK 401 ANAS MUZAFFAR
RANK 403 ASHUTOSH VERMA
RANK 430 OM ANAND
RANK 432 AYAN AADEEP
RANK 433 PAGADPWAR HARSHIT
RANK 443 RUCHI GOYAL
RANK 444 KRUTHIKA J
RANK 464 UNNATI GARG
RANK 469 KOLAN AKHIRANAND REDDY
RANK 473 JASWATH C S
RANK 510 PRATYUSH PANDEY
RANK 516 OBULAM AARUSH LAKSHMAN
RANK 519 SURYANSH SINGH PATEL
RANK 551 M CHANDAN ABHINAV SAI
RANK 553 SIDDHARTH SASIKUMAR
RANK 565 GURU SAI L V
RANK 583 AGARWAL ANANYA
RANK 601 NAVEEN JAYAVEL V
RANK 609 DAVAN BABU
RANK 612 HEMILA PATEL
RANK 617 PRITHVI S
RANK 629 SARTHAK S VALEKAR
RANK 643 AVANTHIKA SUBASH
RANK 654 SHAIK NIHAL PARVEZ
RANK 660 HARISH GOUTHAM
RANK 672 MARRAPU JAYADEEP
RANK 681 SYEDA FARIYA ADEEN
RANK 682 HARDIK KAPOOR
RANK 706 NALLAM VAMSI KRISHNA
RANK 710 KOSURI EEKSHITH VARMA
RANK 714 CHENNAMARAJU PRAKHYA
RANK 718 BEHARA SAI SAATVIKA
RANK 723 MADHUMITA JOSHI
RANK 738 TIRUMANI DEZINY
RANK 764 NIDHEESH VINAY RAO
RANK 765 ASHUTHOSH M
RANK 767 BANDLAMUDI CHANAKYA
RANK 803 NIHAL SAGAR VISHNU
RANK 817 ZAHEDA AREEBA
RANK 830 P RUDRA SRI GANESH
RANK 840 M AKUL YADAV
RANK 857 VEDANT PATIL
RANK 861 KORADALA PRAGNA
RANK 871 A TANUSHREE
RANK 875 GIRADA LAKSHMI CHARAN
RANK 879 CHETAN SAI V
RANK 903 ATHARVA
RANK 933 ADVIKA MULLAPUDI
RANK 935 JAVVAJI RUPESH
RANK 939 ARNAV JAIN
RANK 1032 S KIRAN REDDY ADDULA
RANK 1047 JOSHI JIGISHA
RANK 1054 MUMMANEEDI THARUN TEJA
RANK 1058 S PRATEEK REDDY MAALLEM
RANK 1073 NOOTI KALYAN
RANK 1079 PALURI SAI PRANAY
RANK 1093 V C PRAKHYATH REDDY
RANK 1125 YADAV DESH GAURAV
RANK 1158 RATHI SNEHA
RANK 1169 G SAI KOUSHIK REDDY
RANK 1178 BANOTHU DHEERAJ KUMAR
RANK 1182 KOPPU JAGADEESH
RANK 1187 HEMANTH RATNAKAR
RANK 1198 VENNAMPALLY SPOORTHY
RANK 1258 MAHIMA P
RANK 1260 MEDA SAI MEDHA
RANK 1325 N GALAPPA YADAWAD
RANK 1335 G KUNDANESWARI
RANK 1355 YARAMALA MANISH
RANK 1360 K KHUSHEENDRA VARMA
RANK 1362 KONDA AISHWARYA
RANK 1368 PAAVAS GARG
RANK 1400 GUDUGUNTLA GAYATHRI
RANK 1441 VIJAYA VIKRANTH VED
RANK 1457 MUSKAN GARG
RANK 1487 SARVESH R
RANK 1496 MADDURU SREE KEERTANA
RANK 1507 AGNIKA SUNIL
RANK 1545 NARAYANI C M
RANK 1549 V RAMANAGOUDAR
RANK 1580 KSHITIJ GUDLA
RANK 1583 B PRAKASH REDDY SADHU
RANK 1605 URVISH GHYAR
RANK 1615 B CHETHAN REDDY
RANK 1624 VORAGANTI ABHIGNA
RANK 1646 B SAI ANUGHNA
RANK 1655 B VENKAT DHEERAJ REDDY
RANK 1680 DARAM ACHYUTH
RANK 1688 PANDALA SRI AKSHITH
RANK 1690 SYEDA ZUNAIRA KIRMANI
RANK 1722 SREERAM NATTI
RANK 1746 ANUMALA AASHRITHA
RANK 1749 G YUGA VIPLOVE REDDY
RANK 1769 P S S S RAMA KISHORE
RANK 1791 PALLI TARACHANDRA
RANK 1806 MAMILLAPALLY SIDHARDH
RANK 1849 RAHNATH UNNISA
RANK 1852 K JWALITHA
RANK 1872 DEEPITHA H M
RANK 1875 N KOUSIK ARAVETI
RANK 1884 SAKARAY AISHWARYA
RANK 1885 G PRATHMESH SHANKAR
RANK 1891 K PALASH ANJAN
RANK 1895 YADA NEEHARIKA SRI
RANK 1910 D A VINAY MALLESH KUMAR
RANK 1920 SAI SAMARTH BHASHYAM
RANK 1946 S KAMAL KRISHNA YADAV
RANK 1957 SIRI REDDY JAMBULA
RANK 1960 JYOSTNA MACHERLA
RANK 1978 BACCHEWAL SHRESTA
RANK 1982 NINAAD V ABBUR
RANK 1989 R HARI RAAM

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100లోపు ర్యాంకులు **16**
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500లోపు ర్యాంకులు **55**
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000లోపు ర్యాంకులు **95**
ఆలిండియా ఆల్ కేటగిరి 100లోపు ర్యాంకులు **49**
ఆలిండియా ఆల్ కేటగిరి 500లోపు ర్యాంకులు **172**
ఆలిండియా ఆల్ కేటగిరి 1000లోపు ర్యాంకులు **294**
NEET 2025 లో శ్రీచైతన్య ర్యాంకులు **22,320+**

Sri Chaitanya
VAIDYAH
NEET LONGTERM PROGRAM
ADMISSIONS OPEN

Sri Chaitanya's revolutionary **VAIDYAH Program** for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET . With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top government medical colleges!
▸ Personalized guidance by senior faculty ▸ Daily practice & intensive revision ▸ Stress-free, student-friendly learning environment ▸ Proven track record of top ranks and high selection ratio

Scan QR Code for NEET Long-term

VIJAYAWADA: GIRLS RESI: SRI VYBHAVI-8008232244, 9515914411 | BOYS RESI: SRI PRADHA BHAVAN-9177954222, 8977288668, 9100085360 | DAYS: INDRA TOWERS - 9676398777, 8142566888, 9849488444 | VISAKHAPATNAM: BOYS RESI: SRI PADHA BHAVAN, DWARAKANAGAR-9177524187, 8106034888 | GIRLS RESI: SRI VAIBHAVI CAMPUS, WALTAIR UPLANDS-8790563336, 7396555694 | SRI PADHA BHAVAN, BOYAPALEM 9494012024, 7989126399, 9177201369 | DAYS: SRI PADHA BHAVAN, DWARAKANAGAR 9177524187, 8106034888 | SOUDHAMINI SOUDHA CAMPUS, GAJUWAKA 9177643514, 9908953988 | RAMAN BHAVAN, KURMANNAPALEM-8985645131, 9848375896 | TIRUPATHI: DAYS & RESI BOYS: MAIN CAMPUS: 0877-2284474, 0877-2252535, 9966445018, 9912340877 | VEDA VYAS BHAVAN-3-8978333491 | DAYS & RESI GIRLS: VEDA VYAS BHAVAN-1- 9100091734, 9398279448 | NELLORE-9701977666 | KURNOOL: DAYS: PADMAVATHI BHAVAN-9494668663, 9515982277 | ANANTHAPUR-9100026952, 9704511666 | KAKINADA: DAYS & RESI: KAKINADA CAMPUS - 9494666361, 9493788099 | RAJAHMUNDARY: 9652990151, 9177665465 | GUNTUR: DAYS & RESI: NEET LONG TERM CAMPUS- 9704288444, 9502875525, 9177503618, 9100918604 | TIRUPATHI: VEDAVYAS-1: 9100091734, 9398279448 | VEDAVYAS-3: 8978333491 | MAIN CAMPUS: 0877-2284474, 0877-2252535, 9966445018, 9912340877

T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice. | Note: The information is as per students feedback | *DLP

శ్రీచైతన్య విద్యాసంస్థలు

www.srichaitanya.net | Ph: 040 66 06 06 06

సత్యమేవ జయతే

సాక్షి

'తెలుగువారి గుండెచప్పుడు వినగలిగే ఆత్మీయుడిగా ఉంటే చాలు.. నా జన్మ ధన్యమైనట్టే'

WWW.SAKSHI.COM

పేజీలు: 10+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00 సంపుటి: 19 సంచిక: 41

SUNDAY Special ఆదివారం 3-5-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

టి20 ప్రపంచ కప్‌కు మహిళల జట్టు ప్రకటన

హర్మన్‌ప్రీత్ సారథ్యంలో 15 మంది సభ్యుల బృందాన్ని సెలక్టర్లు ప్రకటించారు. జూన్ 12 నుంచి జులై 5 వరకు ఇంగ్లండ్‌లో టోర్నీ జరుగుతుంది. 2020లో రన్నరప్‌గా నిలవడం భారత్ అత్యుత్తమ ప్రదర్శన.

8లో

ముంబైపై చెన్నై పైచేయి

ఐపీఎల్‌లో చెన్నై 8 వికెట్ల తేడాతో ముంబైపై గెలిచింది. ముందుగా ముంబై 20 ఓవర్లలో 7 వికెట్లకు 159 పరుగులు చేయగా... చెన్నై 18.1 ఓవర్లలో 2 వికెట్లకు 160 పరుగులు చేసి విజయం సాధించింది.

8లో

'ఫల్తా'లో 21న రీపోలింగ్: ఈసీ

బెంగాల్‌లోని ఫల్తా నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 21న రీపోలింగ్ చేపట్టాలని ఈసీ నిర్ణయించింది.

వివరాలు 4లో ▸



ఈసీ సర్క్యులర్ సబబే

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల్లో కేంద్ర సిబ్బంది నియామకంపై సుప్రీంలో టీఎంసీకి ఎదురుదెబ్బ తగిలింది.

వివరాలు 4లో ▸



సముద్రంలో సమున్నతంగా..

అండమాన్ సముద్రజలాల అడుగున అతిపెద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి పలువురు సరికొత్త గిన్నిస్ రికార్డ్‌ను నెలకొల్పారు.

వివరాలు 4లో ▸

బోధనాంశంగా 'మోదీ తత్వం'

గుజరాత్‌లోని మహారాజా సయాజీరావ్ వర్సిటీలో ప్రధాని మోదీ పరిపాలనా దక్షతను కీర్తిస్తూ కొత్త బోధనాంశాలను చేర్చారు.

వివరాలు 4లో ▸

స్వామికే శఠగోపం..

అయినోళ్లకు 'కోట్లు' ప్రసాదం

ఆలయాల సొమ్మును యథేచ్ఛగా కొల్లగొడుతున్న సర్కారు పెద్దలు

- ప్రభుత్వ పెద్ద.. బంధువు సంస్థకు ఏడు ఆలయాల్లో పారిశుద్ధ్య పనులు
- రెండేళ్లలో రూ.100 కోట్లు చెల్లించేలా ఒప్పందం
- టెండర్ నిబంధనలు అనుకూలంగా మార్చి ఏడాది క్రితమే కట్టబెట్టిన వైనం
- ఇప్పుడు అదే సంస్థకు మరో 15 ఆలయాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
- త్వరలో ఉమ్మడిగా టెండర్లు నిర్వహించేందుకు కసరత్తు
- ఫలితంగా మరో రూ.100 కోట్లు ఆ సంస్థకు చెల్లించే దిశగా అడుగులు
- ఇందులో సగానికి సగం మిగులుతుందంటున్న అధికార వర్గాలు
- ఇటీవలే ఆయా ఆలయాల ఈవోలతో దేవదాయ శాఖ కమిషనర్ సమావేశం
- గత ప్రభుత్వం తరహాలో ఒక్కో ఆలయానికి ప్రత్యేకంగా టెండర్ పిలవడమే మేలంటున్న నిపుణులు.. పనుల పర్యవేక్షణ, నాణ్యత మెరుగవుతుందని సూచన

చంద్రబాబు సర్కారు తీరుపై భక్తజనం మండిపాటు

సాక్షి, అమరావతి: భక్తులు గుళ్లలో కానుకలుగా సమర్పించే కోట్ల రూపాయలను తమకు కావాల్సిన వారికి దోచి పెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తూనే ఉంది. ఇందులో భాగంగా అధికారంలోకి రాగానే దేవదాయ శాఖలో టెండరు నిబంధనలను పూర్తిగా మార్చేసి, రాష్ట్రంలో ఏటా అధిక ఆదాయం వచ్చే ఏడు ప్రధాన ఆలయాల్లో క్లీనింగ్ పనుల నిర్వహణ, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సరఫరా కాంట్రాక్టుకు ఉమ్మడిగా టెండర్లు నిర్వహించింది. ప్రభుత్వ ముఖ్య నేతకు బంధువుగా ప్రచారంలో ఉన్న భాస్కరనాయుడికి సంబంధించిన పద్మావతి హాస్పిటాలిటీస్ సంస్థకు ఆ పనులు కట్టబెట్టింది. ఇప్పుడు మరో 15 పెద్ద ఆలయాల్లో క్లీనింగ్ పనులను కూడా అదే తరహాలో ఆ సంస్థకు అప్పగించేందుకు సిద్ధమైంది. ఆ 15 ఆలయాలకు కూడా

మిగతా 6వ పేజీలో ▶

సింగిల్ బిడ్‌కే సై..

అస్మదీయ సంస్థకు పదేళ్ల పాటు జీజీహెచ్‌ల్లో క్యాథ్‌ల్యాబ్ పీపీపీ సేవల కాంట్రాక్టు

- 'ముఖ్య'నేత సతీమణి సిఫార్సు చేసిన ఈ సంస్థకు ఇప్పటికే పలు జీజీహెచ్‌లు కేటాయింపు
- ఇదే సంస్థకు 2018లోనూ పదేళ్ల పాటు పలు జీజీహెచ్‌ల క్యాథ్‌ల్యాబ్ బాధ్యతలు
- కాకినాడ జీజీహెచ్‌కు రూ.7 కోట్లతో క్యాథ్‌ల్యాబ్ సమకూర్చిన గత ప్రభుత్వం
- ఈ సేవల ద్వారా ఇక్కడ ఆరోగ్యశ్రీ నుంచి నెలకు రూ.30 లక్షలకు పైగా ఆదాయం
- అయితే, అస్మదీయ సంస్థ జీజీహెచ్‌కు చెల్లించే ఫెసిలిటీ చార్జ్ రూ.3 లక్షలే

సాక్షి, అమరావతి: వడ్డించే వాడు మనోడైతే.. అన్నట్లుగా ఉంది రాష్ట్రంలో కాంట్రాక్టుల కేటాయింపుల తీరు. ఎన్ని నిబంధనలున్నా మనోళ్లయితే ప్రభుత్వ పెద్దలు ముందూవెనుకా ఆలోచించకుండా అస్మదీయ కంపెనీలకు పీపీపీ ప్రాజెక్టుల రూపంలో ప్రజా సంపదను దోచిపెడుతున్నారు. వైద్య వర్గాల్లో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన కాంట్రాక్టు కథాకమామిషు ఏమిటంటే.. 2014–19 మధ్య పదేళ్ల కాలపరిమితితో వైద్యశాఖలో కాంట్రాక్టులు కట్టబెట్టిన సంస్థలకు, ఇప్పుడు మరో పదేళ్లకు కట్టబెట్టేస్తున్నారు. ఈ క్రమంలో 'ముఖ్య'నేత సతీమణి సిఫార్సుతో ఇప్పటికే పలు జీజీహెచ్‌ల్లో పీపీపీ క్యాథ్‌ల్యాబ్ సేవలు అందిస్తున్న ఓ సంస్థకు మరిన్ని జీజీహెచ్‌ల్లోనూ క్యాథ్‌ల్యాబ్ కాంట్రాక్టును కట్టబెట్టబోతున్నారని

మిగతా 6వ పేజీలో ▶

కలం.. కలలు.. కథలు రాద్దాం

సెలవులొస్తే జె.కె. రౌలింగ్ అడవుల్లో తిరిగేది. ఆర్.కె. నారాయణ్ అమ్మమ్మ ఊరెళ్లేవారు. సత్యజిత్ రేకి బొమ్మలు గీయడమే లోకం. సుధామూర్తి లైబ్రరీలోనే గడిపేవారు. మీరూ కలం అందుకోండి. ఏమో.. రేపటి రస్కిన్ బాండ్ మీరే కావచ్చు.

- ఫ్యామిలీలో

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

7లో

నేడు దేశవ్యాప్తంగా నీట్ యూజీ

పరీక్ష సమయం:	పరీక్ష కేంద్రంలోకి అనుమతించే టైం:
మ.2 నుంచి సా.5 వరకు	ఉ.11.30 నుంచి మ.1.30 వరకు
దేశవ్యాప్తంగా నీట్‌కు హాజరయ్యే విద్యార్థులు:	22.80 లక్షల మంది
మన రాష్ట్రంలో పరీక్ష రాసేవారు:	55 వేల మందికి పైగా

ఇష్టకామేశ్వరి గుడికి రాకపోకలు నిలిపివేత

- నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయానికి రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అటవీ సిబ్బంది తెలిపారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద వాహన డ్రైవర్లు, అటవీ సిబ్బందికి మధ్య శనివారం ఘర్షణ జరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

6లో

ప్రజలెన్నుకున్నవి కావు..

పాలకులెంచుకున్న ప్రభుత్వాలివి

ఎన్నికల ప్రక్రియ అపహాస్యం

- ఏపీలో ఈసీ లెక్కల ప్రకారమే 132 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు
- మే 13 రాత్రి 2.15 గంటల్లో 17,19,482 ఓట్లు పోలయ్యాయి
- ఇదెలా సాధ్యమో పాలకులుగానీ, ఈసీగానీ చెప్పడంలేదు
- పౌరుడిని చంపకుండా పౌరసత్వాన్ని చంపడమే ఎస్ఐఆర్
- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

అనంతపురం/అనంతపురం కల్చరల్: దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను పాలకులు అపహాస్యం చేసి.. ప్రజల అభీష్టానికి విలువ లేకుండా చేశారని ప్రముఖ ఆర్థికవేత్త, రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. దేశం ప్రమాదంలో ఉందని, రానున్న రోజుల్లో స్వేచ్ఛగా మాట్లాడే రోజులు ఉండవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణ చర్చా వేదిక ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలో 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై కీలక చర్చలు' అనే అంశంపై వేర్వేరు సదస్సులు జరిగాయి. జీఆర్ ఫంక్షన్ హాలులో

మిగతా 3వ పేజీలో ▶

వ్యవసాయ యాంత్రీకరణలో

కమీషన్ల దందా

నీకింత.. నాకింత అంటూ కంపెనీలతో బేరసారాలు

- 2025–26కు టెండర్లు ఖరారైనా ఒక్క పరికరం ఇవ్వని ప్రభుత్వం
- ఆర్థిక సంవత్సరం ముగిసినా కొలిక్కిరాని డ్రోన్ పైలట్లు, సీహెచ్‌సీ గ్రూపుల ఎంపిక..
- గతేడాది ఇవ్వాల్సిన పరికరాలు ఈ ఏడాది ఇచ్చేందుకు సన్నాహాలు
- అధిక ధరలకు కోట్‌చేసిన, సామర్థ్యం లేని చైనా పరికరాలకు పచ్చజెండా
- జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గించినా.. పరికరాల ధరలు పెంచేస్తున్న వైనం..
- రూ.80 కోట్ల వరకు దండుకునేందుకు పన్నాగం

సాక్షి, అమరావతి: వ్యవసాయ యాంత్రీకరణ పథకం చంద్రబాబు ప్రభుత్వంలో దోపిడీ పథకంగా మారిపోయింది. అధికారులతో కుమ్మక్కై 'నీకింత.. నాకింత' అంటూ పంచుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వ పెద్దలు బేరసారాలు సాగిస్తున్నారు. తొలి ఏడాది మొక్కుబడి తంతుగా అమలు చేసిన ఈ పథకాన్ని రెండో ఏడాది పూర్తిగా అటకెక్కించేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరం ముగిసినా ఒక్కటంటే ఒక్క పరికరం పంపిణీ చేయలేదు. గతేడాది మంజూరైన కేంద్ర నిధులతోనే ఈ ఏడాది పథకం అమలు పేరిట పర్సంటేజీలు దండుకుంటున్నారు. మరోవైపు సామర్థ్యం లేని చైనా పరికరాలను అధిక ధరలకు కోట్‌చేసి ఎడాపెడా దోచుకుంటున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం(స్మామ్) కింద 2024–25లో రూ.343 కోట్ల కేంద్ర నిధులతో దాదాపు లక్షమందికి వ్యక్తిగత పరికరాలు, సీహెచ్‌సీ గ్రూపులకు వెయ్యి కిసాన్ డ్రోన్లు, క్లస్టర్ స్థాయిలో 100 కంబైన్డ్ హార్వెస్టర్లు ఇస్తామని

మిగతా 6వ పేజీలో ▶

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్ 123 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో 218 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్ 150 కిలో	స్కిన్ లెస్ 248 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

విద్యుత్ కోతలకు 'సాంకేతిక' సాకులు

- ముందస్తు చర్యలు చేపట్టడంలో చంద్రబాబు సర్కారు విఫలం
- ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఫీడర్లు ట్రిప్ అవడమే కారణమంటూ తప్పించుకునే యత్నం



సాక్షి, అమరావతి: వేసవిలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని తెలిసినా అందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైంది. దీంతో విద్యుత్‌ను సక్రమంగా అందించలేకపోతోంది. సాంకేతిక సాకులు చూపించి జనానికి కోతలు తప్పవని సంకేతాలిస్తోంది. విద్యుత్ కోతలపై శనివారం మంత్రి రవికుమార్ చేపట్టిన సమీక్షలో అధికారులు చెప్పిన సాంకేతిక కారణాలే దీనికి తార్కాణం. ''అధిక ఉష్ణోగ్రతల వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి..అకాల వర్షాల కారణంగా సమస్యలు తలెత్తి ఫీడర్లు ట్రిప్ అవుతున్నాయి. అందుకే విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.'' అని విద్యుత్ పంపిణీ సంస్థలు సమాధానం చెప్పడం విస్తుగొలుపుతోంది. రాష్ట్రంలో అనధికార విద్యుత్ కోతలు అమలు చేయడంపై 'సాక్షి' కథనాలకు స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

మిగతా 6వ పేజీలో ▶

'పది' రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తులకు 7 వరకు గడువు

సాక్షి, అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల రీ-కౌంటింగ్, రీ-వెరిఫికేషన్ కోరే విద్యార్థులు ఈ నెల ఏడో తేదీలోగా తమ పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఎస్‌సీ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రీ-కౌంటింగ్‌కు రూ .500, రీ-వెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి జవాబు పత్రాలను రీ-వెరిఫికేషన్ కోసం పాఠశాల లాగిన్‌తో పాటు వాట్సాప్ గవర్నెన్స్(మన మిత్ర)ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించినట్టు తెలిపారు.

అర్హులపై వేటు.. అనర్హులకు చోటు!

జాలర్లకిచ్చే వేట నిషేధ భృతిని కొట్టేసేందుకు టీడీపీ నేతల కుట్ర

- ఇసుక బోట్లు సైతం చేపల బోట్లుగా నమోదు
- నేతల ఒత్తిళ్లతో మత్స్యకారులు కాని వారికి అర్హుల జాబితాలో చోటు.. తొలి ఏడాది భృతి ఎగ్గొట్టిన బాబు సర్కారు.. రెండో ఏడాది అరకొరగా జమ
- ఈ ఏడాది పార్టీ కార్యకర్తలకు సమర్పణ
- అనర్హులపై అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో ఫిర్యాదులు

6లో

ఇద్దరు యువకుల సజీవ దహనం

అనంతపురం జిల్లా కూడేరు మండల పరిధిలోని అరవకూరు చెరువు క్రాస్ వద్ద శనివారం రాత్రి బైక్‌ను బొలెరో ఢీకొట్టింది. వెంటనే పెట్రోల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు సజీవ దహనమయ్యారు.

7లో

Sri Gosalites

4th Anniversary

NEET-2026 రాస్తున్న శ్రీ గోసలైట్స్ విద్యార్థులకు మరియు తెలుగు రాష్ట్రాల విద్యార్థులందరికీ

All the best

WILL REPEAT AND DEFEAT HISTORY IN NEET-2026

నీట్-2025లో, తెలుగు రాష్ట్రాల్లో వేరెవ్వరికీ సాధ్యపడని విధంగా, ఒక్క విజయవాడ బ్రాంచ్ నుండి మాత్రమే, అందరి కంటే అత్యధికంగా **1,413** మెడికల్ సీట్లు సాధించాము, ఇది చరిత్ర. ఈ చరిత్రను రిపీట్ అండ్ డిఫీట్ చేయడానికి శ్రీ గోసలైట్స్ టీమ్ సిద్ధంగా ఉంది. **నీట్-2026లో 2,000** మెడికల్ సీట్లు సాధించే లక్ష్యంతో ముందుకు వెళుతున్న శ్రీ గోసలైట్స్.

అమ్మలాంటి ప్రేమ.. నాన్నలాంటి బాధ్యత...

శ్రీ గోసలైట్స్ పట్ల అచంచల విశ్వాసంతో, ఎంతో నమ్మకంతో మా సంస్థలో తమ పిల్లలను NEET-2026 కొరకు జాయిన్ చేసిన తల్లిదండ్రులు అందరికీ మా కృతజ్ఞతాభివందనాలు. అలాగే, ఈ రోజు NEET పరీక్ష రాస్తున్న 2024-26 ఇంటర్మీడియట్ మరియు 2025-26 లాంగ్ టర్మ్ విద్యార్థులు అందరికీ మా శుభాశీస్సులు.

రెండు సంవత్సరాలుగా (2024-26) లేదా ఒక ఏడాదిగా (2025-26) అపారమైన పట్టుదలతో, క్రమశిక్షణతో మిమ్మల్ని అందరినీ NEET-2026 పరీక్షకు సన్నద్ధం చేసాము. మా మార్గదర్శకత్వాన్ని నమ్మండి. మీపై మీకున్న విశ్వాసాన్ని మరింత బలపరచుకోండి. పగలూ రాత్రీ మీరు పడిన కష్టాన్ని గుర్తుంచుకోండి. ప్రశాంతంగా స్థిరంగా ఉండండి. మీరు అందరూ NEET-2026 పరీక్షను ఈ రోజు అద్భుతంగా రాయబోతున్నారు. మీపై మేము గానీ, మీ తల్లిదండ్రులు గానీ పూర్తి నమ్మకంతో ఉన్నాము. మీరు కూడా మీపై పూర్తి నమ్మకాన్ని ఉంచండి. ఈ ఏడాది మెడికల్ అడ్మిషన్స్‌లో మీరు ఖచ్చితంగా డాక్టర్ సీటును సాధిస్తారు. **All the Best... Let's Rock & Achieve the Dream.**

Waiting for all of you as medicos at reunion in February 2027

మీ నరేంద్ర బాబు, చైర్మన్ - ఉష, డైరెక్టర్

మా వెన్ను తట్టి, అడుగడుగునా మమ్మల్ని ప్రోత్సహించి, మా విజయాలకు మూలస్తంభాల్లా నిలబడిన మా శ్రేయోభిలాషులకు, ముఖ్యంగా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతాభివందనాలు.

మీరే మా నమ్మకం, మీరే మా బలం, ముమ్మాటికీ ఇది మీ సంస్థ.

విజయవాడలో కేవలం ఒకే ఒక్క బ్రాంచ్‌తో, 5 సంవత్సరాలలో 5,779 మెడికల్ సీట్లు సాధించిన శ్రీ గోసలైట్స్

NEET-2021	NEET-2022	NEET-2023	NEET-2024	NEET-2025
724	1013	1237	1392	1413

NEET-2025లో దేశ వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన శ్రీ గోసలైట్స్ విద్యార్థులు.

NEET-2025లో అత్యుత్తమ ర్యాంకులతో, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన శ్రీ గోసలైట్స్ విద్యార్థులు.

NATIONAL MEDICAL COLLEGES

S.No	NAME OF THE MEDICAL COLLEGE	TOTAL
1	AIIMS, New Delhi	1
2	AIIMS, Bhubaneswar	2
3	AIIMS, MANGALAGIRI	5
4	AIIMS, Bibi Nagar	1
5	AIIMS, Raipur	1
6	AIIMS, Deogarh	1
7	JIPMER, PUDUCHERRY	5
8	JIPMER, KARAIKAL	6
9	BMC, BANGLORE	1
10	CMC, VELLORE	2
11	Lady Hardinge, New Delhi	1
12	MMC, CHENNAI	1
13	STANLEY MC, CHENNAI	1
	TOTAL	28

ANDHRA PRADESH MEDICAL COLLEGES

S.No	NAME OF THE MEDICAL COLLEGE	TOTAL
1	AMCV - Andhra MC, Vizag	45
2	GMCG - GMC, Guntur	42
3	KMCK - Kurnool MC, Kurnool	65
4	RMCK - Rangaraya, Kakinada	43
5	SVMC - Sri Venkateswara, Tirupati	60
6	SMCV - Siddhartha, Vijayawada	37
7	ACSR - ACSR, Nellore	33
8	GMCK - GMC, Kadapa	43
9	GMCA - GMC, Anantapur	45
10	GMCO - GMC, Ongole	25
11	GMCS - GMC, Srikakulam	22
12	PADT - Padmavathi, Tirupati	24
13	GMCR - GMC, Rajahmundry	18
14	GMCM - GMC, Machilipatnam	30
15	GMCE - GMC, Eluru	28
16	GMCV - GMC, Vijayanagaram	15
17	GMCN - GMC, Nandyal	35
18	GMCP - GMC, Paderu	6
19	NRIM - NRI, Mangalagiri	26
20	ASRA - Ahsram, Eluru	43
21	NARN - Narayana, Nellore	42
22	GSLR - GSL, Rajahmundry	34
23	PSIM - Pinnamaneni, Gannavaram	22
24	KATR - Katuri, Chilakaluripeta	26
25	APLC - Apollo, Chittoor	32
26	KONA - Konaseema, Amalapuram	40
27	PESK - PES, Kuppam	27
28	MAHA - Maharajahs, Vijayanagaram	35
29	GEMS - GEMS, Srikakulam	26
30	NRVP - NRI, Vizag	40
31	SRMC - Santharam, Nandyal	61
32	VMCK - Viswabharathi, Kurnool	55
33	BMCT - Balaji, Tirupati	30
34	NIMR - Nimra, Ibrahimpatnam	18
35	FIMS - Fathima, Kadapa	15
36	AGMP - Anna Gowri, Puttur	44
37	GVPT - Gayatri, Visakhapatnam	25
	TOTAL	1257

TELANGANA MEDICAL COLLEGES

S.No	NAME OF THE MEDICAL COLLEGE	TOTAL
1	GAND - Gandhi, Secunderabad	3
2	OMCH - Osmania, Hyderabad	6
3	ESIM - ESI, Hyderabad	7
4	KKTI - Kakatiya, Warangal	2
5	GVNZ - GMC, Nizamabad	2
6	RADL - RIIMS, Adilabad	1
7	GMCM - GMC, Mahabubnagar	1
8	SGMC - GMC, Siddipet	5
9	GSGR - GMC, Sangareddy	1
10	GMSR - GMC, Suryapet	1
11	GMNL - GMC, Nalgonda	1
12	GNGK - GMC, Nagarkurnool	1
13	GKRM - GMC, Karimnagar	1
14	GKMR - GMC, Kamareddy	1
15	GMHB - GMC, Mahabubabad	2
16	GVKB - GMC, Vikarabad	1
17	GSRC - GMC, Rajanna Sircilla	1
18	GJGN - GMC, Jangaon	1
19	GJTL - GMC, Jagityal	2
20	GNRM - GMC, Nirmal	1
21	GNRN - GMC, Narayanpet	1
22	GGWL - GMC, GADWAL	1
23	SIMS - Singareni, Ramagundam	2
24	GJBP - GMC, Jayashankar Bhupalpally	1
25	APLO - Apollo, Hyderabad	2
26	MAMS - Mamata, Bachupally	3
27	SVSM - S.V.S. MC, Mahabubnagar	2
28	KMNI - Kamineni, Narketpally	5
29	CARK - C Ananda Rao, Karimnagar	3
30	PRTM - Prathima, Karimnagar	3
31	BASK - Bhaskar, Moinabad	2
32	MMTA - Mamata, Khammam	8
33	CMRM - CMR, Medchal	2
34	DPMR - Dr Patnam, Chevella	2
35	MNRS - MNR MC, Sangareddy	2
36	AIMD - Arundathi, Dundigal	2
37	MAHE - Maheshwara, Patancheru	3
38	MHVR - Mahavir, Vikarabad	2
39	SURB - Surabhi, Siddipet	2
40	NOVA - Nova, Hayathnagar	3
41	FCIM - Father Colombo, Warangal	2
42	PRIW - Pratima, Warangal	3
43	TRRM - TRR, Patancheru	3
44	SHDN - SHADAN, Hyderabad	2
46	NIMS, GHATKESAR	3
47	Malla Reddy Women, Hyderabad	3
48	Malla Reddy, Hyderabad	2
	TOTAL	110

KARNATAKA MEDICAL COLLEGES

S.No	NAME OF THE MEDICAL COLLEGE	TOTAL
1	Mysore MC, Karnataka	1
2	ESIC MC, Gulbarga, Karnataka	3
3	RIIMS, Bellari (GOVT.), Karnataka	1
4	AJIMS Mangalore, Karnataka	1
5	Adichunchanagiri IOMC, Karnataka	1
6	Vydehi IOMS, Banglore, Karnataka	1
7	SABVMCRI, Bengaluru, Karnataka	1
	TOTAL	9

TAMILNADU MEDICAL COLLEGES

S.No	NAME OF THE MEDICAL COLLEGE	TOTAL
1	ESIM,CHENNAI	1
2	GMC, Nagapatnam, Tamilnadu	1
3	Madhurai MC, Tamilnadu	1
4	THIRUVALLUR MC, TAMILNADU	1
	TOTAL	4

OTHER STATES - MAIN COLLEGES

S.No	NAME OF THE MEDICAL COLLEGE	TOTAL
1	ESIC, Kolkata	2
2	HITECH MCH, BHUBANESWAR	1
3	Nalanda MC, Bihar	1
4	AGARTALA GMC, TRIPURA	1
	TOTAL	5

సాధారణ విద్యార్థులను సైతం డాక్టర్స్‌గా తీర్చిదిద్దడానికి, మొట్టమొదటి సారిగా శ్రీ గోసలైట్స్ వినూత్నంగా రూపొందించిన

సరికొత్త సంచలన ప్రోగ్రాం

LT-GEAR UP

Long Term Gosalites Early Adaptation & Regulated Upgradation Program

బ్యాచ్ ప్రారంభం:	బ్యాచ్ ముగింపు:	ప్రోగ్రాం వ్యవధి:
15 మే 2026	మే 2027, మొదటి ఆదివారం	12 నెలలు

Program Structure

- **Gear 1** (మే 2026 - జూన్ 2026) ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ మరియు NEETకు అవసరమైన మాథమెటిక్స్ ఫండమెంటల్స్ బలోపేతం చేయడం
- **Gear 2** లాంగ్ టర్మ్ మైక్రో లెవెల్ 2027 కోచింగ్ (బయాలజీ లో 300 మార్కులు పైగా సాధించే విధంగా ప్రత్యేక దృష్టి పెడుతూ ఫిజిక్స్ కెమిస్ట్రీ లో మైక్రో లెవెల్లో 200 మార్కులు పైగా వచ్చే విధంగా ప్రోగ్రామ్స్ రూపొందించి కనీసం ఫ్రీ మెడికల్ సీటు సాధించడమే ధ్యేయం.)
- **Gear 3** (ఫిబ్రవరి 2027 - మార్చి 2027) ప్రతి వారం 3 పరీక్షలతో మొదటి రివిజన్ ప్రోగ్రాం
- **Gear 4** (ఏప్రిల్ 2027) సబ్జెక్ట్ వారీగా (ఒక్కొక్క సబ్జెక్ట్ కు 3 రోజులు) మారథాన్ క్లాస్ రివిజన్. (12 రోజులు)
- **Gear 5** (ఏప్రిల్ 2027 - మే 2027) పేపర్ డిస్కషన్‌తో 15 గ్రాండ్ టెస్ట్స్

బ్యాచ్ సైజ్ & క్యాంపస్ గర్ల్స్ - 300 మందికి మాత్రమే (పోరంకి క్యాంపస్) బాయ్స్ - 150 మందికి మాత్రమే (పెనమలూరు-1 క్యాంపస్)

ఫీజు వివరాలు జాయిన్ అయ్యే టైములో 2/3 వంతు ఫీజు చెల్లించాలి మెడికల్ సీటు సాధించిన తరువాతే 1/3 వంతు చెల్లించాలి

MBBS ఫ్రీ సీటు సాధించకపోతే, 1/3 ఫీజు చెల్లించకుండ రాయితీ ఇవ్వబడును

ఈ బ్యాచ్ పట్ల మీలో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఈ ఫీజు స్ట్రక్చర్ రూపొందించబడింది

Scan to Register OR Message 'Hi' on Whatsapp **81878 71116**

దేశంలోని అత్యుత్తమ మెడికల్ కాలేజీల్లో మరియు రాష్ట్రంలోని బెస్ట్ గవర్నమెంట్ కాలేజీల్లో సీట్లు సాధించడానికి సరికొత్తగా రూపొందించిన వినూత్న ప్రోగ్రాం.

Sri Gosalites LT-GOAL Batch

Long Term Gosalites ALpha Batch

బ్యాచ్ ప్రారంభం:	బ్యాచ్ ముగింపు:	ప్రోగ్రాం వ్యవధి:
జూన్ 2026, మొదటి వారం	మే 2027, మొదటి ఆదివారం	11 నెలలు

Program Structure

- **Phase 1** (జూన్ 2026 - జనవరి 2027) ప్రతిరోజూ ఉ. 7 నుంచి మ. 1 గంట వరకు బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులను కాన్సెప్ట్‌తో పాటు అప్లికేషన్ స్థాయిలో లోతుగా బోధిస్తూ, మ. 2:30 నుంచి రాత్రి 10:30 వరకు అకాడమిక్ డైరెక్టర్స్ మరియు సీనియర్ లెక్చరర్ల పర్యవేక్షణలో కౌన్సిలింగ్ అందించబడుతుంది.
- **Phase 2** (ఫిబ్రవరి 2027 - మార్చి 2027) ప్రతి వారం 3 పరీక్షలతో మొదటి రివిజన్ ప్రోగ్రాం (GRIP- Gosalites Revision Intensive Program)
- **Phase 3** (ఏప్రిల్ 2027) సబ్జెక్ట్ వారీగా (ఒక్కొక్క సబ్జెక్ట్ కు 3 రోజులు) మారథాన్ క్లాస్ రివిజన్. (12 రోజులు)
- **Phase 4** (ఏప్రిల్ 2027 - మే 2027) పేపర్ డిస్కషన్‌తో 15 గ్రాండ్ టెస్ట్స్

క్యాంపస్ గర్ల్స్ - గంగూర్ క్యాంపస్, బాయ్స్ - పెనమలూరు-1 క్యాంపస్

ఫీజు వివరాలు NEET 2026లో మీరు సాధించిన మార్కులకు అనుగుణంగా 90% వరకు ప్రత్యేక రాయితీలు కల్పించబడును. మీ NEET 2026 ఎగ్జామ్ పూర్తి అయిన రెండు మూడు రోజులలో వివరాలు తెలపగలము.

Scan to Register OR Message 'Hi' on Whatsapp **81878 71116**

10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం, జీరో బేసిక్స్ నుంచి ప్రారంభించి, NCERT పరంగా NEET-2028 పరీక్షకు అవసరమైన కాన్సెప్ట్ లెర్నింగ్‌తో పాటు అప్లికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసే సమగ్ర మైక్రో-లెవల్ ప్రోగ్రామ్ రూపొందించి, రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ తోనే డైరెక్ట్ గా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక మెడికల్ కాలేజీల్లో ఫ్రీ సీట్లు సాధించడమే ఈ ప్రోగ్రామ్ ప్రధాన లక్ష్యం.

Jr. Inter Elite Batch

బ్యాచ్ ప్రారంభం:	బ్యాచ్ ముగింపు:	ప్రోగ్రాం వ్యవధి:
మే 2026, చివరి వారం	మే 2028, మొదటి ఆదివారం	24 నెలలు

క్యాంపస్ గర్ల్స్ - శివి భవన్ | బాయ్స్ - పెనమలూరు-2 క్యాంపస్

పరిమిత అడ్మిషన్స్ మాత్రమే కలవు

ఫోన్స్: 98 582 18888, 98 583 18888, 98 584 18888

మీ డాక్టర్ లక్ష్యాన్ని సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తూ, ప్రేమతో తమ సేవలను అత్యుత్తమంగా అందించిన అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అందరికీ శ్రీ గోసలైట్స్ సంస్థ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు.

Sri Gosalites Medical Academy
...brand of future medicos

Sri Gosalites, Vijayawada

Garuda Castle, Salipeta Road, Poranki (V), Penamaluru (M), Vijayawada, AP.
VIJAYAWADA: 98 582 18888, 98 583 18888, 98 584 18888 | E: official@gosalites.com, gosalitesvja@gmail.com
www.gosalites.com /gosalites

Scan & Visit our Website

GreenFMC

ప్రజలెన్నుకున్నవి కావు..
పాలకులెంచుకున్న ప్రభుత్వాలివి

▶ మొదటి పేజీ తరువాయి

సలీం మాలిక్ నిర్వహణలో జరిగిన మొదటి సదస్సుకు ఆత్మీయ అతిథిగా విచ్చేసిన పరకాల ప్రభాకర్.. 'రాజ్యాంగం–ఎన్నికలు–ప్రజాస్వామ్యం', 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) అనే అంశాలపై మాట్లాడారు. ఒకప్పుడు ప్రజలు ఎవరిని పాలకులుగా ఎన్నుకోవాలని ఆలోచించే వారని.. కానీ, ఇప్పుడు ఎవరు ఓటర్లుగా ఉండాలని పాలకులు ఆలోచిస్తున్నారని చెప్పారు. ఏపీలో ఇటీవలి ఎన్నికల్లో నిమిషానికి మూడుకంటే ఎక్కువ ఓట్లు పడ్డాయని.. ఎన్నికల సంఘం ఇచ్చిన లెక్కల ప్రకారమే 132 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఇదెలా సాధ్యమో పాలకులుగానీ, ఈసీ కానీ చెప్పడంలేదన్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు. ప్రజలు తాము వేద్దామనుకున్న వారికి వారి ఓట్లు పడ్డాయో లేదో తెలియడంలేదన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు నిలదీయాలని పరకాల కోరారు. తెల్లవారుజామున 2 గంటల వరకు పోలింగ్ జరిగినట్లు ఏపీ ఎన్నికల సంఘం సీఈఓ ప్రకటించారని.. 2024 మే 13 రాత్రి

సదస్సులో మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

2.15 గంటల్లో 4.16 శాతం (17,19,482) ఓట్లు పోలయ్యాయన్నారు. ఇక తుది పోలింగ్ శాతం ప్రకటించడానికి ఏకంగా నాలుగు రోజుల సమయం పట్టడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. మొత్తం మీద అదనంగా 51,83,249 ఓట్లు నమోదయ్యాయని పరకాల చెప్పారు. 90 శాతం నమోదైతేనే రీపోలింగ్ జరుపుతారని, కానీ ఏకంగా 130 శాతానికి పైగా నమోదైనా ఎలాంటి రీపోలింగ్ జరపలేదన్నారు. హిందూయేతరులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపడుతున్నారని తెలిపారు. పౌరుడిని చంపకుండా పౌరసత్వాన్ని చంపడమే ఎస్ఐఆర్ అని విమర్శించారు.

అమరావతిలో రూ.లక్షల కోట్ల వృథా..

అమరావతిని బలవంతంగా రుద్దుతూ రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నా మేధావులు స్పందించకపోవడం బాధాకరమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొ. రామచంద్రయ్య అన్నారు. అమరావతికి పెట్టే ఖర్చుతో రాష్ట్రంలోని 15 నగరాలను అద్భుతంగా అభివృద్ధి చెయ్యొచ్చన్నారు. అమరావతికి జనం వచ్చే అవకాశమేలేదని కుండబద్దలు కొట్టారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ.. అబద్ధాలపైనే ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు చెబుతున్న సంపద సృష్టి అంటే ధరలు పెంచడం, పన్నులు రెట్టింపు చేయడమేనని విమర్శించారు. ఇక రెండో సదస్సు 'ప్రజలకు దూరమవుతున్న వైద్యం' అనే అంశంపై మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం బాషా అధ్యక్షతన జరిగింది.

Dr. NTR UNIVERSITY OF HEALTH SCIENCES :: A.P :: VIJAYAWADA-8

29th & 30th Annual Convocations

File No.1010/A2/Conv./2026 Date : 02-05-2026

In continuation to the earlier Notification dt.02.04.2026, this is to notify that the 29th & 30th Annual Convocations of Dr. NTR University of Health Sciences will be held on **02nd June, 2026 at 11.30 AM**, at Tummalapallivari Kshetrayya Kalakshetram, Opp: Old Govt. General Hospital, Vijayawada.

The List of candidates/ recipients of various medals/ Prizes will be placed in the University website i.e., https://drntr.uhsap.in.

VIJAYAWADA, Date: 02-05-2026 Sd/- Dr. T.Sai Sudheer, REGISTRAR

సీపీఐ నేత రామకృష్ణ తల్లి మృతిపై జగన్ సంతాపం

సాక్షి, అమరావతి: సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ మాతృమూర్తి గౌరమ్మ మృతిపట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామకృష్ణకు, వారి కుటుంబ సభ్యులకు వైఎస్ జగన్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విశేషపత్రం

పార్ట్-II సెక్షన్ 3 సబ్ సెక్షన్ (ii)

రైల్వే మంత్రిత్వ శాఖ

(దక్షిణ మధ్య రైల్వే)

ప్రకటన

సికింద్రాబాద్, 27 ఏప్రిల్, 2026

PUB/165

S.O.2137 (E)- రైల్వే చట్టం 1989 (24 ఆఫ్ 1989)లోని సెక్షన్ 20 Aలోని సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా, తెనాలి మండలం, పినపాడు గ్రామం వద్ద 3000MT లోడింగ్ టార్గెట్‌ను నెరవేర్చేందుకు 1x25kV నుండి 2x25KVకు ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ అప్‌గ్రేడేషన్ కోసం విజయవాడ-ఒంగోలు సెక్షన్‌లో తెనాలి ట్రాక్షన్ సబ్ స్టేషన్ నిర్మాణం ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ కోసం దీనికి జత చేసిన షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణ గల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందిన తరువాత సదరు అవసరానికి సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి ముప్పై (30) రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 20Dలోని సబ్-సెక్షన్ (1) క్రింద, పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి మరియు సేకరణకు ఆక్షేపణలు తెలియచేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థ ప్రాధికారి (LA)కి అంటే సబ్ కలెక్టర్, తెనాలి గుంటూరు జిల్లా వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలతో తెలియచేయవలెను. మరియు సమర్థ ప్రాధికారి సబ్ కలెక్టర్, తెనాలి గుంటూరు జిల్లా వారు ఆక్షేపణదారుకు స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా విచారణ జరిపేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన మీదట భూ సేకరణ కొరకు సమర్థ ప్రాధికారి (CALA) అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీచేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 20Dలోని సబ్-సెక్షన్ (2) క్రింద భూసేకరణ కోసం సమర్థ ప్రాధికారిచే చేయబడిన ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది.

ఈ ప్రకటన క్రింద వివరయ్యే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి (CALA) యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ప్రయోజనంగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

సేకరణ క్రింద ఉన్న భూముల వివరణ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో 3000MT లోడింగ్ టార్గెట్‌ను నెరవేర్చేందుకు 1x25kV నుండి 2x25KVకు ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ అప్‌గ్రేడేషన్ కోసం విజయవాడ-ఒంగోలు సెక్షన్‌లో తెనాలి ట్రాక్షన్ సబ్ స్టేషన్ నిర్మాణం

గ్రామం: పినపాడు (అర్బన్) మండలం: తెనాలి జిల్లా: గుంటూరు

క్ర. సం.	మండలం పేరు	గ్రామం పేరు	TS నం.	తాత్కాలిక విస్తీర్ణం (చ.మీటర్లలో)	తాత్కాలిక విస్తీర్ణం (ఎ.సెంట్లలో)	భూమి రకం (ప్రభుత్వ/ప్రైవేట్)	భూమి స్వభావం మాగాణి/మెట్ట
1	తెనాలి	పినపాడు (అర్బన్)	593/4	101.17	0.025	పట్టా	మాగాణి
2			593/5A	1942.491	0.48	పట్టా	మాగాణి
3			593/6C	2023.43	0.50	పట్టా	మాగాణి
			మొత్తం	4067.09	1.005		

గ్రామం: పినపాడు (రూరల్) మండలం: తెనాలి జిల్లా: గుంటూరు

క్ర. సం.	మండలం పేరు	గ్రామం పేరు	TS నం.	తాత్కాలిక విస్తీర్ణం (చ.మీటర్లలో)	తాత్కాలిక విస్తీర్ణం (ఎ.సెంట్లలో)	భూమి రకం (ప్రభుత్వ/ప్రైవేట్)	భూమి స్వభావం మాగాణి/మెట్ట
1	తెనాలి	పినపాడు (రూరల్)	521	2023.00	0.50	పట్టా	మాగాణి
2			562	5989.00	1.48	పట్టా	మాగాణి
3			563	1052.00	0.26	పట్టా	మాగాణి
4			564	1052.00	0.26	పట్టా	మాగాణి
			మొత్తం	10,116.00	2.50		

[F. No. W.Con/182/SRP/TSS/TEL/20A]

కె.సూర్యనారాయణ, చీఫ్ ఇంజినీర్/Con-III

A189

'బెల్ట్' తీయడం అంటే ఇదేనా సీఎం గారూ?

- దెందులూరులో 400కుపైగా బెల్టుషాపులు
- టీడీపీ నేత ఈడ్పుగంటి శ్రీనివాసరావు ధ్వజం

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో ట్యాబ్లెట్లు దొరకని ఊరైనా ఉంటుందేమోకాని మద్యం దొరకని ఊరు ఉండదంటూ టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దెందులూరు నియోజకవర్గ పార్టీ నేత ఈడ్పుగంటి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.ఇక్కడ 400కు పైగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఆయన ఏలూరులో మీడియాతో మాట్లాడారు. 'ఎక్సైజ్, పోలీసు శాఖలను నిస్తేజం చేసి, నోరెత్తిన వారిపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ దెందులూరు నియోజకవర్గంలో మా టీడీపీ నాయకుడు మద్యం దందా చేస్తున్నాడు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద వీధిగూండాలను పెట్టి దాష్టీకం చేసి, మద్యం దుకాణాల టెండర్లను చేజిక్కించుకున్నాడు. నియోజకవర్గంలో 17 లైసెన్స్ షాపుల యజమానులు ఎవరో ఎవరికీ తెలియదు. అంతా సాయి బాలాజీ వైన్సే. అన్ని బెల్టుషాపులకూ ఇక్కడి నుంచే మద్యం సరఫరా అవుతుంది. ఆ వ్యక్తి స్వార్థం, ఆర్థిక స్వావలంబన కోసమే ఇంత దుర్మార్గం చేస్తున్నాడు' అని చెప్పారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పే సీఎం మాటలు దెందులూరు నియోజకవర్గంలో అపహాస్యం అవుతున్నాయని దుయ్యబట్టారు.

పవన్‌కు చంద్రబాబు పరామర్శ

సాక్షి, అమరావతి: ఆపరేషన్ చేయించుకొని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి వచ్చిన చంద్రబాబుకు పవన్‌కళ్యాణ్ దంపతులు స్వాగతం పలికారు. ముక్కు సంబంధిత సమస్యతో గత నెల 18న పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే.

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంక్
ANDHRA PRADESH GRAMEENA BANK
(Scheduled Bank Owned by Government)
HEAD OFFICE : RAGHU MANSION, 4/1, BRODIPET, GUNTUR-522 002, A.P.

Performance Highlights*

- **Deposits** ₹64672.87 Crore 14.89% ↑
- **Advances** ₹71664.51 Crore 12.09% ↑
- **Aggregate Business** ₹136337.38 Crore 13.40% ↑
- **Operating Profit** ₹2523.26 Crore
- **Net Profit After Tax** ₹1835.81 Crore
- **Net Worth** ₹13340.04 Crore 15.96% ↑
- **Net NPA NIL**

*All pictorial highlights are derived through comparison with the Bank's financials as on 01-May-2025

FORM - A

BALANCE SHEET AS ON 31ST MARCH 2026

ASSETS & LIABILITIES	SCHEDULE	₹ in Crores As on 31-MAR-2026
LIABILITIES		
Capital	1	122.42
Reserves & Surplus	2	13,217.62
Deposits	3	64,672.87
Borrowings	4	14,115.46
Other Liabilities & Provisions	5	3,456.07
TOTAL		**95,584.44**
ASSETS		
Cash and Balances with RBI	6	2,466.87
Balance with Banks and Money at Call & Short Notice	7	11,945.13
Investments	8	10,947.28
Advances	9	66,043.27
Fixed Assets	10	282.02
Other Assets	11	3,899.87
TOTAL		**95,584.44**
Contingent Liabilities	12	664.24
Significant Accounting Policies	17	
Notes to Accounts	18	

Advances shown above are net of IBPC outstanding of Rs.5000 crore as on 31.03.2026.

Advances shown above as on 31.03.2026 are net of Technical Write-Off of Rs.14.19 Crore and NPA of Rs.607 Crore.

FORM - B

PROFIT AND LOSS ACCOUNT FOR THE 11 MONTH PERIOD (01-MAY-2025 TO 31-MAR-2026)

PARTICULARS	SCHEDULE	₹ in Crores 01-MAY-25 TO 31-MAR-26
I INCOME		
Interest Earned	13	7,759.37
Other Income	14	1,140.17
Provisions Written Back		
TOTAL		**8,899.54**
II EXPENDITURE		
Interest Expended	15	4,431.89
Operating Expenses	16	1,638.74
Provisions and Contingencies	16 A	305.65
Provision for Investments and Others		
TOTAL		**6,376.28**
III PROFIT & LOSS		
Profit before Tax		2,523.26
Less: Provision for Income Tax		688.00
DTA / DTL		0.55
Profit after Tax		1,835.81
IV APPROPRIATIONS		
Transfer to Statutory Reserves		367.16
Balance carried over to Profit and Loss Acc		1,468.65
TOTAL		**1,835.81**

Disclosure in financial statements – Notes to Accounts (Excerpts from Schedule 18): **(1)** CRAR: 23.62%, **(2)** Movement of Gross NPAs: (a) Opening Balance: Rs. 580.16 Cr, (b) Additions during the year: Rs. 234.92 Cr, (c) Reductions during the year: Rs. 208.08 Cr, (d) Closing Balance: Rs.607.00 Cr, **(3)** Provision towards Standard Assets: Rs. 14.05 Cr, **(4)** Bank made provision for NPAs over and above the required provision as per IRAC norms. The Provision Coverage Ratio (PCR) stood at 100% as on 31st March 2026.Thus the advances shown in the balance sheet are net of NPA provision of Rs.607.00 Cr, **(5)** Bank has not drawn any amount from Reserves during the current financial year 2025-26, **(6)** Provision made for income Tax: Rs. 688 crore [Deferred Tax Asset of Rs.0.55 crore is availed], **(7) Business Ratios: i)** Interest Income as a percentage to Working Funds – 8.68 %, **ii)** Non-interest income as a percentage to Working Funds – 1.27%, **iii)** Cost of Deposits - 6.41%, **iv)** Net Interest Margin - 3.72%, **v)** Operating Profit as a percentage to Working Funds – 2.82%, **vi)** Return on Assets – 2.05%, **vii)** Business (deposits plus advances) per employee (in ₹crore) - 18.45, **viii)** Profit per employee (in ₹ crore) – 0.25, **(8)** During the year ended with March 2026, no penalty has been levied by RBI, **(9)** Priority Sector Lending Certificates (PSLC): **(i)** Bank sold PSLC-Agri of Rs.20985.00 and earned income of Rs.617.73 crore. **(ii)** Bank purchased PSLC-General of Rs. 10150.00 crore & PSLC-Micro Enterprises of Rs.10000.00 crore at a premium of Rs. 201.50 crore, during FY 2025-26. **Note: (1)** The financial statements for FY 2025- 26 are audited by Statutory Central Auditors, M/s M N RAO & ASSOCIATES LLP, Chartered Accountants, Vijayawada, **(2)** The above results have been approved and taken on record by the Board of Directors of the Bank at the meeting held on 30.04.2026, **(3)** The financial results have been prepared in accordance with the Master Direction on 'Financial Statements – Presentation & Disclosures (for Regional Rural Bank) issued by RBI, **(4)** The net profit after tax is arrived at after considering provisions for standard assets and non-performing assets as per prudential norms issued by NABARD, provisions for staff related items and provision for taxes and other necessary provisions.

Place : GUNTUR
Date : 30-04-2026

Sd/- K Pramod Kumar Reddy
Chairman

సముద్రంలో సమున్నతంగా..

తీరంలో సముద్రజలాల అడుగున అతిపెద్ద త్రివర్ణపతాకం ఆవిష్కరణ

కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డ్ నమోదు

శ్రీ విజయపురం: త్రివర్ణపతాకంపై అభిమానం ఎంతటి అనితర సాధ్యమైన కార్యాన్నయినా సుసాధ్యంచేయిస్తుంది. భారత జాతీయజెండా గురించి యావత్ ప్రపంచం మరోసారి చర్చించుకునేలా చేశారు పలువురు సాహసికులు. పోలీసులు, సైన్యం, నావికాదళం, తీరగస్తీదళం, గజ ఈతగాళ్లసహా పలువురి సమష్టి కృషి ఏకంగా నూతన గిన్నిస్ ప్రపంచరికార్డ్‌ను బద్దలుకొట్టేలా చేసింది. ఇందుకు అండమాన్‌నికోబార్ దీవుల్లోని రాధానగర్ బీచ్ వేదికైంది. సముద్రజలాల్లో అడుగున అతిపెద్ద జాతీయజెండాను ఆవిష్కరించి పలువురు కొత్త గిన్నిస్ రికార్డ్‌ను నెలకొల్పడం విశేషం. అండమాన్‌నికోబార్ పరిధిలోని స్వరాజ్ ద్వీప్(హ్యావ్‌లాక్ ఐలాండ్)లోని రాధానగర్ బీచ్‌లోకి 60 మీటర్ల పొడవు, 40 మీటర్ల వెడల్పున్న త్రివర్ణపతాకాన్ని తీసుకొచ్చారు. తర్వాత అండమాన్‌నికోబార్ పోలీస్, అటవీ శాఖ, భారత నేవీ, తీర గస్తీ దళంతోపాటు పలు డైవింగ్ సెంటర్లకు చెందిన గజ ఈతగాళ్లు జాతీయజెండాను సముద్రజలాల్లోకి మోసుకెళ్లారు. తర్వాత నీటిలోకి తీసుకెళ్లి అడుగున పూర్తిగా పరిచారు. డ్రోన్ల నుంచి చూస్తే సముద్రంలో త్రివర్ణపతాకం నీలిఅలలకు రెపరెపలాడుతూ కన్పించి కనువిందుచేసింది. 200 మందికిపైగా డైవర్లు ఈ రికార్డ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిలో పాఠశాల విద్యార్థులు ఫతే జహాన్ సింగ్(16), లావణ్య ఇరా(15), రణ్‌విజయ్ సింగ్(14) సైతం పాల్గొనడం విశేషం. ఉదయం 10.35 గంటలకు రికార్డ్ నమోదైనట్లు గిన్నిస్ ప్రపంచ రికార్డ్స్ ప్రతినిధి రిషి నాథ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అండమాన్‌నికోబార్ లెఫ్టినెంట్ గవర్నర్ డీకే జోషి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చంద్రభూషణ్ కుమార్, డీజీపీ హెచ్ఎస్ ధలివాల, సీనియర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

''భారీ అలల తాకిడిని సైతం తట్టుకుంటూ అంతటి బరువైన జెండాను నడుస్తూ లోపలిదాకా మోసుకుంటూ వెళ్లి ఆక్సిజన్ సిలిండర్ల సాయంతో ఊపిరితీసుకుంటూ జెండా ఆవిష్కరణ జేసి రికార్డ్‌ను నెలకొల్పడం నిజంగా అద్భుతం'' అని గవర్నర్ జోషి అభినందించారు. ఇక్కడ పర్యాటకం, సముద్ర కార్యకలాపాలకు ఊపందుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సముద్రజలాల లోపల త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించడం మాటలకందని మధురానుభూతి అని ఢిల్లీలోని సర్దార్‌పటేల్ విద్యాలయలో పదో తరగతి చదువుతున్న రణ్‌విజయ్ సింగ్ చెప్పాడు. ఉట్టి కొట్టేటప్పుడు నిలబడినట్లుగా.. ఆదివారం సముద్రం అడుగు నుంచి ఒకరిపై మరొకరు నిల్చుని అతిపెద్ద మానవ నిచ్చెనగా ఏర్పడి మరో గిన్నిస్ రికార్డ్‌నెలకొల్పాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. స్వరాజ్ ద్వీప్‌లోని లైట్‌హౌస్ డైవ్ సైట్‌లో ఈ రికార్డ్‌కు డైవర్లు సిద్ధమవుతున్నారు.

ఎగ్జిట్ పోల్స్ వెనుక కుట్ర

స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికి సాధనంగా వాడుకుంటున్నారు

- అసెంబ్లీ ఎన్నికల్లో 200కుపైగా సీట్లు గెల్చుకుంటాం
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా

కోల్‌కతా: ఎగ్జిట్ పోల్స్ పేరుతో స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేసే కుట్ర సాగిస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 200కు పైగా సీట్లు గెల్చుకోవడం తథ్యమని మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఆమె శనివారం పార్టీ నేతలు, కార్యకర్తలు, కౌంటింగ్ ఏజెంట్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పని చేశారంటూ వారిని ప్రశంసించారు. టీఎంసీ గెలుపును ఎవరూ ఆపలేరని ఉద్ఘాటించారు. కచ్చితంగా 200 సీట్లకుపైగా సొంతం చేసుకోబోతున్నామని వెల్లడించారు. స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేయడానికి ఎగ్జిట్ పోల్స్‌ను ఒక సాధనంగా వాడుకుంటున్నారని మమతా బెనర్జీ మండిపడ్డారు. 2021, 2024లోనూ ఇలాంటి కుతంత్రమే సాగించారని దుయ్యబట్టారు. ఇప్పుడు కూడా అదే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. బెంగాల్‌లో భారీగా కేంద్ర బలగాలను మోహరించడాన్ని, బలగాల దుందుడుకు వైఖరిని తప్పుపట్టారు. ఇది తమ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న క్రూరత్వంగా అభివర్ణించారు. ఓటర్లను, ముఖ్యంగా మహిళలను భయపెట్టడానికి బీజేపీ కేంద్ర బలగాలను వాడుకుంటోందని టీఎంసీ ప్రధాన కార్యదర్శి, డైమండ్ హార్బర్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. జవాన్లు ప్రతి గ్రామంలోకి, వీధిలోకి వెళ్లి మహిళలపై దాడి చేశారని, పిల్లలను కూడా వదల్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీడియాలోని ఒక వర్గం కూడా వారికి సహకరిస్తోందని విమర్శించారు. ఇదిలా ఉండగా, వర్చువల్ భేటీ ముగిసిన తర్వాత మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈసీ సర్క్యులర్ సబబే

కౌంటింగ్ సిబ్బంది నియామకంలో జోక్యం చేసుకోం

- టీఎంసీ పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పర్యవేక్షణలోనే ఓట్ల లెక్కింపని వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ సిబ్బంది నియామకంపై సుప్రీంకోర్టులో టీఎంసీకి ఎదురుదెబ్బ తగిలింది. ఈసీ సర్క్యులర్‌ను సవాల్ చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌కు అనుగుణంగా ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్‌ను సమర్థించింది. శనివారం విచారణ సందర్భంగా జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీల ప్రత్యేక ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మే 4న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇద్దరూ ఉంటారని పేర్కొంటూ ఏప్రిల్ 13వ తేదీన ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్ చట్ట విరుద్ధం కాదని స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు సిబ్బంది నియామకం పూర్తిగా ఎన్నికల సంఘం విచక్షణపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొంది. 'ఎన్నికల సంఘం హామీని నమోదు చేయడం మినహా ఈ కేసులో తదుపరి ఆదేశాలు అవసరం లేదు. ఏప్రిల్ 13 నాటి సర్క్యులర్‌ను ఎన్నికల సంఘం పూర్తిగా అమలు చేస్తుంది. ఈ స్పష్టతతో ప్రత్యేక లీవ్ పిటిషన్ కొట్టివేస్తున్నాం' అని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ..

మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు అత్యవసరంగా విచారణ చేపట్టింది. అంతకుముందు కౌంటింగ్ సూపర్ వైజర్లుగా కేంద్ర ప్రభుత్వ లేదా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను నియమించడం చట్టవిరుద్ధం కాదంటూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను గురువారం కలకత్తా హైకోర్టు కొట్టివేసింది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పక్షపాతంతో వ్యవహరించారని భావిస్తే కౌంటింగ్ అనంతరం పిటిషన్ వేయవచ్చని సూచించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ టీఎంసీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనం విచారణ చేపట్టింది.

రాష్ట్ర ప్రభుత్వంపై నెపం వేయడమే: టీఎంసీ

టీఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కౌంటింగ్ సూపర్ వైజర్లుగా అనుమతించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 324కు విరుద్ధమన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమానించడమేనని ఆక్షేపించారు. 'ఏప్రిల్ 13వ తేదీన డిప్యూటీ ఎలక్టోరల్ అధికారి జారీ చేసిన సర్క్యులర్ విషయం 29న మాకు తెలిసింది. కౌంటింగ్ కేంద్రాల్లో సమస్యలు వస్తాయన్న అపోహతోనే ఈసీ ఇలా చేస్తోంది. సర్క్యులర్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ నామినీ కూడా ఉండాలి. కానీ, వారిని నియమించలేదు' అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కౌంటింగ్ కేంద్రాల్లోని సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయకుండా భద్రపరిచేలా ఆదేశాలివ్వాలని కోరారు.

అందరూ ప్రభుత్వ ఉద్యోగులే కదా..

సిబల్ వాదనలపై స్పందించిన ధర్మాసనం.. ఓట్ల లెక్కింపు అన్ని పార్టీల ఎన్నికల ఏజెంట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలోనే జరుగుతుందని గుర్తు చేసింది. 'ఆ అధికారి కేంద్ర ప్రభుత్వానికి చెందినవారా లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగా అన్నది ముఖ్యం కాదు. అది ఈసీ సంతృప్తికి సంబంధించిన అంశం. కౌంటింగ్ అధికారులు అంతా ఒకే వర్గానికి (కేంద్ర ఉద్యోగులు) చెందిన వారు కావడం తప్పు కాదు' అని స్పష్టం చేశారు. 'ఈ దామాషా పద్ధతి ప్రాతినిధ్యం అనే భావన ఏమిటి? వారంతా ప్రభుత్వ ఉద్యోగులే కదా' అని వ్యాఖ్యానించింది. సర్క్యులర్‌ను సవాల్ చేస్తూ, మళ్లీ దానినే పాటించాలని కోరుతున్నారంటూ ధర్మాసనం టీఎంసీని ప్రశ్నించింది. ఏదేమైనా సర్క్యులర్‌లో ఉన్న నిబంధనలు చట్ట వ్యతిరేకం కాదని, అవి కచ్చితంగా అమలయ్యేలా చూడాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

రిటర్నింగ్ అధికారిదే తుది నిర్ణయం

ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. కౌంటింగ్ అధికారులను ఎంపిక చేసే సర్వాధికారాలు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగికే ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నామినీ సమక్షంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఈసీ సర్క్యులర్‌ను తు.చ. తప్పకుండా పాటిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిబంధనల ప్రకారం సీసీటీవీ ఫుటేజీని 45 రోజులపాటు భద్రపరుస్తామని స్పష్టం చేశారు. ఈసీ న్యాయవాది ఇచ్చిన వివరణను నమోదు చేసుకున్న ధర్మాసనం, ఈ వ్యవహారంలో అదనంగా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది.

ఫల్తా నియోజకవర్గంలో 21న రీపోలింగ్: ఈసీ

మొత్తం 285 పోలింగ్ కేంద్రాల్లో మళ్లీ ఓటింగ్

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. పశ్చిమబెంగాల్‌లోని ఫల్తా నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు శనివారం రాత్రి అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. ఒక శాసనసభ నియోజకవర్గం అంతటా రీపోలింగ్ జరపాలని ఈసీ నిర్ణయించడం అరుదైన విషయం. మే 21వ తేదీన ఫల్తా పరిధిలోని మొత్తం 285 పోలింగ్‌స్టేషన్లు/అనుబంధ పోలింగ్‌కేంద్రాల్లో రీపోలింగ్ చేపట్టనున్నారు. ఈ స్థానానికి ఓట్ల లెక్కింపును మే 24వ తేదీన చేపట్టి వెంటనే ఫలితాలను వెల్లడించనున్నారు. మరో48 గంటల్లో యావత్ రాష్ట్రశాసనసభ స్థానాలకు ఓట్ల లెక్కింపు మొదలుకానున్న వేళ ఈసీ కీలక నిర్ణయం వెలువర్చడం గమనార్హం. ''ఫల్తా నియోజకవర్గంలో పోలింగ్‌వేళ అవకతవకలు జరిగాయన్న పెద్ద మొత్తంలో ఫిర్యాదులు రావడం, ప్రజాస్వామయుతంగా పోలింగ్ జరగలేదన్న ఆరోపణల నడుమ రీపోలింగ్ చేపట్టాలని ఈసీ నిర్ణయించింది''అని ఈసీ అధికార ప్రతినిధి మీడియాకు వివరించారు.

15 బూత్‌లలో ముగిసిన రీపోలింగ్

పశ్చిమబెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లా పరిధిలోని 15 బూత్‌లలో శనివారం రీపోలింగ్ పూర్తయింది. మగ్రాహాట్ పశ్చిమ్ నియోజకవర్గం పరిధిలోని 11 బూత్‌లు, డైమండ్ హార్బర్ పరిధిలోని నాలుగు బూత్‌లలో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. 5 గంటల సమయానికి 87 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. రెండో విడతలో భాగంగా ఏప్రిల్ 29వ తేదీన ఇక్కడ పోలింగ్ సందర్భంగా అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో ఈసీ రీపోలింగ్ జరిపించింది. అయితే, డైమండ్ హార్బర్ పరిధిలోని చందా ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటైన 179వ నంబర్ బూత్‌లో ఓటేసేందుకు వచ్చిన దివ్యాంగ మహిళను, ఆమె తల్లిని కేంద్ర బలగాలు వేధించినట్లు టీఎంసీ ఆరోపించింది. దీనిపై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. ఎన్నికల అధికారుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. ఈ ఘటన మినహా అంతటా పోలింగ్ ప్రశాంతంగా పూర్తయిందని అధికారులు వివరించారు. పోలింగ్ సమయం ముగియడానికి ముందు క్యూలో ఉన్న వారందరికీ ఓటేసే అవకాశం కల్పిస్తామని ఈసీ పేర్కొంది. కాగా, ఓట్ల లెక్కింపు ఈ నెల 4వ తేదీన చేపట్టనున్న విషయం తెల్సిందే.

ఇరాన్‌పై యుద్ధం ముగిసింది.. కాంగ్రెస్ అనుమతి అక్కర్లేదు

చట్టసభ సభ్యులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ లేఖ

వాషింగ్టన్: ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది కాబట్టి యుద్ధం ముగిసినట్లేనని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్‌కు తెలియజేశారు. యుద్ధానికి చట్టపరమైన ఆమోదం కోసం తాను గడువును పాటించాల్సిన అవసరం లేదని వాదించారు. అమెరికా, ఇరాన్ మధ్య ఫిబ్రవరి 28న ఆరంభమైన దాడులు ఏప్రిల్ 7 నుంచి ఆగిపోయాయని గుర్తుచేశారు. 1973 నాటి వార్ పవర్స్ చట్టం ప్రకారం.. అమెరికా అధ్యక్షుడు మరో దేశంపై సైనిక చర్య ప్రారంభించినప్పుడు దాని గురించి చట్టసభ సభ్యులకు తెలియజేసిన 60 రోజుల్లోపు కాంగ్రెస్ ఆమోదం పొందాలి. లేకపోతే యుద్ధాన్ని విరమించుకోవాల్సి ఉంటుంది. ట్రంప్ శుక్రవారం కాంగ్రెస్ సభ్యులకు లేఖ రాశారు. కాల్పుల విరమణ నేపథ్యంలో యుద్ధం ఆగిపోయింది కాబట్టి వార్ పవర్స్ చట్టం ప్రకారం తాను నడుచుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇరాన్‌పై యుద్ధం గురించి కాంగ్రెస్ సభ్యులకు అధికారికంగా తెలియజేసిన తర్వాత సరిగ్గా 60వ రోజున ట్రంప్ ఈ లేఖ రాయడం గమనార్హం. 60 రోజుల డెడ్‌లైన్ శుక్రవారమే ముగిసింది. మరోవైపు అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలికంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ దీర్ఘకాల శాంతి ఒప్పందంపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. ఇరుదేశాల మధ్య చర్చల ప్రక్రియలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ప్రధానంగా అణ్వస్త్ర ప్రయోగాల విషయంలో అమెరికా విధించిన షరతులను ఇరాన్ అంగీకరించడం లేదు.

వారికి లేని అనుమతి నాకెందుకు?

ఇరాన్‌తో యుద్ధం కొనసాగించడానికి తనకు కాంగ్రెస్ అనుమతి అవసరం లేదని ట్రంప్ తేల్చిచెప్పారు. గతంలో అమెరికా కమాండర్–ఇన్–చీఫ్‌లు అలాంటి అనుమతి ఏనాడూ తీసుకోలేదని స్పష్టంచేశారు. యుద్ధం చేసే విషయంలో అధ్యక్షుడి అధికారాలను పరిమితం చేసే కాంగ్రెస్ అధికారాన్ని మాజీ అధ్యక్షులు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా భావించారని తెలిపారు. ట్రంప్ తాజాగా మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌పై దాడులు కొనసాగించడానికి కాంగ్రెస్ నుంచి అనుమతి తీసుకుంటారా? అని ప్రశ్నించగా, మాజీ అధ్యక్షులు కాంగ్రెస్‌ను పరిగణనలోకి తీసుకోకుండా యుద్ధాలు చేశారని పేర్కొన్నారు. ఇంతకుముందు ఎవరూ అనుమతి అడగలేదని వెల్లడించారు. వారికి లేని అనుమతి తనకెందుకని ట్రంప్ పరోక్షంగా అసహనం వ్యక్తంచేశారు.

ఇరాన్ నుంచి తిరిగొస్తూ క్యూబాను స్వాధీనం చేసుకుంటాం

చమత్కరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి చమత్కరించారు. ఇరాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చేటప్పుడు అమెరికా నౌకాదళం క్యూబాతో తలపడుతుందని అన్నారు. క్యూబాను స్వాధీనం చేసుకొనే ఆలోచన ఉందంటూ తన మనసులోని మాటను పరోక్షంగా వ్యక్తీకరించారు. క్యూబాకు చాలా సమస్యలు ఉన్నాయని చెప్పారు. ట్రంప్ శుక్రవారం సాయంత్రం ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ''ఇరాన్ నుండి తిరిగి వస్తున్నప్పుడు, మా పెద్ద విమాన వాహక నౌకల్లో ఒకటైన, బహుశా ప్రపంచంలోనే అతిపెద్దదైన యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌ను క్యూబా తీరానికి సుమారు 100 గజాల దూరంలో నిలిపినప్పుడు క్యూబా ప్రజలు ఎదురొస్తారు. మీకు ధన్యవాదాలు, మేము లొంగిపోతున్నాం అని చెబుతారు''అని ట్రంప్ వ్యాఖ్యానించారు. క్యూబాపై అమెరికా ఎప్పటినుంచో కన్నేసింది. అక్కడి ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. తనకు కావాల్సింది సాధించుకోవడానికి క్యూబాపై సైనిక చర్య తీసుకోవచ్చని ట్రంప్ పదేపదే బెదిరిస్తూ వస్తున్నారు.

హార్మూజ్‌లో ఇరాన్‌కు చెల్లింపులు చేస్తే ఆంక్షలు విధిస్తాం

దుబాయ్: హార్మూజ్ జలసంధిలో ప్రయాణించడానికి ఇరాన్‌కు చెల్లింపులు చేస్తే ఆంక్షలు విధిస్తామని షిప్పింగ్ కంపెనీలను అమెరికా హెచ్చరించింది. ఈ మేరకు యూఎస్ ఆఫీసు ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ శుక్రవారం సోషల్ మీడియాలో పోస్టుచేసింది. హార్మూజ్ జలసంధిని తెరిచే విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. జలసంధిలో ఇరాన్ ఓడరేవులను అమెరికా సైన్యం దిగ్బంధించింది. మరోవైపు విదేశీ నౌకల రాకపోకలను ఇరాన్ అడ్డుకుంటోంది. తమ తీరానికి దగ్గరగా ఉన్న మార్గాల్లో కొన్ని నౌకలకు మాత్రం అనుమతి ఇస్తోంది. అందుకు వాటి నుంచి రుసుము వసూలు చేస్తోన్న సంగతి తెలిసిందే.

విషాదంగా ముగిసిన విహార యాత్ర

జబల్పూర్ 'క్రూయిజ్' ప్రమాదంలో ఒకే కుటుంబంలో ముగ్గురి జలసమాధి

న్యూఢిల్లీ/జబల్పూర్: బంధువుల గృహ ప్రవేశం వేడుకలో కుటుంబంతో కలిసి ఆనందం గడిపిన ఒక ఇల్లాలి జీవితం అనూహ్యంగా ఒక చిన్నపాటి విహార యాత్రతో తలకిందులైంది. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ జిల్లాలోని నర్మదానదిపై బర్గీ జలాశయంలో జరిగిన క్రూయిజ్ పడవ ప్రమాదఘటనలో ఢిల్లీకి చెందిన మెరీనా, ఆమె నాలుగేళ్ల కుమారుడు త్రిషాన్, తల్లి మాధుర్ మసే జలసమాధి అయ్యారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ ఘోర ప్రమాదం తాలూకు వివరాలను మెరీనా సోదరుడు కుల్దీప్ మోహన్ కన్నీటిపర్యంతమవుతూ వివరించారు. 39 ఏళ్ల మెరీనా కుటుంబం ఢిల్లీలోని కంటోన్మెంట్ ఏరియాలో నివసిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో బంధువుల గృహప్రవేశం వేడుక తర్వాత వెంటనే ఢిల్లీకి తిరుగుప్రయాణంకావాల్సి ఉంది. కానీ బర్గీ జలాశయంలో బోటుషికారు బాగుంటుందని చెప్పడంతో షెడ్యూల్ మార్చుకుని అమ్మ మాధుర్, బావ ప్రదీప్, సోదరి మెరీనా, మేనల్లుడు త్రిషార్, మేనకోడలు సియా, నాన్న జూలియస్ అందరూ క్రూయిజ్ పడవ ఎక్కారు. క్రూయిజ్ మొదటి అంతస్తులోకి మా కుటుంబం ఎక్కింది. నాకు సోదరి వీడియోకాల్‌చేసి జలాశయం, ప్రకృతిఅందాలను వీడియోకాల్‌లో చూపిస్తోంది. హఠాత్తుగా బోటు అటూ ఇటూ ఊగడం మొదలైంది. దీంతో సోదరి 'కాపాడండి కాపాడండి' అని గట్టిగా ఏడ్వడం మొదలెట్టింది. వెంటనే వీడియోకాల్ కట్‌అయింది. ఆ తర్వాత వాళ్లను చూడనేలేదు'' అని కుల్దీప్ కంటతడిపెట్టుకున్నారు. ''అలల తాకిడి ఒక్కసారిగా ఎక్కువవడంతో భయంతో మొదటి అంతస్తులోని వారంతా కిందకు దిగారు. పడవలోకి నీళ్లు వేగంగా రావడం మొదలైంది. ఇది చూసిన మా బావ ప్రదీప్ వెంటనే పడవలో లైఫ్‌జాకెట్లు ఎక్కడున్నాయా అని వెతకడం మొదలెట్టారు. అవి కట్టకట్టి ఉండటంతో వెంటనే విప్పేసి అందరికీ పంచేశారు. కొందరు లైఫ్ జాకెట్లు వేసుకునేలోపే పడవలోకి మరింతగా నీరుచేరింది. దీంతో పడవతోపాటే మునిగిపోతామనే భయంతో కొందరు బయటకు దూకేశారు. దూకిన వాళ్లను సమీపం నుంచి చూస్తున్న గ్రామస్థులు తాళ్లతో లాగి ఎలాగోలా కాపాడారు. మా నాన్నను కూడా కాపాడారు. కాస్తంత ఈత వచ్చిన మా బావ మాత్రం మేనకోడలిని ఎలాగోలా కాపాడాడు. మేనల్లుడు, అమ్మ, సోదరిని కాపాడేందుకు ప్రయత్నించగా అప్పటికే పడవ బోల్తాపడటంతో వాళ్లంతా దాని కింద చిక్కుకుపోయి మునిగిపోయారు'' అని కుల్దీప్ ఏడుస్తూ చెప్పారు.

యెల్లో అలర్ట్ ఉన్నా పట్టించుకోలేదు

''జలాశయంలో అలల ఉధృతి భారీగా ఉండొచ్చని అంతకుముందే యెల్లో అలర్ట్ ప్రకటించారు. ఆ విషయం అక్కడ ఉన్న పర్యాటకులు ఎవరికీ తెలీదు. పడవ నిర్వాహకులకు తెలిసినా మాకు చెప్పలేదు. అంతటి ప్రమాదకర పరిస్థితుల్లో పడవలోకి జనాన్ని ఎందుకు ఎక్కించారు? ప్రమాదమని తెలిసి ఎవరైనా ఎక్కుతారా?'' అని మృతుల బంధువులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ''పర్యాటక ప్రదేశంలో శాశ్వత ఎమర్జెన్సీ రెస్క్యూ బృందం ఉండాలి. కానీ గర్గీ జలాశయం వద్ద అలాంటి ఏర్పాట్లే లేవు. ఘటనాప్రాంతం తీరం నుంచి 150–200 మీటర్ల దూరంలో ఉంది. నీటిలోకి దూకిన వాళ్లను బలమైన అలలు వెనక్కి లాగేశాయి. కనీసం ఎమర్జెన్సీ బృందం ఉంటే కాపాడగలిగేవాళ్లు'' అని బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఆదాయం ఒక్కటే ధ్యాస

''జనాల దగ్గర భారీగా టికెట్ ఫీజు వసూలు చేస్తూ ఆదాయం మీద మాత్రమే దృష్టిపెట్టారు. పర్యాటకుల భద్రత గాలికి వదిలేశారు. పడవలోకి నీళ్లు వస్తున్నప్పుడు క్రూయిజ్‌ను నడిపే డ్రైవర్‌కు సమీప గ్రామస్థులు గట్టిగా అరుస్తూ సూచనలు చేస్తూనే ఉన్నారు. ఫలానా దిశలోకి పడవను పోనిస్తే క్షేమంగా బయటపడతారని చెబుతున్నా డ్రైవర్ విన్పించుకోలేదు. వేరే దిశలోకి పడవను పోనిచ్చి అంతా జలసమాధి కావడానికి కారకుడయ్యాడు'' అని మృతుల బంధువు సంగీతా కోరీ ఆవేదన వ్యక్తంచేశారు.

అది నకిలీ ఫొటో

నాలుగేళ్ల త్రిషాన్‌ను తల్లి మెరీనా పొదివిపట్టుకుని అలాగే జలసమాధి అయిన విషాదఘటనలో రెండ్రోజులుగా సామాజికమాధ్యమాల్లో విస్తృతంగా షేర్ అవుతున్న ఫొటో నకిలీదని స్పష్టమైంది. అది కృత్రిమమేథ సాయంతో సృష్టించిన ఏఐ ఫొటో అని తేలింది. వాస్తవానికి పడవకింద చిక్కుకుపోయి నీటిలో ప్రాణాలుకోల్పోయిన తల్లి, కుమారుల మృతదేహాలను బయటకు తీసుకొచ్చినప్పటికే బాగా ఉబ్బిపోయాయని రెస్క్యూ బృందాలు వెల్లడించాయి. ''ఏఐ జనరేటెడ్ ఫొటోలో చూపినట్లుగా కుమారుడిని తల్లి గట్టిగా పొదివిపట్టుకోలేదు. నిజానికి వాళ్ల శరీరాలు బాగా ఉబ్బిపోయాయి. కానీ ఇద్దరూ లైఫ్‌జాకెట్లు ధరించి ఒకేజతగా పడవ అడుగున నీటిలో ప్రాణంపోయి కన్పించారు'' అని వీళ్ల మృతదేహాలను బయటకు లాగిన రెస్క్యూటీమ్ సభ్యుడు వెల్లడించారు.

11కు పెరిగిన మరణాల సంఖ్య

పడవ ప్రమాదంలో శనివారం సాయంత్రం మరో ఇద్దరు చిన్నారుల మృతదేహాలను జలాశయం నుంచి బయటకు తీశారు. దీంతో మరణాల సంఖ్య 11కు పెరిగింది. ఇంకా గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నామని సబ్ డివిజనల్ ఆఫీసర్ అంజుల్ అయాంక్ మిశ్రా తెలిపారు. ఆరేళ్ల విరాజ్ సోనీ, ఐదేళ్ల తమిళ్ మృతదేహాలను శనివారం వెలికితీశారు. తమిళ్ తండ్రి కామరాజ్, కామరాజ్ మేనల్లుడు మయూరమ్(5)ల జాడ తెలియాల్సి ఉంది. కామరాజ్ ఖమారియాలోని ఆర్డినన్స్ ఫ్యాక్టరీలో పనిచేసేవారు. ఘటన జరిగినప్పుడు 41 మంది ప్రయాణికులు ఉన్నారని వారిలో 28 మందికి కాపాడామని అధికారులు తెలిపారు. ఆగ్రా నుంచి వచ్చిన 20 మంది సైనిక గజ ఈతగాళ్లు సహా 200 మంది అన్వేషణ, సహాయక సిబ్బంది ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్నారు.

బోధనాంశంగా 'మోదీ తత్వం'

- మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో కొత్త కోర్సులు
- ఆర్ఎస్ఎస్, హిందూయిజం పైనా పాఠాలు

వడోదర: గుజరాత్‌లోని బరోడాలో ఉన్న మహారాజా సయాజీరావ్ విశ్వవిద్యాలయంలో బీజేపీ అగ్రనేత, ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనా దక్షతను కీర్తిస్తూ కొత్త బోధనాంశాలను చేర్చారు. జూన్‌తో మొదలయ్యే నూతన విద్యా సంవత్సరంలో బీఏ సోషియాలజీ నాలుగేళ్ల కోర్సును ఆరంభించనున్నారు. ఇందులో నాలుగో ఏడాది పది పేపర్లలో మోదీ నాయకత్వ ప్రతిభ, దేశీయ నాలెడ్జ్ సిస్టమ్, హిందూ రిలీజియస్ స్టడీస్, జాతీయవాదం వంటి పాఠాలను చేర్చారు. రెండేళ్ల సోషియాలజీ పీజీ కోర్సులోనూ ఈ సబ్జెక్టులను పాఠాలుగా బోధించనున్నారు. మాస్టర్స్ కోర్సులో 'సోషియాలజీ ఆఫ్ ప్యాట్రియాటిజం'కోర్సులో మోదీతత్వాన్ని విద్యార్థులు బోధించనున్నారు. పలువురు సంఘ సంస్కర్తలు, సామాజికవేత్తల జీవితవిశేషాలను విడమర్చి చెప్పబోతున్నామని వర్సిటీలో సోషియాలజీ విభాగ సారథి డాక్టర్ వీరేంద్రసింగ్ వెల్లడించారు. ''మీకు నచ్చినా నచ్చకపోయినా ప్రధాని మోదీ రాజకీయ చతురత, నాయకత్వ లక్షణాలను విశదీకరించనున్నాం. మ్యాక్స్ వెబర్, మహాత్మాగాంధీ, మార్టిన్ లూథర్ కింగ్ వంటి మహానాయకుల నాయకత్వలక్షణాలతోపాటు ప్రధాని మోదీకి సంబంధించిన పాఠ్యాంశాలను చాన్నాళ్లపాటు బోధించనున్నాం. డిజిటల్ జాతీయవాదం, పౌరసత్వం, వారసత్వం, ప్రపంచీకరణ, ఉద్యమాలను మోదీ కోణంలో చూపిస్తూ మోదీ తత్వాన్ని విద్యార్థులకు బోధిస్తాం. పాత పెద్దనోట్ల రద్దు, డిజిటల్ విప్లవం, ఫాస్టాగ్, జల్ శక్తి శాఖ ఏర్పాటు, యూపీఐ వంటి విప్లవాత్మక సంస్కరణలు తేవడం వాటి ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధిపొందడం, ఆయా పథకాలకు ప్రజల నుంచి వస్తున్న అమితమైన ఆదరణ వంటి అంశాలను బోధిస్తాం. 'సోషియాలజీ ఆఫ్ ప్యాట్రియాటిజం'కోర్సులో నాలుగు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌ను విద్యాసంవత్సరంలో గరిష్టంగా 15 గంటలే బోధిస్తారు''అని ఆయన వెల్లడించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ క్షేత్రస్థాయి కార్యకలాపాలు, సమాజంపై దాని ప్రభావాలనూ వివరిస్తామని తెలిపారు. డాక్టర్ వీరేంద్ర సింగ్ నీతి ఆయోగ్ లో ప్రజాప్రాజెక్టులను పర్యవేక్షిస్తారు. ఎంఏ విద్యార్థులు గ్రామీణప్రాంతాల్లో చేసిన సర్వేచేశాక వచ్చిన ఫలితాల ఆధారంగా ఇలాంటి వినూత్న పాఠాలను జతచేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. హిందుస్వరాజ్యం గురించి తొలిసారిగా ప్రబోధించిన ఛత్రపతి శివాజీ మహరాజ్, నాటి బరోడా పాలకుడు మహారాజా సయాజీరావ్ గైక్వాడ్–3ల గురించి సహా ఎంతోమంది సంఘసంస్కర్తల పాఠ్యాంశాలనూ కొత్తగా చేర్చామని ఆయన పేర్కొన్నారు.

ప్రసారభారతి చైర్మన్‌గా ప్రసూన్



న్యూఢిల్లీ: ప్రముఖ భారతీయ కవి, గేయ రచయిత, స్క్రీన్‌ప్లే రైటర్, కమ్యూనికేషన్స్ రంగ నిపుణులు ప్రసూన్ జోషికి కీలక పదవి దక్కింది. భారత ప్రభుత్వ రంగ బ్రాడ్‌కాస్ట్ సంస్థ అయిన ప్రసారభారతి చైర్మన్‌గా జోషిని నియమిస్తూ కేంద్ర సమాచార, ప్రసారశాఖ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. సాహిత్యం, వాణిజ్య ప్రకటనలు, సినిమా, ప్రజాసంబంధాలు ఇలా విభిన్న రంగాల్లో ప్రసూన్ తనదైన ముద్రవేశారు. సమకాలీన భారతీయ మీడియా రంగంలో ప్రభావవంతమైన రచనలు చేస్తూ సాంస్కృతిక భిన్నత్వాన్ని కాపాడుతూనే ఆయన భిన్నరంగాలకు సేవచేస్తున్నారని కేంద్రం ఒక ప్రకటనలో పేర్కొంది. ''ప్రసూన్ సారథ్యంలో ప్రసారభారతి మరింత శక్తివంతంగా, కొత్త సృజనాత్మక కార్యక్రమాలతో దూసుకుపోవడం ఖాయం. ఈ సందర్భంగా ప్రసూన్‌కు నా శుభాకాంక్షలు''అని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కొనియాడారు. ప్రసారభారతి చైర్మన్‌గా నియమించకముందు వరకూ ప్రసూన్ 2017 ఆగస్ట్ నుంచి ముంబైలోని కేంద్ర సినిమా సర్టిఫికేషన్ బోర్డ్(సీబీఎఫ్‌సీ)కి చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఇన్నేళ్లు సీబీఎఫ్‌సీ చైర్మన్‌గా కొనసాగిన తొలి వ్యక్తిగా ఈయన రికార్డ్ సృష్టించారు. అమెరికాకు చెందిన దిగ్గజ ప్రకటన సంస్థ మెక్‌క్యాన్ ఎరిక్సన్‌కు అనుబంధ సంస్థ అయిన మెక్‌క్యాన్ వరల్డ్ గ్రూప్(ఆసియా పసిఫిక్)కు ఈయన చైర్మన్‌గా, మెక్‌క్యాన్ వరల్డ్ గ్రూప్ ఇండియాకు సీఈఓగా పనిచేశారు. 11 ఏళ్ల క్రితం కేంద్రప్రభుత్వం ఈయనను పద్మశ్రీతో సత్కరించింది.

NPCI
भारतीय राष्ट्रीय भुगतान निगम
NATIONAL PAYMENTS CORPORATION OF INDIA
ALWAYS FORWARD
BHIM
BHARAT INTERFACE FOR MONEY
భారత్ యొక్క సొంత
పేమెంట్స్ యాప్
BHIM appతో చేయండి పే.
ఇది మాహి వే.
BHIM
Payment Successful
₹20
SCAN & PAY
BHIM UPI
పొందండి ₹20 క్యాష్‌బ్యాక్,
₹20 లేదా అంతకంటే ఎక్కువ మొదటి పేమెంట్‌పై.
Download Now
*కొత్త యూజర్‌కు మాత్రమే వర్తిస్తుంది. నియమ నిబంధనలు వర్తిస్తాయి.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

అర్హులపై వేటు.. అనర్హులకు చోటు!

జాలర్లకిచ్చే వేట నిషేధ భృతిని కొట్టేసేందుకు టీడీపీ నేతల కుట్ర

- ఇసుక బోట్లు సైతం చేపల బోట్లుగా నమోదు
- నేతల ఒత్తిళ్లతో మత్స్యకారులు కాని వారికి అర్హుల జాబితాలో చోటు
- తొలి ఏడాది భృతి ఎగ్గొట్టిన బాబు సర్కారు
- రెండో ఏడాది అరకొరగా జమ
- ఈ ఏడాది పార్టీ కార్యకర్తలకు సమర్పణ
- అనర్హులపై అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో ఫిర్యాదులు

సాక్షి, అమరావతి: చంద్రబాబు సర్కారు గంగపుత్రుల నోట్లో మట్టికొడుతోంది. సముద్రంపై చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు దక్కాల్సిన సంక్షేమ ఫలాలను టీడీపీ కార్యకర్తలకు పప్పుబెల్లాల్లా పంచిపెడుతోంది. అధికారంలోకి రాగానే చేపల వేటకు వెళ్లే ప్రతి మత్స్యకారునికి వేట విరామం వేళ ఏటా రూ.20 వేల చొప్పున నిషేధ భృతి చెల్లిస్తామన్న హామీని చంద్రబాబు సర్కారు తొలి ఏడాది తుంగలో తొక్కింది. రెండో ఏడాది అరకొరగా విదిల్చింది. ఈ ఏడాది మాత్రం అడ్డగోలుగా పార్టీ కార్యకర్తలను వేటకు వెళ్లే మత్స్యకారులుగా నమోదు చేసి వేట నిషేధ భృతిని కాజేసేలా కుట్రలకు తెరతీశారు. మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అండదండలతోనే టీడీపీ నేతలు దోపిడీకి తెరతీసినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అర్హుల సంఖ్యను భారీగా పెంచి

రాష్ట్రంలోని 555 సముద్ర తీర మత్స్యకార గ్రామాల్లో 8.50 లక్షల మత్స్యకార కుటుంబాలుండగా.. 1.60 లక్షల కుటుంబాలు చేపల వేటపైనే ఆధారపడ్డాయి. 2023–24లో వేటకు వెళ్లే మత్స్యకార బోట్లు 23,209 ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 29,252కు చేరింది. వాస్తవంగా మెకనైజ్డ్ బోట్లకు 18 మీటర్లకు పైబడి పొడవు ఉంటే 10 మంది, 18 మీటర్ల కంటే తక్కువ ఉంటే 8 మంది, మోటార్ బోట్లపై ఆరుగురు, ఇంజిన్‌లేని సంప్రదాయ బోట్లపై ముగ్గురు చొప్పున సిబ్బందికి వేట నిషేధ భృతి ఇవ్వాల్సిఉంది. ఈ పథకం మెకనైజ్డ్ బోటు యజమానులకు వర్తించదు. రిజిస్ట్రేషన్ కలిగిన బోట్లపై మార్చి 31 నాటికి 18–60 ఏళ్ల మధ్య వయసున్న వారికి వర్తిస్తుంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వేట నిషేధ భృతిని పూర్తిగా ఎగ్గొట్టారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి 1.29 లక్షల మంది అర్హత పొందగా.. వారి ఖాతాల్లో అరకొరగా జమ చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో అర్హుల జాబితాలో భారీగా అనర్హులను చేర్చి 29,252 బోట్లపై 1.57 లక్షల మంది ఆధారపడినట్టుగా లెక్కేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో 28,677 బోట్లపై 1.52 లక్షల మంది అర్హులున్నట్టుగా లెక్కతేల్చారు. అయితే, సోషల్ ఆడిట్ సందర్భంగా అనకాపల్లి, విశాఖ, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో జాబితాల్లోని పేర్లపై పెద్దఎత్తున ఫిర్యాదులొచ్చాయి. నిజమైన లబ్ధిదారులను కాదని మైదాన ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు కాని టీడీపీ అభిమానులు, కార్యకర్తలను జాలర్లుగా చిత్రీకరిస్తూ జాబితాల్లో నమోదు చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి.

లేని బోట్లను ఉన్నట్టుగా చిత్రీకరించి..

ఫిషింగ్ బోటు రిజిస్ట్రేషన్, యాజమాన్య మార్పిడి, మరమ్మతుల అనుమతులు వంటి ప్రక్రియల్లో బ్రోకర్ల దందా సాగింది. టీడీపీ ఎమ్మెల్యేలు, నేతల సిఫార్సుల మేరకు ఇసుక బోట్లను సైతం చేపల బోట్లుగా నమోదు చేయడమే కాకుండా మూలన పడిన, వినియోగంలో లేని బోట్లను మనుగడలో ఉన్నట్టు రిజిస్ట్రేషన్ చేయించారని చెబుతున్నారు. లేని బోట్లను సైతం ఉన్నట్టుగా చిత్రీకరిస్తూ వాటిపై మత్స్యకారులు ఆధారపడినట్టుగా నమోదు చేయించారని చెబుతున్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో వేట బోట్ల రిజిస్ట్రేషన్లలో భారీగా సొమ్ములు చేతులు మారినట్టుగా తెలుస్తోంది. ఈ ఒక్క ఏడాదిలోనే 3 వేలకు పైగా బోట్లను కొత్తగా రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ బోట్లపై నిబంధనల మేరకు 6నుంచి 20 మంది వరకు నమోదు చేయాల్సి ఉండగా.. మైదాన ప్రాంతాలకు చెందిన టీడీపీ కార్యకర్తల పేర్లను ఈ జాబితాల్లో చేర్చి అర్హులుగా చిత్రీకరిస్తున్నారు.

రూ.60 వేల బోటుపై.. రూ.1.20 లక్షలు కొట్టేసేలా..

సంప్రదాయ బోట్ల పేరిట కూడా నిధులు కొట్టేసేందుకు సైతం టీడీపీ నేతలు కుట్ర పన్నినట్టు చెబుతున్నారు. వాస్తవానికి సంప్రదాయ బోటు తయారీకి రూ.60 వేలు ఖర్చవుతుందని అంచనా. ఆ బోటును ఇంజిన్ బోటుగా చిత్రీకరించి.. ఒక్కో బోటుపై ఆరుగురు చొప్పున చేపల వేటకు వెళ్తున్నట్టు లెక్కలు చూపి ఏకంగా ఒక్కో బోటుపై రూ.1.20 లక్షల నిషేధ భృతిని దోచేందుకు కుట్ర చేశారని చెబుతున్నారు. 'మీకింత.. మాకింత' అనే ఒప్పందాలతో స్థానిక మత్స్యశాఖ అధికారులతో టీడీపీ నేతలు బేరసారాలు సాగిస్తూ అనర్హులతో జాబితాలు తయారు చేయించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది అర్హత పొందిన వారికి రూ.300 కోట్లకు పైగా జమ చేయనుండగా.. కనీసం రూ.50 నుంచి రూ.60 కోట్లు అనధికారిక బోట్లు, మత్స్యకారేతరుల పేరిట దారి మళ్లించేందుకు పథక రచన చేసినట్టు చెబుతున్నారు. ఈ భారీ కుంభకోణంపై ఇటీవల విశాఖలోని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయాన్ని మత్స్యకారులు చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు.

విజిలెన్స్ విచారణ జరపాలి

అర్హుల జాబితాలో అవకతవకలు జరిగాయి. బోట్ల రిజిస్ట్రేషన్, యాజమాన్య మార్పిడి పేరుతో పెద్దఎత్తున అవినీతి జరుగుతోంది. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిధిలోనే అనర్హులను పెద్దఎత్తున అర్హుల జాబితాల్లో చేర్చారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరిపి.. వాస్తవంగా వేటకు వెళ్లే వారికి మాత్రమే నిషేధ భృతిని చెల్లించాలి.

– వంకా గురుమూర్తి, అధ్యక్షుడు, రాష్ట్ర మత్స్యకార కార్మిక సంఘం

క్లుప్తంగా...

ఇష్టకామేశ్వరి గుడికి రాకపోకలు తాత్కాలిక నిలిపివేత

శ్రీశైలం ప్రాజెక్టు: నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయానికి రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అటవీ సిబ్బంది తెలిపారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద వాహన డ్రైవర్లు, అటవీ సిబ్బందికి మధ్య శనివారం ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుని భక్తులకు ఇబ్బంది కలిగించారు. దీంతో చేసేదిలేక భక్తులకు దర్శన టికెట్ సొమ్మును వెనక్కి ఇచ్చేశారు. గొడవ సద్దుమణిగే వరకు ఆలయానికి రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అటవీ సిబ్బంది తెలిపారు.

సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

కేసు నమోదు చేయకపోతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టీకరణ

తాడేపల్లి సీఐకి ఫిర్యాదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తాడేపల్లిరూరల్: మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం చంద్రబాబుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ నాయకుడు ఎ.నారాయణమూర్తి, ఎస్సీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఫిర్యాదు చేశారు. దీనిపై తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు స్పందిస్తూ.. సీఎం ఎక్కడ మాట్లాడితే అక్కడ ఫిర్యాదు చేయాలని, ఇక్కడ కేసు నమోదు చేయబోమని చెప్పారని నారాయణమూర్తి, కనకారావు తెలిపారు. ఎవరు ఫిర్యాదు చేసినా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీసుల బాధ్యతని, ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తాడేపల్లి పోలీసులపై వైఎస్సార్‌సీపీ న్యాయపోరాటం చేస్తుందని స్పష్టంచేశారు.

గ్యాస్ ధర పెంపును ఉపసంహరించుకోవాలి: సీపీఎం, సీపీఐ

సాక్షి, అమరావతి: వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై పెంచిన రూ.993.50 అదనపు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. గ్యాస్ కొరతతో ఇప్పటికే అనేక హోటళ్లు మూత పడ్డాయని, వందలాది మంది ఉపాధి కోల్పోయారని శనివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, గ్యాస్ ధరలు తగ్గించే వరకు ప్రజలు ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

7, 8 తేదీల్లో కలెక్టర్ల సదస్సు

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 7, 8 తేదీల్లో కలెక్టర్ల సదస్సు జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. సదస్సుల్లో జీఎస్‌డీపీ, బడ్జెట్ లక్ష్యాలతో పాటు శాంతి భద్రతలపై సీఎం సమీక్షించనున్నారని పేర్కొన్నారు.

ప్రపంచకప్ జట్టుకు శ్రీచరణి ఎంపిక

ఎర్రగుంట్ల: వైఎస్సార్ కడప జిల్లాలోని డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఉద్యోగి నల్లపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె, మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి ప్రపంచకప్‌లో పాల్గొనే భారత మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైంది. ఈ విషయాన్ని శ్రీచరణి వ్యక్తిగత కార్యదర్శి, మామ కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ ఏడాది జూన్ నెలలో ఇంగ్లండ్‌లో జరగనున్న ఐసీసీ మహిళల టీ–20 ప్రపంచకప్–2026లో శ్రీచరణి పాల్గొంటుందన్నారు. శ్రీచరణికి ఆర్టీపీపీ ఉద్యోగులు అధికారులు, కార్మికులు అభినందనలు తెలియజేశారు.

అయినోళ్లకు 'కోట్లు' ప్రసాదం

▶ మొదటి పేజీ తరువాయి

ఉమ్మడిగా టెండర్లు పిలిచేందుకు రెండు రోజుల క్రితం దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆలయాల ఈవోలతో సమావేశం నిర్వహించారు. తొలి విడతలో ఏడు గుళ్లలో క్లీనింగ్ పనుల కోసం ఉమ్మడిగా టెండర్లు నిర్వహించడం ద్వారా రెండేళ్ల కాలానికి దాదాపు రూ.100 కోట్ల విలువైన పనులను దక్కించుకున్న ఆ సంస్థకు సగానికి సగం మిగులుతుందని అధికార వర్గాల్లో చర్చ ఉంది. తాజాగా 15 గుళ్లకు కూడా ఉమ్మడి టెండర్లు ద్వారా మరో రూ.వంద కోట్లకు పైబడి పనులను ఆ సంస్థకే కట్టబెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది.

నాడు నిబంధనలు మార్చి కట్టబెట్టేశారు

- గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఏ గుడిలో క్లీనింగ్ పనుల టెండర్లు ఆ గుడి స్థాయిలో వేర్వేరుగా జరిగేవి. చంద్రబాబు ప్రభుత్వం రాగానే ఆ విధానాన్ని మార్చి.. సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ దుర్గగుడి, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం ఆలయాలకు ఉమ్మడిగా టెండర్లు నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడు ప్రధాన ఆలయాలు రూ.60 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు వార్షికాదాయం కలిగి, జాయింట్ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉన్నాయి. ఇప్పుడు ఉమ్మడిగా టెండర్ల నిర్వహణకు కసరత్తు చేస్తున్న 15 ఆలయాలకు ఏటా రూ.10 కోట్లకు పైబడి ఆదాయం ఉంటోంది. ఇవి డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉన్నాయి. ఒకే సంస్థకు ఇలా ముఖ్యమైన ఆలయాల క్లీనింగ్ పనులు అప్పగించడం చూస్తుంటే ఇది ప్రభుత్వ పెద్దల పనే అని స్పష్టమవుతోంది.
- తొలుత ఏడు ఆలయాలను అప్పగించేందుకు గత ఏడాది మే నెలలో దేవదాయ శాఖ టెండర్లు నిర్వహించింది. ఆ టెండర్లలో పేర్కొన్న నిబంధనలు ప్రభుత్వ పెద్దలకు కావాల్సిన ఆ సంస్థకు అనుకూలంగా లేవని తేలడంతో ఏకంగా ఆ టెండరునే రద్దు చేశారు. తిరిగి నిబంధనలు సవరించి, జూన్‌లో మళ్లీ టెండర్లు పిలిచారు. అందులో పద్మావతి హాస్పిటాలిటీస్ సంస్థనే ఎల్–1గా నిలిచింది.
- మరోవైపు.. అప్పుడు ఏడు గుళ్లకు కలిపి ఉమ్మడిగా టెండర్లు నిర్వహించే ప్రక్రియలో కేవలం పెద్ద సంస్థలే పాల్గొనే అవకాశం ఉండేలా నిబంధనలు మార్చడంతో అంతకుముందు ఆయా గుళ్లలో వేర్వేరుగా క్లీనింగ్ పనులు నిర్వహించిన సంస్థలు పోటీలో పాల్గొనే అర్హత కోల్పోయాయి. ఉమ్మడి టెండర్ల విధానంలో పోటీ తగ్గడంతో పెద్ద సంస్థలు అధిక ధరకు పొందేలా ప్రభుత్వమే మార్గనిర్దేశం చేస్తోంది.
- గుళ్లలో పారిశుద్ధ్య పనుల్లో నాణ్యత పెంచేందుకే ఉమ్మడి టెండర్లు నిర్వహించినట్టు ప్రభుత్వం చెప్పుకుంటుండగా.. వాస్తవానికి పనుల నాణ్యత తగ్గిపోయిందని దేవదాయ శాఖ అధికార వర్గాలు చెబుతున్నాయి. 20 రోజుల క్రితం విజయవాడ దుర్గ గుడి పరిధిలోని వాష్‌రూంలో ఒక వ్యక్తి చనిపోతే నాలుగు రోజుల తర్వాత ఆ విషయం గుర్తించడం గమనార్హం. అంటే నాలుగు రోజుల పాటు అక్కడ పారిశుద్ధ్య పనులే చేపట్టలేదని స్పష్టమవుతోంది. సరైన పర్యవేక్షణ ఉండి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి ఉంటే వెంటనే ఆ ఘటన వెలుగు చూసేదని భక్తులు చెబుతున్నారు.
- ఇప్పటికే కట్టబెట్టిన ఏడు ఆలయాలతో పాటు కొత్తగా మరో 15 ఆలయాల్లో పారిశుద్ధ్య పనులను ఒకే సంస్థకు అప్పగిస్తే పనుల పర్యవేక్షణ తగ్గిపోతుందని అధికార వర్గాలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

'చేనేత'లో అవినీతి మేత!

బిల్లుల చెల్లింపుల నుంచి బదిలీల వరకు అంతా అవినీతిమయం

- సీఐడీ విచారణ ఎదుర్కొన్న ఆప్కో మాజీ చైర్మన్‌కు రూ.కోట్ల చెల్లింపులు
- ఆప్కో కార్యాలయ ఆధునీకరణ నిధులూ పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు
- బదిలీలు, డిప్యుటేషన్లకు రూ.లక్షల్లో వసూళ్లు
- ఈ తతంగంపై గవర్నర్, సీఎస్‌లకు పలువురు ఫిర్యాదు!

సాక్షి, అమరావతి: రాష్ట్ర చేనేత, జౌళి శాఖలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపుల నుంచి బదిలీలు, డిప్యుటేషన్ల వరకు అంతా అధికారులు, అధికార నాయకుల ఇష్టారాజ్యంగా జరుగుతోంది. ఈ తతంగంపై పలువురు ఏకంగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. టీడీపీ నేత గుజ్జుల శ్రీనివాసులు ఆప్కో చైర్మన్‌గా పనిచేసిన సమయంలో అక్రమంగా పవర్‌లూమ్ క్లాత్‌ను హ్యాండ్‌లూమ్ పేరుతో సరఫరా చేయడంపై సీఐడీ విచారణ జరిగింది. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన చంద్రబాబు ప్రభుత్వం.. తాజాగా కోట్లాది రూపాయలు చెల్లింపులు జరపడం వెనుక కీలక అధికారుల నుంచి పలువురు నాయకుల వరకు వాటాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

బదిలీలకు వసూళ్లు.. ఇవ్వలేదంటే వేధింపులు!

అలాగే, ఉద్యోగులు, సిబ్బంది బదిలీలు, డిప్యుటేషన్లకు కూడా చేనేత, జౌళి శాఖలోని ఓ కీలక అధికారి యథేచ్ఛగా వసూళ్ల దందా సాగిస్తున్నట్లు సమాచారం. అలా వసూలు చేసిన మొత్తాలను అవుట్‌సోర్సింగ్‌లో నియమించిన వ్యక్తిగత సహాయకులు, బంధువుల ఖాతాల్లో జమ చేయించినట్లు తెలిసింది. అడిగిన సొమ్ము ఇవ్వకపోతే వేధింపులు తప్పవని సిబ్బంది వాపోతున్నారు. రాయలసీమ జిల్లాల్లోని ముగ్గురు అధికారులకు రావాల్సిన న్యాయమైన పదోన్నతులు ఇచ్చేందుకు కూడా రూ.2 లక్షల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం. బదిలీలపై నిషేధం ఉన్న సమయంలో ఒక జిల్లా స్థాయి అధికారిని బదిలీ చేయడం, మరో జిల్లా అధికారిని కలెక్టర్ సిఫారసులకు కూడా వక్రభాష్యం చెప్పి బదిలీతో పాటు సస్పెండ్ చేయించడం వంటి చర్యలు ఆ శాఖలో తీవ్ర దుమారం రేపాయి. ఇప్పటి వరకు ఏకంగా ఐదుగురు జనరల్ మేనేజర్లను మార్చడం, 23 మంది సిబ్బందిని సస్పెండ్ చేయడం వంటి దారుణాలకు పాల్పడ్డారని సిబ్బంది ఆరోపిస్తున్నారు.

నిధులూ పక్కదారి..?

ఇక, ఆప్కో ప్రధాన కార్యాలయం ఆధునీకరణ పేరుతో భారీగా నిధులు మింగేసినట్లు ఆరోపణలున్నాయి. జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం జిల్లా స్థాయిలో కార్యక్రమాలకు సరిగ్గా విడుదల చేయకుండా 'వెనకేసినట్లు' తెలిసింది. రూ.8 కోట్ల విలువైన చేనేత వస్త్రాలను హైదరాబాద్‌లోని వ్యాపారికి బిల్లు, ఇన్వాయిస్ లేకుండా అప్పగించడంతో.. ఆ సొమ్ము ఇప్పటికీ ఆప్కోకు జమకాలేదని సిబ్బంది చెబుతున్నారు. చేనేత, జౌళి శాఖ, ఆప్కోలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పలువురు 37 కీలక ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

వ్యవసాయ యాంత్రీకరణలో కమీషన్ల దందా

▶ మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. ఆచరణకు వచ్చేసరికి రూ.129 కోట్లతో 25 వేల వ్యక్తిగత పరికరాలు, 875 డ్రోన్లు పంపిణీ చేశారు. కమీషన్ల కోసం అవసరం లేని పరికరాలను అంటగట్టారని రైతుల నుంచి విమర్శలు రాగా, టెండర్ నిబంధనలను తారుమారుచేసి అస్మదీయ కంపెనీలకు కిసాన్ డ్రోన్ల కాంట్రాక్టు కట్టబెట్టారంటూ అర్హతగల కంపెనీలు కోర్టులను ఆశ్రయించాయి. తొలి ఏడాది బిల్లుల చెల్లింపులో 15–20 శాతం కమీషన్ (రూ.25 కోట్లకుపైగా) అధికారులతో కలిసి అచ్చెన్న బృందం దండుకుందన్న ఆరోపణలు వచ్చాయి.

కమీషన్ల కోసం చైనా ఉత్పత్తులకు పచ్చజెండా

2025–26 సీజన్‌లో రూ.240 కోట్లతో ఎఫ్‌పీవోలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు వెయ్యి, ఇంజనీరింగ్ పట్టభద్రులకు 75 కిసాన్ డ్రోన్లు, సీహెచ్‌సీలకు 164 హైకాస్ట్ మిషనరీ, 1,050 ట్రాక్టర్లతో పాటు 40 వేలకు పైగా వ్యక్తిగత పరికరాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కంపెనీల నుంచి పర్సంటేజ్‌లు వసూలు చేసి ఇవ్వాలంటూ ఒత్తిడి తెస్తున్నారంటూ ఆరోపించిన ఏపీ ఆగ్రోస్ జీఎం రాజమోహన్‌ను బదిలీచేసి విజిలెన్స్ నివేదికను తొక్కిపెట్టేశారు. నోడల్ ఏజెన్సీగా ఏపీ ఆగ్రోస్‌ను తప్పించి వ్యవసాయశాఖకు అప్పగించారు. తొలి ఏడాది పరికరాల పంపిణీకి ముందు కమీషన్లు దండుకోగా, రెండో ఏడాది ఎంపానల్‌మెంట్‌కు ముందుగానే కంపెనీలతో బేరసారాలు సాగించారు. డ్రోన్లతోపాటు వ్యక్తిగత పరికరాల విలువలో 20–25 శాతం ఇవ్వాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఓ బినామీ డీలర్ ద్వారా కంపెనీల నుంచి కమీషన్ దండుకుంటున్నారని సమాచారం. ఈ పథకం కింద అనేక ఉత్పత్తులను చైనా నుంచి ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా సరఫరా చేసేందుకు పచ్చజెండా ఊపారు. దేశీయ ఉత్పత్తులతో పోలిస్తే వీటి సామర్థ్యం, ధర తక్కువే అయినా.. భారతీయ ఉత్పత్తుల ధరలకే కోట్‌చేసిన కంపెనీలతో ఎంపానల్‌మెంట్ చేసుకున్నారు. వీటిలో ప్రధానంగా బ్యాటరీ స్ప్రేయర్లు, హైప్రెజర్ నాప్‌సాక్ స్ప్రేయర్లు, పవర్ వీడర్/రీపర్, బ్రష్ కట్టర్, హార్వెస్టర్, రోటో టిల్లర్, బేలర్లు, చాప్ కట్టర్లు వంటివి ఉన్నాయి. పవర్ వీడర్లు పూర్తిగా చైనా నుంచే వస్తున్నాయి. చైనాకు చెందిన పవర్ వీడర్ ఎమ్మార్పీ రూ.36 వేలు కాగా, స్కామ్‌లో రూ.57,500గా, రూ.18 వేలున్న బ్రష్‌కట్టర్ ధరను రూ.25 వేలుగా నిర్దేశించారు.

పనితీరుతో పనిలేదు

రైతులకు పంపిణీ చేసే పరికరాల పనితీరును తప్పనిసరిగా పరీక్షించాల్సి ఉన్నా అలాంటిదేమీ జరగడం లేదు. మన హార్వెస్టర్ల ద్వారా వరికోతలు చేస్తే ధాన్యం నష్టం 1.5 శాతం నుంచి 2 శాతం ఉంటే.. చైనా హార్వెస్టర్ ఉపయోగిస్తే ఈ నష్టం 7.5 శాతం ఉంటుందని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నా చైనా పరికరాలకే మొగ్గుచూపుతున్నారు. రైతులు డిమాండ్ చేస్తున్నారనే సాకుతో సామర్థ్యం లేని పరికరాలను నేరుగా చైనా నుంచి డెలివరీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తగ్గిన జీఎస్టీ మేరకు కంపెనీలు కోట్‌చేసే ధరలు తగ్గాలి. కానీ అలా జరగడం లేదు. ఉదాహరణకు ఏపీ ఆగ్రోస్ ద్వారా ఇటీవల పిలిచిన టెండర్‌లో స్ప్రేయర్లకు 12 శాతం జీఎస్టీతో ఎల్1 కోట్‌చేసిన ధర రూ.23 వేలు. ఇదే స్ప్రేయర్లను నేడు 5 శాతం జీఎస్టీతో కలిపి కమిటీ ఆమోదించిన ధర రూ.26 వేలు. ఇలా అడ్డగోలుగా ధరలు పెంచడం వెనుక భారీ కుంభకోణం ఉంది. ఈసారి రూ.80 కోట్ల వరకు దండుకోవాలన్న లక్ష్యంతో ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. యాంత్రీకరణ పేరిట జరుగుతున్న దోపిడీకి అడ్డుకట్ట వేయాలంటూ పలు దేశీయ కంపెనీలు ప్రధానితో పాటు కేంద్ర వ్యవసాయశాఖకు ఫిర్యాదు చేశాయి. కాగా, ఆన్‌లైన్‌లో పిలవాల్సిన టెండర్లను పూర్తిగా ఆఫ్‌లైన్‌లో పిలిచారు. ఇక్కడ పరీక్ష నివేదికలు, ధరల కొటేషన్లు, స్పెసిఫికేషన్లు వంటి పత్రాలను అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకునే వీలు కల్పించారు. అదే ఆన్‌లైన్‌లో పిలిస్తే ఒకసారి అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్‌లను ఇష్టానుసారంగా మార్పులు చేర్పులు చేయడం సాధ్యం కాదు. తమకు పర్సంటేజ్‌లు భారీగా ఇచ్చే కంపెనీలకు మేలు చేసేందుకే ఈ విధంగా ఆఫ్‌లైన్‌లో టెండర్లు పిలిచారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

సింగిల్ బిడ్‌కే సై..

▶ మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు వస్తున్నాయి. కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, తిరుపతి జీజీహెచ్‌ల్లో పీపీపీ క్యాథ్‌ల్యాబ్‌లకు ఇటీవల వైద్యశాఖ టెండరు పిలిచింది. కాకినాడ జీజీహెచ్‌కు గత ప్రభుత్వంలోనే దాదాపు రూ.7 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌ను సమకూర్చారు. అంటే కాకినాడలో ప్రైవేట్ సంస్థ దీన్ని ఆపరేషన్, మెయింటెనెన్స్ చేస్తే చాలు.. మిగిలిన చోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థే క్యాథ్‌ల్యాబ్ సమకూర్చి సేవలు అందించాలి. జనవరిలో తొలిసారి టెండరు పిలిచి రద్దుచేశారు. రెండోసారి పిలిచిన టెండరులో ఇప్పటికే పలు జీజీహెచ్‌ల్లో క్యాథ్‌ల్యాబ్ సేవలు అందిస్తున్న సంస్థ మాత్రమే బిడ్ వేసింది. బిడ్‌ను వైద్యశాఖ ఆమోదించింది. ఇక కాంట్రాక్టు అవార్డ్ చేయడమే తరువాయి.

అస్మదీయుడికి మేలు చేసేందుకు..

కాకినాడ జీజీహెచ్‌లో రూ.కోట్ల విలువైన పరికరాన్ని గత ప్రభుత్వమే సమకూర్చింది. ఇలా అప్పట్లో అనంతపురం, కర్నూలు జీజీహెచ్‌లకు సమకూర్చిన క్యాథ్‌ల్యాబ్‌లను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నారు. వీటిలో రోగులకు అందించే సేవలకు ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తుంది. గుండె సమస్యల బాధితులకు యాంజియో, స్టెంట్లు వేయడం, వివిధ రకాల చికిత్సలకు రూ.1.50 లక్షల వరకూ బిల్లులు వస్తున్నాయి. ఇలా కర్నూలులో మూడునెలలకు రూ.కోటి వరకూ నిధులు సమకూరుతున్నాయి. అనంతపురంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉంటోంది. ఈ లెక్కన పరిశీలిస్తే ఒక్కోచోట నెలకు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ ఆదాయమే ఉంటోంది. అయితే, కాకినాడ క్యాథ్‌ల్యాబ్‌ను ప్రభుత్వమే నిర్వహించడానికి ఎంతో మెరుగైన అవకాశాలున్నప్పటికీ దీనితో పాటు, మిగిలిన చోట్ల పీపీపీలో అస్మదీయ సంస్థకు కట్టబెట్టాలని ప్రభుత్వం పెద్దలు నిర్ణయించారు. దీంతో 'ముఖ్య'నేత కార్యాలయం డైరెక్షన్ మేరకు వైద్యశాఖ ప్రతిపాదనలు సిద్ధంచేసినట్లు తెలిసింది. డీఎంఈలో తొలుత రూపొందించిన ప్రతిపాదనల్లో కాకినాడ కాంట్రాక్టు దక్కించుకునే సంస్థ ఫెసిలిటీ చార్జ్ కింద నెలకు రూ.6 లక్షల మేర ఆస్పత్రికి చెల్లించాలని, ఇతర నిబంధనలు కఠినంగా రూపొందించారు. అయితే, ఆ నిబంధనలు కాంట్రాక్టర్‌కు మేలు చేసేలా లేవని, నిబంధనల్లో పెద్దఎత్తున మార్పులు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్, మెయింటెనెన్స్ చేస్తూ ఆస్పత్రికి కాంట్రాక్టు సంస్థ నెలకు రూ.3 లక్షలు చెల్లిస్తే చాలని మార్చడంతో, అస్మదీయ సంస్థ రూ.వెయ్యి మేర అదనంగా కోట్ చేసినట్లు తెలుస్తోంది. ఏఎస్ఆర్, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, పోలవరం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల నుంచి రోగుల తాకిడి ఎక్కువగా ఉండే కాకినాడ జీజీహెచ్‌లో నెలకు రూ.30 లక్షలకు పైగానే విలువైన క్యాథ్‌ల్యాబ్ సేవలు అందించే వీలుంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఇలా పదేళ్లకు రూ.40 కోట్ల మేర కాంట్రాక్టు సంస్థకు ఆదాయం సమకూరే అవకాశం ఉంటే, కేవలం 10 శాతంలోపే ఆస్పత్రికి ఫెసిలిటీ చార్జ్ చెల్లించనుంది.

సింగిల్ బిడ్ వచ్చినా ఆమోదం..

ఈ నేపథ్యంలో.. ప్రభుత్వ పెద్దలు వైద్యారోగ్య శాఖను ఆదాయ వనరుగా మార్చేసుకున్నారని పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. అస్మదీయ, కమీషన్ల డీల్ కుదుర్చుకున్న సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టడానికి అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. సాధారణంగా సింగిల్ బిడ్ వస్తే టెండరును రద్దుచేసి, మళ్లీ టెండరుకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ, ఇందుకు విరుద్ధంగా ప్రస్తుత క్యాథ్‌ల్యాబ్ టెండరులో అస్మదీయ సంస్థ దాఖలు చేసిన ఒక్క బిడ్‌నే ఆమోదించి కాంట్రాక్టును అవార్డు చేయడానికి ప్రభుత్వం చకచకా పావులు కదుపుతోంది. ఇప్పుడు వైద్య వర్గాల్లో ఈ బాగోతం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

విద్యుత్ కోతలకు 'సాంకేతిక' సాకులు

▶ మొదటి పేజీ తరువాయి

శనివారం డిస్కంల సీఎండీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విద్యుత్ కోతలకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదన్నారు.

గత ప్రభుత్వంలో ఇబ్బంది లేదే

2023 మే నెలలో భానుడి భగభగలు, వర్షాలు, ఈదురుగాలులు వంటి విపత్తుల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఎండల వల్ల అవుట్‌డోర్ వర్క్స్ ఆపేశారు. ఇళ్లల్లో ఏసీలు, ఎయిర్ కండిషనర్ల వినియోగం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై ఊహించని భారం పడింది. రోజుకి విద్యుత్ వినియోగం 255 మిలియన్ యూనిట్లకు చేరింది. అయినా అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. కరెంట్ వాడకం రోజురోజుకూ పెరిగినా గ్రిడ్ వ్యవస్థ దాదాపు స్థిరంగా ఉండేలా చూసింది. వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందే ఊహించి ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచింది. దీంతో వేసవిలో కూడా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించింది.

క్లుప్తంగా...

అమెరికాలో బాపట్ల యువకుడు మృతి

చేజర్ల విష్ణువర్ధన్‌రెడ్డి

బాపట్ల: అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న బాపట్ల యువకుడు చేజర్ల విష్ణువర్ధన్‌రెడ్డి(33) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. బీటెక్ వరకు బాపట్లలో చదివిన అతడు అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసి పదేళ్లుగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో స్థిరపడ్డాడు. గతేడాది బాపట్లలో అతడికి వివాహమైంది. విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి చేజర్ల నారాయణరెడ్డి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ప్రశాంతంగా ఐసెట్

సాక్షి, అమరావతి/మద్దిలపాలెం: రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన ఏపీ ఐసెట్‌కు 26,219 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 23,198 మంది హాజరయ్యారు. 88.47 శాతం హాజరు నమోదయిందని ఉన్నత విద్యా మండలి ఓ ప్రకటనలో తెలిపింది.

రేపు లా సెట్

ఏపీ లా సెట్ పరీక్షను సోమవారం నిర్వహిస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి తెలిపింది.

బీమాలో ఇక ఆటోమేటిగ్గా 100 శాతం ఎఫ్‌డీఐలు

న్యూఢిల్లీ: బీమా రంగంలోకి ఆటోమేటిక్ పద్ధతిలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం బ్రోకింగ్ సంస్థలు సహా ఇంటర్మీడియటరీలు, బీమా కంపెనీల్లోకి 100 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఉంటుంది. అయితే, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) మాత్రం 20 శాతం పరిమితి అమలవుతుంది. ఈ మేరకు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ (ఫెమా) 2026 నిబంధనలను సవరించారు. బీమా రంగంలో ఆటోమేటిక్ మార్గంలో ఎఫ్‌డీఐలను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచడానికి సంబంధించిన సబ్‌కా బీమా సబ్‌కీ రక్షా బిల్లు 2025ని డిసెంబర్ 2025లో పార్లమెంటు ఆమోదించింది. ఆ తర్వాత 2026 ఫిబ్రవరిలో కేంద్ర వాణిజ్య శాఖలో భాగమైన పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) దీన్ని నోటిఫై చేసింది. మరోవైపు, 10 శాతం వరకు చైనా వాటాలున్న విదేశీ కంపెనీలు భారత్‌లో ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెట్టేందుకు వెసులుబాటు కల్పిస్తూ కూడా ఆర్థిక శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం చైనా/హాంకాంగ్ పెట్టుబడులు 10 శాతం వరకు ఉన్న విదేశీ కంపెనీలు, భారత్‌లో ఎఫ్‌డీఐలకు అనుమతి ఉన్న రంగాల్లో, ఆటోమేటిక్ మార్గంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. చైనా, హాంకాంగ్‌లతో పాటు భారత్‌తో సరిహద్దులు పంచుకుంటున్న దేశాల్లో రిజిస్టరయిన సంస్థలకు మాత్రం ఇది వర్తించదు.

దళితులను అవమానించేలా రఘురామ వ్యాఖ్యలు

మంద కృష్ణ మాదిగ

భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా ఉండి టీడీపీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చేస్తున్న వ్యాఖ్యలు దళితులు, దళిత క్రైస్తవులను అవమానించేలా ఉన్నాయని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ధ్వజమెత్తారు. 'రాజ్యాంగం ఎస్సీలకు కల్పించిన సామాజిక స్థితి' అంశంపై శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంద కృష్ణ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు.

30 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించాలి

గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వోద్యోగుల సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి : ఎన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులకు టీడీపీ కూటమి తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వోద్యోగుల సంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ శనివారం డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలైనా కనీసం వేతన సవరణ కమిషన్ చైర్మన్‌ను కూడా నియమించలేదని, అధికారంలోకి రాగానే ఇస్తామన్న మధ్యంతర భృతిపై ఇప్పటి వరకు స్పష్టత లేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే వేతన సవరణ కమిషన్ చైర్మన్‌ను నియమించాలని, 30 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

కృష్ణా కెనాల్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

తాడేపల్లి రూరల్: కృష్ణా కెనాల్ జంక్షన్‌లో శనివారం రాత్రి 9 గంటల సమయంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. తెలంగాణలోని రామగుండం నుంచి తాడేపల్లికి ఎరువులు వ్యాగన్లతో గూడ్స్ రైలు కృష్ణా కెనాల్ జంక్షన్ సమీపంలోని గూడ్స్ షెడ్డుకు బయల్దేరింది. విజయవాడ నుంచి మూడోలైన్‌లో వచ్చిన రైలు ఓహెచ్ షెడ్డు ఎదురుగా పట్టాలు తప్పింది. ఇంజిన్ నుంచి 4–5 బోగీలు పట్టాలు తప్పడంతో విజయవాడ–చెన్నై మధ్య సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ ఆలస్యంగా నడుస్తున్నాయి.

కొండపై సొరంగాలు.. పచ్చబాబుల జేబుల్లోకి రంగురాళ్లు

బరితెగించేసి కొండకు కన్నం పెట్టిన టీడీపీ నాయకులు

- రంగురాళ్ల కోసం శంకరపురం కొండపై ఇష్టారాజ్యంగా తవ్వకాలు
- 100 అడుగుల లోతులో భారీ సొరంగాలు ఏర్పాటు
- సేకరించిన రంగురాళ్లు మెట్రో నగరాల్లో విక్రయం
- ఇప్పటికే రూ.కోట్లకు పడగలెత్తిన టీడీపీ నాయకులు
- చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో బరితెగిస్తున్న నేతలు

సాక్షి, టాస్క్‌ఫోర్స్: అటవీ భూముల్లో లభించే సహజ సంపదను కూటమి ప్రభుత్వంలోని టీడీపీ నాయకులు దోచేస్తున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శంకరపురం గ్రామ సమీపంలో రంగురాళ్ల (క్రిస్టల్, క్వార్జ్) కోసం కొండను అక్రమంగా తవ్వేస్తున్నారు. ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరిపి రంగురాళ్లు తీసి హైదరాబాద్, బెంగళూరు, గుజరాత్, పుణే, ముంబయి తదితర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల సహాయ సహకారాలు, టీడీపీ ముఖ్య నేతల అండదండలతో ఆ పార్టీ స్థానిక నాయకులు రంగురాళ్ల అక్రమ వ్యాపారంతో రూ.కోట్లకు పడగలెత్తారన్నది జగమెరిగిన సత్యం. పచ్చని కొండను టీడీపీ నాయకులు కొల్లగొడుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం.

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శంకరపురం కొండపై తవ్వితీసిన రంగురాళ్లు

కొండపై సొరంగాలు తవ్వి రంగురాళ్ల సేకరణ

దాచేపల్లి నగర పంచాయతీ సమీపంలో శంకరపురం అనే చిన్న గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఎక్కువగా సుగాలీలు నివసిస్తుంటారు. గ్రామాన్ని ఆనుకుని ఉన్న అటవీ భూముల్లో రంగురాళ్లు నిక్షిప్తమైన కొండ ఉంది. చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొండకు కన్నం వేయాలని టీడీపీ నాయకులు ప్రణాళికలు రచించారు. ముఖ్యనేతలు రంగంలోకి దిగి కొండపై అక్రమంగా తవ్వకాలు జరిపేలా స్కెచ్ వేశారు. శంకరపురంతోపాటుగా భట్రుపాలెం, కాట్రపాడు, మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు, దాచేపల్లి గ్రామాల్లో ఎంపిక చేసుకున్న కూలీలను కొండపైకి తరలిస్తున్నారు. కొండ లోపలికి దిగి తవ్వకాలు జరిపేందుకు వీలుగా జనరేటర్లు, టార్చిలైట్లు కూడా ఏర్పాటు చేశారు. రోజూ కొండపై రంగురాళ్ల కోసం కూలీలతో విచ్చలవిడిగా తవ్వకాలు జరిపిస్తున్నారు. రోజుకు పదుల సంఖ్యలో కూలీలు కొండకు కన్నం వేసి వందల కిలోల రంగురాళ్లను బయటకు తీస్తున్నారు. కొండపై సుమారుగా 100 అడుగుల లోతులో కూడా సొరంగాలు తవ్వారంటే ఎంతకు బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. సొరంగాల్లోకి వెళ్లిన కూలీలకు బ్లోయర్స్ ద్వారా కొండపై నుంచి ఆక్సిజన్ సరఫరా చేస్తున్నారు. లోపలి భాగంలో దాగి ఉన్న రంగురాళ్లు కనిపించేలా లైట్లు కూడా ఏర్పాటు చేశారు.

ప్రమాదభరితంగా సొరంగాలు

శంకరపురం కొండపై ఉన్న సొరంగాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడ కూలీలు తీసిన సొరంగాల్లోకి వెళ్లిన పలువురు గాయాలపాలయ్యారు కూడా. కొందరు కూలీలు ఊపిరాడక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. టీడీపీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇవేవీ బయటకు రాకుండా చేస్తున్నారు. సొరంగాల్లో తవ్వకాలు జరిపే కూలీల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

కూలీలను బెదిరించి... దోచుకుంటున్న టీడీపీ నేతలు

శంకరపురం కొండను కొల్లగొట్టి రంగురాళ్లు తవ్వుకుని టీడీపీ నాయకులు భారీగా సంపాదిస్తున్నారు. కొండలో లభించే రంగురాళ్లలో నాణ్యతను బట్టి కేజీ రూ.1,000 నుంచి రూ.20 వేల వరకు ధర పలుకుతోంది. రూ.10 వేలు విలువ చేసే రాయి దొరికితే... టీడీపీ నాయకులు కూలీలను భయపెట్టి నామమాత్రపు డబ్బులు ఇచ్చి వారి శ్రమను దోచుకుంటున్నారు. వచ్చిందంతా మాదే అంటూ భయపెడుతున్నారు. మాకు తెలియకుండా రంగురాళ్లను అమ్మితే అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపిస్తామని బెదిరిస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక పొట్టకూటి కోసం కూలీలు టీడీపీ నాయకులు ఇచ్చింది తీసుకుంటున్నారు. ఆ నాయకులేమో హైదరాబాద్, ముంబయి, బెంగళూరు, పుణే, గుజరాత్ తదితర ప్రాంతాలకు రంగురాళ్లను అక్రమంగా తరలిస్తున్నారు. అక్కడి వ్యాపారులు ఇక్కడ ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని అక్రమ మార్గంలో సొమ్ము చేసుకుంటున్నారు. వారంలో నాలుగు రోజుల పాటు రంగురాళ్ల అమ్మకాలు జోరుగా జరుగుతుంటాయని కూలీలు చెబుతున్నారు.

దాచేపల్లిలోని ఓ గొడౌన్‌లో టీడీపీ నేతలు భద్రపరచిన రంగురాళ్లను శుక్రవారం రాత్రి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ లభించిన రంగురాళ్ల విలువ కోటి రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులు కొండకు కన్నం వేసి కోట్లకు పడగలెత్తుతున్నారనేందుకు ఈ ఘటనే నిదర్శనమని పలువురు అంటున్నారు.

గొడౌన్‌లో భద్రపరచిన రంగురాళ్లు

అక్రమార్కులతో అటవీశాఖ సిబ్బంది చెట్టాపట్టాల్

శంకరపురం కొండపై టీడీపీ నాయకుల పర్యవేక్షణలో రేయింబవళ్లు విచ్చలవిడిగా తవ్వకాలు జరుపుతుండగా అటవీశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోజుకు పదుల సంఖ్యలో కూలీలు కొండపై తవ్వకాలు జరుపుతుంటే ఆ శాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. కొండ కింద తనిఖీల కోసం ఏర్పాటు చేసిన సెక్యూరిటీ బాక్స్ ఎప్పుడూ తాళం వేసినట్లుగానే కనిపిస్తుంది. కొండపైన తవ్వకాలు జరుగుతున్నా ఇక్కడి సిబ్బంది తనిఖీలు కూడా చేయకుండా వదిలేశారు. టీడీపీ నాయకులతో చెట్టాపట్టాలేసుకుని అటవీశాఖ సిబ్బంది తిరుగుతుండటం వల్లే కొండపై తవ్వకాలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారనే విమర్శలున్నాయి. తనిఖీలు చేసినా... నామమాత్రంగా చేసి చేతులు దులుపుకుంటున్నారు. రంగురాళ్ల తవ్వకాల్లో అటవీశాఖ సిబ్బందికీ వాటాలున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కొండపై అక్రమ తవ్వకాలను అటవీశాఖ అధికారులు అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

శంకరపురం కొండ కింద తాళం వేసి ఉన్న సెక్యూరిటీ బాక్స్

ఇద్దరు యువకుల సజీవదహనం

బైక్‌ను ఢీకొట్టిన బొలెరో.. పెట్రోల్ ట్యాంక్ పగిలి చెలరేగిన మంటలు

కూడేరు: అనంతపురం జిల్లా కూడేరు మండల పరిధిలోని అరవకూరు చెరువు క్రాస్ వద్ద అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు సజీవ దహనమయ్యారు. వజ్రకరూరు మండలం పందికుంట గ్రామానికి చెందిన అజిత్‌కుమార్ (20), ఆకాష్ (22) బైక్‌పై అనంతపురం వెళ్తున్నారు. అదే సమయంలో అనంతపురం నుంచి బొలెరో వాహనం కూడేరు వైపు వేగంగా వస్తోంది. అయితే, బొలెరో అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం పెట్రోల్ ట్యాంక్ పగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బైక్‌పై ఉన్న ఇద్దరూ మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. బొలెరో వాహనం మళ్లీ ఎదురుగా అనంతపురం వైపు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో అది నుజ్జునుజ్జు అయ్యింది.

నాన్నగా కాదు.. నేతగా విమర్శించా..

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత

సాక్షి, హైదరాబాద్: తన పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రకటించిన 'పాంచజన్యం' అజెండాతోపాటు తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీల విషయంలో మాట తప్పితే అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరుల స్తూపం వద్ద స్తంభానికి కట్టేసి తనను రాళ్లతో కొట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పారు. తన నాన్న బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో తనకు ఎలాంటి సమస్య లేదన్నారు. అయితే రాజకీయ నేతగా కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నట్లు ప్రకటించారు. రాజకీయపరంగా కేసీఆర్ తప్పు చేస్తే కచ్చితంగా మళ్లీ విమర్శిస్తానని, తాను తప్పు చేస్తే బీఆర్ఎస్ కూడా విమర్శలు చేయొచ్చన్నారు. బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో శనివారం జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కవిత మాట్లాడారు. 'తెలంగాణ ఏర్పాటు తర్వాత కృష్ణా, గోదావరి జలాల వినియోగం సరిగా లేదు. ప్రశ్నాపత్రాల లీక్‌తో రెండు తరాల యువతకు జరిగిన ఈ నష్టం బీఆర్ఎస్ ఖాతాలోకి వెళ్తుంది. పార్టీ కోసం నేను చేస్తున్న ప్రయత్నాలపై కుట్రలు జరగడం వల్లే వ్యూహాత్మకంగా తెలంగాణ రక్షణ సేన అని ప్రకటించాను. ఈ పేరు నాకు దక్కడం దైవ నిర్ణయం. టీఆర్ఎస్ అనే పేరు నాకు రాసిపెట్టి ఉందేమో.' అని కవిత వ్యాఖ్యానించారు.

సొంత ఇలాకాలో ఆ ఫలితాలేంటి బాబూ..?

చిత్తూరు, తిరుపతి జిల్లాల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో దారుణ విద్యా ఫలితాలు

- పది, ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర సగటుకంటే వెనుకబడిన పరిస్థితి
- కార్పొరేట్ వైపు మొగ్గు.. సర్కారు స్కూళ్లపై నిర్లక్ష్యం ఫలితం
- టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల లోపం ప్రభావం
- మాటల్లో ప్రగతి.. ఫలితాల్లో కనిపించని వైనం
- పేద విద్యార్థుల భవిష్యత్‌తో బాబు ప్రభుత్వం చెలగాటం

చిత్తూరు డీఈవో కార్యాలయం

చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని, విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని ప్రచారం చేసుకుంటూ గొప్పలుపోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన సొంత జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పది, ఇంటర్ ఫలితాలు షాకిచ్చాయి. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం కుప్పం చిత్తూరు జిల్లా పరిధిలో ఉండగా.. ఆయన పుట్టి పెరిగిన చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో ఉంది. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు పది, ఇంటర్ ఫలితాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర సగటుతో పోల్చితే అన్ని సౌకర్యాలు ఉన్న ఈ రెండు జిల్లాల్లో ఫలితాలు అట్టడుగు స్థాయిలో నిలవడం దీనికి కారణం. చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం వల్ల పేద విద్యార్థులు బలి అవుతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయిలో బలంగా వినిపిస్తున్నాయి.

వంద రోజుల డ్రామా...ఫలితం జీరో!

విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేశ్ 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అంటూ హడావిడి చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల కొరతను తీర్చకుండా, మౌలిక సదుపాయాలు కల్పించకుండా కేవలం గాలిలో మేడలు కట్టిన ఫలితం. పది, ఇంటర్ ఫలితాల్లో కనబడిందని విద్యావేత్తలు మండిపడుతున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించామని, అధికారులతో సమీక్షలు చేశామని చెప్పిన మాటలన్నీ నీటి మూటలే అని ఫలితాలు నిరూపించాయి. టీచర్లపై రాజకీయ ఒత్తిళ్లు, విద్యా వ్యతిరేక విధానాల వల్ల క్షేత్రస్థాయిలో బోధన కుంటుపడుతోంది. ప్రపంచ స్థాయి రాజధాని, హైటెక్ విద్య అంటూ ప్రగల్భాలు పలికే సీఎంకు తన సొంత జిల్లాల విద్యార్థుల భవిష్యత్ పట్టడం లేదని విద్యావేత్తలు మండిపడుతున్నారు. విద్యావ్యవస్థ కుప్పకూలడం వెనుక అధికారుల పర్యవేక్షణ లోపం కంటే, ప్రభుత్వ విధానపరమైన వైఫల్యమే స్పష్టంగా కనిపిస్తోందని, ఇది భవిష్యత్ తరాలను దెబ్బతీసే అంశమని విమర్శలు వినిపిస్తున్నారు. ఫలితాలు విడుదలైన ప్రతిసారి ఫలితాలు తగ్గాయని పేర్కొనడమే తప్ప.. ఆ పతనానికి బాధ్యులెవరన్న ప్రశ్నను పాలకులు విస్మరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అట్టడుగు ఫలితాల తీరిది

10వ తరగతి

- చిత్తూరు జిల్లా ఫలితాల్లో గత ఏడాదిలో సాధించిన 24వ స్థానమే మళ్లీ దక్కింది. కేవలం 76.69 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో అట్టడుగున 24 వ స్థానంలో నిలిచింది. 4,872 మంది ఫెయిల్ అయ్యారు.
- తిరుపతి జిల్లా ఫలితాల్లో గత ఏడాది 19 వ స్థానంలో ఉండగా, ఈసారి ఏకంగా 20వ స్థానానికి దిగజారింది. 4,257 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

ఇంటర్మీడియట్

- చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో 22వ స్థానంలో నిలబడగా, సెకండ్ ఇయర్‌లో 24వ స్థానంలో ఉంది. రెండు సంవత్సరాలు కలిపి 7,247 మంది ఫెయిల్ అయ్యారు.
- తిరుపతి జిల్లా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 8, సెకండ్ ఇయర్‌లో 11 వ స్థానంలో నిలిచింది. రెండు సంవత్సరాలు కలిపి 11,813 మంది ఫెయిల్ అయ్యారు.
- కుప్పం నియోజకవర్గంలోని చాలా కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం 25 శాతం నుంచి 40 శాతంగా ఉంది.

108 ఆలస్యం... పోయిన నిండు ప్రాణం

- ఫోన్ చేసిన తర్వాత గంటన్నర ఆలస్యంగా చేరుకున్న వాహనం
- ప్రకాశం జిల్లాలో ఘటన

టంగుటూరు: 108 వాహనం గంటన్నర ఆలస్యంగా రావడంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన ప్రకాశం జిల్లా టంగుటూరు పంచాయతీ పరిధిలోని రాయివారిపాలెంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన కట్టా శంకరమ్మ శనివారం సాయంత్రం ఇంటి వద్ద స్పృహ కోల్పోయింది. దీంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. అయితే ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఏదో ఒక సాకు చెబుతూ వచ్చారు. చివరకు గంటన్నర ఆలస్యంగా 108 గ్రామానికి చేరుకోగా అప్పటికే ఆమె మృతి చెందింది. 108 వాహనం సకాలంలో వచ్చి ఉంటే తన తల్లి బతికేదని మృతురాలి కుమారుడు బాబూరావు కన్నీరు మున్నీరుగా విలపించాడు. కాగా రెండు రోజుల క్రితం కందుకూరుకు ఒక రోగిని దింపడానికి వెళ్తుండగా 108 వాహనం మార్గమధ్యంలోనే ఆగిపోయింది. వాస్తవానికి ఒంగోలు నుంచి వెళ్తూ సూరారెడ్డిపాలెంలోని ఐవోసీ పెట్రోల్ బంకులో డీజిల్ నింపుకోవాల్సి ఉండగా 108 సిబ్బంది నిర్లక్ష్యంతో సింగరాయకొండలో నింపుకుందామని బయలుదేరారు. తీరా కందుకూరు కొంత దూరం ఉందనగా డీజిల్ అయిపోయి ఆగిపోవడంతో మరో వాహనంలో రోగిని తరలించాల్సి వచ్చింది.

ప్రచారం ఫుల్.. ఫలితాలు నిల్

చంద్రబాబు సర్కార్‌పై విడదల రజిని విమర్శ

సాక్షి, అమరావతి: ప్రచారం ఫుల్.. ఫలితాలు నిల్ అన్నట్లు చంద్రబాబు ప్రభుత్వం తయారయ్యిందని మాజీ మంత్రి విడదల రజిని విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... 'ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా పబ్లిసిటీ స్టంట్లు తప్ప ఒక్క పథకాన్నీ సక్రమంగా అమలు చేయలేదు. ప్రతి నెలా ఒకటో తేదీన ఏదో ఒక గ్రామంలో సెట్టింగ్స్ వేసి, పెన్షన్లు ఇస్తున్నట్లు షూటింగ్‌లు చేయడం చంద్రబాబు మార్క్ డ్రామాలకు నిదర్శనం. జగన్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 66.35 లక్షల పెన్షన్లలో 6 లక్షలు కోత పెట్టిన ప్రభుత్వం.. ఇప్పటి వరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వంగా మిగిలిపోయింది. మరోవైపు రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మొక్కజొన్న సహా ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు. దేశంలోనే ఒక ఆదర్శమైన పథకంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్యశ్రీని చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఆస్పత్రుల్లో వైద్యులు ఉండడం లేదు. మందులు, సూది, దూది కూడా లేని దౌర్భాగ్య స్థితి నెలకొంది. పేదల ప్రయోజనాలే లక్ష్యంగా వైఎస్ జగన్ చేపట్టిన మెడికల్ కళాశాలలను నిధుల కొరత పేరుతో పీపీపీ పేరుతో తెగనమ్మే ప్రయత్నం చేస్తోంది. అమరావతిని చంద్రబాబు ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం ఒక అవినీతి కేంద్రంగా మార్చింది. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించే వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి వారి గొంతునొక్కే ప్రయత్నం చేస్తోంది'' అని విమర్శించారు. వెన్నుపోటు, హత్యా రాజకీయాలకు తెలుగుదేశం పార్టీ నిలువుటద్దమని ఆమె చెప్పారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

నేడు దేశవ్యాప్తంగా నీట్ యూజీ-2026 | దేశవ్యాప్తంగా 552 కేంద్రాలు, పట్టణాల్లో నిర్వహణ

సాక్షి, అమరావతి: ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర యూజీ వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్ యూజీ)–2026ని ఆదివారం దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించనుంది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత నిమిషం ఆలస్యమైనా సెంటర్లలోకి అనుమతించరు. ఆఫ్‌లైన్ (పెన్ను, పేపర్) విధానంలో దేశవ్యాప్తంగా 552 నగరాలు, పట్టణాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 29 నగరాలు, పట్టణాల్లో పరీక్ష జరుగుతుంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 22.80 లక్షల మంది విద్యార్థులు నీట్ రాస్తారని అధికారుల అంచనా. గతేడాది ఏపీ నుంచి 57,934 మంది విద్యార్థులు నీట్ రాయగా, 36,776 మంది అర్హత సాధించారు. ఈసారి కూడా 55వేల మందికి పైగా విద్యార్థులు నీట్ రాసే అవకాశం ఉందని తెలుస్తోంది.

డ్రెస్ కోడ్

- విద్యార్థులు తేలికపాటి దుస్తులు ధరించాలి.
- పూర్తి చేతుల చొక్కా (ఫుల్ స్లీవ్స్), ఉన్ని దుస్తులు ధరించే విద్యార్థులు తనిఖీల కోసం పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయం కంటే ముందే చేరుకోవాలి.
- సంప్రదాయ, మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన వస్తువులను ధరించేవారు క్షుణ్ణంగా తనిఖీలు చేయడానికి వీలుగా పరీక్ష కేంద్రంలో ముందుగానే రిపోర్ట్ చేయాలి.
- స్లిప్పర్స్ లేదా ఎత్తు తక్కువ ఉన్న చెప్పులు మాత్రమే ధరించాలి.

నిబంధనలు ఇవే...

పరీక్ష కేంద్రంలోకి అనుమతించేవి

- అడ్మిట్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు (ఆధార్, పాన్, వంటి ధ్రువీకరణ పత్రాలు).
- ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్.

నిషేధిత వస్తువులు

- మొబైల్ ఫోన్లు
- స్మార్ట్ వాచీలు
- ఎలక్ట్రానిక్ పరికరాలు
- క్యాలిక్యులేటర్‌లు
- ఇతర కాగితాలు

బయోమెట్రిక్‌పై ఆందోళన వద్దు

ఏ కారణంతో అయినా బయోమెట్రిక్ నమోదుకాకపోతే విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బయోమెట్రిక్ నమోదు కాని విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించి, లిఖితపూర్వకంగా అండర్‌టేకింగ్ తీసుకుంటారు. ఇందుకు సంబంధించిన నమూనాను ప్రతి పరీక్ష కేంద్రానికి పంపినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది.



సెమీ ఫైనల్లో భారత జట్టు పరాజయం

ప్రతిష్టాత్మక బీడబ్ల్యూఎఫ్ థామస్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు ఓటమిపాలైంది. ఫ్రాన్స్‌తో జరిగిన ఈ పోరులో 0–3తో వరుస సింగిల్స్ మ్యాచ్‌లలో పరాజయాన్ని ఎదుర్కొంది. తొలి సింగిల్స్ మ్యాచ్‌లో ఆయుశ్ శెట్టి 11–21, 9–21 స్కోరుతో క్రిస్టో పొపోవ్ చేతిలో ఓడిపోయాడు. 39 నిమిషాల్లోనే ఈ మ్యాచ్ ముగిసింది. రెండో సింగిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ కూడా ప్రత్యర్థి ముందు నిలవలేకపోయాడు. 16–21, 18–21తో వరుస గేమ్‌లలో అలెక్స్ లేనియర్ చేతిలో పోరాడి ఓడాడు. ఈ మ్యాచ్ కూడా 41 నిమిషాల్లో ముగిసింది. చావో రేవో తేల్చుకోవాల్సిన మూడో సింగిల్స్‌లో కూడా హెచ్‌ఎస్ ప్రణయ్ నిలవలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో టోమా జూనియర్ పొపోవ్ 21–19, 21–16తో ప్రణయ్‌ను 48 నిమిషాల్లో చిత్తు చేశాడు. సెమీస్‌లో ఓటమితో భారత్ కాంస్య పతకంతో సంతృప్తి చెందింది. ఫలితం తేలిపోవడంతో తర్వాతి రెండు డబుల్స్ మ్యాచ్‌ల అవసరం రాలేదు. మోచేతి గాయం కారణంగా లక్ష్య సేన్ ఈ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు.

టి20 ప్రపంచ కప్ వంతు

టోర్నీకి భారత జట్టు ప్రకటన

- మెగా టోర్నీ వేటలో హర్మన్ బృందం

‘గత ప్రపంచ కప్ విజయం ఎంతో ప్రత్యేకం... కానీ మేం చేయాల్సింది ఇంకా మిగిలే ఉంది. ఫార్మాట్‌లు వేరైనా తీవ్రతలో తేడా లేదు’... భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యాఖ్య ఇది. 2025లో వన్డే వరల్డ్ కప్ గెలిచి ఈ ఫార్మాట్‌లో ప్రపంచ కప్ లేని లోటు తీర్చుకున్న భారత్ ఇప్పుడు టి20 ప్రపంచకప్‌పై గురి పెట్టింది. ఈ మెగా టోర్నీలో పాల్గొనే 15 మంది సభ్యుల టీమ్‌ను బీసీసీఐ విభిన్న రీతిలో ప్రకటించింది. హర్మన్, కోచ్ అమోల్ మజుందార్ వ్యాఖ్యల తర్వాత ఆటగాళ్ల పేర్లు వరుసగా వెల్లడిస్తూ ఆపై అభిమానుల అంచనాలతో ప్రత్యేకంగా రూపొందించిన వీడియో ద్వారా సెలక్షన్ వివరాలను చెప్పడం విశేషం.



ముంబై: ఐసీసీ టి20 ప్రపంచకప్‌లో పాల్గొనే భారత మహిళల జట్టును శనివారం సెలక్షన్ కమిటీ ప్రకటించింది. సెలక్షన్ కమిటీ చైర్మన్ అమితా శర్మ నేతృత్వంలోని బృందం ఎలాంటి సంచలనాలు, అనూహ్య ఎంపికలకు అవకాశం ఇవ్వకుండా టీమ్‌ను వెల్లడించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ మరోసారి సారథిగా బాధ్యతలు నిర్వర్తించనుండగా, స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుంది. ఈ ఏడాది జూన్ 12 నుంచి జులై 5 వరకు ఇంగ్లండ్‌లో వరల్డ్ కప్ జరుగుతుంది. ఈ టోర్నీకి ముందు సన్నాహకంగా ఇంగ్లండ్‌తోనే భారత్ 3 టి20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఇప్పటి వరకు జరిగిన 9 టి20 వరల్డ్ కప్‌లలోనూ పాల్గొన్న భారత్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో రన్నరప్‌గా నిలవడమే జట్టు అత్యుత్తమ ప్రదర్శన. హర్మన్ నాయకత్వంలో ఐదో సారి భారత్ టి20 వరల్డ్ కప్ బరిలోకి దిగుతోంది.

నందనికి తొలి చాన్స్...

దక్షిణాఫ్రికాతో ఇటీవల టి20 సిరీస్ ఆడిన జట్టులో స్వల్ప మార్పులతో వరల్డ్ కప్ టీమ్‌ను ప్రకటించారు. ఈ సిరీస్ కోసం జట్టులో ఉన్న అనుష్క శర్మ, ఉమా ఛెత్రి తమ స్థానాలు కోల్పోయారు. కాశ్వీ గౌతమ్ గాయం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. గాయంనుంచి కోలుకోకపోవడంతో దక్షిణాఫ్రికా టూర్‌కే వెళ్లని ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్‌ను కూడా వరల్డ్ కప్ కోసం పరిశీలించలేదు. మెగా టోర్నీ కోసం ముగ్గురు ప్లేయర్లు నందని శర్మ, రాధ యాదవ్, యస్తిక భాటియాలను ఎంపిక చేశారు. రెండేళ్ల క్రితం భారత్‌కు చివరి సారి టి20 మ్యాచ్‌లో ప్రాతినిధ్యం వహించిన వికెట్ కీపర్ యస్తిక వరుస గాయాలతో ఇబ్బంది పడింది. ఎట్టకేలకు ఆమె ఇప్పుడు పునరాగమనం చేసింది. ఈ స్థానం కోసం ప్రతీక రావల్ పేరు కూడా పరిశీలించామని... అయితే అనుభవజ్ఞురాలైన యస్తికకు ఓటు వేసినట్లు చీఫ్ సెలక్టర్ అమితా శర్మ వెల్లడించింది. అమన్‌జోత్, కాశ్వీ దూరం కావడంతో సీనియర్ ఆల్‌రౌండర్ అవసరం ఏర్పడింది. దాంతో రాధ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు సెలక్టర్లు చెప్పారు. పేస్ బౌలర్ నందని శర్మకు మాత్రం భారత్ తరఫున ఇదే తొలి అవకాశం కావడం విశేషం. ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని నేరుగా వరల్డ్ కప్‌కే ఎంపికైంది. డబ్ల్యూపీఎల్‌లో 17 వికెట్లతో ఆమె ఆకట్టుకునే ప్రదర్శన నమోదు చేసింది.

జట్టులో అరుంధతి, శ్రీచరణి...

గత కొంత కాలంగా భారత జట్టులో రెగ్యులర్ సభ్యులుగా ఉన్న తెలుగమ్మాయిలు అరుంధతి రెడ్డి, నల్లపురెడ్డి శ్రీచరణి తమ స్థానాలు నిలబెట్టుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికా పర్యటనలోనూ వీరిద్దరు జట్టులో భాగంగా ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన పేస్ బౌలర్ అరుంధతి ఇప్పటి వరకు 49 టి20ల్లో 7.78 ఎకానమీతో 46 వికెట్లు పడగొట్టగా... ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీచరణి 17 టి20ల్లో 7.60 ఎకానమీతో 24 వికెట్లు తీసింది. మరో వైపు శ్రీచరణికి భారత టెస్టు టీమ్‌లో కూడా తొలి సారి చోటు దక్కడం విశేషం. వరల్డ్ కప్ ముగిసిన తర్వాత భారత్ జులై 10 నుంచి 13 వరకు లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో ఏకైక టెస్టు ఆడుతుంది. ఈ టెస్టులో పాల్గొనే జట్టును కూడా సెలక్టర్లు శనివారమే ప్రకటించారు.

పాక్ మ్యాచ్‌తో మొదలు...

టి20 వరల్డ్ కప్ ఫార్మాట్‌లో మార్పు లేకుండా ఎప్పటిలాగే 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ టీమ్ తమ గ్రూప్‌లోని ఐదు టీమ్‌లతో తలపడుతుంది. టాప్–2లో నిలిచిన జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్ ‘1’లో ఉన్న భారత్ వరుసగా పాకిస్తాన్ (జూన్ 14), నెదర్లాండ్స్ (జూన్ 17), దక్షిణాఫ్రికా (జూన్ 21), బంగ్లాదేశ్ (జూన్ 25), ఆస్ట్రేలియా (జూన్ 28)లతో తలపడుతుంది.

చెన్నై సూపర్

రుతురాజ్

ముంబైపై 8 వికెట్లతో విజయం

- మెరిసిన అన్షుల్, రుతురాజ్, కార్తీక్

కార్తీక్

చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్‌లో ముంబై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. శనివారం జరిగిన పోరులో ఐదు సార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో ముంబైను చిత్తుచేసింది. తాజా సీజన్‌లో 9 మ్యాచ్‌లాడిన ముంబై... ఏడో పరాజయంతో దాదాపుగా ‘ప్లే ఆఫ్స్’రేసుకు దూరమైంది. ఈ సీజన్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లోనూ చెన్నైనే విజయం వరించగా... ఈ పోరులోనూ సూపర్ కింగ్స్ సత్తా చాటింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 159 పరుగులు చేసింది. నమన్ ధీర్ (37 బంతుల్లో 57; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో రాణించగా... రికెల్టన్ (24 బంతుల్లో 37; 5 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించాడు. చెన్నై బౌలర్లలో అన్షుల్ కంబోజ్ 3, నూర్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్ ద్వారానే ఐపీఎల్ అరంగేట్రం చేసిన రామకృష్ణ ఘోష్ 3 ఓవర్లలో 24 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. అనంతరం లక్ష్య ఛేదనలో చెన్నై జట్టు 18.1 ఓవర్లలో 2 వికెట్లకు 160 పరుగులు చేసింది. లక్ష్యం పెద్దది కాకపోవడంతో చెన్నై ఆడుతూ పాడుతూ ముందుకు సాగింది. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (48 బంతుల్లో 67 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ‘ఇంపాక్ట్ ప్లేయర్’ కార్తీక్ శర్మ (40 బంతుల్లో 54 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధశతకాలతో విజృంభించడంతో చెన్నై నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది.

పాండ్యా, సూర్య, తిలక్ విఫలం...

ఈ సీజన్‌లో పరాజయాలతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్‌కు ఈ మ్యాచ్‌లోనూ శుభారంభం దక్కలేదు. రెండో ఓవర్‌లోనే విల్ జాక్స్ (1) అవుట్ కాగా... ఆ తర్వాత రికెల్టన్, నమన్ ధీర్ ఇన్నింగ్స్‌ను నడిపించారు. ముకేశ్ వేసిన మూడో ఓవర్‌లో రెండు సిక్స్‌లు కొట్టిన రికెల్టన్... ప్రశాంత్ వీర్ వేసిన ఐదో ఓవర్‌లో మూడు సిక్స్‌లతో విజృంభించాడు. నమన్ కూడా భారీ షాట్‌లు ఆడటంతో చెన్నై కోలుకుంది. పవర్‌ప్లే ముగిసేసరికి సూపర్ కింగ్స్ 57/1తో నిలిచింది. రెండో వికెట్‌కు 58 పరుగులు జోడించిన అనంతరం రికెల్టన్ అవుట్ కాగా... సూర్యకుమార్ యాదవ్ (12 బంతుల్లో 21; 3 ఫోర్లు, 1 సిక్స్) ఉన్నంతసేపు ధాటిగా ఆడే ప్రయత్నం చేశాడు. 34 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్న తర్వాత నమన్ అవుటయ్యాడు. తిలక్ వర్మ (5) విఫలం కాగా... హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 18; 2 ఫోర్లు) భారీ షాట్‌లు ఆడలేకపోయాడు. దీంతో ముంబై ఆశించిన స్కోరు సాధించలేకపోయింది. పవర్‌ప్లేలో ఏడు సిక్స్‌లు బాదిన ముంబై ఆ తర్వాతి 14 ఓవర్లలో కలిపి మూడే సిక్స్‌లు కొట్టింది.

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: జాక్స్ (సి) రామకృష్ణ (బి) కంబోజ్ 1; రికెల్టన్ (సి) ఉర్విల్ (బి) నూర్ 37; నమన్ ధీర్ (సి) (సబ్) సర్ఫరాజ్ (బి) ఓవర్టన్ 57; సూర్యకుమార్ (సి) బ్రేవిస్ (బి) రామకృష్ణ 21; తిలక్ (సి) గైక్వాడ్ (బి) నూర్ 5; హార్దిక్ (సి) బ్రేవిస్ (బి) కంబోజ్ 18; రాబిన్ (బి) కంబోజ్ 5; క్రిష్ (నాటౌట్) 3; బౌల్ట్ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం** (20 ఓవర్లలో 7 వికెట్లకు) 159. **వికెట్ల పతనం:** 1–1, 2–59, 3–99, 4–109, 5–134, 6–139, 7–151. **బౌలింగ్:** ముకేశ్ 3–0–25–0; అన్షుల్ కంబోజ్ 4–0–32–3; ప్రశాంత్ 2–0–25–0; నూర్ 4–0–26–2; రామకృష్ణ ఘోష్ 3–0–24–1; ఓవర్టన్ 4–0–23–1.

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: సామ్సన్ (సి) రికెల్టన్ (బి) బుమ్రా 11; రుతురాజ్ (నాటౌట్) 67; ఉర్విల్ (బి) ఘజన్‌ఫర్ 24; కార్తీక్ (నాటౌట్) 54; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం** (18.1 ఓవర్లలో 2 వికెట్లకు) 160. **వికెట్ల పతనం:** 1–13, 2–62. **బౌలింగ్:** బౌల్ట్ 3.1–0–37–0; బుమ్రా 3–0–20–1; క్రిష్ 2–0–22–0; ఘజన్‌ఫర్ 4–0–40–1; రఘు 4–0–24–0; హార్దిక్ 2–0–17–0.

ఐపీఎల్‌లో నేడు

హైదరాబాద్ x కోల్‌కతా ; వేదిక: హైదరాబాద్
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి
గుజరాత్ x పంజాబ్ ; వేదిక: అహ్మదాబాద్
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్-2026 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	ర.రే
పంజాబ్	8	6	1	1	13	1.043
బెంగళూరు	9	6	3	0	12	1.420
హైదరాబాద్	9	6	3	0	12	0.832
రాజస్తాన్	10	6	4	0	12	0.510
గుజరాత్	9	5	4	0	10	-0.192
చెన్నై	9	4	5	0	8	0.005
ఢిల్లీ	9	4	5	0	8	-0.895
కోల్‌కతా	8	2	5	1	5	-0.751
ముంబై	9	2	7	0	4	-0.803
లక్నో	8	2	6	0	4	-1.106

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, ర.రే-నెట్ రన్‌రేట్

బౌండరీ మీటర్

4	6
1377	807

ఇస్రోకు హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ త్రీడీ ప్రింటర్

- అందజేసిన రష్యా అణుఇంధన దిగ్గజం ‘రోసాటమ్’
- భారత అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే వ్యూహాత్మక ఆయుధం

రష్యా రూపొందించి ఇస్రోకు అందజేసిన హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ త్రీడీ ప్రింటర్

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లగలిగే వ్యూహాత్మక ఆయుధమైన ‘‘హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ త్రీడీ ప్రింటర్’’ను ఇస్రోకు రష్యా అందజేసింది. దీంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలకమైన ముందుడగు వేయడంతోపాటు భవిష్యత్‌లో నిర్వహించనున్న గగన్‌యాన్, చంద్రయాన్ వంటి మానవ సహిత ప్రయోగాలకు, స్పేస్‌లో సొంతంగా భారత అంతరిక్ష కేంద్రం నిర్మించుకోవాలన్న భారత్ కలలకు కొత్త రెక్కలొచ్చినట్టయింది. రష్యా ప్రభుత్వ అణుఇంధన దిగ్గజం ‘రోసాటమ్’ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ యంత్రాన్ని భారత్‌లోనే విజయవంతంగా తయారు చేసి అందించింది. ఈ త్రీడీ ప్రింటింగ్ మిషన్ కరెన్సీ నోట్లు తప్ప మరేదైనా ప్రింట్ చేయగలదు. త్రీడీ ప్రింటింగ్ అనేది భారత అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే వ్యూహాత్యక ఆయుధమని రోసాటమ్ బిజినెస్ యూనిట్ డైరెక్టర్ ఇల్యా వ్లాదిమిరోవిచ్ చెప్పారు. ఎలక్ట్రానిక్ బీమ్ ఆడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ఈ త్రీడీ ప్రింటర్‌కు ‘రస్‌బీమ్ 2800’ అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి భారతదేశంలోనే ఇది అతిపెద్ద త్రీడీ ప్రింటర్ కావడం విశేషం.

పర్యాటకానికి యుద్ధం సెగ

విమానాల రద్దు, హోటల్ బుకింగ్‌ల తగ్గుదల, రెస్టారెంట్ల మూత

- అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో భారత్‌కు ఎఫెక్ట్
- భారత్‌లో 40 శాతం మేర మెడికల్ టూరిజం తగ్గుదల
- విదేశీ పర్యటనలు రద్దుచేసుకుని స్వదేశంలోనే సేదతీరుతున్న భారతీయులు
- ఒక్క మధ్య ప్రాచ్యంలోనే రోజుకు రూ.5,700 కోట్ల నష్టం
- ఈజిప్ట్, థాయ్‌లాండ్, తుర్కియే, ఇండోనేషియా, శ్రీలంక పర్యాటకంపై తీవ్ర ప్రభావం

సాక్షి, అమరావతి: పశ్చిమాసియాలో యుద్ధం ప్రపంచ పర్యాటకరంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్రనష్టం కలిగిస్తోంది. పర్యాటక షెడ్యూళ్ల ఉపసంహరణతో పాటు విమాన సర్వీసుల రద్దు, హోటల్ బుకింగ్ తగ్గుదల, రెస్టారెంట్లకు గ్యాస్ కొరతతో వాణిజ్యం కుంటుపడింది. సందర్శకులపై ఎక్కువగా ఆధారపడే దేశాలు, ప్రాంతాలపై ఆర్థిక ఒత్తిడి పడుతోంది. ముఖ్యంగా యుద్ధ పర్యవసానాలు భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. విమానాలు సుదీర్ఘమార్గాల్లో ప్రయాణించడం, చార్జీలు పెరగడంతో ముఖ్యంగా యూరప్, యునైటెడ్ స్టేట్స్ నుంచి మన దేశానికి వచ్చే పర్యాటకుల సంఖ్య తగ్గిపోతోంది. అనేక గమ్యస్థానాల్లోని హోటళ్లలో డిమాండ్ మందగించింది. ఈ తగ్గుదల వైద్య పర్యాటక రంగంలో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. మధ్యప్రాచ్యం నుంచి వచ్చేవారి సంఖ్య తీవ్రంగా పడిపోయింది. పర్యాటక రంగానికి అతీతంగా, రెస్టారెంట్లు కూడా ఈ ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. పెరుగుతున్న ఇంధన ధరలను తట్టుకోవడానికి అనేకసంస్థలు తమ రోజువారీ కార్యకలాపాలను సర్దుబాటు చేసుకుంటున్నాయి. మెనూలను కుదించడం, వంట సమయాలను తగ్గించడం వంటివి చేస్తున్నాయి. అధిక ఇంధన ధరలు లాభాలను తగ్గిస్తుండటంతో చిన్నసంస్థలు తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపేశాయి.

మధ్యప్రాచ్యానికి పెద్ద దెబ్బ

వరల్డ్ ట్రావెల్, టూరిజం కౌన్సిల్ ప్రకారం ఒక్క మధ్యప్రాచ్యంలోనే పర్యాటక రంగం, అంతర్జాతీయ పర్యాటకుల నుంచి రోజువారీ వచ్చే రూ.5,700 కోట్లు నష్టపోతోంది. దీనికితోడు విమాన సర్వీసుల అంతరాయం, ప్రయాణికుల్లో విశ్వాసం సన్నగిల్లడం మరింత ఇబ్బంది పెడుతోంది. మరోవైపు ప్రపంచ విమానయానంలో ఈ ప్రాంతం 14 శాతం ట్రాఫిక్ వాటాను కలిగి ఉంది. అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతరాయాలు లక్షలాదిమంది ప్రయాణికులపై తీవ్రప్రభావం చూపాయి. వాస్తవానికి మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక ప్రాంతాలు. 2025లో ఇక్కడ 10 కోట్లకుపైగా విదేశీ పర్యాటకులు ఆతిథ్యం పొందారు. ఇది 2019తో పోలిస్తే 39 శాతం పెరుగుదల. ఇరాన్‌లో యుద్ధం కారణంగా ఇంధన ఆదాలో భాగంగా మార్చి 28 నుంచి నెలపాటు ఆదివారం నుంచి గురువారం వరకు ఉండే పనిదినాల్లో దుకాణాలు, మాల్స్, రెస్టారెంట్లను రాత్రి 9 గంటలకే మూసేశారు. ఇక థాయ్‌లాండ్ సైతం గత ఏడాది 3.30 కోట్లమంది అంతర్జాతీయ పర్యాటకులతో ఆర్థికరంగాన్ని బలోపేతం చేసుకుంది. ఇప్పుడు సందర్శకులు ఇంధన కొరతతో స్థానిక సువర్ణభూమి విమానాశ్రయంలో ట్యాక్సీల కోసం వేచిచూడాల్సి వస్తోంది. రోజుకు 6 వేల ట్యాక్సీలు నడిచేచోట ఇప్పుడు 2,500 మాత్రమే ఉన్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే థాయ్ ఆర్థిక వ్యవస్థ రూ.12 వేలకోట్లు నష్టపోనుంది. తుర్కియే ఆర్థికవ్యవస్థలో పర్యాటకం చాలా కీలకం. ఇరాన్ సరిహద్దుకు సమీపంలోని ప్రావిన్సుల్లో యుద్ధ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఇక్కడ సీజనల్ టూర్ కార్యక్రమాలు సైతం నిలిచిపోయాయి. ఇక శ్రీలంక.. యూకే, జర్మనీతో సహా యూరప్ నుంచి ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇప్పుడు ఆ దేశం ఇంధన కొరతతో నాలుగురోజుల పనిదినాలను ప్రవేశపెట్టింది. ఇండోనేషియాలోని బాలిలో పర్యాటకం కకావికలం అయింది. ఇప్పుడు రోజుకు 800 మంది కూడా విదేశీ పర్యాటకులు రావటంలేదు. ప్రయాణమార్గాలు ఖరీదుగా మారడం, ఇంటికి సురక్షితంగా చేరుతామనే విశ్వాసం లేకపోవడంతో ప్రయాణాలు రద్దవుతున్నాయి.

40 శాతం కోల్పోయిన మెడికల్ టూరిజం

యుద్ధం భారత్‌లో మెడికల్ పర్యాటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ వంటి ప్రధాన వైద్య కేంద్రాల్లో అంతర్జాతీయ రోగుల సందర్శనలు 30–40 శాతం తగ్గింది. విదేశాల నుంచి వచ్చే రోగుల సంఖ్య 50–75 శాతం మేర తగ్గిపోయింది. ముఖ్యంగా పశ్చిమాసియ నుంచి వచ్చే రోగులు 75 శాతం తగ్గిపోయినట్లు కొన్ని ఆరోగ్య సంరక్షణ సంస్థలు నివేదిస్తున్నాయి. ఇది మెడికల్ టూరిజంలో దాదాపు 30–40 శాతం ఆర్థిక నష్టాలను కలిగిస్తోంది. దీంతో ఆస్పత్రులు దక్షిణ, ఆగ్నేయ, మధ్య ఆసియా దేశాలవైపు, ఆఫ్రికా దేశాల వైపు దృష్టి మళ్లిస్తున్నాయని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. ప్లాస్టిక్ సర్జరీ, వృద్ధుల సంరక్షణ, ఆర్థోపెడిక్స్, సంతానోత్పత్తి వంటి ఐచ్ఛిక చికిత్సా విధానాల విభాగాల్లో ఈ ప్రభావం ఎక్కువ కనిపిస్తోంది. గతంలో కార్డియాలజీ, ఆంకాలజీ, ట్రాన్స్‌ప్లాంట్స్, ఆర్థోపెడిక్స్ వంటి చికిత్సల కోసం 3–6 నెలలకు ఒకసారి వచ్చే విదేశీ రోగులు.. ప్రస్తుతం విమాన అంతరాయాలు, వీసా జాప్యాలు, ప్రయాణ అనిశ్చితి కారణంగా రాలేకపోతున్నారు.

స్వదేశీ డిమాండ్

యూరప్, యూకే, సీఐఎస్ దేశాలకు, గల్ఫ్‌లోని కొన్ని ప్రాంతాలకు వీసా దరఖాస్తులు సుమారు 65 శాతం తగ్గాయి. భారతదేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణాలు మందగించాయి. విదేశాలకు వెళ్లే భారతీయుల సంఖ్య తగ్గడంతో ముఖ్యంగా హిల్‌స్టేషన్లు (హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్), కశ్మీర్, లద్దాఖ్, ఈశాన్య భారతదేశం (సిక్కిం, మేఘాలయ), గోవా, అండమాన్ వంటి బీచ్ గమ్యస్థానాల్లో దేశీయ పర్యాటకం పుంజుకుంటోంది. ఇటువంటి ప్రముఖ విహార ప్రదేశాలకు విమాన బుకింగ్‌లు గణనీయంగా పెరిగాయి. వీటిలో ఉదయ్‌పూర్ 69 శాతం వార్షిక వృద్ధితో అగ్రస్థానంలో ఉండగా.. జోధ్‌పూర్ (47 శాతం), బాగ్డోగ్రా (44 శాతం), శ్రీనగర్ (41 శాతం), అగర్తలా (38 శాతం) తరువాత స్థానాల్లో ఉన్నాయి. గోవా, జమ్ము, డెహ్రాడూన్‌లలో కూడా రెండంకెల పెరుగుదల కనిపించినట్టు నివేదికలు పేర్కొంటున్నాయి.

రేపటి నుంచి తెలంగాణ ఈఏపీసెట్

- 4, 5 తేదీల్లో అగ్రి, ఫార్మాసెట్
- 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్ష
- నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి నోఎంట్రీ



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్) సోమవారం నుంచి ప్రారంభం కానుంది. దీనిని ఈ నెల 11వ తేదీ వరకూ రోజుకు రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ సెట్ ఉంటుంది. 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఒక సెషన్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరో సెషన్ ఉంటుంది. ఇప్పటికే విద్యార్థులంతా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈఏపీసెట్‌కు రాష్ట్రవ్యాప్తంగా 3,01,194 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజనీరింగ్ సెట్‌కు 2,10,308 మంది, అగ్రికల్చర్, ఫార్మసీకి 90,569 మంది దరఖాస్తు చేసుకున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు సెట్ కన్వీనర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి తెలిపారు.

నిమిషం ఆలస్యమైనా నోఎంట్రీ

- ఉమ్మడి ప్రవేశ పరీక్షను దృష్టిలో ఉంచుకుని అధికారులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ఉదయం సెషన్‌లో పరీక్ష ఉన్న వాళ్లు 7.30 గంటలకు, సాయంత్రం సెషన్‌లో పరీక్ష ఉంటే మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.
- పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించే విద్యార్థులకు బయోమెట్రిక్ పరీక్ష ఉంటుంది. కుడిచేతి బొటన వేలి ముద్ర తీసుకుంటారు. దీంతో పాటు ఫొటో కూడా పరిశీలిస్తారు.
- చేతులకు మెహిందీ, టాటూస్, ఇంక్ ముద్రలు ఉంటే పరీక్ష కేంద్రానికి అనుమతించరు. బ్లాక్ లేదా బ్లూ పెన్, హాల్ టికెట్, గుర్తింపు కార్డును మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. బయోమెట్రిక్‌ను దృష్టిలో ఉంచుకుని చేతులు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- క్యాలిక్యులేటర్, మేథమెటికల్, లాగ్ టేబుల్స్, సెల్‌ఫోన్లు, చేతి గడియారాలు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.

తెలంగాణ

భద్రాద్రి జిల్లాలో గాలిదుమారం, వర్షం

పిడుగుపాటుతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతి

చంద్రుగొండ/బూర్గంపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వడగండ్ల వర్షం, ఈదురుగాలులతో రహదారుల వెంట చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఇదే సమయాన రెండు వేర్వేరు చోట్ల పిడుగులు పడగా ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. చంద్రుగొండ మండలం గానుగపాడుకు చెందిన కొండ్రు వినోద్ (28), తీట్ల అశోక్, పణితి కాంతారావు, శ్రీరాంపురానికి ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల రాజశేఖర్ స్నేహితులు కాగా గానుగపాడు శివారులో వరికోతలను పరిశీలించేందుకు వెళ్లారు. అక్కడ చెట్టుపై పిడుగు పడడంతో నలుగురికి గాయాలై అపస్మారక స్థితికి చేరారు. వీరిలో వినోద్ పరిస్థితి విషమించడంతో 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించేసరికి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చంద్రుగొండ ఎస్సీ కాలనీలోనూ ఓ ఇంట్లోని చెట్టుపై పిడుగు పడినా ఎలాంటి నష్టం జరగలేదు. ఇక బూర్గంపాడు మండలం ఇరవెండిలో శనివారం పిడుగు పడగా మాజీ వార్డు సభ్యుడు సోడె గోపయ్య (50) మృతి చెందాడు. ఇరవెండిలో మరోచోట కూడా కొబ్బరిచెట్టుపై పిడుగు పడడంతో కాలిపోయింది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. Andhra Pradesh. and Printed at Jagati Publications Limited, D.No. 5 - 25, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, A.P. & Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P. EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

ఆదివారం 3-5-2026

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00

సంపుటి: 19 సంచిక: 41

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

గత 3 సంవత్సరాల్లో 6000 పైగా డాక్టర్లను భారతదేశానికి అందించిన నారాయణ

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

నారాయణ మెడికల్ అకాడమీ

2024లో తెలుగు రాష్ట్రాల్లో బెస్ట్ మార్క్‌తో... 2025లో సౌత్ ఇండియా బెస్ట్ ర్యాంక్‌తో

ర్యాంకులైనా, మార్కులైనా NEET లో తెలుగురాష్ట్రాల్లో నారాయణ తర్వాతే ఎవ్వరైనా...

NEET-2024
715/720
6 STUDENTS

NEET-2025
14 AIR

Somya Sharma
App.No: 250410231562
Classroom Student

గత 3 సంవత్సరాల్లో
6000
పైగా డాక్టర్లను భారతదేశానికి అందించిన
నారాయణ

NEET-2025
తెలుగు రాష్ట్రాల్లో బెస్ట్ ర్యాంక్
18 AIR

K Jeevan Sai Kumar
App.No: 250410773906
Classroom Student

NEET-2024
710+/720
17 STUDENTS

NEET 2026 పరీక్షకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు...

మీ డాక్టర్ కల సాకారం కావాలని నారాయణ శుభాకాంక్షలు

NEET 2024 & 25 OPEN CATEGORY TOP 500 RANKS

AIR 28 | AIR 37 | AIR 44 | AIR 45 | AIR 59 | AIR 64 | AIR 66 | AIR 70 | AIR 80 | AIR 93 | AIR 95 | AIR 103

AIR 112 | AIR 147 | AIR 151 | AIR 155 | AIR 159 | AIR 161 | AIR 163 | AIR 166 | AIR 171 | AIR 181 | AIR 184 | AIR 191

AIR 212 | AIR 218 | AIR 220 | AIR 231 | AIR 253 | AIR 256 | AIR 263 | AIR 299 | AIR 316 | AIR 320 | AIR 323 | AIR 327

AIR 331 | AIR 332 | AIR 337 | AIR 340 | AIR 343 | AIR 343 | AIR 346 | AIR 350 | AIR 352 | AIR 365 | AIR 367 | AIR 374

AIR 377 | AIR 379 | AIR 380 | AIR 405 | AIR 413 | AIR 425 | AIR 431 | AIR 435 | AIR 447 | AIR 458 | AIR 459 | AIR 470

nPrep : Narayana Digital Learning Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

LONG TERM

NEET(UG) I JEE(MAIN+ADV.) I JEE (MAIN)

మొదటి బ్యాచ్ ప్రారంభం: 06-05-2026

నారాయణ విద్యా సంస్థలు

	2023	2024	2025
Below 100	02	05	08
Below 500	17	19	44
Below 1000	31	36	72

ALL INDIA OPEN CATEGORY RANKS

Scan QR For Admission

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com

47 YEARS OF EXCELLENCE
JEE MAIN 2026లో
అన్ని కేటగిరీల్లో
NARAYANA
EDUCATIONAL INSTITUTIONS
SRAMAYEVA JAYATHE
3 ఆల్ ఇండియా 1st ర్యాంకులను సాధించాం,
నారాయణే నంబర్ 1 అని నిరూపించాం.
ANDHRA PRADESH TOPPER
TELANGANA TOPPER
ఆలిండియా బాలికల టాపర్ నారాయణ విద్యార్థే
N G MAHITH
APPL NO: 260310088709
NARAYANA CLASSROOM STUDENT
SAI RITHVIK REDDY V V
APPL NO: 260310654532
NARAYANA CLASSROOM STUDENT
AASNA.M
APPL. NO: 260310443636
NARAYANA CLASSROOM STUDENT
ALL INDIA OPEN CATEGORY RANKS IN TOP 100
THAMMINA GIRISH
APPL. NO: 260310175949
AIR 10
NARAYANA CLASSROOM STUDENT
SAI RITHVIK REDDY V V
APPL. NO: 260310654532
AIR 14
NARAYANA CLASSROOM STUDENT
MADHAV VIRADIYA
APPL. NO: 260310434363
AIR 17
NARAYANA CLASSROOM STUDENT
V SHARAD MAHISWARI
APPL. NO: 260310757063
AIR 19
NARAYANA CLASSROOM STUDENT
N G MAHITH
APPL. NO: 260310088709
AIR 21
NARAYANA CLASSROOM STUDENT
SHREYAS MISHRA
APPL. NO: 260310038881
AIR 23
n-Prep
D BHAVITESH REDDY
APPL. NO: 260310394397
AIR 24
NARAYANA CLASSROOM STUDENT
SIDDHARTH SHRIKANT A
APPL. NO: 260310086622
AIR 25
n-Prep
AIR 27
AIR 27
AIR 29
AIR 30
AIR 32
AIR 37
AIR 40
AIR 40
AIR 55
AIR 56
AIR 61
AIR 64
AIR 66
AIR 72
AIR 73
AIR 74
AIR 76
AIR 97
and Many more...
60 Students Achieved 100 Percentile Across Subjects
27 Students in AIR Top 100, all in Open Category
171 Students in AIR Top 1000, all in Open Category
Narayana's Perfect 100 Percentile Achievers
100 Percentile
100 Percentile
100 Percentile
100 Percentile
100 Percentile
100 Percentile
100 Percentile
ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2026-27
JEE (MAIN+ADV.) | NEET (UG) | FOUNDATION | BOARDS
Scan QR For Admission
Toll Free: 1800 102 3344
#YourDreamsAreOurDreams
www.narayanagroup.com
n-Prep : Narayana Digital Learning Programme
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ మురా కక్షల జోలికి వెళ్లరు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00

సంపుటి: 19 సంచిక: 41

ఆదివారం 3-5-2026



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4500, గరిష్ట ధర రూ.8500.



పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడంలేదు. దిగువకు 400 క్యూసెక్కులు వదులు తున్నారు.

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఎరువుల ధరలకు రెక్కలు

- మన పంట పొలాలపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం
- పెరిగిన ఎరువుల తయారీకి వాడే ముడిసరుకులు
- రైతులపై పెనుభారం

కొరిటెపాడు(గుంటూరు): ఖరీఫ్ సీజన్‌కు ముందు రైతులకు మరోసారి ఎరువుల ధరల పెరుగుదల షాక్ ఇచ్చింది. ఇప్పటికే విత్తనాలు, పురుగు మందులు, కూలీల ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇప్పుడు ఎరువుల ధరల పెరుగుదల అదనపు భారం అయింది.

ఎరువుల ధరలు భారీగా పెరిగాయి. ఈ మేరకు డీలర్లకు ఆయా కంపెనీల ప్రతినిధులు సమాచారమిచ్చారు. గుంటూరు జిల్లాలోని లక్షలాది మంది రైతులపై ఆర్థిక భారం పడనుంది. ఎరువుల రకాలను బట్టి ఒక్కో బస్తాపై రూ.75 నుంచి రూ.350 వరకు ధరలు పెరగటం గమనార్హం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఎరువుల తయారీకి వాడే ముడిసరుకుల ధరలు పెరిగాయి. సరుకును రవాణా చేసే నౌకలకు బీమా సంస్థలు విధించే ప్రీమియం, ఇతర పన్నులు అధికమవటంతో ఎరువుల ధరలు పెంచడం జరిగిందని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు.

రైతులపై పెనుభారం

గత ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పత్తి, వరి, మినుము, పెసర వంటి పంటలు అధిక వర్షాలకు దెబ్బతిన్నాయి. సరైన దిగుబడులు రాక, గిట్టుబాటు ధరలు లభించక అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ధర బాగున్నా చీడపీడలు ఆశించటంతో మిరప దిగుబడులు పతనమయ్యాయి. రబీ సీజన్‌లో మొక్కజొన్న జొన్న పంటలు ఎక్కువ మొత్తంలో సాగుచేశారు. మొక్కజొన్నలకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400 ఉండగా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులకు క్వింటా రూ.1500 నుంచి రూ.1700లకు దళారులకు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఇలా వరుస నష్టాలతో సతమతమవుతున్న రైతులపై తాజాగా పెరిగిన ఎరువుల ధరల ప్రభావం పడనుంది.

పెరిగిన ఎరువుల ధరలు ఇలా..

ఎరువు రకం (50 కిలోలు)	పాత ధర(రూ)	కొత్త ధర(రూ)
20-20-013	1,500	1,800
16-20-013	1,400	1,750
14-35-14	2,150	2,350
15-15-15-09	1,650	1,950
10-26-26	1,950	2,025
ఎస్ఎస్‌పీ	615	775
పొటాష్	1,850	1,975
16-16-16	1,675	2,050
12-32-16	1,850	1,950
24-24-0	2,000	2,200

అందుబాటులో పాత నిల్వలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డీలర్లు, మన గ్రోమోర్ సెంటర్లు, మార్క్‌ఫెడ్, ఆయా కంపెనీల గోదాములు, హోల్‌సేల్ డీలర్ల పరిధిలో సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువుల నిల్వలు ఉన్నట్లు సమాచారం. పాత ధరల నిల్వలన్నీ ఈ ఏడాది జూలై చివరి వరకు రైతులు సాగుచేసే పంటలకు సరిపోతాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే డీఏపీ, యూరియా ధరలను పెంచకుండా కేంద్ర ప్రభుత్వం రాయితీని అదనంగా వచ్చే వానాకాలం వరకు ఇటీవల పెంచింది. ఈ రెండు రకాలు మినహా మిగిలిన ఎరువుల ధరలు పెరిగాయి.

ఎరువుల వినియోగం ..

యూరియా ఖరీఫ్‌లో 27,216 మెట్రిక్ టన్నులు, రబీలో సుమారు 55 వేల మెట్రిక్ టన్నుల అవసరం ఉంటుంది. అలాగే డీఏపీ ఖరీఫ్‌లో సుమారు 13 వేలు, రబీలో 25 వేల మెట్రిక్ టన్నులు వాడకం ఉంటుంది. కాంప్లెక్స్ ఎరువులు ఖరీఫ్‌లో సుమారు 15 వేల మెట్రిక్ టన్నులు, రబీలో 18 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటుంది. సింగిల్ సూపర్ పాస్ఫేట్(ఎస్ఎస్‌పీ) ఖరీఫ్‌లో 1,700 మెట్రిక్ టన్నులు, రబీలో 2,500 మెట్రిక్ టన్నులు అవసరం. అలాగే పొటాష్(ఎంఓపీ) ఖరీఫ్‌లో 1,400 మెట్రిక్ టన్నులు, రబీలో 7 వేల మెట్రిక్ టన్నుల వాడకం ఉంటుంది.

- వాతావరణ నిపుణులు చెబుతున్నట్లుగా ఈ ఏడాది ఖరీఫ్‌లో 'ఎల్‌నినో' తో వర్షాలు సరైన మోతాదులో కురవకపోతే వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తద్వారా ఎరువుల వాడకం తగ్గే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. పెరిగిన ధరలకు సంబంధించిన ఎరువులు ఇంకా మార్కెట్‌లోకి రాలేదు.

మీ విజయం స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ
- 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనసత్కారం

విద్యార్థులను సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ

గుంటూరు వెస్ట్: 'విద్యార్థులూ... మీ విజయం స్ఫూర్తిదాయకం.. భవిష్యత్ విజేతలు మీరే..' అని జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ కొనియాడారు. తన మాతృమూర్తి ఉపాధ్యాయురాలని, ఉపాధ్యాయ వృత్తి పట్ల తన ఎంతో గౌరవం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుల అభినందన సభ ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది.

కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పది ఫలితాల్లో జిల్లాను గర్వకారణంగా నిలిపారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల పట్ల ఉన్న అపోహలన్నింటికీ సమాధానం మీరేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరూ.. మీమీ పాఠశాలల్లోని తమ్ముళ్లకు, చెల్లెళ్ళకు స్ఫూర్తిని, ప్రేరణను నింపాలన్నారు. పిల్లల చదువులకు సహకరించి, గొప్ప విజయాలు సాధించడంలో తోడ్పాటును అందించిన తల్లిదండ్రులను అభినందించారు. ఉత్తమ ఫలితాల సాధనలో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. నేటి ప్రభుత్వ విద్యార్థుల మార్కులు చూస్తే తనకే ఈర్ష్యగా ఉందంటూ.. అంతటి ఘనవిజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేశారు.

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా మాట్లాడుతూ జిల్లా నుంచి 27,012 మంది పరీక్షలకు హాజరు కాగా 24,011 మందితో 88.89 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. రాష్ట్ర స్థాయిలో 8వ స్థానంలో జిల్లా నిలిచిందని చెప్పారు. అనంతరం కలెక్టర్ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను సత్కరించారు. మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ సీనియర్ జిల్లా జట్టు ఎంపిక

గుంటూరు వెస్ట్ (క్రీడలు): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 5, 6 తేదీల్లో జరగనున్న ఏపీ స్టేట్ సీనియర్ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొనే గుంటూరు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు వయసు ధ్రువీకరణ పత్రంతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని బీఆర్ స్టేడియంలో కోచ్ వెంకటేశ్వరరావును కలవాలని సూచించారు.

పురుషుల జట్టు

డి మణికంఠ, పి.వి.భరత్‌కుమార్, ఏవీజీ కృష్ణంనాయుడు, ఎస్.కె హమీద్, ఎస్.కె నూర్, అబ్దుల్లా, ప్రసన్నకుమార్, ప్రవీణ్‌కుమార్, ఆల్మోస్, యశ్వంత్‌కుమార్, ఎ.విజయ్, ఎస్.అనిల్‌కుమార్, వి.గోవిందనాయక్, ఎ.ప్రేమ్‌చంద్, డి ప్రవీణ్ కుమార్, బి.సిద్ధార్థ, వి.అశోక్, ఎం.మదన్‌మోహన్‌రావు, ఎండి.ముజఫర్, వి .శ్రీనివాసరాజు, ఎం.నరేంద్ర, ఎం .రవికిరణ్ పి.వి.లక్ష్మణబాబు.

మహిళల జట్టు

ఎస్‌కె షాజహాన్, బీఎస్‌కె ఆషా, కె ఆదిలక్ష్మి, పి.ఇందుమతి, ఎల్వి ధనలక్ష్మి, బి.నాగ విహారిక, పి మౌనిక, వి మధుబాల, రూపాలిక పాత్ర, టి అనంతలక్ష్మి, పికె నాగమణి, షేక్ సిమ్రాన్ అస్మిన్. కోచ్‌లుగా కె రవికుమార్, కే వెంకటేశ్వరరావు, ఎస్. శివారెడ్డి, మేనేజర్‌గా కే శరత్‌చంద్ర వ్యవహరిస్తారన్నారు.

న్యూస్‌రీల్

వైభవంగా సాక్షి భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

పొన్నూరు: పట్టణంలోని సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి ధ్వజారోహణం, హయ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ అధికారులు, ధర్మకర్తలమండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, కాట్రగడ్డ రామచంద్రరావు, గుడివాడ పవన్, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనురాధ, ఊటుకూరి బాజీ శిరీష, కూరాకుల సత్యనారాయణ, సింహాద్రి వెంకటలక్ష్మి, పరాశరం రంగవల్లి, ఎక్స్ అఫీషియో సభ్యులు పొన్నూరు బాలగంగాధరతిలక్ పర్యవేక్షించారు.

దూరవిద్య యూజీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రం పరిధిలో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగిన పలు యూజీ కోర్సుల పరీక్ష ఫలితాలను వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె గంగాధరరావు శనివారం విడుదల చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీఏ, బీబీఏ, ఐదవ సెమిస్టర్, బీకాం జనరల్, కంప్యూటర్ సైన్స్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను వెల్లడించామన్నారు. ఈనెల 13వ తేదీలోగా రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. యూజీ కోర్సులకు ప్రతి పేపర్‌కు రూ.1200 చొప్పున ఫీజు చెల్లించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 16వ తేదీలోగా పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, ఐసీటీ డైరెక్టర్ ప్రభాకర్, పరీక్షల విభాగ డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు కోదండపాణి, సూపరింటెండెంట్ టంకశాల వెంకటేశ్వర్లు, ఉద్యోగులు మురళి, వలి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ చిన్న మల్లయ్య సస్పెన్షన్



వినుకొండ: మహిళపై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న సీఐ చిన్న మల్లయ్యపై పోలీస్ ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టారు. వినుకొండకు చెందిన ఓ మహిళపై లైంగికదాడితోపాటు పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐను శనివారం సస్పెండ్ చేశారు. కేసు నమోదు నేపథ్యంలో సీఐ పరారీలో ఉన్నాడు. ఆయనను పట్టుకునేందుకు నాలుగు బృందాలుగా ఏర్పడిన పోలీసులు ఆంధ్ర, తెలంగాణల్లోని పలు ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభించారు. ఏ క్షణమైన ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఒక కానిస్టేబుల్ సస్పెన్షన్

నగరంపాలెం: పోలీస్ విధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు దృష్ట్యా ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు (హెచ్‌సీ), ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు, అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో తాడేపల్లి పోలీస్‌స్టేషన్ హెచ్‌సీ ఏవీ.రమణ, కానిస్టేబుల్ సీహెచ్.రాము, తెనాలి గ్రామీణ పోలీస్‌స్టేషన్ హెచ్‌సీ చెంగల రాయుడుని సస్పెండ్ చేశారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదగా మెలగాలని చెప్పారు. అవినీతి, అసాంఘిక కార్యకలాపాలు, విధుల దుర్వినియోగానికి పాల్పడవద్దని సూచించారు. ఎవరైనా గీత దాటితే శాఖాపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ఇదేం రీల్స్ పిచ్చి!

- విధులు మరిచి రీల్స్ చేస్తున్న జీజీహెచ్ వైద్యులు
- రోగుల సేవల్లో ఉండాల్సిన వైద్యులు సోషల్ మీడియా రీల్స్‌లో మునిగి తేలుతున్న వైనం
- వైద్యుడి తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట కర్రతో రీల్స్ చేస్తున్న డాక్టర్ గురుప్రసాద్

గుంటూరు మెడికల్: పేదల పెద్ద ఆసుపత్రి గుంటూరు జీజీహెచ్ సోషల్ మీడియా రీల్స్‌కు అడ్డాగా మారింది. రోగులకు సేవలందించాల్సిన ఓ వైద్యుడు సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. కర్రతో విన్యాసాలు చేస్తూ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట రీల్స్ చేసి వాట్సాప్ స్టేటస్‌గా పెట్టడంతోపాటు, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో సైతం అప్‌లోడు చేశాడు. సాక్షాత్తు సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుటే డాక్టర్ రీల్స్ చేస్తున్నా సూపరింటెండెంట్ గానీ, సీఎస్ ఆర్‌ఎంఓగానీ, అడ్మినిస్ట్రేటర్ గానీ ఎవరూ ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది.

విధులకు డుమ్మా.. రీల్స్‌తో హంగామా

జీజీహెచ్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్)గా క్యాజువాల్టీ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గురుప్రసాద్ శుక్రవారం క్యాజువాల్టీలో విధులు నిర్వహించకుండా సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట రీల్స్ చేసిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. జీజీహెచ్‌లో క్యాజువాల్టీ ఆసుపత్రికి గుండెకాయలాంటిది. రోడ్డు ప్రమాద బాధితులు, విషప్రభావానికి గురైన వారు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో అత్యవసర చికిత్సల కోసం వచ్చేవారంతా కూడా మొదట ఎమర్జెన్సీ వార్డుకు చికిత్స కోసం వస్తుంటారు. అక్కడ వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉండి బాధితులను రోగులను సత్వరమే పరీక్షించి చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు పోకుండా కాపాడవచ్చు. ఎంతో కీలకమైన క్యాజువాల్టీలో డాక్టర్ విధులు నిర్వహించకుండా రీల్స్ చేయడంపై ప్రశ్నించినందుకు ఎమర్జెన్సీ మెడిసిన్ ఇన్‌చార్జి, ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ అనిల్‌బాబుతో సైతం దురుసుగా మాట్లాడి కర్రతో దాడిచేసినట్లు డాక్టర్ అనిల్‌బాబు లిఖిత పూర్వకంగా ఆసుపత్రి అధికారులకు ఫిర్యాదు చేశాడు.

గతంలోనూ ఆరోపణలు..

గతంలోనూ ఎమర్జెన్సీ మెడిసిన్‌లో విధులు నిర్వహించడం లేదని, డ్యూటీలు నిర్వహించకుండా రీల్స్ చేస్తున్నారన్న ఆరోపణలు డాక్టర్ గురుప్రసాద్‌పై వచ్చాయి. అతడిపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటూ గతంలో ఎమర్జెన్సీ మెడిసిన్ ఇన్‌చార్జిగా పనిచేసిన డాక్టర్ గాజుల రామకృష్ణ సైతం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ ఆసుపత్రి అధికారులు సదరు వైద్యుడిపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ నేడు ఆవిధంగా రీల్స్ చేస్తూ ఆసుపత్రి పరువు బజారున పడేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో వైద్యులు ఇలా సోషల్ మీడియాలో రీల్స్ చేయడం విమర్శలకు తావిస్తుంది. జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్‌వర్మ సంఘటనపై స్పందించి ఎమర్జెన్సీ వార్డులో రోగులకు సత్వర వైద్య సేవలు అందించేలా వైద్యులు నిత్యం అందుబాటులో ఉండేలా చూడాలని, రీల్స్ చేయకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.

టెన్త్ జవాబు పత్రాలు రీ-కౌంటింగ్, రీ-వెరిఫికేషన్ షెడ్యూల్

గుంటూరు ఎడ్యుకేషన్: గత నెల 30న విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలకు సంబంధించి జవాబు పత్రాల రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ దరఖాస్తులు సంబంధిత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లో ఈనెల 7వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీమ్ బాషా శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ కోరుకునే విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఈనెల 7వ తేదీలోపు దరఖాస్తు చేయించాలని సూచించారు. రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున www. bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా డెబిట్ కార్డు, క్రెడిట్‌కార్డు, నెట్ బ్యాంకింగ్ మార్గాల్లో చెల్లించాలని, సీఎఫ్ఎంఎస్ సిటిజన్ చలాన్ల ద్వారా చేసే చెల్లింపులు ఆమోదించబడవని స్పష్టం చేశారు. రీ-వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జవాబు పత్రాల స్కానింగ్ కాపీలను పాఠశాల లాగిన్‌తోపాటు ప్రభుత్వ సేవల వాట్సాప్ నంబరు 95523 00009 ద్వారా నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే వీలుందని తెలిపారు. ఇతర వివరాలకు www.bse.ap.gov.in కు లాగిన్ కావాలని సూచించారు.

తెనాలి పోలీసుల రూటే సెపరేటు

- రోడ్డెక్కితేనే గానీ బాధితులకు న్యాయం
- చివరికి తమకు అన్యాయం జరిగినా మౌనమే
- అంతా కూటమి నేతల కనుసన్నల్లోనే..!

రోడ్డుపై బైఠాయించిన అంగలకుదురు గ్రామస్తులు

తెనాలి: తమ రూటే సెపరేటు అన్నట్టుగా తయారయ్యారు తెనాలి పోలీసులు. కేసుల నమోదు, నిందితుల అరెస్టులో విమర్శలు వస్తున్నా పట్టటం లేదు. చివరకు పోలీసులపై దాడి కేసుల్లోనూ నిందితులను గోప్యంగా ఉంచుతున్నారు. అంతా కూటమి నేతల కనుసన్నల్లోనే కేసుల నమోదు, నిందితుల అరెస్టు వంటివి జరుగుతున్నాయనేది బహిరంగంగానే వినిపిస్తోంది. ఇటీవల అంగలకుదురులో జరిగిన దాడి కేసులోనూ పోలీసులు ఇదే వైఖరిని అవలంభించారు. గ్రామస్తులంతా మూకుమ్మడిగా రోడ్డుపై ధర్నాకు దిగితేగాని తత్వం బోధపడలేదు. సాధారణ సెక్షన్లతో నమోదుచేసిన కేసును హత్యాయత్నం కేసుగా మార్చుతామనీ, నిందితులను అరెస్టు చేస్తామని హామీని ఇవ్వాల్సివచ్చింది.

- రూరల్ మండలం అంగలకుదురులో గత నెల 28వ తేదీ సాయంత్రం రోడ్డుపై వాహనం పార్కింగ్ విషయమై గ్రామానికి చెందిన వెలగా తులసీరామ్, షేక్ నాగుల్‌మీరాల మధ్య వాగ్వాదం జరిగింది. అదే రోజు రాత్రి 9:45 గంటల ప్రాంతంలో నాగుల్‌మీరా, మరి కొంతమందిని వెంటతీసుకుని తులసీరామ్ ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఉన్న అతడిని కిందకు కొట్టుకుంటూ తీసుకురావడమే కాకుండా, వస్తువులను ధ్వంసం చేసి, దొమ్మీకి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిని తులసీరామ్‌ను స్థానికులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు నిందితులపై బీఎన్ఎస్ 324, ఇంట్లోకి దొమ్మీపై వెళ్లటంపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు.
- టీడీపీ ఆధిక్యత కలిగిన అంగలకుదురులోకి బయట వ్యక్తులు ప్రవేశించి తులసీరామ్‌పై అతడి ఇంట్లోనే మందిగా వచ్చి దాడికి పాల్పడటంపై గ్రామస్తుల్లో ఆగ్రహం పెల్లుబికింది. అంగలకుదురు గ్రామ పరిరక్షణ సంఘంగా ఏర్పడి సమావేశం పెట్టుకున్నారు. రక్తగాయాలు వచ్చేలా దాడిచేసిన కేసులో 324 సెక్షన్ పెట్టటం, దొమ్మీపై నాన్‌బెయిలబుల్ కేసు పెట్టటం నచ్చలేదు. పైగా మూడు రోజులైనా నిందితులను అరెస్టు చేయని పోలీసుల వైఖరిపై మండిపోయారు. ప్రత్యక్ష ఆందోళనకు దిగకపోతే న్యాయం జరగదన్న భావనతో శనివారం సాయంత్రం అంగలకుదురులో తెనాలి-గుంటూరు రోడ్డుపై బైఠాయించారు. మరోవైపు బైక్‌లను అడ్డు పెట్టారు. ప్లకార్డులను చేతపట్టి పోలీసుల వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఫలితంగా రద్దీ రహదారిలో భారీసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్, వన్ టౌన్ సీఐ వి.మల్లికార్జునరావు, సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ధర్నా చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పోలీసుల వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. తప్పని పరిస్థితుల్లో నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని, దాడిపై నమోదు చేసిన సెక్షన్‌నూ మారుస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 525.60 అడుగులకు చేరింది. ఇది 159.6858 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్ ఫ్లోగా 450 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 450 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
రికవరీ సెక్షన్, జె.కె.సి. కాలేజీ రోడ్డు, 5వ లైను, విజయపురి, గుంటూరు-6. ఫోన్: 9492758257, 8019308696

స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది. 21.05.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 21.05.2026, ఉ॥ 02:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది.21.05.2026, ఉ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, తెనాలి-1 బ్రాంచ్ (6755), ఫోన్: 83310 15702

ఋణగ్రహీత(లు): M/s సౌందర్య జ్యుయలర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీ సీదా దేవి శివ సాయి ప్రకాష్
బకాయి మొత్తం: రూ. 6,02,978.78/- తేది 31.03.2026 నాటికి + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి మున్సిపాలిటీ, 14వ బ్లాక్, 2వ వార్డు, తెనాలి టౌన్, సమీప డోర్ నెం.14-64-7/A, 1464-4/1/5, తెనాలి యొక్క డి నెం.449/5 నందు విస్తీర్ణం 205-2 చ॥గ॥లలోని రెసిడెన్షియల్ ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు భవనం. హద్దులు: తూర్పు : షేక్ అబ్దుల్ రెహమాన్ గారి ఆస్తి 38-09 అ॥లు, దక్షిణం : చల్లా సుబ్బారావు గారి ఆస్తి 46-0 అ॥లు, పడమర : వాసల సాంబయ్య గారి ఆస్తి 39-06 అ॥లు, ఉత్తరం : 3 అ॥ల రోడ్డు కొంతవరకు మరియు మొహమ్మద్ ముస్తాఫా మాల్ పాషా గారి ఆస్తి కొంతవరకు 48-04 అ॥లు.

రిజర్వుధర: రూ. 72,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 7,20,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, గుంటూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ http://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 20.04.2026, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సెలవులొస్తే జె.కె. రౌలింగ్ అడవుల్లో తిరిగేది.
ఆర్.కె. నారాయణ్ అమ్మమ్మ ఊరికి చెక్కేసేవాడు.
రవీంద్రనాథ్ ఠాగూర్ మేడ మీద కవితలు రాసేవాడు.
సత్యజిత్ రేకి బొమ్మలు గీయడమే లోకం.
సుధామూర్తి లైబ్రరీలోనే గడిపేది.
రస్కిన్ బాండ్ కొండల్లో తిరిగేవాడు.
ఈ ఆరుగురు సెలవుల్ని కథలు చేశారు.
మీరూ కలం అందుకోండి. ఏమో...
రేపటి రస్కిన్ బాండ్ మీరే ఏమో.

• సండే రీడింగ్

పెద్ద రచయితలు సెలవుల్లో ఏం చేశారో తెలుసా?

జె.కె. రౌలింగ్

ఆర్.కె. నారాయణ్


రవీంద్రనాథ్ ఠాగూర్


సత్యజిత్ రే

సుధామూర్తి

రస్కిన్ బాండ్

కలం.. కలలు

కథలు రాద్దాం...

జె.కె. రౌలింగ్

'హారీపాటర్' సిరీస్ రాసి ప్రపంచమంతా పేరు పొందిన జె.కె.రౌలింగ్‌కు రాయాలనే ఊహ చిన్నప్పటి నుంచీ ఉంది. ఇంగ్లండ్‌లో వేసవి సెలవుల్లో తన చెల్లి డయాన్‌తో కలిసి అడవిలో తిరుగుతూ 'ఇది మంత్రగాళ్ల రాజ్యం' అంటూ కథలు అల్లేది. పక్కింటి వాళ్ళ ఇంటి పేరు 'పాటర్' నచ్చి డైరీలో రాసుకుంది. ఆ వయసులో 'రాబిట్' అనే మొదటి కథ రాసి చెల్లికి చదివి వినిపించింది. పెరిగి పెద్దయ్యాక 1990లో రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు ఆ ప్రయాణం విసుగు పుట్టి హ్యారీ పాటర్ ఆలోచన వచ్చింది. చిన్నప్పటి సెలవుల ఊహలే 35 ఏళ్ల వయసులో పుస్తకం అయ్యి 500 మిలియన్లకు పైగా అమ్ముడయ్యాయి. నోట్‌బుక్, పెన్ను ఉంటే చాలు. మీ ఊహలకు కూడా మంత్రశక్తి వస్తుంది.

ఆర్.కె. నారాయణ్

మన 'మాల్గుడి డేస్' రచయిత ఆర్.కె.నారాయణ్ మైసూర్‌లో అమ్మమ్మ వాళ్లింటికి వేసవి సెలవుల్లో వెళ్తే అక్కడ కరెంటు ఉండేది కాదు. టైంపాస్‌కి అమ్మమ్మ ఊరి మనుషుల కథలు చెప్పేది. గుడి పూజారి, స్కూల్ మాస్టారు, పోస్ట్‌మాన్, మాటకారి మనిషి... వీళ్లందరి గురించి చెప్తుంటే నారాయణ్ వరండాలో కూర్చొని విని, నోట్‌బుక్‌లో రాసుకునేవాడు. 'వీళ్లతో ఒక ఊరు సృష్టిస్తే ఎలా ఉంటుంది?' అని ఊహించేవాడు. చిన్నప్పుడు చూసిన, విన్న మనుషుల మాటలు, అలవాట్లే తర్వాత 'మాల్గుడి డేస్'లో స్వామి, రాజమ్, మణి పాత్రలు అయ్యాయి. అమ్మమ్మ చెప్పిన కథలే అతని రచనకు పునాది.

రవీంద్రనాథ్ ఠాగూర్

నోబెల్ కవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కలకత్తాలో స్కూల్ చదువు నచ్చేది కాదు. వేసవి సెలవుల్లో ఇంటి మేడ మీద కూర్చొని ప్రకృతిని చూస్తూ కవితలు రాసేవాడు. వాళ్ల ఇంట్లో సాహిత్యం, సంగీతం, నాటకాల వాతావరణం ఉండేది. అందువల్ల ఎనిమిదేళ్ల వయసులోనే మొదటి కవిత రాశాడు. 16 ఏళ్ల వయసులో 'భానుసింహ ఠాకూర్' అనే మారుపేరుతో కవితలు రాశాడు. సెలవుల్లో చదువు, రాతలతోనే గడిపాడు. అలా రాస్తూ రాస్తూ విశ్వ కవిగా ఖ్యాతి గడించాడు ఠాగూర్. ఆయన రాసిన 'గీతాంజలి' కవిత్వ పుస్తకానికి నోబెల్ బహుమతి వచ్చింది.

సత్యజిత్ రే

ఆస్కార్ పొందిన భారతీయ దర్శకుడు సత్యజిత్ రే చిన్నప్పుడు కలకత్తాలో సెలవులొస్తే ఇంట్లోని పుస్తకాల్లో ఉన్న బొమ్మలను, తాత ఉపేంద్రకిషోర్ రాయ్ చౌధురి నడిపిన 'సందేశ్' పిల్లల పత్రికలోని బొమ్మలను చూసి కాపీ చేస్తుండేవాడు. శాంతినికేతన్‌లో వేసవి క్యాంప్‌కు వెళ్లి బొమ్మలు వేయడం నేర్చుకున్నాడు. 1949లో లండన్‌లో విట్టోరియో డి సికా 'బైసికిల్ థీవ్స్' సినిమా చూసి, 'నేనూ రియలిస్టిక్ సినిమా తీయాలి' అని నిర్ణయించుకున్నాడు. ఇండియా వచ్చాక బిభూతిభూషణ్ బందోపాధ్యాయ 'పథేర్ పాంచాలి' నవల చదివి దాన్నే మొదటి సినిమాగా తీశాడు. 1992లో ఆయనకు ఆస్కార్ లైఫ్‌టైమ్ అవార్డు వచ్చింది.

సుధామూర్తి

ఇవాళ బాలల రచయిత్రిగా అందరికీ ఇష్టమైన సుధామూర్తి చిన్నప్పుడు అమ్మమ్మ ఊరైన హుబ్లీకి వేసవి సెలవులకు వెళ్తే ఆమెకు కన్నడ చదవడం రాదని తెలిసింది. 12 ఏళ్ల సుధ రాత్రి 60 ఏళ్ల అమ్మమ్మకి లాంతరు వెలుగులో అక్షరాలు దిద్దించింది. చదవడం నేర్చుకున్నాక అమ్మమ్మ మొదటిసారి 'కాశీ యాత్ర' అనే నవల చదివి ఏడ్చింది. ఆ అనుభవాన్నే సుధామూర్తి 'హౌ ఐ టాట్ మై గ్రాండ్‌మదర్ టు రీడ్' అనే కథగా రాసింది. ఇప్పుడు అది పాఠ్యపుస్తకాల్లో ఉంది. రాయాలనుకుంటే ఇలా మీ ఇంట్లోనే ఎన్నో కథలు ఉంటాయి. అమ్మమ్మకి నేర్పించిన పాఠమే ప్రపంచం మెచ్చే కథ అవుతుంది.

రస్కిన్ బాండ్

ప్రపంచం మెచ్చిన బాలల రచయిత రస్కిన్ బాండ్‌కి డెహ్రాడూన్‌లో సెలవులొస్తే కొండలు, రైలు శబ్దాలే లోకం. వాళ్ల నాన్న చనిపోయాక ఒంటరితనంలో డైరీ రాయడం మొదలుపెట్టడం అతడిని రచనల వైపు లాక్కువచ్చింది. 17 ఏళ్ల వయసులో ఇంగ్లండ్‌లో ఉండగా ఇండియాలో తన బాల్యం గుర్తుకు వచ్చి 'ది రూమ్ ఆన్ ది రూఫ్' నవల రాశాడు. 1957లో అది 'జాన్ లెవెలిన్ రైస్ ప్రైజ్' గెలుచుకుంది. తర్వాత ఇండియా వచ్చి ముస్సోరీలో స్థిరపడ్డాడు. ఇప్పటికీ 90 ఏళ్లు దాటినా ప్రతి రోజూ ఉదయం లేచి కథలు రాస్తాడు. కిటికీ బయట వాన, రైలు శబ్దం వింటూ రాసిన కథే సాహిత్య అకాడమీ అవార్డు తెచ్చింది.

• నేడు నవ్వుల దినోత్సవం



నవ్వు ముందు పుట్టి తర్వాత పిల్లలు పుట్టారట! అందుకే నవ్వులూ పిల్లలూ కవలలు. అల్లరి చేసే పిల్లలకు తుంటరి లీడర్ 'బుడుగు'. బుడుగంటే అందరికీ దడుపు. అందుకే పిల్లల సమస్యలకు నవ్వుల జవాబులు ఇక్కడ ఇస్తున్నాడు...

కిల.. కిలలు

సరదాగా నవ్వేద్దాం...

బుడుగు 2.వో

ఈ కాలం పిల్లలకు హాస్యసాధనాలు అంటే... మిక్కీమౌస్ లాంటి కామిక్స్ మాత్రమే. అందుకే మన పిల్లలను గత కాలంలోకి తీసుకెళ్లి రమణగారి, బాపుగారి బుడుగును పరిచయం చేద్దాం.

ఒక్కసారి గనుక పిల్లలకు బుడుగు పరిచయం అయితే... నా సామిరంగ... ఇక చూస్కోండీ...

నవ్వులే నవ్వుల్!

బుడుగు మాటల్లో నుంచి పుట్టేది కృత్రిమ నవ్వు కాదు.

ఎండాకాలంలో వేపగాలిలాంటి సహజమైన నవ్వు. ఆరోగ్యకరమైన అందమైన నవ్వు!

ఇప్పుడు మనం బుడుగు దగ్గరకు వెళదామన్నమాట...మన పిల్లలు బుడుగును ఇంటర్వ్యూ చేస్తారన్నమాట...

★★★

పిల్లలు: నమస్తే బుడుగన్నా....మీ గురించి రెండు ముక్కలు చెప్పండి?

బుడుగు: నా పేరు బుడుగు. ఇంకో పేరు పిడుగు. ఇంకో ఇంకో పేరు చిచ్చుల పిడుగు. మా బామ్మ పెట్టిన పేరు... హారి పిడుగు. ఇంకో క్వశ్చన్ అడుగు...

★★★

పిల్లలు: మీరు కవితలు రాస్తారంట గదా... ఒక చిన్న కవిత చెప్పండి...

బుడుగు: అగో
మా నాన్న
మా నాన్నకి
నేను కొడుకు
మా నాన్న నాకు
గొడుగు... వాహ్వా...
వాహ్వా!

★★★

పిల్లలు: మిమ్మల్ని బడిలోకి వేయడానికి చా.....లా పెద్ద కుట్ర జరిగిందని చెబుతుంటారు. నిజమేనంటారా?

బుడుగు: హండ్రెడ్ పర్సంటు. మా రాధా, గోపాళం, బాబాయి... వీళ్లందరూ నన్ను ఎలాగేనా బళ్లో పెట్టేయాలని చూశారు. బళ్లో పెట్టేస్తే మన తెలివితేటలు అన్నీ పోతాయిట. పోనీ ఏదో పృదిరోజులికి ఒకసారి వెళ్లితే చాలదుట. రోఝూ వెళ్లాలిట.

ఈ పెద్దవాళ్ళందరూ చిన్నప్పుడు ఇలా కష్టపడినవాళ్లే. అయినా పెద్దయ్యాక ఇప్పుడు చిన్న చిన్న పిల్లలిని బళ్ళో పెతేస్తున్నారు. నన్ను కూడా బళ్లో పెట్టాలని చాలా కుట్రలు చేశారు.

★★★

పిల్లలు: మీ తోటి పిల్లలకు 'బుడుగోపదేశం' చేశారంట కదా... అంటే?

బుడుగు: 'బుడుగోపదేశం' అంటే పిల్లలు బడికి వెళ్లకుండా తప్పించుకోవడానికి నేను చెప్పే సలహాలు. చాలా పాపులర్ అయ్యాయి. పరెంగ్జాపుల్... జెరం వచ్చిందని చెప్పాలి. మనం చెప్తే నమ్మరుగదా. అందికని యేం చెయ్యాలంటే, ముందస్తుగా చొక్కా యిప్పేసుకోవాలి. అప్పుడేమో ఎండలో నిలబడాలి చాలాసేపు. అప్పుడు వీపు మీద, పొట్ట మీద జెరం వచ్చేస్తుంది. అప్పుడు పరిగేతుకుని అమ్మ దగ్గరికి వెళ్ళాలి.

'అమ్మోయి జెరం జెరం. గబగబా చూడు, బళ్ళోకి వెళ్లద్దని చెప్పు' అని చెప్పాలన్నమాట.

పిల్లలకు నేను చెప్పిన మరో సలహా కూడా బాగా వర్కవుటు అయింది. రోజూ నీళ్లోసుకోకుండా ఎలా తప్పించుకోవాలో వారికి చెప్పాను.

★★★

పిల్లలు: ప్లీజ్...మాకు కూడా చెప్పండి...

బుడుగు: ఏం చెయ్యాలంటే, నువ్వు రావద్దులే అమ్మా నేనే పోసేసుకుంటాను నీళ్లు అని చెప్పేసెయ్యాలి ముందస్తుగా. అప్పుడేమో నీళ్లగది తలుపేసేసి, సబ్బుని తడిపి అరగతీసెయ్యి. కాసేపు ఉత్తినే కూచో. తరువాత కుంచెం నీళ్ల నెత్తి మీద జల్లుకోవాలి. ఏం చేస్తాం మరి. అప్పుడు డేగిసాలో నీళ్ల అన్నీ పారసోసేసి హమ్మయ్య అని ఇంటిలోకి వెళ్లాలి.

★★★

పిల్లలు: అయినుపూర్రు కొనుక్కోవడం గురించి శానా బాగా చెప్పారు... మరోసారి మా కోసం...

బుడుగు: ఏమిటంటే ముందస్తుగా అమ్మ చూడకుండా అమ్మే వాడిని పిలిచి అయిసు పూర్రులు రెండు యిమ్మని ఎంగిలి చేసెయాలి. అప్పుడు అమ్మకు చెప్తే ఇంచక్కా కొని పెడతుంది.

మన టామేసాయర్!

పిల్లల ప్రపంచం వేరు. వారికి దేశాల సరిహద్దులతో పనిలేదు. ఎన్నో దేశాల్లో, ఎన్నో తరాల పిల్లలకు నచ్చిన పిల్లాడు... టామ్‌సాయర్. ప్రఖ్యాత రచయిత మార్క్‌ట్వేన్ సృష్టించిన పాత్ర టామ్‌సాయర్. సదరు టామ్‌సాయర్ అల్లరి చేస్తాడు. సాహసాలు చేస్తాడు. ఈ బాలుడు అల్లరి చేసినా, సాహసాలు చేసినా హాయి హాయిగా నవ్వుకోవచ్చు. టామ్‌సాయర్‌తో తెలుగులో మాట్లాడించారు నండూరి రామమోహనరావు.

ఆ పుస్తకం మన ఇంట్లో తప్పనిసరిగా ఉండాలి.

టామ్ అల్లరిపనులు చేసినప్పుడల్లా ఇంటరాగేషన్‌లాంటి ప్రశ్నలు అడుగుతుంటుంది పోలీ పెద్దమ్మ. ఆమె ప్రశ్నలకు టామ్ అమాయకంగా చెప్పే జవాబులు చదువుతుంటే నవ్వు ఆపుకోవడం కష్టం.

ఈతరం పిల్లలకు తప్పనిసరిగా పరిచయం చేయాల్సిన ఫ్రెండ్...టామ్‌సాయర్.

మే మాసాన్ని టా'మే'సాయర్‌కు అంకితం చేద్దాం.

టామ్‌సాయర్ గురించి రోజుకో కథ చెబుదాం... పిల్లలు హాయిగా నవ్వుతారు. టామ్ సాయర్‌కు క్లోజ్‌ఫ్రెండ్ అవుతారు.

కళ.. కళలు

బొమ్మలు వేద్దాం...

ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్

పిల్లలు ఇంట్లో ఉండి చేసే వాటిల్లో ఉత్తమమైనవి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్. ఇవి పిల్లల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీస్తాయి. ఫింగర్ పెయింటింగ్, బ్లో పెయింటింగ్ వంటి కళారూపాల నుంచి.. పేపర్ క్విల్లింగ్ ప్రాజెక్టల వంటి వినూత్నమైన క్రాఫ్ట్ ఆలోచనల వరకు, ఎన్నో అవకాశాలు ఉన్నాయి. పిల్లలను ఇటువంటి ప్రత్యేక క్లాసులలో చేర్పించవచ్చు లేదంటే తల్లిదండ్రులే సృజనాత్మకంగా ఆలోచించి నేర్పించవచ్చు.

వాటర్ కలర్ ఆర్ట్

వాటర్ కలర్ ఆర్ట్ పిల్లలకు ఉత్సాహాన్ని, సరదాని కలిగించే కళ. వారికి వాటర్ కలర్ పెయింట్స్, బ్రష్‌లు, కాగితం అందించి, రంగులను కలపడం ద్వారా అబ్‌స్ట్రాక్ట్ డిజైన్‌లు లేదా ప్రకృతి దృశ్యాలను రూపొందించేలా వారిని ప్రోత్సహించవచ్చు. ఈ యాక్టివిటీ వారిలోని రంగులను గుర్తించే సామర్థ్యాన్ని , ఫైన్ మోటార్ స్కిల్స్‌ని మెరుగుపరుస్తుంది.

రాక్ పెయింటింగ్

పిల్లల్లో కళాత్మక అన్వేషణను ప్రోత్సహించడానికి రంగు పెన్సిళ్లు, మార్కర్లు, క్లే కాన్వాస్‌ల వంటి విభిన్న వస్తువులను వారికి అందుబాటులో ఉంచాలి. నునుపుగా ఉండే రాళ్లను సేకరించి, పిల్లలు వాటిపై ఆకర్షణీయమైన డిజైన్లు, పద్ధతులు లేదా చిత్రాలను వేసేలా చూడాలి. ఈ విధంగా రంగులు వేసిన రాళ్లను పేపర్ వెయిట్స్‌గా, తోటలో అలంకరణ వస్తువులుగా లేదా ఇతరులకు బహుమతులుగా ఉపయోగించవచ్చు. ఇవి పిల్లల్లో సృజనాత్మకతను, ఓర్పును పెంపొందిస్తాయి.

వాటర్ గేమ్స్

పిల్లలకు వాటర్ గేమ్స్ ఫుల్ ఫన్ కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్ లేదా బీచ్‌కి వెళ్లి ఓ రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. లేదంటే ఇంటి పెరట్లో నీటితో ఆడుకోవడం, వాటర్ బెలూన్ ఆటలు ఏదైనా సరే, నీటి కార్యకలాపాలు పిల్లలను చురుకుగా, వినోదభరితంగా ఉంచుతాయి. సమన్వయ సామర్థ్యాన్ని పెంచుతాయి. నీటితో ముడిపడి ఉన్న మరొక వినోదాత్మకమైన పని కార్ వాష్. దీనివల్ల వారికి పనిపట్ల బాధ్యత తెలుస్తుంది.

అభిరుచులను ఏర్పర్చుకోవడం

పిల్లలు కొత్త అభిరుచులను అలవరచుకోవడానికి లేదా ఉన్న నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి వేసవి ఒక గొప్ప సమయం. డ్యాన్స్, మ్యూజిక్, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు కేవలం సృజనాత్మకతను, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతాయి. డ్యాన్స్ పిల్లల్లో సమన్వయ నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. అలాగే మ్యూజిక్ పిల్లలపై చాలా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఉత్తమమైన వేసవి కార్యకలాపాలలో మ్యూజిక్ కూడా ఒకటి.



కుటుంబ బంధాలు

కుటుంబం గురించి తెలుసుకోవడానికి ఉత్తమమైన సమయం ఈ సెలవులు. తమ బంధువులు, పూర్వీకుల గురించి తెలుసుకుంటూ ఒక ఫ్యామిలీ ట్రీ తయారు చేయడం ద్వారా పిల్లలకు కుటుంబ మూలాలు అర్థమవుతాయి. తాతయ్య, నానమ్మల దగ్గర కథలు వినడం వల్ల పిల్లలకు జీవిత పాఠాలు అలవడతాయి. పెద్దల పట్ల గౌరవం , సహనం వంటి విలువలను వారు నేర్చుకుంటారు.

గేమ్స్

ఎండ సమయంలో ఇండోర్ గేమ్స్‌ని ప్రోత్సహించవచ్చు. బోర్డ్ గేమ్స్ ఆడటం, లెగో బిల్డింగ్, ఒరిగామి వంటివి. ఈ ఇండోర్ కార్యకలాపాలు విమర్శనాత్మక ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను, అందరితో కలిసి ఆడే తత్వాన్ని పెంపొందిస్తాయి. మోనోపోలీ, యూనో లేదా లూడో కావచ్చు.. ఇవి అందరూ కలిసి ఆడే ఆటలు. వీటిని ఆడటం వల్ల ఫన్‌తో పాటు సమన్వయ ధోరణి పెరుగుతుంది. అలాగే సాయం సమయంలో అవుట్ డోర్ గేమ్స్‌ని కూడా ప్రోత్సహించవచ్చు. పిల్లలకు ఇష్టమైన బొమ్మ, ప్రత్యేకమైన స్నాక్ లేదా ఒక చిన్న బహుమతి వంటి వాటిని దాచి ఉంచి, వాటిని కనిపెట్టేలా కొన్ని ఆధారాలతో కూడిన జాబితాను తయారు చేసి ఆడించవచ్చు. ఇటువంటి అవుట్‌డోర్ సమ్మర్ యాక్టివిటీస్ వారిని వినోదభరితంగా ఉంచడమే కాకుండా, ప్రకృతిని అన్వేషించేలా, అభినందించేలా ప్రోత్సహిస్తుంది. వారిని ప్రోత్సహించేందుకు హాప్‌స్కాచ్, స్కిప్పింగ్, హులా-హూపింగ్ వంటి ఆటలను మీరు కూడా వారితో కలిసి ఆడవచ్చు. ఈ ఆటలు పిల్లలను చురుకుగా ఉంచడంతో పాటు, వారిని శారీరకంగా దృఢపరుస్తాయి.

ఆటలు ఆడినా, అభిరుచులు నేర్పినా ఏంచేసినప్పటికీ పిల్లలతో కలిసి ఎక్కువ సమయాన్ని గడపడం అన్నింటికంటే ముఖ్యం. అందుకే వేసవి సెలవులు అంటే కేవలం కాలక్షేపం మాత్రమే కాదు, పిల్లలతో గడుపుతూ మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకునే సమయం అని పేరెంట్స్ గుర్తుంచుకోవాలి. ఈ హాలిడేస్ పిల్లలకు విరామాన్నిచ్చేవి మాత్రమే కాదు విజ్ఞానంతో నిండిన వినోదాన్ని పంచే జ్ఞాపకాల వేదిక కావాలి.

సాక్షి సినిమా

కేప్ టౌన్‌లో కింగ్

• షారుక్ ఖాన్

దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో ల్యాండ్ అయ్యారు కింగ్. 'పఠాన్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత హీరో షారుక్ ఖాన్, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'కింగ్'. ఈ చిత్రంలో దీపిక పదుకోన్ హీరోయిన్. షారుక్ ఖాన్ తనయ సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో జరుగుతోంది. షారుక్ – దీపిక పాల్గొంటుండగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో కొంత టాకీ పార్టుతో పాటు ఓ పాట, ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారని బాలీవుడ్ సమాచారం. కాగా కేప్ టౌన్‌లో షారుక్-దీపికల మధ్య చిత్రీకరిస్తున్న కొన్ని విజువల్స్, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ విషయంపై దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ స్పందించారు. ''కింగ్ సినిమా సెట్స్ నుంచి లీకైన ఫొటోలను సోషల్ మీడియా మాధ్యమాల్లో షేర్ చేయకండి. ప్రేక్షకులకు మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు మా టీమ్ అంతా ఎంతో కష్టపడి పని చేస్తున్నారు. థియేటర్స్‌లో బిగ్ స్క్రీన్‌పై సర్‌ప్రైజెస్ కోసం వేచి చూద్దాం'' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు సిద్ధార్థ్ ఆనంద్. గౌరీ ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్, మమతా ఆనంద్ నిర్మిస్తున్న 'కింగ్' సినిమా ఈ ఏడాది డిసెంబరు 24న రిలీజ్ కానుంది.

యాక్షన్‌కి డేట్ ఫిక్స్

నవీన్ చంద్ర, వరలక్ష్మీ శరత్‌కుమార్ జంటగా నటించిన 'పోలీస్ కంప్లెయింట్' చిత్రం విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 22న ఈ మూవీని విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో బాలకృష్ణ మహారాణా నిర్మించిన ఈ చిత్రంలో కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి కీలక పాత్రలు పోషించారు. సంజీవ్ మేగోటి మాట్లాడుతూ–''చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే కాన్సెప్ట్ ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించాం. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సాగే ఈ కథకి హారర్, థ్రిల్లర్ అంశాలను జోడించాం'' అని తెలిపారు.

నాకు కథలు చెప్పొద్దు!

• దేవ్ మోహన్, లావణ్య

లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ నటించిన చిత్రం 'సతీ లీలావతి'. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో తాతినేని సత్య దర్శకత్వంలో నాగ మోహన్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను శనివారం 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు రామ్‌చరణ్. అనంతరం జరిగిన కార్యక్రమంలో లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ–''సతీ లీలావతి' సినిమా అద్భుతంగా వచ్చింది'' అని అన్నారు. ''ఇందులో నేను పోషించిన పాత్ర చాలా కొత్తగా, డిఫరెంట్‌గా ఉంటుంది'' అని తెలిపారు దేవ్ మోహన్. ''సతీ లీలావతి' మంచి సినిమా. అందరూ థియేటర్స్‌లో చూసి, సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు తాతినేని సత్య. ''మా సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉంటుంది'' అని అన్నారు నాగ మోహన్. సప్తగిరి, తాగుబోతు రమేష్, జీవన్ బొటిమల, బినేంద్ర మీనన్, అభినయ శ్రీనివాస్, రైటర్ ఉదయ్ మాట్లాడారు. 'వదిలేసి వెళ్లిపోవడానికి నేను నీ లైఫ్‌లోకి వచ్చానా.. నువ్వు నా లైఫ్‌లోకి వచ్చావా...', 'కథలు రాసే అలవాటు ఉంది. నాకు కథలు చెప్పొద్దు... ఎవరు ఆ అమ్మాయి..' వంటి సంభాషణలు ఈ సినిమా ట్రైలర్‌లో ఉన్నాయి.

తరాలు మారినా భావోద్వేగాలు మారవు

- దర్శకుడు సుభాష్ చంద్ర

సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ హీరో హీరోయిన్లుగా, జగపతిబాబు కీలక పాత్రలో నటించిన సినిమా 'గోదారి గట్టుపైన..'. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సుభాష్ చంద్ర మాట్లాడుతూ– ''నా చిన్నతనం నుంచే సినిమాల పట్ల ఆసక్తి ఉండేది. బీటెక్ చదువుతున్నప్పట్నుంచి షార్ట్ ఫిల్మ్స్ చేయడం ప్రారంభించాను. దాదాపు 80 షార్ట్ ఫిల్మ్స్ చేశాను. ఎక్కువగా రాజ్ తరుణ్‌తో చేశాను. ఈ క్రమంలో ఎల్వీ ప్రసాద్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫిల్మ్ కోర్సు పూర్తి చేశాను. ఆ తర్వాత ఫీచర్ ఫిల్మ్స్‌కి ప్రయత్నాలు ఆరంభించాను. ఒక సినిమా సెట్స్‌కు వెళ్లే ముందు ఆగిపోయింది. మరో సినిమా షూటింగ్ పూర్తయింది కానీ రిలీజ్ కాలేదు. ఫైనల్‌గా 'గోదారి గట్టుపైన..' సినిమాతో దర్శకుడిగా వస్తున్నాను. ఈ సినిమా కొత్తగా ఉంటుందని చెప్పను కానీ ట్రీట్‌మెంట్ కొత్తగా ఉంటుంది. తరాలు మారినా భావోద్వేగాలు మారవని నమ్మే వ్యక్తిని నేను. ఈ సినిమా కథ మన జీవితాల్లో మనం చూసినదే. తండ్రీకూతుళ్ల ప్రేమ, ఇద్దరు ప్రేమికుల ప్రేమ... ఈ రెండు అంశాలను ట్రయాంగిల్ ఫార్మ్‌లో చూపించే ప్రయత్నం చేశాం. తనకంటే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తికి తన కూతుర్ని ఇచ్చి తండ్రి పెళ్లి చేయాలనుకుంటాడు. ఇది తండ్రి ప్రేమ. ఇటు అబ్బాయి ప్రేమలోనూ నిజం ఉంటుంది. ఈ అంశాలను పరిణతితో కూడిన ఆలోచనలతో చూపించాం. తెలంగాణ అబ్బాయి సుమంత్ ఈ సినిమా కోసం గోదావరి యాస సాధన చేశాడు. హీరోయిన్ నిధి కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వగలరు. నాగవంశీ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నా తర్వాతి సినిమా ఈ బ్యానర్‌లోనే ఉంటుంది. అలాగే హారర్–థ్రిల్లర్ జానర్‌లో ఓ సినిమా చేయాలని ఉంది'' అని చెప్పారు.

క్లుప్తంగా

ఘనంగా వార్షికోత్సవాలు

దుగ్గిరాల: ఏసు తిరు హృదయ దేవాలయ 14వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం దుగ్గిరాల మండలం పెదపాలెం గ్రామంలో ఉదయం నుంచి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, క్రైస్తవ గీతాలతో భక్తి శ్రద్ధల నడుమ వార్షికోత్సవాలు నిర్వహించారు. ఫాదర్ మంద అంతోని రాజు దైవ సందేశం అందించారు. దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ పాల్గొన్నారు. తిరు హృదయ సంఘ పెద్దలు, సంఘస్తులు దాదాపు రెండు వేలమందికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఉపదేశి కిషోర్, సంఘస్తులు చిలకా తిమోతి, నల్లూరి రాజేశ్వరరావు, బుల్లా శ్రీను, రామయ్య, లాం జక్రయ్య, సుందర రావు, పసి, ఆశోక్, కొండూరి ఆదాం, సురేష్, చిట్టిబాబు, సంతోష్ రావు, కొలకలూరి కోటయ్య, కొండేటి జగ్గారావు, గొడవర్తి రాజేష్, ప్రేమ్‌కుమార్, ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకోవాలి

మంగళగిరి టౌన్: వేసవి సెలవుల్లో, పండుగల సమయంలో ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఊరికి వెళ్లేటప్పుడు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)ను వినియోగించుకోవాలని మంగళగిరి రూరల్ ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకట్ సూచించారు. మంగళగిరి మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామం ఆదిత్య క్లాస్ అపార్ట్‌మెంట్ కమ్యూనిటీలో శనివారం అపార్ట్‌మెంట్ వాసులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు జరగకుండా ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకోవాలని, తమ ఫోన్‌లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రయాణ వివరాలను నమోదు చేసుకోవచ్చని అన్నారు.

కార్మికుల సమస్యలపై స్పందించాలి

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అనుకూలంగా కోర్టులు తీర్పులు ఇచ్చినా కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని యూనియన్ నాయకులు ఎ. స్టీవెన్ అన్నారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని స్టీవెన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 515 రోజులుగా కార్మికులు తమకు పరిహారం కోసం దీక్షలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబాని, గురవయ్య, నవనీతమ్మ, శారమ్మ, రిబ్కా, హృదయ్య, ఖాసిం, ఇశ్రాయెల్, సాంబశివరావు, సుబ్బారావు, యహోషువా పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తాడేపల్లి రూరల్: బాలోత్సవం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలోత్సవ రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలో అమరావతి ఐకాన్ క్లబ్ హౌస్‌లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. నాట్యాభ్యాసంలో కందికట్ల వాసుదేవరావు నృత్యంలో శిక్షణ ఇవ్వనున్నారని వివరించారు. జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు గుండు నారాయణ, మనోహర్ రెడ్డి, రామకృష్ణ, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

దుగ్గిరాల: రానున్న వారం రోజుల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టరు రెహమాన్ అన్నారు. శనివారం మండల కేంద్రం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగ్యలలిత కుమారి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



మంగళగిరి టౌన్: మంగళగిరి గౌతమబుద్ధ రోడ్డులోని ఆర్టీసీ డిపో రోడ్ ఎదురుగా ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడని, ఇతని వద్ద ఎలాంటి వివరాలు లభించలేదని గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలియజేశారు. వృద్ధుడికి సంబంధించిన వారు ఎవరైనా గుర్తిస్తే పోలీస్‌స్టేషన్‌లో కానీ, ప్రభుత్వ ఆసుపత్రిలో గానీ సంప్రదించాలని వారు కోరారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25447 (మంగళగిరి)

7075167541 (తాడికొండ)

Office mail : sakshigntadvt@gmail.com

'సర్'పై వైఎస్సార్‌సీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు

పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు

మాట్లాడుతున్న వనమా బాల వజ్రబాబు

తాడికొండ: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్ - సర్) ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) సూచించారు. శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులతో టాస్క్‌ఫోర్స్ కమిటీల ఏర్పాటుపై ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఈ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం/వార్డులో బూత్‌స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా కొత్త ఓటర్లను చేర్చడం, నకిలీ ఎంట్రీలు, చనిపోయిన ఓటర్లు, నివాస ప్రాంతాలు మారిన వారి పేర్లను తొలగించడం, ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపడతారని ఎన్నికల సంఘం చెబుతున్న నేపథ్యంలో అప్రమత్తత అవసరం అన్నారు. ఈ ప్రక్రియ పేరుకే ఎన్నికల సంఘం చేపడుతుందని, నిర్వహించేది మాత్రం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కనుక ఓటర్ల జాబితా సవరణలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. తద్వారా అర్హులైన వారి ఓట్లు గల్లంతవకుండా, పార్టీ సానుభూతిపరుల ఓట్లను సాకుతో తొలగించకుండా అప్రమత్తంగా ఉంటూ సరైన చర్యలు తీసుకోవాలన్నారు. రెండు నెలలపాటు 5 దశల్లో జరిగే ఎస్ఐఆర్- సర్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించేందుకు ప్రతి బూత్‌కు ఇప్పుడున్న బూత్ లెవల్ ఏజెంట్లకు సహాయంగా అనుభవం ఉన్న క్రియాశీలక నాయకులతో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 4 మండలాల పార్టీ అధ్యక్షులు వంగా పోలారెడ్డి, మైనేని నాగమల్లేశ్వరరావు, మార్పు శివరామిరెడ్డి, తాళ్ళూరి వంశీ, నియోజకవర్గ, మండలాల బూత్ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

విద్యార్థులతో ఉపాధ్యాయులు తదితరులు

తాడేపల్లి రూరల్: ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్థానిక టీడీపీ నాయకులు శనివారం ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని క్రిస్టు వెంకటరెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో 10వ తరగతి చదివిన నేహల్ జెటలింగ్ 593, మొగరాల అఖిల 584, వక్కలగడ్డ భాగ్యలక్ష్మి 577 మార్కులు సాధించారని పేర్కొన్నారు. టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి, శాలువాతో సత్కరించామని తెలిపారు. వల్లభనేని వెంకటరావు మాట్లాడారు. కార్యక్రమంలో నిమ్మా మెడికల్ కళాశాల అటానమీ హెచ్‌ఓడీ గొల్లపల్లి అప్పర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు తాడిబోయిన భాస్కర్, మురళి, వెంకటరెడ్డి, ఇట్టా భాస్కర్, మస్తాన్ వలీ, శ్రీనివాసరావు, గోపి తదితరులు పాల్గొన్నారు. లలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వడ్డేశ్వరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను జోజప్ప తన తల్లి పేరిట నగదు బహుమతులను శనివారం అందజేశారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఎం. హాసినికి రూ.2 వేలు, ద్వితీయస్థానం పొందిన సిరివల్లికి రూ.1,500, మూడవ స్థానంలో నిలిచిన షేక్ నజ్మాన్‌కు రూ.వెయ్యి నగదును గ్రామ మాజీ సర్పంచ్ రంగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు ఉమశ్రీ, మెల్లంపూడి రవి, దాసరి శ్రీనివాసరావు, పులి కోటేశ్వరరావు, శరత్‌చంద్ర, ధన సోమిని తదితరులు పాల్గొన్నారు.

■ తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశా

8 గంటల పని విధానం కొనసాగించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు

తాడికొండ: ఎనిమిది గంటల పని విధానం కొనసాగించడమే నేడు కార్మిక వర్గం ముందున్న ప్రధాన కర్తవ్యమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు అన్నారు. తుళ్ళూరు మండలం మల్కాపురం సెంటర్‌లో రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ హౌస్ కీపింగ్ వర్కర్స్ అధ్యక్షులో నిర్వహించిన సభలో బి.లక్ష్మణరావు, రాజధాని డివిజన్ కమిటీ కన్వీనర్ ఎం. రవి, కో కన్వీనర్ జొన్నకూటి నవీన్ ప్రసాద్‌లు మాట్లాడారు. పోరాటం ద్వారానే కార్మికుల హక్కులు సాధించుకున్నారని పేర్కొన్నారు. నాయకులు కే గ్రేస్, ఏసుదయమ్మ, టి. శ్రీలత, బుజ్జి, శాంతకుమారి, నిర్మల, ఇందిర, చిట్టిబాబు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణ చర్యలపై శిక్షణ

తాడికొండ: రాజధానిలోని ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో వడగాడ్పులు, వడదెబ్బ నివారణ చర్యలపై అవగాహన, సామర్థ్య పెంపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత కారణంగా వచ్చే ప్రమాదాలపై అవగాహన పెంచడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా నిపుణులతో అవగాహన కల్పించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి (ఏపీఎస్) విభాగానికి చెందిన డాక్టర్ ప్రసాద్, ఏపీ సీఆర్‌డీఏ ఈఎంఎస్‌యూ విభాగ అధికారి అనిత భూపతి, ఓహెచ్ఎస్ విభాగానికి పాల్ సంజీవ్, వి. ప్రదీప్, బి. శ్రీధర్ - పీఐఎంసీ మోహనరావు డాక్టర్ గంగాధర్, అధికారులు, ఓహెచ్ఎస్ మేనేజర్లు, పర్యావరణ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్, కాంట్రాక్టర్లు, పీజీఎంసీ, ఏపీ సీఆర్‌డీఏ, ఏజీసీఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రారంభ కార్యక్రమంలో రవికుమార్ తదితరులు

మంగళగిరి టౌన్: వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కెనరా బ్యాంక్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కె. రవికుమార్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని గౌతమ బుద్ధరోడ్‌లో ఉన్న కెనరా బ్యాంక్ వద్ద కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీబీఓఏ), అమరావతి రీజియన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కె. రవికుమార్ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు తాగునీరు అందించడం బ్యాంకు ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో అమరావతి రీజియన్ ఏజీఎం శ్రీహరి ఫణి, స్థానిక బ్యాంక్ అధికారులు, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

రాఘవులుకు నివాళి

నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి తదితరులు

నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తాడేపల్లి రూరల్: సీపీఎం రాజధాని నాయకుడు, రిటైర్డ్ పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ యూనియన్ నాయకులు పి. రాఘవులు (74) శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు ఉండవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీతానగరం పీడబ్ల్యూడీ వర్క్‌షాప్‌లో ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేశారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకులు ఎం. రవి, జొన్న శివశంకరరావు, ఈమని రామారావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసకుమారి, వి.వెంకటేశ్వరరావు, సుందరరావు, భాస్కరయ్య, ఇమ్మానియేల్, ప్రకాష్, బాలకృష్ణ, జేవీ రాఘవులు, ఎస్ఎస్ చెంగయ్య, కంచర్ల శేషయ్య, రామకృష్ణ, బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, సీఐటీయూ నాయకులు లక్ష్మణరావు, పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ ఘన నివాళులు

రాఘవులు భౌతికకాయానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్), తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల సోమిరెడ్డి మాట్లాడుతూ పెరికల రాఘవులు పీడబ్ల్యూడీ వర్క్‌షాపులో పనిచేస్తూ కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం నిర్వహించారని తెలిపారు. ఆయన అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. అనంతరం రాఘవులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మేకా వెంకట రామిరెడ్డి, తాడేపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుకోటి శ్రీనివాస మధు, 19వ వార్డు అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ



డాన్‌బాస్కో స్కూల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మంగళగిరి టౌన్: మంగళగిరి నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక పోలీస్ అధికారులు, ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషాతో కలిసి శనివారం పరిశీలించారు. ఎన్ఆర్ఐ వై జంక్షన్, ఆల్ఫా హోటల్ సెంటర్, కాళీమాత గుడి ప్రాంతం, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, ఆర్ అండ్ బీ బంగ్లా ప్రాంతం, డాన్‌బాస్కో సర్కిల్ ప్రాంతాలను పరిశీలించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డీఎస్పీ, కమిషనర్ మాట్లాడుతూ... పరిశీలించిన పలు ప్రాంతాల్లో జిగ్‌జాగ్ స్టాపర్లు, వేగ నిరోధకాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గౌతమ బుద్ధ రోడ్‌లోని పలు చోట్ల లైటింగ్ అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినట్లు తెలియజేశారు. మలుపుల వద్ద వాహనాల వేగాల నియంత్రణకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, రూరల్ సీఐలు వీరాస్వామి, అవ్వారు వెంకట బ్రహ్మం, రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

బోటు ట్రయల్ రన్ పరిశీలన

దుగ్గిరాల: ప్రమాదాలను ఎదుర్కొనేందుకు ఉపయోగించే బోటును దుగ్గిరాల లాకుల వద్ద ట్రయల్ రన్ పరీక్షలు నిర్వహించారు. శనివారం మండల కేంద్రం దుగ్గిరాల లాకుల వద్ద అగ్నిమాపక సిబ్బంది తమకు కేటాయించిన బోటును పరిశీలించారు. తెనాలి మున్సిపల్ కమిషనర్ జె.అప్పలనాయుడు, అగ్నిమాపక హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

■ **సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసీ చెక్కులను శనివారం స్థానిక టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. స్థానికులు కె. రమేష్‌కు రూ. 38,795, చిన్నవెంకయ్యకు రూ. 82, 378, శివ శంకరరావుకు రూ.83 వేలు, హైమారావుకు రూ. 42,013 చెక్కులను వారి నివాసాలకు వెళ్లి అందజేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు గుంటూరు జిల్లా, తాడేపల్లి, శ్రీ ఫార్చ్యూన్ గ్రాండ్ హోటల్ రోడ్డు, ఆపక్ష అమరావతి వన్, బిల్డింగ్ నెం. 6, 7వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.702, నందు కార్యాలయం కలిగియున్న శ్రీ ఫార్చ్యూన్ కన్స్ట్రక్షన్స్, తరఫున పార్టనర్స్ 1) కొండా బ్రహ్మారెడ్డి గారి కుమారుడు ప్రతాప్ రెడ్డి, 2) వంగా వెంకటేశ్వర రెడ్డి గారి కుమారుడు ప్రదీప్‌రెడ్డి, 3) తమ్మ [illegible] ... [illegible]

మంగళగిరి — ది. 03-05-2026 — వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం. 1-443, కొత్తపేట, మంగళగిరి, సెల్ : 9848113475

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ నర్సింగ్(MPHW), ల్యాబ్ టెక్నీషియన్ (MLT), అగ్రికల్చర్‌అసిస్టెంట్, వెటర్నరీఅసిస్టెంట్, జనరల్ నర్సింగ్(GNM), M.S.M కాలేజ్, గోరంట్ల, GNT. 7386706839, 7780494333, 7386406839

■ గుంటూరు, శ్రీనివాసరావుపేటలోని మా ఇంటికే వచ్చి కోరుకొండ సైనిక్ స్కూల్/ జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇచ్చుటకు B.Sc మ్యాథ్స్/B.Ed అర్హత గల హోమ్ ట్యూటర్ కావలెను. మీ రెజ్యూమ్‌ను వాట్సాప్ చేయండి. 9441547495

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగత వరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెన్నోవైన ప్లాట్స్ అ/కొ॥ సంప్ర: జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

■ GNT LR కాలని 6వ లైను చివర క్రొత్త ఇల్లు 53 ల॥, ద/ఫే, 101 గ॥, IRR భగత్‌సింగ్ సర్కిల్ వద్ద 115 గ॥, వ/ఫే, 7 సం॥ ఓల్డ్, G+1 బిల్డింగ్ 78 ల॥, 1% కమీషన్. సంప్ర: 80197 45977

FLAT FOR SALE

■ అమరావతిరోడ్ ఆలా హాస్పిటల్ దగ్గర్లో SL గ్రౌండ్ 3వ ఫ్లోర్ 2BHK N/E కార్నర్ ఫ్లాట్ 46.2 చ॥గ॥ కార్ పార్క్, మున్సిపల్ వాటర్ @ 45 ల॥, స్పాట్ Reg, లోన్ సౌకర్యం. 94911 87347

HOUSE FOR SALE

■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్‌రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ ✆ 99492 18899, 70833 21399

PLOT FOR SALE

■ For Sale: Around 270 Sq.Yds Open Site at the Start of 14th Line A.T. Agraharam 5 Minutes Walk From Chuttugunta Centre ✆ 81424 38370

■ రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఇంటి స్థలాలు. చ.గ కేవలం రూ.1000/-లకే సంప్ర॥ 9398875236, 9493392375

■ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకి 3వ బిట్ అగతవరప్పాడు గ్రామం (66×40 కొలతలుగల) 288 చ॥గ॥ల తూర్పు ఫేస్ ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. చ॥గ॥ 37,000/- ✆ 94943 96969, 94944 76303

■ తెనాలి సిద్ధార్థ కాలనీలో ఇళ్ళ మధ్యలో కాంపౌండ్ వాల్ కట్టినది పడమర ఫేస్ వెంటనే ఇల్లు కట్టుకునే అవకాశం ఉన్న 125 చ॥ గ॥ స్థలం అమ్మబడును. 9849143309, 7780598846

TOLET

■ అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ S.P బంగ్లా ఎదురు గ్రౌండ్‌లో మూడు గదుల పోర్షన్, 3వ ఫ్లోర్‌లో ఎటాచ్డ్ రూమ్, 24గం॥ మంచి నీటి సౌకర్యంతో ఫ్యామిలీస్‌కు బ్యాచిలర్స్‌కు అద్దెకు 9959125860

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థ వారికి 2027 విద్యా సంవత్సరానికి గాను పలకలూరు లేదా పరిసర ప్రాంతాలలో 50,000 నుండి 60,000 చదరపు అడుగుల బిల్డింగ్ నిర్మించి అద్దెకు ఇవ్వదలచిన సొంత స్థలం యజమానులు లేదా బిల్డర్స్ సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91541 52894

COMMERCIAL TOLET

■ గోడౌన్ అద్దెకు కలదు. గుంటూరుకి బైపాస్ రోడ్డు నుంచి ప్రత్తిపాడు రోడ్డుకు 5 కి.మీ దూరంలో సు॥ 60 వేల అ॥ 325H కరెంటు, ఫైర్ NOC ఉన్నది. శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ 5వ మైలు, గుంటూరు. 98496 72266

■ గుంటూరు రాజాగారితోట 1వ లైను గాంధీపార్క్ వెనుక భాగం 1800 చ॥గ॥ షాపు అద్దెకు కలదు. G. శివ రామిరెడ్డి. సంప్ర: 90521 10129

OLD BUILDINGS

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్ లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

RENT

■ For Rent Tenali Kopalli Road Godam 60l 40w 20h, Amaravathi Plots ground floor and 3rd floor for office,banks services 1st floor for residential. Contact 9441957952

SERVICES

■ 300 రూ.లకే 30 రోజులు కొరియన్ కరాటే సమ్మర్ శిబిరం ఉ॥ 6 నుండి 7, సా॥ 5 నుండి 6గం॥వరకు టిజెపియస్ కాలేజ్, గుంటూరు. కోచ్ : పి.చైతన్య మాస్టర్. సంప్ర॥ 9440241440

BUSINESS OFFER

■ ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937

CATERING & COOKING

■ వివాహాది శుభ కార్యములకు ఫంక్షన్‌లకు ఆర్డర్లపై తక్కువ ధరలకు క్యాటరింగ్ & కుకింగ్ చేయబడును. మరియు ఏజెంట్స్ కావలెను. జీతం: 18000/- సం॥ 9642169946

DOCUMENT MISSING

■ కొడ్వెర్ల రాజ్యలక్ష్మి W/o. కె.గోవర్ధనరావు, డోర్ నెం : 15-4-177, ప్లాట్ నెం:72, కమలనగర్, వనస్థలిపురం, హయత్ నగర్, రంగారెడ్డి, తెలంగాణ -500070 నివాసి అయిన నేను నా పేరిట రిజిస్టర్ కాబడిన చినపలకలూరులోని డోర్ నెం:41, సైట్ డాక్యుమెంట్ నెం: 248/2011, నం॥ గల డాక్యుమెంట్‌ను 25-03-2026వ తేదీన జిరాక్స్ కొరకు ఆటోలో ప్రయాణిస్తుండగా పట్టాభిపురం పరిసర ప్రాంతాలలో డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు సం॥ 8121332845

WANTED

■ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న కార్ డ్రైవర్ కావలెను. అనుభవమును బట్టి జీతం. 9391526523

■ గుంటూరులో ప్రముఖ సంస్థ ఈజీ లోన్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, అనుభవంకి అనుగుణంగా జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ : 9491667046, 8886600064

■ Wanted Lady Clerk and Teachers for Lower Classes (LKG to VII) all Subjects. GKR High School, Pattabhipuram, 1st Lane, Gnt-6. 8897682399

■ రామ బ్రెస్లెస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ గర్ల్స్, బాయ్స్, ఐన్నవేర్, నైట్ వేర్ కూడా కావలెను. సంప్ర॥ రఘు మాన్షన్ 5/1, బ్రాడీపేట,గుంటూరు. 9347790038

■ ప్రముఖ సంస్థ నందు వంట చేయుటకు సమ్మర్ క్లాసులు చెప్పడానికి టీచర్లు కావలెను. (18సం॥ నుండి 30సం॥ వయస్సు) ఉచిత భోజనం, వసతి సదుపాయం. సంప్ర॥ 7337360712

■ గుంటూరు మంగళగిరి, బాపట్ల పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పని చేయుటకు యువతీ/యువకులు వెంటనే కావలెను. 9394110108, 7416330108

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు తాడేపల్లి, మణిపాల్ హాస్పిటల్, కొలనుకొండ, మంగళగిరి ఏరియాలలో 12గం॥ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8859576707

■ ప్రముఖ గార్మెంట్స్ కంపెనీలో పనిచేయుటకు షర్ట్స్ కుట్టుటకు స్త్రీ/పు టైలర్స్ కావలెను. జీతం: 15,000/- బుడంపాడు, గుంటూరు సంప్ర॥ 8309104551, 9963938656

■ ఉచితంగాఅల్లుమ్‌డిజైనింగ్ నేర్పించి జాబ్ ఇవ్వబడును.(స్త్రీలకు మాత్రమే)అ:10th, ఇంటర్, డిగ్రీ జీతం:10వేలు, ఇంటర్వ్యూ : రాజేంద్రనగర్, 1వలైను, 10.30am-1.30pm. 9959129287

■ గుంటూరు అమ్మ ప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు ANM, GNM, నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మా-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. ✆ 9573399265

■ లాం గ్రామంలో HP పెట్రోల్ బంక్‌లో పంపుబాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం: 15000/-. ఫ్రీ అకామోడేషన్ కలదు. సంప్ర: 9912318216, 9966977288

■ Wanted Teachers, Principal 1st to 10th Classes Viswajanani High School, Idira Colony 6/1, Sangadigunta, Guntur. 85558 93767

■ గుంటూరు నాజ్‌సెంటర్‌లోని KSP ప్రైమ్ మాల్ నందు పనిచేయుటకు Mall మేనేజర్స్, పార్కింగ్ మేనేజర్, సెక్యూరిటీగార్డ్స్, PRO, DTP ఆపరేటర్, Fire టెక్నీషియన్స్, ఆఫీస్ స్టాఫ్ కావలెను. spgajeyy@gmail.com సంప్ర: వాట్సాప్ 7981800435, 9515423831

■ Yesspay Digital India Pvt Ltd. వారి యస్ పే యాప్ & QR కోడ్స్‌ను మీ సొంత ఏరియాలోని షాపుల్లో ఇన్‌స్టాల్ చేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ (M/F) కావలెను. అ: డిగ్రీ (P/F), జీ: 15k- ఆపైన, వ: 18సం॥ ఆపైన E.V స్కూటీ సౌకర్యం కలదు. సంప్ర॥ 9010156001

■ GNT స్తంబాలగరువులోని రెడ్ల బాలికల హాస్టల్ నందు పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్ కావలెను. వసతి కలదు. వ: 35-45 సం॥ అ:ఇంటర్, డిగ్రీ, రెడ్డీస్‌కు మాత్రమే. 9440307788, 9966990909

■ పిడుగురాళ్ళలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మెస్ సూపర్‌వైజర్స్, మెస్ ఇంఛార్జ్‌లు, వంటవారు (కుక్స్) టిఫిన్ మాస్టర్, కర్రీమాస్టర్, రైస్ మాస్టర్ కావలెను. సెల్: 88856 70754

■ తెనాలిలోని కృష్ణ బిజినెస్ పాస్ట్రీ నందు క్యాషియర్ కలెక్షన్ చేయుటకు స్టాఫ్ కావలెను. అ: 10th-డిగ్రీ, జీతం: 15-18వేలు, తెనాలి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9866424243

■ కృష్ణసాయి క్లాత్ సారీస్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్ స్త్రీలు/పురుషులు కావలెను. మంచి జీతం. ఇంట్రెస్ట్ వారు మాత్రమే సంప్ర॥ నాయర్‌హోటల్‌సెంటర్,లక్ష్మీపురం.9885513844

■ మండలాల వారీగా మార్కెటింగ్ లీడర్స్ (M) 100, (F)100 కావలెను. నెలకు అత్యధికంగా సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్, రిటైర్డ్ టీచర్స్, గృహిణులు. సంప్ర॥ 9398875236

■ గుంటూరు శ్రీనివాసరావుపేట ITC వద్ద వర్క్ చేయుటకు హౌస్‌కీపింగ్ 9 గం॥-10800/- సెక్యూరిటీగార్డ్స్-15000/- 12 గం॥ డ్యూటీ అ: 10th, PF,ESI కలదు. సంప్ర:91000 97782

■ VS గార్మెంట్స్ నందు పని చేయుటకు టైలరింగ్ అనుభవం వున్న స్త్రీలు కావలెను. కొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును. 6304912388, 6309351341

■ రాయల్ స్టోర్స్ షాపు నందు హెల్పర్స్ (లేడీస్/జంట్స్) కావలెను. జీతం: 12k-15k వరకు. బాలాజీ స్వీట్స్ ప్రక్కన, లాడ్జి సెంటర్ దగ్గర గుంటూరు. 63031 12438

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజిలో ఉద్యోగ ఖాళీలు: క్యాంపస్ ఇన్‌ఛార్జీలు లింగం: పురుషులు మాత్రమే. విద్యార్హతలు: డిగ్రీ, వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతం : 25000/- వరకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 22246

■ Wanted teachers for KG to 10th, PET, Academic Incharges (All Subjects) For the year 26-27, For a School in Gnt. 80969 70673

■ గుంటూరు: ప్రముఖ సంస్థ వారికి MBA అర్హత గల (M) అభ్యర్థులు (జీతం 15K-20K) & డిగ్రీ-బి.టెక్ అర్హత గల లేడీ టెలికాలర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం: 20K-30K వరకు. 9394 66 77 88

■ బ్యాంక్ అనుబంధ సంస్థకు (P/F) టైమ్ వర్కు చేయుటకు గృహిణులు, రిటైర్డ్, గవర్నమెంట్, ప్రైవేటు, బ్యాంకు, ఫైనాన్స్ ఎంప్లాయిస్, టీచర్స్ (M/F) కావలెను. వ: 30 సం॥లు ఆపైన. Q: ఇంటర్ / డిగ్రీ. జీతం 30 వేలు + ఇన్సెంటివ్స్. ✆ 95051 77327

■ ప్రముఖ బ్యాంకింగ్ రికవరీ ఏజెన్సీ గుంటూరులో పనిచేయుటకు కావలెను Field Executives (Sal: 15K-20K) + Incentives. Ph: 72079 42933

■ విజయవాడలో పేషెంట్‌లని పెద్దవారిని, వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్ టేకర్స్ (M/F) నర్సులు కావలెను.జీతం : up to 25K ✆Ph. 9160835559, 9912115559

■ గుంటూరులో ప్రముఖ ఆడిట్ ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్స్,CA ఆర్టికల్ స్టూడెంట్స్, సెమీ-క్వాలిఫైడ్ CA's కావలెను. సెల్ : 8919301093, CV: raoandsasi.hr@gmail.com

■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 9912011499, 9912011899

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి — గుంటూరు — 7075167663, 7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వవలసిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు చేసే క్లెయిమ్‌కు ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దని పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

కాపు /కుల పట్టింపు లేదు 34 Yrs M-Tech జాబ్ & బిజినెస్/5 కోట్ల ప్రాపర్టీ గల వరునికి Any డిగ్రీ OC/BC వధువు కావలెను. (ఏపీ & తెలంగాణ OK) డైరెక్ట్ సంప్ర : 6304162893/9030832815 [H-783695]

రెడ్డి /2nd మ్యారేజ్, 54 సం.లు బిజినెస్, సొంత ఇల్లు Hyd - మేడ్చల్, సెటిల్డ్ వరునికి తెలంగాణ వాస్తవ్యులు రెడ్డి వధువు కావలెను. (లేటు విడో/ పిల్లలు లేని) డైరెక్ట్ 9515895172 [H-801321]

రజక /కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/ Govt. AE/ ఇరిగేషన్ Dept/90000/- PM/ 5'10" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 7075953400 [HA-15881]

38 సం.లు, ఎత్తు 5'5" రెండో వివాహం బీటెక్/బిజినెస్, ఉన్నత కుటుంబం, క్రిస్టియన్ మాల వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 9866984584 [HA-15881]

కుల పట్టింపు లేదు/59Y, C. Govt., పెన్షనర్/ సొంత ఇల్లు, బాధ లేని వరునికి 40 సం.ల లోపు లేటు/విడో/అనాథ వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) డైరెక్ట్: 9384911965 [HA-15595]

★★

మాల క్రిస్టియన్స్ వయస్సు 37, 5'10H, Govt ఎంప్లాయి. వరుడికి వధువు Govt ఎంప్లాయి కావలెను. * వయస్సు 32, 5'7H, Govt ఎంప్లాయి వరుడికి వధువు Govt ఎంప్లాయి కావలెను. * లేట్ మ్యారేజ్ వయస్సు 45, 5'8H, కాలేజీ లెక్చరర్ వరుడికి వధువు ప్రై.ఎంప్లాయి కావలెను. ✆ 77949 11019 [R-1307676]

హిందూ మాల/ కుల ప్రసక్తి లేదు/1వ, 2వ/ ఎత్తు 5'8"/B.Tech / Govt. Job /40 సం॥ల వరుడికి వధువు (బ్యాంకు గాని, B.Tech) గల వధువు కావలెను. డైరెక్ట్ 9573152613 [S-804232]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday)
Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com
+ 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, MBA, 28, 6' 1", USA, Very Rich Family, Handsome Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 6' 2", Doctor, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 27, 5' 10", SWE, 100 K, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Software Development, 200 K, 15 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి Business, BE, 29, 6', Hyderabad, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 32, 5' 8", USA, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 33, 5'9", Operation Planner, 100 K, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 32, 5' 3", Lead Engineer, 400 K, Rich Family, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Canada, BBA, MS, 27, 5' 5", Software, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 25, 5' 7", Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE MSc (BITS), 29, 5' 5", SWE, 20 L P/A, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 4", USA, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 3", Doctor, 30 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MBA, 34, 5' 6", 16.5 L P/A, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో (Since 26 Years)

ఇరవై ఆరు సంవత్సరాలుగా అన్ని ప్రాంతాల రెడ్డి వర్గానికి చెందిన మొదటి & ద్వితీయ వివాహ సంబంధాలను సమర్థవంతంగా కలిపిస్తూ నాలుగు బ్రాంచ్‌లతో విస్తరించి విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఏకైక సంస్థ – మీ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో.

వధువు కావలెను

రెడ్డి / Now Hyderabad 1993 / 5'8" / B.Tech / MS Civil Structural Engineer H1B/120K PA & Other Income 40 Lakhs PA సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:8885559579 / 9848221166

రెడ్డి / 1995 / 5'10"/ B.Tech / Wipro Technical Lead 22 Lakhs PA & 30 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:9505551788/ 9848221166

రెడ్డి / 1992 / 5'7" / B.Tech / MS Software Engineer H1B, I-140 Approved California. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:7893333726 / 9848221166

రెడ్డి/ 1993 / 5'9" / B.Tech/ HTC Hyderabad 30 Lakhs PA. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:8885559579/ 9848221166

రెడ్డి / Govt Job: 1994 / 5'11" / B.Tech / Junior Asst. Revenue Dept./50 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 9505551788 / 9848221166

రెడ్డి / 1993 / 5'10" / B.Tech / MBA (IIM) / Manager ICICI Bank Bangalore. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 7893333726 / 9848221166

రెడ్డి / 1999 / 5'10" / BBA/ MBA / Business / 30 Lakhs PM/ 250 Cr. Property, Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:8885559579/ 9848221166

రెడ్డి / 1996 / 5'9" / MBBS/ MS (Ortho) Sr . Resident 150 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 9505551788 / 9848221166

రెడ్డి/ 1998 / 5'11"/ B.Tech/ MS / Business Rental Income 1.2 Cr PA/ 100 Cr. Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 7893333726 / 9848221166

రెడ్డి డైవర్సీ / 1987 / 5'8" / B.Tech / Business 100 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 8885559579 / 9848221166

వరుడు కావలెను

రెడ్డి / 2000 / 5'4" / B.Tech / MS / AI Engineer USA / 50 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 8885559579 / 9848221166

రెడ్డి / 1999/ 5'3" / B.Tech / Fashion Designer / Very Rich Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 9505551788 / 9848221166

రెడ్డి / 1997 / 5'2" / MBBS / MD / (General Medicine) Sr. Resident Very Fair. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:7893333726 / 9848221166

రెడ్డి / 1998/ 5'6" / B.Tech / MBA (IIM) 20 Lakhs PA/ 10 CR Property Very Fair. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: Ph:8885559579 / 9848221166

రెడ్డి / 2001 / 5'6" / B.Tech / Software Engineer / Accenture / Very Fair. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:9505551788 / 9848221166

రెడ్డి / 1995 / 5'5" / MBBS/ MD (Pediatrics) Very Fair. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 7893333726 / 984822116

రెడ్డి / 1996 / 5'5"/ B. Tech / MBA Fair Very Rich. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 8885559579/ 9848221166

రెడ్డి / 1994/ 5'6" / MBA/ Very Fair / 150 Cr Property Hyd. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph:9505551788 / 9848221166

రెడ్డి / 1992 / 5'6" / B.Tech / MS / Very Fair. 20 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 7893333726 / 9848221166

రెడ్డి / 1993 / 5'4" / B. Arch 100 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. 26 Years. Trusted Reddy Matrimony. Ph: 8885559579 / 9848221166.

LETTER

వరుడు కావలెను



రెడ్డి /విడో కుల, ఆస్తి పట్టింపు లేదు, Age 46, డిగ్రీ/ గవర్నమెంట్ జాబ్ & ప్రాపర్టీస్ గల అందమైన వధువుకి వరుడు కావలెను. అన్నీ వయస్సుల వారికి 1st & 2nd ఇల్లరికము సంబంధాలు మా వద్దన కలవు. ఫోన్: 9063623252 [H-801321]

రెడ్డి /2nd, Age: 32, Q: డిగ్రీ/ Own Business & Property's గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) (కుల-ఆస్తి) పట్టింపు లేదు. అన్నీ వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు మావద్ద కలవు. ఫోన్: 8125222667 [HA-801321]

రెండో పెళ్ళి/విడో/55Y / గుంటూరు/లెక్చరర్/ Own House (రెంట్స్), Well సెటిల్డ్ పిల్లలు లేని బాధర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును) ఫోన్: 8519803423 [H-801321]

కుల,ఆస్తి పట్టింపు లేదు Govt జాబ్, వెల్ సెటిల్డ్, ప్లాట్స్, రెంట్స్, 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ,2వ వరుడు కావలెను. ఇల్లరికం Ok ముఖాముఖి కల్పించి త్వరగా కుదుర్చబడును. Ph: 9676096314 [H-801321]

1st MATCH యాదవ్ 41 సం. 5'4" B.Tech, Well Settled in Hyd, అందమైన వధువుకి SWE/Govt. Settled వరుడు కావలెను. ఫోన్: 6281925716 [HA-1191]

కాపు/27/5'4" B.Tech, SWE Job 18-L P/A, Settled in Hyd (Colour Fair) అందమైన వధువుకి వరుడు కావలెను (Abroad Also Ok) No-Brokers, Ph: 7702195227 [HA-1191]

క్రిస్టియన్/25/5'4" B.Tech, MBA, Govt Job (DRDO) 12-L P/A Well Settled Family అందమైన వధువుకు వరుడు కావలెను. No-Brokers, Ph: 9966260233 [HA-1191]

రెండో పెళ్ళి/24y&25y&26y&27y&28y&29y&30y&31y&33y&34y&35y&36y&37y&39y&40y41y&42y&43y&44y&45y&47y&48y&49y&50y/"మా సేవ" (Since 1998) Ph: 9291503949 [HA-15881]

యాదవ /M.Tech/C. Govt. Deputy Manager / SBI/85,000/-PM/ 5'4" ఎత్తు/ 25సం.ల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676995093, 9515755529 [HA-15881]

SC మాల & క్రిస్టియన్/M.Tech. IIT/Govt. AEE/ Transco/ 15 Lakhs PA/5'4 ఎత్తు /26 సం.ల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9676995093 [HA-15881]

కమ్మ/ 50Y/ విడో/ ఇండియన్ బ్యాంక్ మేనేజర్/2 ఫంక్షన్ హాల్స్/రెంట్స్/ OWN Villa / 80 Acres Land / 20 Lac Income / కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 6281395033 [H-821248]

కుల పట్టింపు లేని వధువుకి వరుడు కావలెను /50Y/ విడో/ 5'4"/ గవర్నమెంట్ టీచర్/1L/- PM సొంత ఇల్లు/ ట్యూషన్స్/50K PM/ ఒంటరి వధువు పిల్లలు లేరు ఫోన్: 9392616491 [H-821248]

ఆస్తి కులపట్టింపు లేదు/ రెడ్డి /26Y/ B.Tech 5.3h పెద్ద స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చేయండి. 7729002402 [H-821248]

రెడ్డి/విడో/5'3"/ సింగరేణి జాబ్ సొంత ఇల్లు/ 2L/- PM/ ఫైనాన్స్ బిజినెస్/ అందమైన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 7013715410 [H-821248]

వేదికలు

క్రిస్టియన్/(Cristian) Matches Fast Settlement SWE/Govt/ గ్రూప్-1/ Abroad Matches TS/AP సంబంధములకై సంప్రదించగలరు. ఫోన్: 9966260233 [HA-1191]

CNB II Match విడో డైవర్సీ/ 25 సం. నుండి 75 సం. వరకు SWE/Pvt/Govt. మొ. వారికి సంబంధములు చూడబడును (తోడు మ్యాచులు) కూడ ఫోన్: 9390933661 [HA-1191]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-821248]

పెళ్లి సంబంధాలు NRI, డాక్టర్స్, High Package, Rich Families, Politicians, Group 1 వారికి ప్రత్యేక శ్రద్ధతో చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-130]

★★

ఆరాధన (టీవీ) మ్యాట్రిమోని నిర్వహించు క్రైస్తవ వివాహ పరిచయ వేదిక, మే నెల 9వ తేది, 2వ శనివారం ఉ. 10 నుండి సా. 5 వరకు @ సెయింట్ మ్యాథ్యూస్ లూథరన్ వెస్ట్ ప్యారిష్ చర్చ్, రమేష్ హాస్పిటల్ దగ్గర, నగరం పాలెం, గుంటూరు ప్రొఫైల్స్ వాట్సాప్ చేయండి: ఫోన్: 7702777067 www.aradanamatrimony.com [HA-03478]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: (Chennai + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line
Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line
* Color 25% Extra
అనంతపురం - 9912220718 | గుంటూరు - 9912220356
కర్నూలు - 9010825556 | విజయవాడ - 7995554534
YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం - 9912220558
తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

కోడి 'టెండర్'కు బ్రేక్

పెరటి కోళ్ల పెంపకం' పథకంలో కీలక పరిణామం

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గిరిజనులకు అందించే 'పెరటి కోళ్ల పెంపకం' పథకం టెండర్ ప్రక్రియకు బ్రేక్ పడింది. కేంద్రం ఇచ్చే రూ.7.96 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌లో పలు ఉల్లంఘనలను గత నెల 26న 'కారడవిలో అక్రమాల కోడి' అనే శీర్షికన 'సాక్షి' వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. ఇందుకు సంబంధించి జాతీయ, రాష్ట్ర ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదులు అందడంతో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాయి. నెల్లూరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పరిధిలో లబ్ధిదారుల ఎంపిక నుంచి కోడి పిల్లల కొనుగోలు వరకు పలు అవకతవకలు జరిగినట్టు వెలుగులోకి వచ్చింది. ఎస్టీలకు మాత్రమే ఉద్దేశించిన ఈ పథకంలో 30 మంది ఎస్సీలను ఎంపిక చేయడంతో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కాగా నెల్లూరు, తిరుపతి జిల్లాలో 736 మంది గిరిజనులకు పెరటి కోళ్లు అందించేందుకు గత నెల 25న టెండర్ పిలిచారు. టెండర్ గడువు శనివారం ముగియడంతో సాయంత్రం 4గంటలకు తెర వాల్సి ఉంది. చివరి నిమిషంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో టెండర్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని, తదుపరి టెండర్ ప్రక్రియ ఎప్పుడనేది ప్రకటిస్తామని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శనివారం ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

క్లుప్తంగా...

ఆయుర్వేద కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు

లైంగిక వేధింపుల ఘటనలో పలువురి సస్పెన్షన్

సాక్షి, అమరావతి: విజయవాడలోని ప్రభుత్వ ఆయుర్వేద కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు సంబంధించి ప్రిన్సిపాల్ సహా పలువురు ఫ్యాకల్టీపై వైద్య శాఖ చర్యలు తీసుకుంది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నిర్మల జ్యోతీబాయి, ప్రొఫెసర్ కె.విజయ కుమారిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్టు ఆయుష్ కమిషనర్ రోణంకి గోపాలకృష్ణ శనివారం ప్రకటించారు. విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంతో వ్యవహరించినందుకు వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మౌళి నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ కె.వి. సుబ్రహ్మణ్యంలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. లైంగిక వేధింపులపై స్వతంత్ర కమిటీతో విచారణ చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశామని చెప్పారు.

ఏకకాలంలో సర్పంచ్‌గా.. రేషన్ డీలర్‌గా ఉండకూడదు

హైకోర్టు తీర్పు

సాక్షి, అమరావతి: సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీపీ, మునిసిపల్ కౌన్సిలర్, చైర్మన్ వంటి ప్రజా ప్రతినిధులుగా, అలాగే లాభదాయక పదవుల్లో కొనసాగుతున్న వారు సమాంతరంగా రేషన్‌షాపు డీలర్‌గా కొనసాగడానికి వీల్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇలా రెండింటిలో కొనసాగించడం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ నియంత్రణ ఉత్తర్వులకు, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ రెండింటిలో ఏదో ఒక దానిని వదులుకోవడం తప్పనిసరి అని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఇటీవల తీర్పు వెలువరించారు. కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, కె.మార్కాపురానికి చెందిన ఆర్‌జీ మద్దిలేటి గ్రామ సర్పంచ్‌గా ఉంటూ, రేషన్ డీలర్‌గా కూడా కొనసాగుతున్న నేపథ్యంలో 2024 డిసెంబర్‌లో అధికారులు అతని రేషన్ డీలర్‌షిప్ రద్దు చేశారు. దీనిపై మద్దిలేటి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువరిస్తూ, అధికారుల నిర్ణయాన్ని సమర్థించింది.

సూరీడు సలసల



ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
239 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఎండల తీవ్రత కొనసాగింది. ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో గరిష్ఠంగా 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మార్కాపురం జిల్లా బొట్లగూడూరులో 45.1, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 45, నెల్లూరు జిల్లా కలిగిరిలో 44.4, పల్నాడు జిల్లా నూజెండ్లలో 44.3, చిత్తూరు జిల్లా తవణంపల్లె, నంద్యాల జిల్లా దొర్నిపాడులో 44.1, వైఎస్సార్ కడప జిల్లా కలసపాడులో 43.9, బాపట్ల జిల్లా కారంచేడులో 43.7, కర్నూలు జిల్లా మంత్రాలయంలో 43.2, అనంతపురం జిల్లా తెరన్నపల్లిలో 42.8, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తూర్పులో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 239 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొంది. వైఎస్సార్ కడప జిల్లాలో 34 మండలాలు, నెల్లూరులో 32, తిరుపతిలో 29, పల్నాడులో 26, ప్రకాశంలో 25, మార్కాపురంలో 21, నంద్యాలలో 20, కర్నూలులో 17, చిత్తూరు జిల్లాలోని 10 మండలాల్లో ఎండ తీవ్ర ప్రభావం చూపిందని తెలిపింది. ఆదివారం గుంటూరు జిల్లా మేడికొండూరు, పెదనందిపాడు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, తుళ్లూరు, వట్టిచెరుకూరు మండలాలకు తీవ్ర వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. మరోవైపు ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

మైనర్‌పై థర్డ్ డిగ్రీ!

- టీడీపీ నాయకుల మెప్పు కోసం పోలీసుల కర్కశత్వం
- సామాజిక మాధ్యమాల్లో వైరల్

తాడేపల్లి రూరల్: టీడీపీ నాయకుల స్వార్థ ప్రయోజనాలకు కొమ్ముకాస్తూ గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసులు మైనర్ బాలుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా.. పక్కదారి పట్టించేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. తాడేపల్లిలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడి తల్లిదండ్రులు గతంలో మరణించారు. దీంతో ఆ బాలుడు కూలి పనులకు వెళుతూ నాయనమ్మ, తమ్ముడిని పోషిస్తున్నాడు. కాగా.. ఇటీవల అతడి బాబాయ్‌తో టీడీపీకి చెందిన వ్యక్తులు ఘర్షణకు దిగారు. ఆ ఘటనలో బాలుడి బాబాయ్ తల పగిలింది. ఆ బాలుడు 108 వాహనంలో బాబాయ్‌ని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నాడు. కాగా.. ఈ ఘటనపై ఆ బాలుడు కేసు పెడితే ఇబ్బంది అవుతుందన్న ఉద్దేశంతో నులకపేటకు చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు, ఇతర నేతలు పోలీసులపై ఒత్తిడి తెచ్చారు.

స్టేషన్‌కు పిలిపించి.. కర్కశత్వానికి ఒడిగట్టి..

టీడీపీ నేతల మెప్పుకోసం తాడేపల్లి పోలీసులు ఆ బాలుడిని స్టేషన్‌కు పిలిపించారు. కెమెరాలు లేని గదిలో అతడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి బెదిరింపులకు దిగారు. హంటర్ (చెక్కపిడికి రబ్బరు తొడిగి ఉన్న చెర్నకోలా)తో ఎస్ఐ సాయి తనను కొట్టారని, మరో కానిస్టేబుల్ తన మోకాళ్లపై బూటుకాలు వేసి తొక్కారని, అరచేతులపై దారుణంగా కొట్టారని బాలుడు మీడియా ఎదుట వాపోయాడు. ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో డీఎస్పీ విచారణ చేపట్టారు. దీంతో పోలీసులు, టీడీపీ నాయకులు బాలుడి ఇంటికి వెళ్లి బెదిరించారని, బాలుడి బంధువులు, నాయనమ్మతో డీఎస్పీ ఎదుట తప్పుడు సమాధానం ఇప్పించారని సమాచారం.

చెరువులో పడి ఇద్దరు బాలురు దుర్మరణం

- బురదలో ఇరుక్కుపోయిన బాలుడు
- రక్షించేందుకు దిగిన మరో బాలుడు
- ఇద్దరూ మృతి.. నెల్లూరు జిల్లాలో విషాదం

చందు(ఫైల్)

లక్కీ (ఫైల్)

సైదాపురం: సరదాగా ఈతకు వెళ్లి చెరువులో మునిగిపోవడంతో ఇద్దరు బాలురు మృతి చెందారు. రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిన ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురంలో శనివారం జరిగింది. సైదాపురంలోని పడమర వీధికి చెందిన యల్లా ఉష కుమారుడు చందు, వాకాటి దాసు కుమారులు వాకాటి లక్కీ, జాస్మిత్, సురేష్ కుమారుడు యువనందన్ శనివారం ఉదయం 11 గంటలకు చెరువు వద్దకు వెళ్లారు. ముందుగా చెరువులోకి వాకాటి లక్కీ(11) దిగాడు. అక్కడ బురద గుంతలో ఇరుక్కోవడంతో లక్కీని రక్షించేందుకు చందు(14) చెరువులోకి దూకాడు. ఇద్దరూ రాకపోవడంతో వారిని రక్షించేందుకు యువనందన్ కూడా చెరువులో దూకాడు. అయినా ఫలితం లేకపోవడంతోపాటు ఆ యువకుడు కూడా బురద గుంతలో ఇరుక్కుని కేకలు వేయడంతో అక్కడే ఉన్న జాస్మిత్ సమీపంలోని ఓ వ్యక్తికి సమాచారం అందించడంతో ఆ యువకుడు వచ్చి యువనందన్‌ను రక్షించాడు. లక్కీ, చందు చెరువులో మునిగి మృతి చెందారు. విశ్రాంత తహసీల్దార్ బొలిగర్ల పెంచలయ్య అక్కడికి చేరుకుని మృతదేహాలను వెలికి తీయించారు.

బిడ్డ మృతదేహాన్ని భుజంపై మోస్తూ ఇంటికి తీసుకొచ్చిన తల్లి

చిన్నారుల కుటుంబ సభ్యులు చెరువు వద్దకు చేరుకుని మృతదేహాల వద్ద బోరున విలపించారు. లక్కీ తల్లి కుమారుడి మృతదేహాన్ని భుజం మీద వేసుకుని ఏడుస్తూ ''నాయనా ఇక లేవా..'' అంటూ ఇంటికి తీసుకొచ్చిన ఘటన చూసి అక్కడ ఉన్న వారంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. చందు మృతదేహాన్ని స్థానికులు బైక్‌పై ఇంటికి తరలించారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికల ఎన్‌రోల్‌మెంటే ఎక్కువ

- జాతీయ స్థాయిలో మూడేళ్లుగా ఇదే ట్రెండ్
- దేశంలో మహిళలు-పురుషులు-2025 నివేదిక వెల్లడి

మూడేళ్లుగా జాతీయ స్థాయిలో వివిధ విద్యా దశలలో బాలురు, బాలికల స్థూల నమోదు నిష్పత్తి ఇలా

సంవత్సరం	పునాది బాలురు-బాలికలు	ప్రాథమిక బాలురు-బాలికలు	మధ్య బాలురు-బాలికలు	ద్వితీయ బాలురు-బాలికలు
2022-23	41.3-42.5	95.1-98.9	88.9-91.2	66.4-69.0
2023-24	41.5-41.6	95.3-97.7	88.8-90.3	65.3-67.7
2024-25	41.4-41.4	93.8-97.0	88.3-92.5	66.8-70.5

సాక్షి, అమరావతి: పాఠశాల విద్యలో అన్ని స్థాయిల్లో బాలికల స్థూల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) నిష్పత్తి ఎక్కువగా ఉంది. జాతీయ స్థాయిలో మూడేళ్లుగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఈ విషయాన్ని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మహిళలు-పురుషులు-2025 నివేదిక వెల్లడించింది. జాతీయ స్థాయిలో మూడేళ్లుగా పునాది స్థాయిలో బాలురు, బాలికల స్థూల నమోదు నిష్పత్తి తక్కువగా ఉండగా ప్రాథమిక, మధ్య, ద్వితీయ స్థాయిల్లో బాలురు కన్నా బాలికల స్థూల నమోదు అత్యధికంగా నమోదు అవుతోందని నివేదిక స్పష్టం చేసింది. పునాది స్థాయి మినహా మిగతా స్థాయిల్లో ప్రాథమిక విద్యలో బాలురు కన్నా బాలికల స్థూల నమోదు మూడేళ్లుగా ఎక్కువగా ఉండటం విశేషం.

కేసుల భారం తగ్గించేందుకే అదనపు కోర్టులు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు

మార్కాపురం టౌన్: కోర్టులపై కేసుల భారం తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తెలిపారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని కోర్టు భవనాల సముదాయంలో 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సత్యానంద్, కలెక్టర్ ఎం.విజయసునీతతో కలిసి శనివారం జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం న్యాయవాదులు, ప్రజలతో మాట్లాడారు. న్యాయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి తేవడంలో అదనపు కోర్టులు కీలకంగా మారతాయన్నారు.

కోర్టు భవనాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పక్కన న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు, కలెక్టర్, ఎస్పీ

షిప్‌యార్డు నూతన డైరెక్టర్‌గా కమోడోర్ సింగ్

జస్వీందర్ సింగ్

సాక్షి, విశాఖపట్నం: హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నూతన డైరెక్టర్‌గా కమోడోర్ జస్వీందర్‌సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. భారత నౌకాదళంలో ముప్పై ఏళ్లకు పైగా విశిష్ట సేవలు అందించిన సింగ్.. హెచ్ఎస్ఎల్ వ్యూహాత్మక ప్రాజెక్టుల విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందారు. పూణే, ముంబై విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. నౌకాదళంలోని వివిధ నౌకలు, జలాంతర్గాములు, భారత రక్షణ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ)ల్లో కీలక సాంకేతిక పదవులను నిర్వహించారు. హెచ్ఎస్ఎల్‌లో జలాంతర్గాముల తయారీ వంటి అత్యంత కీలకమైన, వ్యూహాత్మక ప్రాజెక్టుల్లో పారదర్శకంగా వ్యవహరించి.. షిప్‌యార్డు ఖ్యాతిని ఇనుమడింపజేస్తానని కమోడోర్ సింగ్ అన్నారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. Andhra Pradesh. and Printed at Jagati Publications Limited, D.No. 5 - 25, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, A.P. & Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P. EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

హీరోయిన్ యాక్షన్

'హీరోయిన్లు అంటే హీరోల సరసన ఆడి పాడేందుకే పరిమితం' అనే మాట ఇటు చిత్ర పరిశ్రమలో, అటు ప్రేక్షకుల్లో వినిపించేది. అయితే.. ఇదంతా గతం. ప్రస్తుతం మాత్రం ఏ విషయంలోనూ తాము తక్కువ కాదు అంటూ లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్నారు పలువురు హీరోయిన్లు. పోలీస్, లాయర్, గృహిణి... ఇలా పాత్ర ఏదైనా బిగ్ స్క్రీన్‌పై తమదైన నటన చూపించేందుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. ప్రత్యేకించి యాక్షన్ సన్నివేశాలకు కూడా సై అంటున్నారు. రిస్కీ సన్నివేశాలకు కూడా నో చెప్పడం లేదు. ప్రస్తుతం సమంత, రష్మిక మందన్నా, కాజల్ అగర్వాల్, సంయుక్త, కీర్తీ సురేష్, కామాక్షి భాస్కర్ల... వంటి పలువురు హీరోయిన్లు లేడీ ఓరియంటెడ్ మూవీస్ చేస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం.

వినోదం... సందేశం

తేజ దర్శకత్వంలో కల్యాణ్ రామ్ హీరోగా నటించిన 'లక్ష్మీకళ్యాణం' (2007) సినిమా ద్వారా తెలుగులో పరిచయం అయ్యారు కాజల్ అగర్వాల్. ఆ తర్వాత చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్, అల్లు అర్జున్, రవితేజ, ప్రభాస్, మహేశ్‌బాబు, ఎన్టీఆర్... వంటి పలువురు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేసి, తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారామె. ప్రస్తుతం తెలుగులో ఆమె ఏ సినిమాలోనూ నటించడం లేదు. అయితే ఇతర భాషల్లో బిజీగా ఉన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'ది ఇండియా స్టోరీ'. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనేది క్యాప్షన్. డీకే చేతన్ దర్శకత్వం వహించారు. సాగర్ బి. షిండే నిర్మించిన ఈ హిందీ సినిమా జూలై 24న రిలీజ్ కానుంది. జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాని హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేస్తోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించే సమకాలీన అంశంతో రూపొందిన ఈ గ్రిప్పింగ్ సోషియో-నేషనల్ డ్రామా మూవీలో కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటించారు. ''కెమికల్స్ దుర్వినియోగం, సాగులో పురుగు మందులు మితిమీరిన వినియోగం, దీని వెనుక ఉన్న భారీ కుంభకోణాల చుట్టూ ఈ కథ సాగుతుంది. నేటి ప్రేక్షకులు కంటెంట్ ఉన్న సినిమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కోవలోనే మా 'ది ఇండియా స్టోరీ' కూడా ఉంటుంది. బలమైన సందేశం, ఆలోచింపజేసే స్క్రీన్‌ప్లే, స్టార్ నటీనటుల పెర్ఫార్మెన్స్‌తో వస్తున్న మా మూవీ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సినిమాలో కాజల్ ధైర్యవంతురాలైన న్యాయవాది పాత్రలో కనిపిస్తారు. కంపెనీల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బయటపెట్టే పాత్రను ఆమె పోషించారు. వినోదంతో పాటు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందించాలనే ఆలోచనతో రూపొందిన ఈ చిత్రం బలమైన కథ, భావోద్వేగభరితమైన సన్నివేశాలతో ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉంటుంది'' అని చిత్రబృందం పేర్కొంది.

కాజల్ అగర్వాల్

సమంత

కీర్తీ సురేష్

కామాక్షి భాస్కర్ల

ఫ్యామిలీ డ్రామా

ఓ వైపు హీరోయిన్‌గా, నిర్మాతగా, మరోవైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలతో బిజీగా ఉన్నారు సమంత. 'యశోద', 'శాకుంతలం' వంటి లేడీ ఓరియంటెడ్ చిత్రాల తర్వాత ఆమె నటించిన మరో ఉమన్ సెంట్రిక్ ఫిల్మ్ 'మా ఇంటి బంగారం'. ఈ చిత్రానికి బీవీ నందినీ రెడ్డి దర్శకత్వం వహించారు. 'ఓ బేబి' (2023) వంటి హిట్ మూవీ తర్వాత సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందిన రెండవ సినిమా ఇది. ఇందులో గౌతమి, శ్రీలక్ష్మి, దిగ్నాథ్, ఆనంద్, గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని హిమాంక్ దువ్వూరుతో కలిసి తమ సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంత, ఆమె భర్త రాజ్ నిడిమోరు నిర్మించారు. ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సమంత లుక్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది. ప్రత్యేకించి ఈ మూవీలో సమంత యాక్షన్ సన్నివేశాలు హైలెట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. ''ఫ్యామిలీ యాక్షన్ డ్రామాగా రూపొందిన చిత్రం 'మా ఇంటి బంగారం'. ఇందులో డిఫరెంట్ ఎమోషన్స్, గ్రిప్పింగ్ స్టోరీ ఉండనున్నాయి. రా, హై ఇంపాక్ట్ యాక్షన్‌తో భారతీయ శైలిని మిక్స్ చేసిన సమంత పాత్ర ప్రేక్షకులకు సరికొత్తగా ఉంటుంది. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి విడుదలైన 'తస్సాదియ్యా...' పాటకి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ పాటకు రెహమాన్ సాహిత్యాన్ని అందించగా, చిన్మయి శ్రీపాద, పుణ్య సెల్వ తమదైన శైలిలో ఆలపించారు. సమంత కనిపించిన తీరు, ఎనర్జిటిక్ స్టెప్పులు, క్లాసీ కొరియోగ్రఫీ ఈ పాటను విజువల్ ట్రీట్‌గా మార్చేశాయి. పెళ్లి వేడుకల్లో మార్మోగిపోయేలా 'తస్సాదియ్యా...' ఉంటుంది. 'ఓ బేబీ' తర్వాత నందినీ రెడ్డి, సమంత కలిసి చేసిన 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. రాజ్ నిడిమోరు స్టోరీ, స్క్రీన్ ప్లేని అందించడంతో ఈ మూవీకి మరింతగా హైప్ వచ్చింది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా కుటుంబమంతా కలిసి చూసేలా 'మా ఇంటి బంగారం' ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమా ఈ నెల 15న విడుదలవుతోంది.

రుక్మిణీ వసంత్

ఫాంటసీ ఎంటర్‌టైనర్

రష్మికా మందన్నా భలే జోరు మీద ఉన్నారు. ఓ వైపు హీరోయిన్‌గా తెలుగు, హిందీ సినిమాల్లో నటిస్తున్న ఆమె మరోవైపు లేడీ ఓరియంటెడ్ మూవీస్‌లోనూ నటిస్తున్నారు. రష్మిక కమిట్ అయిన తొలి ఉమన్ సెంట్రిక్ ఫిల్మ్ 'రెయిన్ బో'. ఈ చిత్రం ద్వారా శాంతరూబన్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. ఈ మూవీలో రష్మికకి జోడీగా మలయాళ నటుడు దేవ్‌మోహన్ నటించారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్ఆర్. ప్రకాశ్‌బాబు, ఎస్ఆర్. ప్రభు తెలుగు-తమిళ భాషల్లో నిర్మించారు. ''విభిన్నమైన రొమాంటిక్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రమిది. ఈ సినిమాలో రష్మిక పాత్ర అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. ఇప్పటి వరకూ చూడని సరికొత్త పాత్రలో ఆమె ప్రేక్షకులను అలరిస్తారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం, కె.ఎం.భాస్కరన్ ఛాయాగ్రహణం ఈ మూవీకి హైలెట్‌గా నిలుస్తాయి'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఇదిలా ఉంటే... చిత్రీకరణ పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న 'రెయిన్ బో' విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక రష్మిక నటించిన సెకండ్ లేడీ ఓరియంటెడ్ మూవీ 'ది గర్ల్ ఫ్రెండ్'. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. ఈ సినిమా 2025 నవంబరు 7న తెలుగుతో పాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్ అయింది. రష్మిక చేసిన తొలి సినిమా 'రెయిన్‌బో' విడుదల కాకమునుపే సెకండ్ ఫిల్మ్ 'ది గర్ల్ ఫ్రెండ్' విడుదలవడం విశేషం.

మైసా యాక్షన్

రష్మికా మందన్న నటిస్తున్న మరో పాన్ ఇండియా లేడీ ఓరియంటెడ్ ప్రాజెక్ట్ 'మైసా'. రవీంద్ర పుల్లె రచన, దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమాలో గోండు గిరిజన అమ్మాయి మైసాగా కనిపించనున్నారామె. ఈ పాత్ర కోసం తనను తాను శారీరకంగా, మానసికంగా పూర్తిగా మార్చుకున్నారు రష్మిక. రా, రియల్‌గా అనిపించే యాక్షన్ పెర్ఫార్మెన్స్ కోసం బ్యాంకాక్‌కు వెళ్లి కఠినమైన స్టంట్, కాంబాట్‌లో శిక్షణ తీసుకున్నారు. రోజుకు దాదాపు ఎనిమిది గంటల పాటు అడ్వాన్స్ స్టంట్స్, హ్యాండ్ టు హ్యాండ్ ఫైట్, హై స్పీడ్ యాక్షన్ టెక్నిక్స్ నేర్చుకున్నారు. ఆమె శిక్షణ పొందిన ఫొటోలు చూస్తే సాధారణంగా కనిపించే సాఫ్ట్ నేచర్ ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా, ఈ చిత్రంలో ఒక దృఢ సంకల్పంతో కూడిన యోధురాలిలా కనిపించనున్నారని తెలుస్తోంది. ఈ మూవీ తాజా షెడ్యూల్ కేరళలో ప్రారంభం అయింది. ''పాన్ ఇండియాగా రూపొందుతోన్న ఈ మూవీలో తన కెరీర్‌లో అత్యంత సవాల్‌తో కూడిన పాత్ర చేస్తున్నారు రష్మిక. 15 రోజుల యాక్షన్ ప్యాక్డ్ షూటింగ్ షెడ్యూల్ కేరళలో ప్రారంభించాం. కేచా ఖంపక్డీ మాస్టర్ హై ఓల్టేజ్ యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. రష్మికతో పాటు కీలక నటీనటులు పాల్గొంటున్న ఈ యాక్షన్ షెడ్యూల్ సినిమాలో మేజర్ హైలెట్‌గా నిలుస్తాయి. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండి లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ మూవీకి శ్రేయాస్ పి. కృష్ణ సినిమాటోగ్రఫీ, జేక్స్ బిజోయ్ సంగీతం హైలైట్‌గా నిలుస్తాయి. ఈ చిత్రం ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ సినిమాలకు కొత్త బెంచ్ మార్క్‌ని సెట్ చేయబోతోంది. ఈ మూవీలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం 80 అడుగుల ఎత్తు నుంచి జంప్ చేశారు రష్మిక'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

రష్మిక మందన్నా

కోర్టు రూమ్ డ్రామా...

'మహానటి' చిత్రంలో తనదైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక అభిమానం సొంతం చేసుకున్నారు కీర్తీ సురేష్. 'నేను శైలజ, నేను లోకల్, సర్కారు వారి పాట, దసరా' వంటి హిట్ సినిమాల్లో నటించారామె. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ సినిమాల్లో నటించిన ఆమె పెళ్లి కోసం కొంచెం విరామం తీసుకున్నారు. ఇప్పుడు కెరీర్‌లో మళ్లీ స్పీడు పెంచారు కీర్తీ సురేష్. ప్రస్తుతం తెలుగులో 'రౌడీ జనార్ధన'తో పాటు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న సినిమాలో వెంకటేశ్‌కి జోడీగా నటిస్తున్నారు. అలాగే మలయాళం, హిందీ సినిమాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఆమె ప్రధాన పాత్రలో నటించిన తమిళ చిత్రం 'సత్యవాన్ సావిత్రి'. ప్రవీణ్ ఎస్. విజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మిస్కిన్, బాల శరవణన్, చారుకేశ్, శిల్పా మంజునాథ్ ఇతర పాత్రలు పోషించారు. డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. కోర్టు రూమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ మూవీ నుంచి విడుదలైన కీర్తి ఫస్ట్ లుక్ పోస్టర్‌కి మంచి స్పందన వస్తోంది. 'ప్రశాంతమైన ముఖం.. అజేయమైన శక్తి.. ఇప్పుడు అంతా ఆమె వంతు' అంటూ మేకర్స్ పేర్కొన్నారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కోర్టు వాతావరణంలో లాయర్ల మధ్య నిలబడి ఉన్న కీర్తి... సాధారణ చుడీదార్ ధరించి, నుదుట, పాపిట్లో కుంకుమ బొట్టుతో కనిపిస్తోంది. ఆమె కళ్లలో అమాయకత్వం కనిపిస్తున్నప్పటికీ, ఏదో గట్టి పోరాటం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రముఖ దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సామ్ సీఎస్ మ్యూజిక్, నేపథ్య సంగీతం అదిరిపోయేలా ఉంటుందట. చిత్రీకరణ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న 'సత్యవాన్ సావిత్రి' సినిమా ఈ ఏడాది విడుదల కానుంది.

ఎంఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో..

'అమ్మాయిలు కాదు... అమ్మాయి... భానుమతి... ఒక్కటే పీస్... రెండు కులాలు, రెండు మతాలు... హైబ్రీడ్ పిల్ల' అంటూ 'ఫిదా' సినిమాలో సాయి పల్లవి చేసిన అల్లరి ప్రేక్షకులకు బాగా నచ్చింది. 'మిడిల్ క్లాస్ అబ్బాయ్, పడిపడి లేచె మనసు, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్' వంటి తెలుగు చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు సాయి పల్లవి. 'తండేల్' మూవీ తర్వాత ఆమె మరో తెలుగు చిత్రం ఏదీ ఒప్పుకోలేదు. కానీ, హిందీ, తమిళ సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఆమె ఓ తెలుగు సినిమా చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, అది కూడా లెజెండరీ సింగర్ ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ అని టాక్. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత కథ తెరపైకి రానున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి 'జెర్సీ' మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తారు. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై 'బన్నీ' వాసు ఈ మూవీ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పనులు జరుగుతున్నాయి. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రలో సాయి పల్లవి నటించనున్నారనే వార్తలు హల్‌చల్ చేశాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉన్న ఈ చిత్రం అక్టోబరులో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇదిలా ఉంటే... సాయి పల్లవి వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల ఎం.ఎస్.సుబ్బులక్ష్మి బయోపిక్ మూవీ నుండి తప్పుకున్నారని, ఆ అవకాశం రుక్మిణీ వసంత్‌కు దక్కిందనే వార్తలు కూడా ఇటీవల వచ్చాయి. మరి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్ర చేసే అవకాశం సాయి పల్లవికి దక్కుతుందా? లేదా రుక్మిణీ వసంత్‌ని వరిస్తుందా? అన్నది వేచి చూడాలి.

సాయిపల్లవి

పవర్‌ఫుల్ పోలీస్

తెలుగు, మలయాళ, తమిళ, కన్నడ... ఇలా దక్షిణాదిలో పలు సినిమాల్లో నటించి, ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సంయుక్త. కల్యాణ్ రామ్ హీరోగా నటించిన 'బింబిసార' మూవీకి తొలిసారి తెలుగులో ఆమె సంతకం చేశారు. అయితే 'భీమ్లా నాయక్' సినిమా ముందుగా విడుదలైంది. 'భీమ్లా నాయక్, బింబిసార, సార్, విరూపాక్ష' వంటి వరుస హిట్‌లను తన ఖాతాలో వేసుకున్న సంయుక్త నటించిన తొలి లేడీ ఓరియంటెడ్ సినిమా 'ది బ్లాక్ గోల్డ్'. యోగేష్ కేఎంసీ దర్శకత్వం వహించారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్, మనీష్ వాధ్వా, రామ్‌కి, రవీంద్ర విజయ్, అడుకలం నరేన్, కృష్ణ చైతన్య, చంద్రిక రవి ముఖ్యమైన పాత్రలు పోషించారు. 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, సామజవరగమన, ఊరు పేరు భైరవకోన, మజాకా' వంటి సినిమాలు తీసిన రాజేశ్ దండా హాస్య మూవీస్, మాగంటి పిక్చర్స్ బ్యానర్స్‌పై ఈ సినిమా నిర్మించారు. ''సరికొత్త యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న చిత్రం 'ది బ్లాక్ గోల్డ్'. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని బొగ్గు గనుల నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో నటించారు సంయుక్త. దేశాన్ని కుదిపేసిన కోల్ సిండికేట్‌ల నేపథ్యంలో, నిజ జీవిత ఘటనల స్ఫూర్తితో ఈ కథని మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దారు యోగేష్. స్క్రిప్ట్‌లో చాలా సామాజిక, రాజకీయ అంశాలు కూడా ఉన్నాయి. సంయుక్త కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన హై ఓల్టేజ్ ప్రాజెక్ట్ ఇది. ఈ చిత్రాన్ని మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, ఆదిలాబాద్ ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్స్‌లో చిత్రీకరించాం. మొత్తం 60కి పైగా వర్కింగ్ డేస్‌లో షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ఐదు పవర్‌ఫుల్ షెడ్యూల్స్‌లో, పదికి పైగా భారీ సెట్లలో, రోజుకు 300 మందికి పైగా క్రూ పాల్గొంటూ చిత్రీకరించాం. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల్లో అరుదుగా కనిపించే స్థాయిలో యాక్షన్ సన్నివేశాలుంటాయి. ఈ చిత్రీకరణ కోసం ప్రతి రోజూ రెండు కెమెరాలను ఉపయోగించాం. కొన్ని సందర్భాల్లో అయితే ఏకంగా ఐదు కెమెరాలను ఏకకాలంలో వినియోగించాం. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీతం సమకూర్చగా, ఎ. వసంత్ సినిమాటోగ్రఫీ అందించారు. అత్యున్నత నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో రూపొందించిన 'బ్లాక్ గోల్డ్' చిత్రం తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో త్వరలో విడుదల కానుంది'' అని చిత్రయూనిట్ తెలిపింది.

సంయుక్త

మహాదేవిగా...

'శత్రువు, దేవి, మనసంతా నువ్వే, ఒక్కడు, వర్షం, నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి చిత్రాలతో అభిరుచి గల నిర్మాతగా పేరు సొంతం చేసుకున్నారు సుమంత్ ఆర్ట్స్ అధినేత ఎంఎస్ రాజు. నిర్మాత నుంచి డైరెక్టర్‌గా మలుపు తీసుకున్న ఆయన 'డర్టీ హరి', 'మళ్లీ పెళ్లి' వంటి సినిమాలు తెరకెక్కించారు. ఆయన దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'అగధ'. హీరోయిన్ కామాక్షి భాస్కర్ల ఇందులో ప్రధాన పాత్ర పోషించారు. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మించిన ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల నటించిన మహాదేవి పాత్రని పరిచయం చేస్తూ ఇటీవల ఆమె లుక్‌ని విడుదల చేయగా అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ మూవీలో 'డర్టీ హరి' మూవీ ఫేమ్ శ్రవణ్ రెడ్డి సింహ అనే పాత్ర పోషించారు. అదేవిధంగా ఈ సినిమా ద్వారా ప్రముఖ నటీనటులు మంజుల-విజయ్ కుమార్ మనవరాలు, నటి వనిత కుమార్తె జోవిక తెలుగులో పరిచయం అవుతున్నారు. హరిణి పాత్రలో ఆమె నటించినట్లు పేర్కొంటూ ఇటీవల ఆమె లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. ''అగధ'లోని దైవిక, ఆధ్యాత్మిక అంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి. 85 రోజుల షూటింగ్... విస్తృతమైన సెట్ వర్క్.. దాదాపు 45 నిమిషాల వి.ఎఫ్.ఎక్స్‌తో మా మూవీ ఆడియన్స్‌కి గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

పైన పేర్కొన్న హీరోయిన్లే కాదు.. మరికొంత మంది కథానాయికలు కూడా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తూ దూసుకెళుతున్నారు.

శరణమన్న శరణం

తిరువీర్, ఫరియా అబ్దుల్లా జోడీగా నటించిన చిత్రం 'భగవంతుడు'. జీజీ విహారి దర్శకత్వంలో పనస శంకరయ్య గౌడ్ సమర్పణలో రవి పనస నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని 'శరణమన్న శరణం...' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు మేకర్స్. హాయ్ కేపీ (కృష్ణ ప్రసాద్) స్వరకల్పనలో కుమార వాగ్దేవి ఈ పాట పాడారు. 'శరణమన్న... శరణమన్న... శరణమన్న... శరణమన్న... శరణం..., ఆ దేవి శరణమన్న, భూదేవి శరణమన్న శరణం...'' అంటూ ఈ పాట సాగుతుంది. ''మన మట్టిలో ప్రతి పని ఒక అమ్మ దేవత సాక్షిగానే మొదలవుతుంది. పొలం గట్టున నాగలి సాగే ముందు 'పోలేరమ్మ'ను, చెరువు కట్టపై అలుగులు పోసేటప్పుడు 'గంగమ్మ'ను, కష్ట, సుఖాల్లో 'ఎల్లమ్మ'ను స్మరించుకోవడం మన శ్రామిక సంస్కృతిలో భాగం. రక్తాన్ని చెమటగా మార్చి, ఉత్పత్తి చేసే మట్టి చేతులకు, మట్టి చేతులు మోసే పనిముట్లకు నివాళి ఈ గీతం'' అని యూనిట్ పేర్కొంది.


తిరువీర్, ఫరియా అబ్దుల్లా

- దేరంగుల జగన్ మోహన్

బిజినెస్ రీల్

ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా రోహిత్ జైన్

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్ టి. రవి శంకర్ స్థానంలో రోహిత్ జైన్ నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. ఈ మేరకు సోమవారం కేంద్ర కేబినెట్ నియామక కమిటీ (ఏసీసీ) రోహిత్ జైన్ నియామకానికి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం జైన్ ఆర్‌బీఐలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. రవి శంకర్‌కు పొడిగించిన పదవీ కాలం శనివారంతో ముగిసింది. ఆయన స్థానంలో జైన్ మే 3వ తేదీ లేదా ఆ తర్వాత బాధ్యతలు స్వీకరిస్తారు. ఆర్‌బీఐ చట్టం–1934 ప్రకారం, కేంద్ర బ్యాంకుకు నలుగురు డిప్యూటీ గవర్నర్లు ఉండాలి. వీరిలో ఇద్దరిని రిజర్వ్ బ్యాంక్ అంతర్గత అధికారుల నుంచి, ఒకరిని కమర్షియల్ బ్యాంకింగ్ రంగం నుంచి, మరొకరిని మానిటరీ పాలసీ విభాగానికి నేతృత్వం వహించేలా ఎంపిక చేస్తారు. ప్రస్తుతం ఆర్‌బీఐలో మరో ముగ్గురు డిప్యూటీ గవర్నర్లు ఎస్.సి. ముర్ము, పూనమ్ గుప్తా, స్వామినాథన్ జే తదితరులు ఉన్నారు.

డాలర్ ఇండస్ట్రీస్ అధినేత గుప్తా కన్నుమూత



కోల్‌కతా: హౌజరీ ఉత్పత్తుల సంస్థ డాలర్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు, గౌరవ చైర్మన్ దీన్‌దయాళ్ గుప్తా (88) కన్నుమూశారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. 1937 సెప్టెంబర్ 13న హర్యానాలోని మాన్హేరు గ్రామంలో జన్మించిన గుప్తా 1962లో కోల్‌కతాకి చేరుకుని, హౌజరీ ఉత్పత్తుల తయారీ, విక్రయ వ్యాపారాన్ని చేపట్టారు. 1972లో డాలర్ ఇండస్ట్రీస్‌కి పునాది వేశారు. అయిదు దశాబ్దాల పాటు సారథ్యం వహిస్తూ రూ. 1,700 కోట్ల ఆదాయాలు గల అగ్రగామి హౌజరీ, దుస్తుల తయారీ దిగ్గజంగా తీర్చిదిద్దారు. ఈ క్రమంలో పలు పురస్కారాలు అందుకున్నారు.

కార్డు చెల్లింపులకు బయోమెట్రిక్ ధృవీకరణ

ముంబై: ప్రైవేట్ రంగ దిగ్గజం ఐసీఐసీఐ బ్యాంక్ తమ ఐమొబైల్ యాప్‌లో యూపీఐ లావాదేవీల నిర్వహణ కోసం బయోమెట్రిక్ ఫీచర్‌ని అందుబాటులోకి తెచ్చింది. దీనితో ఫేషియల్ రికగ్నిషన్, ఫింగర్‌ప్రింట్ ధృవీకరణ ద్వారా రూ. 5,000 వరకు లావాదేవీలను చేయొచ్చని సంస్థ తెలిపింది. ప్రతి లావాదేవీకి ప్రత్యేకంగా యూపీ ఐ పిన్ నంబరును ఎంటర్ చేయాల్సిన అవసరం ఉండదని పేర్కొంది. మరోవైపు, యాక్సిస్ బ్యాంక్, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫాం పేయూతో కలిసి కార్డు చెల్లింపులకు బయోమెట్రిక్ ధృవీకరణను అందుబాటులోకి తెచ్చినట్లు ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. దీనితో ఇకపైయాక్సిస్ బ్యాంక్ కార్డ్ హోల్డర్లు ఫేస్ ఐడీ లేదా వేలిముద్ర ద్వారా చెల్లింపులను ఆమోదించవచ్చని పేర్కొంది.

హైదరాబాద్‌లో డ్యాండీ అండ్ డ్యాండీ

ముంబై: ప్రీమియం డైనింగ్, నైట్ లైఫ్‌కి వేదికగా హైదరాబాద్‌లో డ్యాండీ అండ్ డ్యాండీ ప్రారంభమైంది. హైటెక్ సిటీలోని ది లాఫ్ట్‌లో ఆతిథ్య రంగ ఎంట్రప్రెన్యూర్ కౌశిక్ రాచపూడి దీన్ని ప్రారంభించారు. ఈ విభాగంలో దాదాపు మూడు దశాబ్దాలపైగా అంతర్జాతీయంగా అనుభవం ఉన్న రెహాన్ గుహ దీన్ని తీర్చిదిద్దారు.

జియో 5జీ జోరు

హైదరాబాద్: తెలంగాణలో 5జీ సేవలను గణనీయంగా విస్తరించినట్లు జియో వెల్లడించింది. వరంగల్‌లో టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ 2026 మార్చిలో నిర్వహించిన స్వతంత్ర డ్రైవ్ టెస్ట్‌లో నివేదిక ప్రకారం తమ సర్వీసులు అగ్రస్థానంలో నిల్చినట్లు తెలిపింది. డేటా వేగం, వాయిస్ నాణ్యత, లేటెన్సీ, సిగ్నల్స్ మొదలైన అంశాల్లో ఇతర సంస్థలకంటే ముందున్నట్లు వివరించింది. తమ నెట్‌వర్క్‌లో సగటు డౌన్‌లోడ్ వేగం మిగతా సంస్థలతో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో అత్యధికంగా 260.01 ఎంబీపీఎస్‌గా నమోదైనట్లు పేర్కొంది. 5జీ నెట్‌వర్క్ పనితీరును అంచనా వేయడంలో డ్రైవ్ టెస్ట్‌లను అత్యంత విశ్వసనీయ పద్ధతిగా పరిగణిస్తారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో)

3-5-2026

విశాఖ	515–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515–00
విజయవాడ	530–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	525–00
వరంగల్	527–00
రిటైల్ ధర	5.85

కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభం రూ. 4,027 కోట్లు

క్యూ4లో 13 శాతం అప్

- రుణ వృద్ధి, ప్రొవిజనింగ్ దన్ను
- నికర వడ్డీ ఆదాయం 8 శాతం వృద్ధి; రూ. 7,876 కోట్లు
- ఒక్కో షేరుపై రూ. 0.65 డివిడెండ్

న్యూఢిల్లీ: రుణాల వృద్ధి, మొండిబాకీలకు ప్రొవిజనింగ్ తగ్గుదల వంటి సానుకూలాంశాల ఊతంతో ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం కోటక్ మహీంద్రా బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ. 4,027 కోట్ల నికర లాభం (స్టాండెలోన్ ప్రాతిపదికన) ఆర్జించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం క్యూ4లో నమోదైన రూ. 3,663 కోట్లతో పోలిస్తే ఇది సుమారు 13 శాతం అధికం. లాభం సుమారు రూ. 3,737 కోట్లుగా ఉండొచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేశాయి. సమీక్షాకాలంలో నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) రూ. 7,284 కోట్ల నుంచి 8 శాతం వృద్ధితో రూ. 7,876 కోట్లకు పెరిగింది. రూ. 1 ముఖ విలువ చేసే ఒక్కో షేరుపై బ్యాంక్ బోర్డు రూ. 0.65 మేర డివిడెండ్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. రాబోయే రోజుల్లో మార్జిన్లు నిర్దిష్ట శ్రేణికి పరిమితం కావచ్చని బ్యాంక్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ దేవాంగ్ ఘీవాలా తెలిపారు. ఐడీబీఐ బ్యాంక్ వేల్యుయేషన్ భారీగా ఉండటం వల్లే దాని కోసం పోటీపడలేదని ఎండీ అశోక్ వాస్వానీ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస ధర కన్నా తక్కువ రేటుకే బిడ్లు రావడమనేది అంచనాలకి, వాస్తవానికి మధ్య గల వ్యత్యాసాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యాపారం యథాప్రకారంగానే ఉన్నప్పటికీ, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు సహా పశ్చిమాసియా ఉద్రిక్తతలకు సంబంధించి ఇతరత్రా ప్రభావాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు సంస్థ పేర్కొంది. గృహ రుణాల మార్కెట్లో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, దీర్ఘకాలికంగా వృద్ధి అవకాశాలు గణనీయంగా ఉనట్లు పేర్కొంది. సైబర్ రిస్కులు, ఏఐ సంబంధ ముప్పులను ఎదుర్కొనేందుకు సిస్టమ్స్‌ను పటిష్టం చేసుకోవడంపై బ్యాంకు మరింతగా పెట్టుబడులు పెడుతోంది.

మరిన్ని విశేషాలు..

- నిర్వహణ లాభం వార్షికంగా 7 శాతం పెరిగి రూ. 5,855 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం 4.8 శాతం వృద్ధితో రూ. 14,175 కోట్లకు, వడ్డీ వ్యయాలు 0.9 శాతం పెరిగి రూ. 6,299 కోట్లకు చేరాయి. ఇతర ఆదాయం 2.1 శాతం క్షీణించి రూ. 3,116 కోట్లకు తగ్గింది.
- అసెట్ క్వాలిటీపరంగా చూస్తే స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 1.30 శాతం నుంచి 1.20 శాతానికి, నికర నిరర్థక ఆస్తులు (ఎన్ఎన్‌పీఏ) 0.31 శాతం నుంచి 0.25 శాతానికి మెరుగుపడ్డాయి. ప్రొవిజనింగ్ గణనీయంగా 43 శాతం మేర తగ్గి రూ. 909 కోట్ల నుంచి రూ. 516 కోట్లకు నెమ్మదించి, లాభాలకు ఊతమిచ్చింది.
- నికర వడ్డీ మార్జిన్ వార్షికంగా 4.97 శాతం నుంచి 4.67 శాతానికి చేరింది. క్రితం క్వార్టర్‌లో ఇది 4.54 శాతంగా నమోదైంది. నిధుల సమీకరణ వ్యయాలు 5.09 శాతం నుంచి 4.45 శాతానికి తగ్గాయి.
- 2026 మార్చి 31 నాటికి నికరంగా రుణాలు 16 శాతం వృద్ధితో రూ. 4.96 లక్షల కోట్లకు చేరాయి.
- మొత్తం డిపాజిట్లు 15 శాతం వృద్ధి చెంది రూ. 5.72 లక్షల కోట్లకు చేరగా, కాసా (కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్) నిష్పత్తి 43.3 శాతంగా ఉంది. రుణ, డిపాజిట్ల నిష్పత్తి 86.6 శాతంగా ఉంది.
- స్లిప్పేజీలు 32 శాతం తగ్గి రూ. 1,018 కోట్లకు దిగి వచ్చాయి.
- మొత్తం కస్టమర్ల సంఖ్య 5.2 కోట్లుగా ఉంది.
- కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన లాభం 10 శాతం వృద్ధితో రూ. 4,933 కోట్ల నుంచి రూ. 5,423 కోట్లకు చేరగా, పూర్తి ఆర్థిక సంవత్సరానికి రూ. 19,288 కోట్లుగా నమోదైంది.

ఏప్రిల్‌లో సానుకూలంగా ఎగుమతులు

కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్

న్యూఢిల్లీ: పశ్చిమాసియా సంక్షోభం కారణంగా సవాళ్లు నెలకొన్నప్పటికీ.. దేశ ఎగుమతుల రంగం ఏప్రిల్ నెల మొదటి మూడు వారాల్లో మంచి పనితీరు చూపించిందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే ఎగుమతులు చెప్పుకోతగ్గ స్థాయిలో పెరిగినట్టు చెప్పారు. భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీ పరిశ్రమకు మంచి బలాన్నిస్తాయని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల ఎగుమతులు, దిగుమతుల డేటాను వాణిజ్య శాఖ మే 15న విడుదల చేయనుంది. మార్చి నెలలో ఎగుమతులు క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చితే 7.44 శాతం తగ్గి 38.92 బిలియన్ డాలర్లుగా ఉండడం గమనార్హం. హర్మూజ్ జలసంధి మూసివేతతో ఎగుమతులు ఇతర మార్గాల ద్వారా వెళుతున్నట్టు మంత్రి గోయల్ చెప్పారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పురోగతి గురించి మాట్లాడుతూ.. వారం క్రితం సంప్రదింపులు చక్కగా కొనసాగినట్లు చెప్పారు. అవి ఇక ముందూ కొనసాగుతాయన్నారు. యూఏఈ, యూకే, ఐరోపా సమాఖ్యతో పాటు నాలుగు ఐరోపా దేశాల కూటమి ఈఎఫ్‌టీఏతో వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకోవడాన్ని ప్రస్తావించారు. మరో 12 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు సిద్ధమవుతున్నట్టు చెప్పారు. చిలీ, పెరూ, ఇజ్రాయెల్, గల్ఫ్ సహకార సమాఖ్య, కెనడా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, రష్యా, యూరేషియా ప్రాంత దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నట్టు మంత్రి గోయల్ వెల్లడించారు. 2025–26లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 88 బిలియన్ డాలర్లు లేదంటే 90 బిలియన్ డాలర్లు దాటి ఉండొచ్చన్నారు.

తెలంగాణలో న్యూట్రిషన్ నెక్స్ట్ తయారీ ప్లాంటు

హైదరాబాద్: పెంపుడు జంతువుల ఆహారోత్పత్తులకు సంబంధించి తెలంగాణలోని వర్గల్‌లో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని 2027 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రారంభించనున్నట్లు న్యూట్రిషన్ నెక్స్ట్ సహ వ్యవస్థాపకులు వెంకట ధర్మేంద్ర బొప్పన తెలిపారు. కొత్తగా పిల్లుల కోసం పేరెంట్ పేరిట, శునకాల కోసం బోనస్ పేరిట ట్రీట్స్ ఆహారోత్పత్తులను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన ఈ విషయం తెలిపారు. అంతర్జాతీయ పోషకాహార ప్రమాణాలకి అనుగుణంగా వీటిని తయారు చేస్తున్నట్లు చెప్పారు. 2027 నాటికి పెంపుడు జంతువుల సంరక్షణ ఉత్పత్తుల మార్కెట్ వార్షికంగా 5.2 శాతం వృద్ధి రేటుతో 8.6 బిలియన్ డాలర్ల స్థాయికి వృద్ధి చెందనుందని వ్యవస్థాపకుడు, సీఈవో సి. ప్రహర్ష తెలిపారు. తెలిపారు. ఇందులో ఆహారం, ట్రీట్స్ విభాగం గణనీయంగా వృద్ధి చెందుతోందని, 2.52 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందనే అంచనాలు ఉన్నాయని వివరించారు. కార్యకలాపాలు ప్రారంభించిన తొలి ఏడాదిలోనే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పుణె, ముంబై తదితర ఐదు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లోను విస్తరించినట్లు చెప్పారు.

యాక్సిస్ ఎనర్జీకి రెండు బొగ్గు బ్లాక్‌లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: తొలిసారిగా అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ)కి కూడా వెసులుబాటు ఉండేలా నిర్వహించిన 14వ విడత వేలంలో రెండు బొగ్గు బ్లాక్‌లను యాక్సిస్ ఎనర్జీ దక్కించుకుంది. ఒరిస్సాలోని బెల్‌పహాడ్, తాన్‌గర్ధిహిలో ఇవి ఉన్నాయి. ఇందుకు సంబంధించి కేంద్ర బొగ్గు శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. అటు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్‌లోని రేచర్ల, చింతలపూడి సెక్టార్ ఏ1 గనులను దక్కించుకుంది. ఈ నాలుగింటితో కలిపి వేలం వేసిన గనుల సంఖ్య 138కి చేరింది. వీటిలోకి రూ. 48,231 కోట్ల పెట్టుబడులు రాగలవని, ఇవి ఏటా దాదాపు రూ. 42,980 కోట్ల ఆదాయాలు ఆర్జించగలవని, సుమారు 4,34,175 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించగలవని అంచనాలు ఉన్నాయి.

వైట్ కాలర్ ఉద్యోగాలు పెరిగాయ్..!

- ఏప్రిల్‌లో 6% నియామకాల వృద్ధి
- బీమా రంగంలో అధిక హైరింగ్
- దక్షిణాది నగరాల దూకుడు
- అగ్రస్థానంలో హైదరాబాద్
- నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్ నివేదిక వెల్లడి

ముంబై: దేశీయంగా కార్యాలయ ఉద్యోగ నియామకాలు (వైట్ కాలర్) ఏప్రిల్‌లో పెరిగాయి. గతేడాది ఇదే నెల నియామకాలతో పోల్చి చూస్తే 6 శాతం పెరిగినట్లు నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది. ఇన్సూరెన్స్, ఐటీ ఆధారిత రంగాలు (ఐటీఈఎస్) / బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ (బీపీఓ), రియల్ ఎస్టేట్ రంగాలు హైరింగ్‌లో కీలక పాత్ర పోషించాయని నివేదిక పేర్కొంది. ''నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్ ప్రకారం 6 శాతం వార్షిక వృద్ధితో, నియామకాలు నిలకడగా కొనసాగుతున్నాయి. ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్, హెల్త్‌కేర్ రంగాలు నియామకాల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇది ఆయా రంగాల్లో ఉన్న మౌలిక డిమాండ్‌తో పాటు, పెరుగుతున్న వినియోగదారుల కార్యకలాపాలను సూచిస్తోంది. ఐటీ నియామకాలు నిలకడగా ఉన్నప్పటికీ, బ్యాంకింగ్ రంగంలో మాత్రం కొంత మందగమనం కనిపిస్తోంది. మొత్తంగా, రంగాల వారీగా ఒడిదుడుకులు ఉన్నప్పటికీ... భారత జాబ్ మార్కెట్ మాత్రం నిలకడగా ఉంది'' అని నౌకరీడాట్‌కామ్ ఎండీ, సీఈవో హితేష్ ఒబెరాయ్ తెలిపారు. 'నౌకరీ డాట్‌కామ్' వెబ్‌సైట్‌లో ఉద్యోగ ప్రకటనలు, ఉద్యోగ సంబంధిత అన్వేషణల ఆధారంగా రూపొందించిన నెలవారీ నివేదిక ప్రకారం....

- బీమా రంగం 21 శాతం వృద్ధితో నియామకాల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో బీపీఓ/ఐటీఈఎస్ (15%), రియల్ ఎస్టేట్ (12%), హెల్త్‌కేర్ (11%), విద్యా రంగం (9%) నిలిచాయి. టెలికామ్, బ్యాంకింగ్ రంగాల నియామకాల్లో వరుసగా నాలుగో నెలా క్షీణత నమోదైంది. ఏప్రిల్‌లో ఇవి వరుసగా 11%, 10 శాతం తగ్గాయి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్‌లో (జీసీసీ) హైరింగ్ 4% తగ్గడం గమనార్హం. ఐటీ, ఫార్మా, ఆటో రంగాల నియాకాల్లో పెద్దగా మార్పు లేదు.

దక్షిణాదిలోనే అధికం: వైట్ కాలర్ ఉద్యోగ నియామకాల్లో దక్షిణాది మరోసారి అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. హైదరాబాద్ 12 శాతం వృద్ధితో టాప్‌లో ఉండగా, బెంగళూరు (7 శాతం), చెన్నై (6 శాతం) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఢిల్లీ–ఎన్‌సీఆర్ (3 శాతం) స్వల్ప వృద్ధిని నమోదు చేయగా, కోల్‌కతా (1 శాతం) దాదాపు స్థిరంగా ఉంది. అయితే, ప్రధాన మెట్రో నగరం ముంబైలో హైరింగ్ 3% తగ్గింది.

- మెట్రోలే కాకుండా, అభివృద్ధి చెందుతున్న నగరాలు జైపూర్ (12%), కోయంబత్తూరు (11%), అహ్మదాబాద్(7%) సైతం నియామాల్లో బలమైన వృద్ధిని కనబరిచాయి. వైట్‌కాలర్ హైరింగ్ సంస్కృతి ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరిస్తోంది.

క్యూ4 ఫలితాలు

నాల్కో లాభం క్షీణత

- క్యూ4లో రూ. 1,722 కోట్లు
- షేరుకి రూ. 2 డివిడెండ్



న్యూఢిల్లీ: మెటల్ రంగ పీఎస్‌యూ నేషనల్ అల్యూమినియం కంపెనీ(నాల్కో) గత ఆర్థిక సంవత్సరం (2025–26) చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 17 శాతం క్షీణించి రూ. 1,722 కోట్లకు పరిమితమైంది. వ్యయాలు పెరగడంసహా.. ఆదాయం తగ్గడం ప్రభావం చూపింది. 2024–25 ఇదే కాలంలో రూ. 2,067 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 2 చొప్పున మూడో మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 5,268 కోట్ల నుంచి రూ. 5,013 కోట్లకు బలహీనపడింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 2,634 కోట్ల నుంచి రూ. 2,898 కోట్లకు పెరిగాయి.

ఫలితాల నేపథ్యంలో నాల్కో షేరు బీఎస్ఈలో 8 శాతం పతనమై రూ. 399 వద్ద ముగిసింది.

సీడీఎస్ఎల్ డివిడెండ్ రూ. 12.75

ముంబై: గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) నికర లాభం కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 80 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం క్యూ4లో ఇది రూ. 100 కోట్లు. ఇక ఆదాయం రూ. 256 కోట్ల నుంచి రూ. 268 కోట్లకు చేరింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 10 ముఖ విలువ చేసే ఒక్కో షేరుపై రూ. 12.75 మేర తుది డివిడెండును కంపెనీ ప్రకటించింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను నికర లాభం రూ. 526 కోట్ల నుంచి రూ. 455 కోట్లకు తగ్గింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన మొత్తం ఆదాయం రూ. 1,199 కోట్ల నుంచి రూ. 1,239 కోట్లకు చేరింది. 18 కోట్ల పైగా డీమ్యాట్ ఖాతాలు గల తొలి డిపాజిటరీగా ఆవిర్భవించినట్లు సంస్థ ఎండీ నేహల్ వోరా తెలిపారు.

స్టార్ హెల్త్ లాభం రూ. 111 కోట్లు

న్యూఢిల్లీ: బీమా రంగ సంస్థ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ. 111 కోట్ల లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో లాభం రూ. 50 లక్షలుగా నమోదైంది. సమీక్షాకాలంలో మొత్తం ఆదాయం రూ. 3,989 కోట్ల నుంచి రూ. 4,545 కోట్లకు చేరింది. స్థూల రిటెన్ ప్రీమియం సైతం రూ. 4,820 కోట్ల నుంచి రూ. 5,599 కోట్లకు పెరిగింది. ఇదే వ్యవధిలో అండర్‌రైటింగ్ నష్టం రూ. 275 కోట్ల నుంచి రూ. 154 కోట్లకు తగ్గింది.

ఆరెంజ్ హెల్త్ ల్యాబ్స్ ఆదాయం రూ. 138 కోట్లు

న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరంలో రూ. 138 కోట్ల ఆదాయం నమోదు చేసినట్లు వైద్యపరీక్షల సేవలందించే ఆరెంజ్ హెల్త్ ల్యాబ్స్ తెలిపింది. బెంగళూరుతో పాటు పలు నగరాల్లో నిర్వహణ లాభాలపరంగా సానుకూల ఫలితాలు సాధిస్తున్నట్లు పేర్కొంది. సొంత కలెక్షన్ సెంటర్ల సంఖ్యను 15 నుంచి 75కి పెంచుకున్నట్లు, ఇందులో దాదాపు 50 స్టోర్స్ బెంగళూరులో ఉన్నట్లు వివరించింది. హైదరాబాద్ సహా ముంబై, ఢిల్లీ–ఎన్‌సీఆర్‌ల్లోనూ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించినట్లు సంస్థ సహ వ్యవస్థాపకులు ధ్రువ్ గుప్తా, తరుణ్ భాంబ్రా తెలిపారు. తమ ప్లాట్‌ఫాంలో 2,000కు పైగా క్లినిక్స్ చేరినట్లు వివరించారు.

టీవీఎస్ మోటార్ వాహన అమ్మకాల్లో 7% వృద్ధి

న్యూఢిల్లీ: టీవీఎస్ మోటార్ ఏప్రిల్‌లో 4,73,970 వాహనాలు విక్రయించింది. గతేడాది ఇదే నెలలో అమ్మిన 4,43,716 యూనిట్లతో పోలిస్తే ఇవి 7% అధికంగా ఉన్నాయి. టూ వీలర్స్ మొత్తం విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 6 % పెరిగి 4,30,150 నుంచి 4,55,333 యూనిట్లకు చేరాయి. దేశీయ ద్విచక్ర వాహన విక్రయాల్లో 8 శాతం వృద్ధి సాధించింది. గతేడాది ఏప్రిల్‌లో 3,23,647 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు, ఈ ఏడాది 3,48,545 యూనిట్లకు చేరాయి. గతేడాది 1,69,741 యూనిట్లుగా ఉన్న స్కూటర్ల విక్రయాలు, ఈసారి 24 శాతం వృద్ధితో 2,11,158 యూనిట్లకు పెరిగాయి. అయితే, మోటార్‌సైకిళ్ల అమ్మకాల్లో వేగం కొంత తగ్గింది. గత ఏడాది ఏప్రిల్‌లో 2,20,347 యూనిట్లు అమ్ముడవగా, గత నెలలో ఆ సంఖ్య 2,00,039 యూనిట్లకు పరిమితమైంది.

టెక్స్‌టైల్స్ ఎగుమతులు డీలా

- 2025–26లో 2.2% క్షీణత; 35.8 బిలియన్ డాలర్లకు పరిమితం
- జీటీఆర్ఐ వెల్లడి

ముంబై: పత్తి వంటి కీలక ఉత్పత్తుల రవాణా (షిప్‌మెంట్‌లు)లో తగ్గుదల కారణంగా టెక్స్‌టైల్స్, గార్మెంట్ ఎగుమతులు 2025–26లో 2.2% తగ్గి 35.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్(జీటీఆర్ఐ) ఈ విషయాలు వెల్లడించింది. రూపాయిపరంగా కూడా గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 2.1% తగ్గాయి. ఆర్థిక సంవత్సరంలో పత్తి టెక్స్‌టైల్స్ (–3.9%), రెడీమేడ్ దుస్తులు (–1.4%), కార్పెట్లు (–5.3%) వంటి ప్రధాన విభాగాల్లో తగ్గుదల ధోరణి కనిపించింది. అయితే హస్తకళల ఎగుమతులు మాత్రం స్వల్పంగా 1.5% పెరిగాయి. ''రూపాయి, డాలర్ మారకం వృద్ధిలో వ్యత్యాసం ఒక వ్యవస్థాత్మక సమస్యకు సంకేతం. భారత్ విలువపరంగా ఎక్కువగా ఎగుమతులు చేస్తున్నప్పటికీ, అంతర్జాతీయంగా డాలర్ల రూపంలో తక్కువ ఆదాయం ఆర్జిస్తోంది. ఉదాహరణకు, మ్యాన్–మేడ్ టెక్స్‌టైల్స్ రూపాయి పరంగా 3.6% పెరిగినా, డాలర్ పరంగా 0.8% తగ్గాయి. అలాగే, గార్మెంట్స్ ఎగుమతులు రూపాయి పరంగా 2.9% పెరిగినా, డాలర్ పరంగా 1.4% క్షీణించాయి'' అని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. కరెన్సీ క్షీణత వల్లే వృద్ధి కనిపిస్తోందే తప్ప పోటీ సామర్థ్యాల వల్ల కాదని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి కీలకమైన గ్లోబల్ మార్కెట్లలో భారత్ విస్తరించలేకపోవడమో, లేదా మార్కెట్ వాటాను కోల్పోవడమో జరుగుతోందని, ముఖ్యంగా కార్మిక శక్తి ఎక్కువగా ఉండే రంగాల్లో ఇది ప్రస్ఫుటంగా ఉంటోందని వివరించారు.

మన్నిక, విశ్వసనీయతల్లో 'ఐటెల్' టాప్

- రూ.10వేల లోపు విభాగంలో నెంబర్ వన్ బ్రాండ్‌గా గుర్తింపు
- సైబర్ మీడియా రీసెర్చ్(సీఎంఆర్) నివేదిక వెల్లడి

హైదరాబాద్: బడ్జెట్ ధరలో స్మార్ట్‌ఫోన్లు, గాడ్జెట్లను అందిస్తున్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'ఐటెల్' భారత స్మార్ట్ ఫోన్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయతలో అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్) తాజాగా విడుదల చేసిన 'భారతదేశ డివైజ్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయత, అందుబాటు ధరల ప్రాధాన్యత' అనే నివేదికలో ఐటెల్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. దేశవ్యాప్తంగా 13 నగరాల్లో 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల 2,086 మంది వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

డ్యూరబులిటీ ఇండెక్సులో అగ్రస్థానం: రూ.10,000 లోపు ధర కలిగిన మొబైల్ విభాగంలో 0.86 మన్నిక(డ్యూరబులిటీ) సూచికతో ఐటెల్ మొదటి స్థానంలో నిలిచింది. దీని తర్వాత శాంసంగ్ (0.79), వివో (0.72) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ముఖ్యంగా ఫీచర్ ఫోన్ విభాగంలో 91% మంది వినియోగదారులు ఐటెల్ మన్నికైన బ్రాండ్ అని వెల్లడించారు. స్మార్ట్‌ఫోన్ విభాగంలోనూ 85% స్కోరుతో ఐటెల్ రెండో స్థానంలో నిలిచింది.

నివేదికలో మరిన్ని అంశాలు: దాదాపు 81% మంది వినియోగదారులు ఐటెల్‌ను బలమైన, మన్నికకు మారుపేరుగా భావిస్తున్నారు. 79% మంది దీని డిజైన్ సౌకర్యవంతంగా ఉందని ప్రశంసించారు. 74% మంది ఈ బ్రాండ్‌ను అత్యంత నమ్మదగినదిగా గుర్తించారు. 85% మంది తాము చెల్లించే ధరకు తగిన గొప్ప విలువ (వాల్యూ ఆఫ్ మనీ) లభిస్తుందని నమ్ముతున్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 51% మంది భవిష్యత్తులో ఐటెల్ ఫీచర్ ఫోన్‌ను, 30% మంది ఐటెల్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు.

ఎండ వేడిమికి తాళలేక ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జూలాజికల్ పార్కులో నీటి మడుగులో సేదతీరుతున్న పులి

రాజస్థాన్‌లోని బికనీర్‌లో చల్లదనం కోసం ముఖంపై నీళ్లు చల్లుకుంటున్న ఓ వ్యక్తి

హరియాణాలోని గురుగ్రామ్‌లో మట్టితొట్టిలో నీరు తాగుతున్న చిలుకలు

మెడికల్ టూరిజం హబ్‌గా భారత్

ఏటా వైద్యం కోసం 5 లక్షల మంది విదేశీయుల రాక

వీరిలో కార్డియాక్, ఆర్థోపెడిక్, క్యాన్సర్ బాధితులే ఎక్కువ

ఆధునిక వైద్యం చౌకగా అందుతుండటమే కారణమని కేంద్రం వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సేవల ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఆధునిక వైద్య సదుపాయాలు, అత్యుత్తమ నిపుణులు, తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స అందుతుండటంతో భారత్ 'గ్లోబల్ హీలింగ్ డెస్టినేషన్'గా మారిందని కేంద్రం తెలిపింది. మెడికల్ టూరిజం, వెల్‌నెస్ టూరిజం భారత మోడల్‌కు రెండు బలమైన స్తంభాలుగా ఉన్నాయంది. యోగా, ఆయుర్వేదం, నేచురోపతి, సిద్ధ, యునాని వంటి సంప్రదాయ వైద్య విధానాలు కలగలిసి భారత్‌ను సమగ్ర ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా మార్చాయని తెలిపింది. వైద్య పర్యాటకంలో ప్రధానంగా గుండె శస్త్రచికిత్సలు, అవయవ మార్పిడి, క్యాన్సర్ చికిత్స, న్యూరో సర్జరీ, ఎముకల చికిత్స, ఫెర్టిలిటీ సేవలు, కాస్మెటిక్ సర్జరీ, డెంటల్ కేర్ వంటి అధునాతన వైద్య సేవల అందుబాటులో ఉన్నాయి. అదేసమయంలో, వెల్‌నెస్ టూరిజంలో ప్రధానంగా యోగా, ధ్యానం, ఆయుర్వేదం, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి విధానాల్లో నివారణాత్మక, సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందుతోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్రం వివరించింది. ఈ రెండూ కలిపి భారత్‌ను చికిత్స కోసం మాత్రమే కాకుండా ఆరోగ్య పునరుద్ధరణ, మానసిక ప్రశాంతత, జీవనశైలి మార్పు కోసం కూడా ప్రత్యేక గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని తెలిపింది.

అంతర్జాతీయంగా భారత్‌కు 10వ స్థానం

మెడికల్ టూరిజం ఇండెక్స్ ప్రకారం..ప్రపంచంలోని 46 గమ్యస్థానాల్లో భారత్ 10వ స్థానంలో ఉంది. ప్రపంచ టాప్ 20 వెల్‌నెస్ మార్కెట్లలో 12వ స్థానంలో, ఆసియా–పసిఫిక్ ప్రాంతంలోని టాప్ -10 వెల్‌నెస్ డెస్టినేషన్లలో 5వ స్థానంలో నిలిచింది. 2025–26 గణాంకాల ప్రకారం దేశంలోని మొత్తం విదేశీ పర్యాటకుల్లో మెడికల్ టూరిజం 5.22 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగం ద్వారా సుమారు 8.46 కోట్ల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించాయి. 2025లోనే వైద్య చికిత్స కోసం భారత్‌కు వచ్చిన విదేశీయులు 5,07,244 మంది కాగా, వీరిలో బంగ్లాదేశ్ నుంచి 3,25,127 మంది, ఇరాక్ నుంచి 30,989 మంది, ఉజ్బెకిస్తాన్ నుంచి 13,699 మంది, సోమాలియా నుంచి 11,506 మంది, తుర్క్‌మెనిస్తాన్ నుంచి 10,231, ఒమన్ నుంచి 9,738 మంది, కెన్యా వాసులు 9,357 మంది వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ మెడికల్ వాల్యూ ట్రావెల్ మార్కెట్ 2022లో సుమారు 115.6 బిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదవగా, 2030 నాటికి ఇది 286.1 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనాలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని, పరిశ్రమ అంచనాల ప్రకారం 2025 నాటికి భారత వైద్య పర్యాటక రంగం విలువ 8.7 బిలియన్ డాలర్లకు చేరగా, 2030 నాటికి 16.2 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగనుందని వివరించింది. భారత్ ఆరోగ్య వ్యవస్థలో ప్రస్తుతం 69,364 ఆసుపత్రులు ఉండగా, వీటిలో 43,486 ప్రైవేట్, 25,778 ప్రభుత్వ ఆధీనంలోని ఆసుపత్రులు. అదేవిధంగా, దేశంలో 12 లక్షల నమోదిత వైద్యులు ఉన్నారని కేంద్రం తెలిపింది. అమెరికా, యూరప్ ఖండాల్లోని దేశాలతో పోలిస్తే భారత్‌లో గుండె, క్యాన్సర్, ఆర్థోపెడిక్, ఫెర్టిలిటీ వంటి చికిత్సలు చాలా తక్కువ ఖర్చుతో అందుతున్నాయి. వేచి ఉండే సమయం కూడా తక్కువ కలిసి భారత్ వైపు చూసేందుకు దోహదం చేస్తున్నాయని తెలిపింది.

రాజ్యసభ ఎంపీ సందీప్ పాఠక్‌పై కేసులు

బీజేపీలో చేరిన కొద్దిరోజులకే నమోదు చేసిన పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం

చండీగఢ్/న్యూఢిల్లీ: రాజ్యసభ ఎంపీ సందీప్ పాఠక్‌పై పంజాబ్ పోలీసులు కేసు నమోదు చేశారు. నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద రెండు కేసులు నమోదైనట్లు సమాచారం. వీటికి సంబంధించిన వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఏప్రిల్ 24వ తేదీన ఆప్‌ను వీడి, బీజేపీ పక్షాన చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీల్లో పాఠక్ ఒకరు. అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీపార్టీ సిద్ధాంతాలను, నైతిక విలువలను పక్కనబెట్టిందని వీరు ఆరోపణలు చేశారు. బీజేపీలో వీరి చేరికను రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సైతం ఆమోదించారు. కాగా, ఎంపీ పాఠక్‌పై పంజాబ్ పోలీసులు కేసులు నమోదు చేయడాన్ని బీజేపీ ఖండించింది. ఈ పరిణామంపై ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది మీడియాతో మాట్లాడారు. పంజాబ్ పోలీసు విభాగాన్ని దుర్వినియోగం చేస్తూ కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ ఆప్ చీఫ్ కేజ్రీవాల్‌పై మండిపడ్డారు. 'రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారాయి.. డ్రగ్స్ దందా యథేచ్ఛగా సాగుతోంది. వీటిని వదిలేసిన పోలీసులు పాఠక్ ఇంట్లో సోదాలకు వెళ్లడమేంటి?'అంటూ నిలదీశారు. గత ఆరోపణలపై ఇప్పుడు పోలీసులు కేసులు నమోదు చేయడంపై అనుమానాలు కలుగుతున్నాయని బీజేపీ మరో ప్రతినిధి షెహ్‌జాద్ పూనావాలా అభ్యంతరం వ్యక్తం చేశారు.

అదనపు పరిశీలకుల నియామకం

ఓట్ల లెక్కింపు కేంద్రాల వెలుపల విధుల కోసమే: ఈసీ

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపునకు ఎన్నికల కమిషన్ పక్కాగా ఏర్పాట్లు చేపట్టింది. కౌంటింగ్ కేంద్రాల్లో అదనంగా 165 మంది కౌంటింగ్ పరిశీలకులను, మరో 77 మంది పోలీసు పరిశీలకులను నియమించింది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటికే నియమితులైన 294మంది పరిశీలకులకు వీరు అదనంగా సాయం అందిస్తారని ఈసీ తెలిపింది. అదనపు పోలీస్ పరిశీలకులు కౌంటింగ్ కేంద్రాల వెలుపల శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని వివరించింది. కౌంటింగ్ కేంద్రాల వెలుపల శాంతిభద్రతలు, ఇతర ఏర్పాట్లను మాత్రమే వీరి పర్యవేక్షణలో ఉంటాయని, వీరికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉండదని స్పష్టం చేసింది. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు వీరు సహకరిస్తారంది. వీరు ఎన్నికల కమిషన్ నియంత్రణలో పనిచేస్తారంది. ఒకటికి మించి కౌంటింగ్ కేంద్రాలున్న చోట్ల వీరి సేవలను వినియోగించుకుంటామని తెలిపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం అదనపు పరిశీలకులను నియమించినట్లు ఈసీ వివరించింది. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి రిటర్నింగ్ అధికారి, కౌంటింగ్ అబ్జర్వర్‌లు మాత్రమే మొబైల్ ఫోన్‌ను వెంట తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని పేర్కొంది. వేరెవరికీ ఈ వెసులుబాటు కల్పించలేదని స్పష్టం చేసింది.

జర్మనీ నుంచి 5 వేల బలగాలు వెనక్కి

- ఏడాదిలోగా ఉపసంహరించుకుంటామన్న అమెరికా రక్షణ శాఖ
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో పరిణామం

వాషింగ్టన్: జర్మనీలోని నాటో స్థావరాల్లో ఉన్న 5 వేల బలగాలను ఉపసంహరించుకుంటున్నట్లు అమెరికా రక్షణ శాఖ పెంటగాన్ ప్రకటించింది. రానున్న ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో వీరిని వెనక్కి తీసుకుంటామని తెలిపింది. ఇరాన్‌పై అమెరికా దాడులు చేపట్టడాన్ని జర్మనీ చాన్స్‌లర్ మెర్జ్ ఇటీవల తప్పుబట్టారు. ఇరాన్ చేతిలో అమెరికా అవమానం పాలవుతోందని, యుద్ధం విషయంలో ట్రంప్ వ్యూహం లోపభూయిష్టంగా ఉందంటూ ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీకారంగా ఆ దేశంలోని నాటో స్థావరం నుంచి తమ సైన్యాన్ని వెనక్కి రప్పిస్తామంటూ హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనకు అనుగుణంగానే పెంటగాన్ తాజాగా సేనల ఉపసంహరణ విషయాన్ని ప్రకటించిందని భావిస్తున్నారు. జర్మనీలో అమెరికా ఆర్మీ యూరప్, ఆఫ్రికా కమాండ్ సెంటర్లతోపాటు పలు సైనిక స్థావరాలున్నాయి. జర్మనీలో ఉన్న మొత్తం 36 వేల బలగాలకు గాను 5 వేల మందిని ఉపసంహరించుకుంటున్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇలాంటిదేదో జరుగుతుందని ముందుగానే ఊహించామని జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ వ్యాఖ్యానించారు. యూరప్‌లో, ముఖ్యంగా జర్మనీలో ఉన్న అమెరికా బలగాలు పరస్పర ప్రయోజనాలను కాపాడుకునేందుకేనని పేర్కొన్నారు. మరో నాటో దేశం రొమేనియా నుంచి 1,500 నుంచి 3 వేల బలగాలను ఉపసంహరించుకోనున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. బలగాల ఉపసంహరణతో అమెరికా భద్రతా ప్రయోజనాలు బలహీనపడుతాయని, అదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇది ప్రయోజనకరంగా మారుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. యూరప్‌లోని నాటో సభ్య దేశాల్లో అమెరికా మొత్తమ్మీద 80 వేల నుంచి లక్ష వరకు సైన్యాన్ని సాధారణంగా అందుబాటులో ఉంచుతుంది.

మహారాష్ట్రలో దారుణం

నాలుగేళ్ల చిన్నారిపై హత్యాచారం

- 65 ఏళ్ల వృద్ధుడు అరెస్ట్

పుణె: మహారాష్ట్రలోని పుణెలో దారుణం చోటుచేసుకుంది. అభంశుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై 65 ఏళ్ల ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడి, చంపేశాడు. తీవ్ర కలకలం రేపిన ఈ ఘటన శుక్రవారం భోర్ తహశీల్ పరిధిలో చోటుచేసుకుంది. భోర్‌కు చెందిన 65 ఏళ్ల రోజు కూలీ శుక్రవారం పక్కింట్లో ఉండే చిన్నారికి తినుబండారాలు ఆశ చూపి, ఒక పశువుల పాకలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆపై బండరాయితో మోది చంపేశాడని పోలీసులు తెలిపారు. ఆ సమీపంలోని ఓ సీసీటీవీ ఫుటేజీలో వృద్ధుడు, చిన్నారిని తీసుకెళ్తున్నట్లు దృశ్యాలు నమోదయ్యాయన్నారు. విషయం తెలిసిన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముంబై–బెంగళూరు హైవేపై బైటాయించారు. నిందితుడిని తీసుకెళ్తున్నట్లు పోలీసు వ్యానును అడ్డగించారు. అతడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దీంతో, పుణె(రూరల్)ఎస్పీ సందీప్ సింగ్ గిల్ అక్కడికి చేరుకుని నచ్చజెప్పారు. ఈ కేసు విచారణను 15రోజుల్లోనే పూర్తయ్యేలా చర్యలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. పుణెలోని సెషన్స్ కోర్టు నిందితుడికి ఈ నెల 7వ తేదీ వరకు పోలీసు కస్టడీకి పంపించింది. మరాఠా వర్గానికి చెందిన వారు కోర్టు ప్రాంగణంలోనూ నిరసన చేపట్టారు. దారుణంపై సీఎం ఫడ్నవీస్ తీవ్రంగా స్పందించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఈ కేసు విచారణను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై రాజకీయ రాద్ధాంతం తగదన్నారు. కాగా, నిందితుడికి నేర చరిత్ర ఉందని, గతంలో ఇతడిపై రెండు కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

బస్సుపై రష్యా దాడిలో ఇద్దరు మృతి

కీవ్: ఉక్రెయిన్‌లోని దక్షిణ ప్రాంత ఖెర్సన్ నగరంపై శనివారం రష్యా జరిపిన డ్రోన్ దాడిలో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఓ బస్సుపై జరిగిన ఈ దాడిలో మరో ఏడుగురు గాయాలపాలయ్యారు. కొద్దిసేపటికే ఖెర్సన్‌లోని మరో బస్సుపైనా దాడి జరిగిందని, డ్రైవర్ గాయపడ్డాడని అధికారులు తెలిపారు. ఇలా ఉండగా, 1,250 కిలోమీటర్ల మేర ఉన్న యుద్ధ క్షేత్రంలో తాము ముందుకు చొచ్చుకువెళ్లినట్లు రష్యా రక్షణ శాఖ శనివారం తెలిపింది. సుమీ ప్రాంతంలో మిరోపిలియా గ్రామాన్ని స్వాధీనం చేసుకున్నామంది. ఉక్రెయిన్ ఆర్మీ దీనిపై స్పందించలేదు.

ఇజ్రాయెల్ దాడుల్లో ఏడుగురు మృతి

బీరూట్: దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన దాడుల్లో ఏడుగురు చనిపోయారు. హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా పరస్పర దాడులు ఆగకపోవడం గమనార్హం. మొత్తం 9 గ్రామాల ప్రజలను వెంటనే నివాసాలు వదిలివెళ్లిపోవాలంటూ ఇజ్రాయెల్ ఆర్మీ హెచ్చరికలు జారీ చేసింది. కెఫర్ దజాల్‌లో ఓ కారుపై జరిగిన దాడిలో ఇద్దరు, ల్వైజాహ్ గ్రామంలోని నివాసంపై జరిగిన దాడిలో ముగ్గురు, షాకిన్‌పై దాడిలో మరో ఇద్దరు మృతి చెందారని ప్రభుత్వం తెలిపింది. సరిహద్దుల్లోని యరౌన్‌లోని కేథలిక్ చర్చిలోని కొంత భాగాన్ని ఇజ్రాయెల్ ఆర్మీ ధ్వంసం చేసినట్లు నిర్వాహకులు ఆరోపించారు. కాగా, హెజ్‌బొల్లా లక్ష్యంగా 24 గంటల వ్యవధిలో సుమారు 50 వైమానిక దాడులను చేపట్టినట్లు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది. శనివారం తీర ప్రాంతంలోని బయెద్ అనే గ్రామంలోని ఓ ఇంట్లో చేరిన ఇజ్రాయెల్ బలగాలే లక్ష్యంగా డ్రోన్ దాడి చేసినట్లు హెజ్‌బొల్లా సైతం ప్రకటించుకుంది.

ఫలితాలొచ్చాక చంపేస్తామని బెదిరింపులు

బీజేపీ జెండాలతో గ్రామీణ మహిళలు, కార్యకర్తల ధర్నా

కోల్‌కతా: శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక చంపేస్తామని తమకు బెదిరింపులు ఎక్కువయ్యాయని బీజేపీ సానుభూతిపరులు, మహిళలు పెద్దసంఖ్యలో పశ్చిమబెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఆందోళనకు దిగారు. ఫల్తా, హసీం నగర్ గ్రామాల్లో బీజేపీ జెండాలు పట్టుకుని మహిళలు రోడ్ల మీదకొచ్చి ధర్నా చేశారు. టీఎంసీ నేతల నుంచి బెదిరింపులు ఎక్కువయ్యాయని, తమకు రక్షణ కల్పించాలని అక్కడ మొహరించిన సీఆర్‌పీఎఫ్ బలగాలను వేడుకున్నారు. ఆ ప్రాంత టీఎంసీ అభ్యర్థి జహంగీర్‌ఖాన్‌కు అత్యంత సన్నిహితుడు, స్థానిక పంచాయతీ సర్పంచ్ ఇస్రాఫిల్ నుంచి బెదిరింపులు పెరిగాయని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. సాయుధ వాహనాల్లో అక్కడికి చేరుకున్న సీఆర్‌పీఎఫ్ డెప్యూటీ కమాండెంట్ స్థానికులతో మాట్లాడారు. మీపై దాడులు జరగకుండా మీకు రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మహిళలు చేసిన ఆరోపణలను తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ కొట్టిపారేశారు. ఓట్ల లెక్కింపు మొదలుకావడానికి ముందే ఈ ప్రాంతంలో టీఎంసీ నేతలు, కార్యకర్తల అరెస్ట్ జరిగేలా బీజేపీ ఇలా మహిళలతో ధర్నా చేయిస్తోందని ఖాన్ వ్యాఖ్యానించారు. ఖాన్ స్పందనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ''ఏప్రిల్ 30వ తేదీ నుంచి మాకు బెదిరింపులు ఎక్కువయ్యాయి. మే 5వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక రక్తపాతం సృష్టిస్తామని టీఎంసీ గూండాలు పలుమార్లు వచ్చి బెదిరించి వెళ్లారు. ఓట్ల లెక్కింపు తర్వాతా మా ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు ఉండాల్సిందే'' అని ఫాతిమా బీబీ అనే మహిళ ఏడుస్తూ చెప్పారు. మహిళలు రాస్తారోకో చేశారు.

నర్గీస్ మొహమ్మదీ ఆరోగ్యం విషమం!

టెహ్రాన్‌కు తరలించడానికి అనుమతి ఇవ్వని ఇరాన్ ప్రభుత్వం

టెహ్రాన్: ఇరాన్‌కు చెందిన నోబెల్ బహుమతి గ్రహీత నర్గీస్ మొహమ్మదీ ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఆమెను శుక్రవారం రాత్రి జైలు నుంచి వాయువ్య ఇరాన్‌లోని జంజాన్ ఆసుపత్రికి తరలించారు. మొహమ్మదీ ఆరోగ్య పరిస్థితి చాలా ప్రమాదకరంగా మారినట్లు ఆమె ఫౌండేషన్ వెల్లడించింది. రక్తపోటులో తీవ్ర హెచ్చుతగ్గులు, తీవ్రమైన వికారం వంటి సమస్యలతో మొహమ్మదీ బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఆమెను రాజధాని టెహ్రాన్‌కు తరలించాలని జంజాన్ ఆసుపత్రి వైద్యులు సూచించారు. యాంజియోగ్రఫీ చేయాల్సి ఉందని చెప్పారు. అయితే, మొహమ్మదీని టెహ్రాన్‌కు తరలించడానికి ఇరాన్ ప్రభుత్వం అంగీకరించలేదని ఆమె భర్త తాఘీ రెహ్మానీ తెలిపారు. యాంజియోగ్రఫీ పూర్తయ్యే వరకు తన భార్య ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించలేమని పేర్కొన్నారు. పారిస్‌లో ఉన్న రెహ్మానీ ఈ మేరకు ఒక సందేశాన్ని మీడియా ద్వారా విడుదల చేశారు. హెచ్చుతగ్గులకు గురవుతున్న రక్తపోటుకు వైద్యులు చికిత్స చేయలేకపోతున్నారని మొహమ్మదీ సోదరుడు హమీద్రేజా మొహమ్మదీ వెల్లడించారు. తన సోదరి ఆరోగ్య పరిస్థితి పట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. నర్గీస్ మొహమ్మదీ ఇరాన్‌లో మానవ హక్కుల పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. లాయర్‌గా, జర్నలిస్టుగా పనిచేశారు. ఇరాన్ ప్రభుత్వంపై ఆమెపై కేసులు బనాయించింది. పలుమార్లు జైలుకు పంపించింది. మొహమ్మదీ 2023లో నోబెల్ శాంతి బహుమతి పొందారు. ఓ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 8న ఆమెకు ఏడున్నరేళ్ల జైలుశిక్ష పడింది. అప్పటి నుంచి జైల్లోనే ఉంటున్నారు.

నర్గీస్

గూఢచర్యం ఆరోపణలతో ఇద్దరికి ఉరిశిక్ష

ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరిని ఇరాన్ ప్రభుత్వం ఉరితీసింది. యాగూబ్ కరీంపూర్, నాసర్ బెక్రజాదే అనే ఈ ఇద్దరు ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్‌కు రహస్య సమాచారం చేరవేస్తూ దొరికిపోయారని పేర్కొంది. నేరం రుజువు కావడంతో కింది కోర్టు వారికి మరణశిక్ష విధించినట్లు తెలిపింది. మరణశిక్ష విధించడాన్ని సుప్రీంకోర్టు సైతం సమర్థించడంతో ఉరిశిక్ష అమలు చేసినట్లు వెల్లడించింది. అలాగే ప్రభుత్వ, మత పెద్దల వివరాలతో పాటు నతాంజ్ అణు కేంద్రం గురించి సమాచారాన్ని పంపినట్లు రుజువులు ఉన్నాయని తెలియజేసింది. గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాల ఆరోపణల కింద ఇరాన్ ప్రభుత్వం ఇటీవలి కాలంలో దాదాపు 25 మందిని ఉరితీసింది. ప్రభుత్వ తీరుపై మానవ హక్కుల సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. నిందితుల వాదన వినకుండానే, నేరం రుజువు కాకుండానే ఉరిశిక్ష అమలు చేస్తోందని ఆరోపిస్తున్నాయి.

భార్య హత్య కేసులో 25 ఏళ్లకు పట్టుబడిన భర్త

కోజికోడ్: భార్యను హత్య చేసిన ఆరోపణలెదుర్కొంటున్న కేరళ వాసి 25 ఏళ్ల తర్వాత పోలీసులకు దొరికిపోయాడు. కోజికోడ్ జిల్లా ఎడచెరికి చెందిన హమీద్ 2001 సెప్టెంబర్‌లో తన భార్య జమీలాను చంపేసినట్లు ఆరోపణలున్నాయి. ఆమెను గొంతు పిసికి, తలను గోడకేసి బాది చంపినట్లు ఎడచెరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఘటన అనంతరం అతడు తప్పించుకు పోయాడు. కేరళతోపాటు చుట్టుపక్కల రాష్ట్రాల్లోనూ పోలీసులు అతడి కోసం గాలించినా ప్రయోజనం లేకపోయింది. అలా కేసు పెండింగ్‌లోనే ఉండిపోయింది. అయితే, స్టేషన్‌లో పెండింగ్ కేసులను తిరిగి తోడుతున్న క్రమంలో పోలీసులు హమీద్‌ను గురించి మరోసారి వేట మొదలుపెట్టారు. జాడ తెలుసుకునేందుకు అతడి ఫొటోలను రాష్ట్రమంతటా స్టేషన్లకు పంపించారు. అంతటితో ఆగక, హమీద్ బంధువుల ఫోన్ కాల్స్ రికార్డులను పరిశీలించారు. చివరికి అతడు కాసర్‌గోడ్ జిల్లా అధుర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనే చేపల వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. కాసర్‌గోడ్ పోలీసుల సాయంతో అతడిని పట్టుకుని, ఎడచెరికి తీసుకువచ్చారు.

ఢిల్లీలో న్యాయాధికారి ఆత్మహత్య

న్యూఢిల్లీ: ఢిల్లీలో ఓ న్యాయాధికారి బలవన్మరణం చెందారు. ఈశాన్య ఢిల్లీలోని కర్కర్‌దుమా కోర్టు జిల్లా న్యాయసేవల అథారిటీ సెక్రటరీగా పనిచేసే అమన్ కుమార్ శర్మ(30) సఫ్దర్‌జంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తన నివాసంలోని శనివారం మధ్యాహ్నం బాత్‌రూంలో ఉరివేసుకున్నారు. కుటుంబసభ్యుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు బాత్‌రూంలో అచేతనంగా పడి ఉన్న అమన్‌ను ఆస్పత్రికి తరలించారు. ఆయన అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈయన భార్య కూడా న్యాయాధికారిగానే పనిచేస్తున్నారు. దంపతుల మధ్య రెండు నెలలుగా గొడవలు జరుగుతున్నట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. భార్య వేధింపులు తట్టుకోలేకే చనిపోయినట్లు ఆరోపిస్తున్నారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే వినయ్ కులకర్ణిపై అనర్హత వేటు

బెంగళూరు: పదేళ్ల క్రితం బీజేపీ నాయకుడు యోగేశ్‌గౌడ గౌడార్‌ను హత్యచేసిన కేసులో దోషిగా తేలి జీవితఖైదును అనుభవిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే వినయ్ కులకర్ణిపై అనర్హత వేటుపడింది. వినయ్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ శనివారం ఈ మేరకు నోటిఫికేషన్ జారీచేసింది. ''ధార్వాడ్ ఎమ్మెల్యే వినయ్‌ను హత్య కేసులో దోషిగా తేలుస్తూ బెంగళూరులోని అదనపు సెషన్స్ జడ్జి సంతోష్ గజానన్ భట్ తీర్పు చెప్పారు. తీర్పు వెలువడిన ఏప్రిల్ 15వ తేదీ నుంచే వినయ్ అనర్హత అమల్లోకి వచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఇ), ప్రజాప్రతినిధుల చట్టం, 1951లోని 8వ సెక్షన్ ప్రకారం వినయ్ ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత కోల్పోయారు. వినయ్ అనర్హత తర్వాత ధార్వాడ్ నియోజకవర్గం శాసనసభ స్థానాన్ని ఇకపై భర్తీచేయాల్సి ఉంది'' అని పేర్కొంది.

మూతబడిన స్పిరిట్ ఎయిర్‌లైన్స్

వెస్ట్‌పామ్ బీచ్: వినూత్న ప్రచార ప్రకటనలు, భారీ తగ్గింపు ధరలతో విమానయాన రంగాన్ని కుదిపేసిన స్పిరిట్ ఎయిర్‌లైన్స్, 34 ఏళ్ల ప్రస్థానం ముగిసింది. తమ వ్యాపార కార్యకలాపాలకు తక్షణమే ముగింపు పలుకుతున్నట్లు శనివారం ప్రకటించింది. అన్ని విమాన సర్వీసులను రద్దు చేశామని తెలిపింది. లేత పసుపు రంగులో ఉండే విమానాల్ని రోజూ వందలాదిగా నడిపిన ఈ సంస్థలో 17 వేల మంది పనిచేస్తున్నారు. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి సొమ్ము మాత్రం వాపసు చేస్తామంది. దీంతో, శనివారం ప్రయాణాలకు సిద్ధమైన ప్రయాణికులే కాదు, ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలిసిన సిబ్బంది కూడా షాక్‌కు గురయ్యారు. ఈ సంస్థకు 810 కోట్ల డాలర్ల అప్పుల భారం ఉండగా, 860 కోట్ల డాలర్ల విలువైన ఆస్తులున్నట్లు అంచనా.

నీతి ఆయోగ్‌లో ఇద్దరు సభ్యుల నియామకం

న్యూఢిల్లీ: విద్యావేత్త జొరామ్ అనియా, రచయిత ఆర్.బాలసుబ్రమణియమ్‌లను నీతి ఆయోగ్ పూర్తి కాల సభ్యులుగా నియమితులయ్యారు. బాధ్యతలను చేపట్టినప్పటి నుంచి వీరి నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు బాధ్యతల్లో కొనసాగుతారని కేబినెట్ కార్యదర్శి ఏప్రిల్ 24వ తేదీతో జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపారు. దీంతో, ప్రధాని మోదీ చైర్మన్‌గా ఉండే నీతి ఆయోగ్‌లో వైస్–చైర్మన్ సహా మొత్తం సభ్యుల సంఖ్య ఏడుకు చేరుకుంది. జొరామ్ అనియా సొంత రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ కాగా, సుబ్రమణియం కర్నాటకకు చెందిన వారు. ఏప్రిల్ 24వ తేదీన నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా అశోక్ కుమార్ లాహిరి, మరో ఐదుగురు సభ్యులు నియమితులైన విషయం తెలిసిందే.

కాకతీయుల కాలంలో దేశీయ వాణిజ్యానికి ప్రధాన కేంద్రం?

కాకతీయ వాస్తు, శిల్ప రీతికి తలమానికం రామప్ప దేవాలయం. ఈ దేవాలయంలోని నందికి ఒక ప్రత్యేకత ఉంది. వీక్షకులు ఏ వైపు నుంచి చూసినా అది వారివైపే చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఓరుగల్లు కోటలోని నిర్మాణాలు కాకతీయుల కాలంనాటి వాస్తు, శిల్ప కౌశలాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ కోటను ఏకశిల చుట్టూ నిర్మించారు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

కాకతీయ యుగ విశేషాలు

పన్నులు

కాకతీయుల కాలంలో స్థూలంగా అయిదు రకాల పన్నులుండేవి.

అవి: 1. భూమి పన్ను, 2. పారిశ్రామిక, ఆస్తి పన్నులు, 3. వృత్తి పన్నులు, 4. వ్యాపార పన్నులు, 5. ఇతర పన్నులు.

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ మార్గం భూమి శిస్తు. వర్తకం, పరిశ్రమలు, వృత్తులపై విధించే పన్నులు రెండో ఆదాయ మార్గం. పశుగ్రాసానికి పనికి వచ్చే పచ్చికబయళ్లపై వసూలు చేసే పన్ను, అడవుల కలపపై వేసే పన్ను మూడో ఆదాయ మార్గంగా ఉండేది. వర్తక సరకులు, ఎగుమతి దిగుమతులు, తయారైన వస్తువుల మీద వేసే పన్నును 'సుంకం'గా పేర్కొనేవారు. సాధారణంగా సుంకాలు వసూలు చేసే అధికారం వర్తక శ్రేణులకు ఇచ్చేవారు.

న్యాయ పాలన

సామాన్యమైన వివాదాలన్నింటినీ గ్రామ సభల్లో గ్రామ ప్రభువులు పరిష్కరించేవారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా 'తలారి' అనే గ్రామోద్యోగి చూసేవాడు. రాజే అంతిమ న్యాయ నిర్ణేత. యాజ్ఞవల్క్య స్మృతి లాంటి ప్రాచీన స్మృతి గ్రంథాల్లో పేర్కొన్న సూత్రాలను అనుసరించి ధర్మాసనాలు ఏర్పరిచేవారు. ఒకరిద్దరు రాజాధికారులతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సభల్లో న్యాయ సమస్యలు పరిష్కారమయ్యేవి. వీరిని 'మహాజనులు'గా పేర్కొనేవారు. సమస్య పరిష్కారమైన వెంటనే సభ రద్దయ్యేది. ప్రస్తుతం గ్రామ పెద్దల మాదిరిగా ఈ మహాజనులు పనిచేసేవారు. తెగల్లో వివాదాలను 'సమయాలే' పరిష్కరించేవి.

సైనిక వ్యవస్థ

కాకతీయ సైన్యంలో చక్రవర్తి సైన్యం, నాయంకర సైన్యం అని రెండు విభాగాలు ఉండేవి. కాకతీయ చక్రవర్తులు సైన్యానికి స్వయంగా నాయకత్వం వహించేవారు. వీరి రాజ్యంలో స్థల, జల, వన, గిరి అనే నాలుగు రకాల కోటలు ఉన్నట్లు తెలుస్తోంది. కాకతీయుల కాలంలో ఓరుగల్లు, రాయచూరు, గోల్కొండ, భువనగిరి, రాచకొండ, దేవరకొండ, నల్లగొండ, పానుగల్లు కోటలు శత్రు దుర్భేద్యమైనవిగా పేరు పొందాయి.

ఆర్థిక పరిస్థితులు

కాకతీయుల కాలంలో ఆంధ్రదేశం సిరి సంపదలతో విలసిల్లినట్లు అమీర్ ఖుస్రూ, అబ్దుల్లా వాసఫ్, మార్కోపోలో లాంటి విదేశీ యాత్రికుల రచనల ద్వారా తెలుస్తోంది.

వ్యవసాయం: తెలంగాణా ప్రాంతంలో సాగు భూమిని, నీటి వనరులను పెంచడానికి కాకతీయులు ఎనలేని కృషి చేశారు. వీరు చెరువులు నిర్మించి నీటి పారుదలపై శ్రద్ధ వహించారు. రెండో బేతరాజు సెట్టి సముద్రం, కెరె సముద్రం, కేసరి సముద్రం చెరువులను నిర్మించాడు. గణపతిదేవుడు రాజ్యం నలుమూలలా అనేక చెరువులు నిర్మించాడు. గణపతిదేవుడి సేనాని రేచర్లరుద్రుడు 17,258 ఎకరాలకు సాగు నీరు అందించేవిధంగా పాకాల చెరువును నిర్మించాడు.

దీని విస్తీర్ణం 12 చ.కి.మీ. రామప్ప చెరువును నిర్మించింది కూడా ఇతడే. రేచర్ల రెడ్లు 35 నీటి వనరులను ఏర్పాటు చేశారు. కాటచమూపతి కాట సముద్రం; చౌడ చమూపతి చౌడ సముద్రం; నామిరెడ్డి సబ్బి సముద్రం, గౌర సముద్రం, కోమటి చెరువు; ఎరకసాని ఎరక సముద్రం నిర్మించారు. వీటితో పాటు చింతల సముద్రం, నామా సముద్రం కూడా ఉండేవి. చెరువుల నిర్మాణంలో పాల్గొన్న శ్రామికులకు దినసరి వేతనాలు చెల్లించేవారు. చెరువులతో పాటు ఊట కాలువలను కూడా నిర్మించారు. మూసీ నది నుంచి సాగే మూసెటి కాలువ; ఆలేరు నది నుంచి ఆలేటి కాలువ; కూచినేని కాలువ, రావిపాటు కాలువ, బొమ్మకంటి కాలువ, ఉటుంకాలువ, చింతల కాలువల గురించి పిల్లలమర్రి శాసనాల్లో పేర్కొన్నారు.

ఏతం, మోటలతో కూడా వ్యవసాయం చేసేవారు. కొత్తగా పొలాలను సాగు చేయడానికి కాకతీయ రాజులు కృషి చేశారు. ప్రతాపరుద్రుడి కాలంలో అడవులను నరికేసి విశాల భూభాగాలను సాగులోకి తీసుకువచ్చారు. నేటి రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ప్రతాపరుద్రుడి కాలంలో రూపొందినవేనని ఆ గ్రామ కైఫీయతుల ద్వారా తెలుస్తోంది.

తెలంగాణలోని మంథెన, కాళేశ్వరం, చెన్నూరు, నర్సంపేట, అచ్చంపేట, ఖమ్మం మెట్టు, కొత్తగూడెం అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో ఎక్కువ భాగం కాకతీయుల కాలంలోనే ఏర్పడినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. గ్రామం, చెరువును నిర్మించడం నాడు పుణ్యకార్యంగా భావించేవారు. గ్రామాలను ఏర్పరచడానికి అన్ని వృత్తుల వారికి ప్రోత్సాహకాలు ఇచ్చేవారు. చాలా మంది కాకతీయ రాజులు, రాణులు అటవీ, బీడు భూములను వ్యవసాయ యోగ్యంగా చేశారు. వీరి పేరు మీద అనేక గ్రామాలు ఏర్పడ్డా యి. గణపవరం, ఘన్‌పూర్, మహాదేవపురం, రుద్రవరం, బయ్యారం, ముప్పవరం, కుందవరం మెదలైనవన్నీ వీటికి ఉదాహరణ. భూమిపై ప్రాథమిక స్వామ్యం రాజుది, ద్వితీయ స్వామ్యం వ్యక్తిది.

రైతులు వరి, గోధుమలు, కొర్రలు, జొన్నలు, మొక్కజొన్నలు, నీలిమందు, ఆముదాలు, నువ్వులు, పెసలు, కందులు, చెరకు, నూనెగింజలు, ఆవాలు, సజ్జలు, మినుములు, ఉలవలు, పత్తి, అల్లం, పసుపు, ఉల్లి తదితర పంటలు పండించేవారు. ఓరుగల్లు ప్రాంతంలో సువాసనలు వెదజల్లే బియ్యం తయారైనట్లు సాహిత్యం ద్వారా తెలుస్తోంది. ఆ కాలంలో కొబ్బరి, చెరకు, మామిడి, జామ, అరటి తోటలు విస్తారంగా ఉండేవి. సాధారణంగా ప్రతి గ్రామంలో బెల్లం, నూనె గానుగలు ఉండేవి. పశు సంపద పుష్కలంగా ఉండేది.

పరిశ్రమలు: నాడు వ్యవసాయంతో పాటు అనేక పరిశ్రమలు కూడా ఉండేవి. పాల్కురికి సోమనాథుడు 'పండితారాధ్య చరిత్ర'లో ఇరవైకి పైగా వస్త్రాల గురించి పేర్కొన్నాడు. ఓరుగల్లులో రత్న కంబళ్లు, ముఖమల్ వస్త్రాలు నేసేవారు. ఏకామ్రనాథుడు ఓరుగల్లులో చిత్తరువులు రాసే ఇళ్లు 1500 వరకు ఉండేవని పేర్కొన్నాడు. నాడు చిత్రకళకు మంచి ఆదరణ ఉండేది. పాల్కురికి 'బసవపురాణం'లో యాభై రకాల దుస్తుల పేర్లను ప్రస్తావించాడు.

కాకతీయుల రాజ్యంలో శ్రేష్టమైన సన్నని వస్త్రాలు నేసేవారని, అవి సాలెపురుగు జాలె మాదిరిగా ఉండేవని మార్కోపోలో ప్రశంసించాడు. వీటి ఆధారంగా ఆ కాలంలో పద్మశాలీలకు మంచి నైపుణ్యం ఉండేదని తెలుస్తోంది. పల్లకీల మీద చెక్కిన నగిషీల వర్ణనను పరిశీలిస్తే నాటి వడ్రంగుల పని నైపుణ్యం అర్థమవుతుంది. పంచలోహాలతో వివిధ రకాల వస్తువులను తయారు చేసేవారు. నిర్మల్‌లో తయారైన కత్తులకు డమాస్కస్‌లోనూ మంచి ఆదరణ ఉండేది. గోల్కొండ ప్రాంతంలో వజ్రాల గనులున్నట్లు మార్కోపోలో రాశారు. వ్యవసాయానికి అవసరమైన పరికరాలను గ్రామాల్లోనే తయారు చేసేవారు. పానగల్లు, చందూరులో దేవాలయాల్లో ఉపయోగించే కంచు గంటలు, పళ్లాలు, పాత్రలను రూపొందించేవారు.

వర్తక - వాణిజ్యం: శాతవాహనుల తర్వాత క్రమంగా క్షీణించిన దేశీయ, విదేశీ వాణిజ్యాన్ని కాకతీయులు పునరుద్ధరించారు. కాకతీయుల కాలంలో దేశీయ వాణిజ్యానికి ప్రధాన కేంద్రం ఓరుగల్లు. ఆ తర్వాత తెలంగాణలో మంథెన, అలంపురం, జడ్చర్ల, మగతల, పేరూరు ప్రధాన వాణిజ్యకేంద్రాలుగా ఉండేవి. పలనాటి సీమ నుంచి వాడపల్లి, నకిరెకల్, పిల్లలమర్రి మీదుగా వ్యాపారులు వరంగల్ వచ్చేవారు. బళ్లారి-చిత్తూరు, రాయచూరు-కొలనుపాక, బీదరు-కొలనుపాక, కల్యాణి-కొలనుపాక-అనుమకొండ, బీదరు-పటాన్‌చెరువు-వరంగల్ మొదలైనవి ముఖ్యమైన వాణిజ్య మార్గాలుగా ఉండేవి. కాకతీయుల పాలనలో తెలంగాణలో వర్తక శ్రేణుల నిర్మాణంలో గుర్తించదగిన మార్పు వచ్చింది. ఆ కాలంలో వ్యాపారం బలిజలకు, వైశ్యులకే పరిమితం కాలేదు. రెడ్లు, నాయుళ్లు, బోయలు, దాసర్లు, తెలికలు, పద్మశాలీలు, వ్యవసాయదారుల లాంటి ఉత్పత్తిదారులు, కమ్మరి, కంసాలి, మేదరి లాంటి వృత్తి కులాల వారు వ్యాపారంలోకి వచ్చారు. వివిధ వృత్తికారులు, ఉత్పత్తిదారులు సొంత సమయాలను ఏర్పరచుకొని తమ కులవృత్తులతో పాటు వ్యాపారాలను నిర్వహించుకునేవారు.

వీరిలో కొంత మంది కేవలం తమ ఉత్పత్తులనే అమ్ముకునేవారు. అందువల్ల ఇంతమంది వ్యాపారంలోకి వచ్చినప్పటికీ ప్రధానంగా వ్యాపారం వైశ్యుల చేతిలోనే ఉండేది. గోధుమ, పెసలు, వడ్లు, జొన్నలు, ఉప్పు, నూనె, నెయ్యి, మిరియాలు, ఆవాలు, తేనె, తగరం, రాగి, కర్పూరం, కస్తూరి, పట్టు, రత్నాలు, ముత్యాలు, పూసలు, పసుపు, ఉల్లిగడ్డలు, అల్లం, నూలు, దుంపలు మొదలైన ఉత్పత్తుల వ్యాపారం జరిగేది.

విదేశీ వాణిజ్యం: కాకతీయుల కాలంలో 'మోటుపల్లి' విదేశీ వాణిజ్యానికి ప్రసిద్ధమైన రేవు పట్టణంగా గుర్తింపు పొందింది. చాళుక్య, చోళ రాజుల కారణంగా దెబ్బతిన్న విదేశీ వ్యాపారాన్ని గణపతిదేవుడు ఈ రేవు పట్టణం ద్వారా పునరుద్ధరించాడు. దీని ద్వారా ఇండోనేషియా, జావా, సుమత్రా, జపాన్, మలయా, బర్మాతో వ్యాపారం చేసేవారు. మార్కోపోలో ఈ రేవు పట్టణాన్ని సందర్శించాడు. ఇక్కడి నుంచి ఎగుమతయ్యే వస్తువుల్లో వజ్రాలు, పట్టుతో తయారయ్యే సన్నని వస్త్రాలు ముఖ్యమైనవని అతడు పేర్కొన్నాడు. కాకతీయుల నాణేలు ఎక్కువగా లభించలేదు. కానీ శాసనాలు, సాహిత్యంలో నాణేల ప్రస్తావన ఉండేది.

సాంఘిక పరిస్థితులు

కాకతీయుల కాలంనాటి సంఘంలో ప్రధానంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర కులాలు ఉండేవి. ప్రతి కులంలో అనేక ఉపకులాలు ఏర్పడ్డాయి. ఏకామ్రనాథుడు 'ప్రతాపచరిత్ర'లో, వినుకొండ వల్లభరాయుడు 'క్రీడాభిరామం'లో కాకతీయుల కాలంనాటి వివిధ వృత్తుల గురించి ప్రస్తావించారు. కోమట్లు, ఈదురవారు, గొల్లవారు, అక్కలవారు (ఆగసాల), సాలెవారు, మంగలులు, కుమ్మరివారు, బోయవారు, రుంజులు, పిచ్చుకుంట్లు, పంబల, బవని, మేదర, గాండ్ల మొదలైన కులాల పేర్లను శాసనాల్లోనూ పేర్కొన్నారు. హిందూ మతాన్ని సంస్కరించే ఉద్దేశంతో శైవ, వైష్ణవ మతాలు ఆవిర్భవించాయి. కుల నిర్మూలన కోసం పుట్టిన వీటి ద్వారా సంఘంలో కొత్త కులాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా శైవుల్లో లింగాయతులు, బలిజలు, జంగాలు, తంబళ్లు మొదలైన కులాలు ఏర్పడ్డాయి. వైష్ణవుల్లో నంబులు, సాతానులు, దాసర్లు మొదలైన కులాలు ఆవిర్భవించాయి. 'అష్టాదశ కులాలు' అప్పటికే ప్రాచుర్యంలో ఉన్నాయి.

కాకతీయుల కాలంలో బాల్యవివాహాలు జరిగాయి. అనులోమ, ప్రతిలోమ వివాహ పద్ధతులు ఉండేవి. రుద్రమదేవి కుమార్తె రుయ్యమను బ్రాహ్మణ మంత్రి ఇందులూరి అన్నయ్య దేవుడు పెళ్లి చేసుకోవడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. అయినప్పటికీ కుల నిర్మూలన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కాకతీయుల కాలంలో వెలమలు సంఘ సంస్కర్తలుగా, రెడ్లు పూర్వాచార పరాయణులుగా ఉన్నట్లు తెలుస్తోంది. నాడు రాజకీయంగా ప్రాబల్యం వహించిన రెడ్లు, వెలమల మధ్య అధికారం కోసం పోటీ ప్రారంభమైంది. ఈ కాలంలో అష్టాదశ వర్ణాల్లో అగ్రవర్ణమైన బ్రాహ్మణ వర్ణానికి చెందినవారు రాజకీయ ప్రాబల్యాన్ని కోల్పోయారు. రాజకీయాధికారం చతుర్థ వర్ణ పరమైంది. క్షత్రియ వంశాలు నామమాత్రంగా అధికారంలో ఉండేవి.

కాకతీయుల కాలంనాటి సాంఘిక జీవితానికి సంబంధించిన ఒక ప్రధాన లక్షణం కుల సంఘాలు. వీటిని 'సమయములు' అనేవారు. నగరాలు, గ్రామాలు పేటలుగా విభజించి ఉండేవి. అక్కలవాడ, భోగంవీధి, వెలిపాళె, మేదరవాడ, మోహరినాడు మొదలైనవి ఇలాంటివే. పూటకూళ్ల ఇళ్లు ఉండేవి. బసవ పురాణం ఆధారంగా ఆనాటికే వెట్టి వ్యవస్థ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు పాత్ర, గొండ్లి, పేరణి, కోలాటం, గొబ్బిళ్లు, గుర్రం, భంజళి మొదలైన క్రీడలతో వినోదం పొందేవారు.

వాస్తు, శిల్ప కళ

కాకతీయ రాజులు, వారి సామంతులు అనేక జైన, శైవ, వైష్ణవాలయాలను నిర్మించారు. దేవాలయ నిర్మాణంలో కాకతీయులు పశ్చిమ చాళుక్యుల వాస్తు విధానాన్ని అనుసరించారు. వీరు త్రికూటాలయాలను ఇదే పద్ధతిలో నిర్మించారు. బేతిరెడ్డి భార్య ఎరకేశ్వరాలయం నిర్మించారు. నామిరెడ్డి పిల్లలమర్రిలో కాటేశ్వర, కాచేశ్వర, నామేశ్వర ఆలయాలను నిర్మించాడు. పాలంపేట, పిల్లలమర్రి, పానగల్లు, హన్మకొండలో ఉన్న ఆలయాలను త్రికూట పద్ధతిలోనే నిర్మించారు. నంది విగ్రహాలు కాకతీయ శిల్ప ప్రాభవానికి నిదర్శనాలు. కాకతీయ శిల్పం చాళుక్యుల శిల్పం కంటే నిగ్గు తేలి ఉంది. ఇది కొంత ప్రాంతీయ లక్షణాలను సంతరించుకొని ఉంటుంది. దేశీయ నృత్య రీతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాట్యగత్తెల కోలాట దృశ్యాలు కూడా కాకతీయుల కళా నైపుణ్యానికి తార్కాణంగా ఉన్నాయి.

తోలుబొమ్మలు ఏ రకం బోధనోపకరణం?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

మెథడాలజీ

బోధనోపకరణాలు

1. బోధనోపకరణం ద్వారా దృష్టి, వినికిడిని ఏకకాలంలో ఉపయోగించి విద్యార్థి అభ్యసన అనుభవాన్ని పెంపొందిస్తే దాన్ని దృశ్య శ్రవణ బోధనోపకరణం అంటారని నిర్వచించిందెవరు?
   1) బర్టన్ 2) కార్టర్ గుడ్
   3) ఎడ్గర్ డేల్ 4) జేమ్స్ వాట్
2. చూడడం ద్వారా అభ్యసన స్థాయి శాతం?
   1) 11% 2) 35% 3) 83% 4) 100%
3. చెప్పడం, చేయడం ద్వారా స్మృతి స్థాయి శాతం?
   1) 60% 2) 75%
   3) 50% 4) 90%
4. అభ్యసనానుభవాలను బట్టి బోధనోపకరణాలను మూడు విధాలుగా వర్గీకరించినవారు?
   1) జి.ఎస్.బ్రూనర్ 2) కార్టర్ ఎ.గుడ్
   3) బర్టన్ 4) ఎడ్గర్ డేల్
5. నమూనాలు ఏ రకానికి చెందిన బోధనోపకరణాలు?
   1) ప్రత్యక్షానుభవాన్నిచ్చేవి
   2) ఆరోపిత అనుభవాన్నిచ్చేవి
   3) గుర్తులతో అనుభవాన్నిచ్చేవి
   4) సంకల్పిత అనుభవాన్నిచ్చేవి
6. ప్రయోగాలు చేయడం ఏ రకమైన బోధనోపకరణం?
   1) ఆరోపిత 2) ప్రత్యక్ష అనుభవ
   3) మాటలు లేదా గుర్తులతో
   4) ఏవీకాదు
7. దృశ్య, శ్రవణ, దృశ్య-శ్రవణ, కృత్యాధార అనే బోధనోపకరణాల వర్గీకరణ దేన్ని బట్టి జరిగింది?
   1) అనుభవాలు 2) పరిమాణం
   3) లభ్యత 4) లక్షణాలు
8. క్షేత్ర పర్యటన ఏ రకం బోధనోపకరణం?
   1) దృశ్య 2) దృశ్య-శ్రవణ
   3) కృత్యాధార 4) శ్రవణ
9. ఎడ్గర్ డేల్ బోధనోపకరణాలను అనుభవాలను బట్టి ఏ ఆకారంలో అమర్చారు?
   1) గోళాకారం 2) చతురస్రాకారం
   3) శంఖాకారం 4) చతుర్భుజాకారం
10. ఎడ్గర్ డేల్ శంఖువులో ప్రత్యక్ష అనుభవాల స్థానం?
    1) పీఠ భాగం 2) శిఖర భాగం
    3) మధ్య భాగం 4) కింది భాగం
11. ఎడ్గర్ డేల్ శంఖువులో శాబ్దిక చిహ్నాల స్థానం?
    1) పీఠ భాగం 2) శిఖర భాగం
    3) మధ్య భాగం 4) ఎక్కడైనా ఉండొచ్చు
12. పోషకాహార విలువలను నృత్య రూపకంగా చేసి బోధించడం?
    1) ప్రత్యక్ష అనుభవం 2) క్షేత్ర పర్యటన
    3) ప్రదర్శన 4) నాటకీకరణ
13. ఫ్లానెల్ బోర్డ్ ఏ రకానికి చెందిన బోధనోపకరణం?
    1) ప్రదర్శనా ఉపకరణాలు
    2) త్రిపరిమాణ ఉపకరణం
    3) రేఖీయ చిత్రం
    4) ప్రక్షేపిత ఉపకరణం
14. మాతృకలు (స్పెసిమన్) ఏ రకం బోధనోపకరణం?
    1) ప్రదర్శన 2) ప్రక్షేపిత
    3) కృత్యాధార 4) త్రిపరిమాణ
15. ఫిల్మ్ ప్రొజెక్టర్ ఏ రకం బోధనోపకరణం?
    1) ప్రదర్శన 2) ప్రక్షేపిత
    3) కృత్యాధార 4) త్రిపరిమాణ
16. ఎడ్గర్ డేల్ అనుభవ శంఖువులో ప్రొజెక్టర్‌ల స్థానం?
    1) ప్రదర్శన బల్లలపైన
    2) చార్టు తర్వాత 3) చలనచిత్రాలపైన
    4) శాబ్దిక చిహ్నాలపైన
17. జంతువుల వర్గీకరణ రాయడానికి ఏ రకం చార్ట్ అవసరం?
    1) వ్యవస్థానుక్రమ 2) దత్తాంశ
    3) వంశవృక్ష 4) క్రమానుగత
18. బార్ గ్రాఫ్‌లను ఏ విధంగా పిలుస్తారు?
    1) హిస్టోగ్రామ్‌లు 2) లైన్ గ్రాఫ్‌లు
    3) సెక్టర్ గ్రాఫ్‌లు 4) వ్యంగ్య చిత్రాలు
19. వీటిలో ఏది ప్రత్యక్ష అనుభవానికి దగ్గరగా ఉంటుంది?
    1) రేఖా చిత్రం 2) త్రిమితీయ ఉపకరణం
    3) రేడియో 4) శాబ్దిక చిహ్నం
20. తోలుబొమ్మలు ఏ రకం బోధనోపకరణం?
    1) కృత్యాధార 2) ప్రదర్శన
    3) ప్రక్షేపిత 4) త్రిమితీయ
21. అపార దర్శక వస్తువులను ఏ ఉపకరణం ద్వారా ప్రక్షేపితం చేయొచ్చు?
    1) ఫిల్మ్ ప్రొజెక్టర్
    2) ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్
    3) ఎపిడయాస్కోప్
    4) మైక్రో ప్రొజెక్టర్
22. మైక్రో ప్రొజెక్టర్ ప్రత్యేకత ఏమిటి?
    1) ఉపాధ్యాయుడి వెనుక ప్రతిబింబం
    2) అపారదర్శకత కలిగిన వస్తువుల ప్రక్షేపణ
    3) సూక్ష్మదర్శినిలోని స్లైడుల ప్రక్షేపణ
    4) సెల్లోఫేన్ పేపర్‌పైన వేసిన బొమ్మల ప్రక్షేపణ
23. ప్రొజెక్టర్ ఉపాధ్యాయుడి దగ్గరే ఉండి ప్రతిబింబం కూడా ఆయన వైపే ప్రక్షేపించడం ఏ ప్రొజెక్టర్ లక్షణం?
    1) స్లైడ్ ప్రొజెక్టర్
    2) ఓవర్ హెడ్ ప్రొజెక్టర్
    3) ఎపిడయాస్కోప్ 4) మైక్రో ప్రొజెక్టర్
24. భారతదేశంలో దూరదర్శన్ ప్రయోగాత్మక ప్రసారాలు ప్రారంభించిన సంవత్సరం?
    1) 1959 2) 1961
    3) 1987 4) 1998
25. బడి తోట పెంచడం ఏ కమిటీ సూచించిన SUPWలో ఒక భాగం?
    1) మొదలియార్ 2) తారాదేవి
    3) ఈశ్వరీబాయి 4) కొఠారీ
26. వైజ్ఞానిక సంఘాలు ఏ రకం బోధనోపకరణాల కిందకు వస్తాయి?
    1) ప్రక్షేపిత 2) కృత్యాధార
    3) పరోక్ష 4) దృశ్య శ్రవణ
27. 1959లో మొదటి బిర్లా పారిశ్రామిక సాంకేతిక ప్రదర్శనశాలను ఎక్కడ ఏర్పాటు చేశారు?
    1) కోల్‌కతా 2) ముంబై
    3) హైదరాబాద్ 4) ఢిల్లీ
28. 1977లో ముంబైలో ఏ విజ్ఞాన శాస్త్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు?
    1) బిర్లా ప్లానిటోరియం
    2) విశ్వేశ్వరయ్య మ్యూజియం
    3) నెహ్రూ విజ్ఞాన కేంద్రం
    4) జాతీయ విజ్ఞాన కేంద్రం
29. మొక్కలను లేదా వాటి భాగాలను కొంతకాలం ఎండబెట్టి భద్రపర్చే విధానం?
    1) వివేరియం 2) ఛేదనం
    3) టెర్రేరియం 4) హెర్బేరియం
30. అక్వేరియం అనేది ఒక?
    1) అందాన్నిచ్చే వస్తువు
    2) కృత్రిమ జీవావరణ వ్యవస్థ
    3) అన్ని రకాల జీవులుండే స్థలం
    4) చీకటి జీవులను తెలుసుకునేది
31. ప్రత్యేక స్థలాల్లో జీవించి ఉన్న జంతువులకు సహజ స్థితులను ఏర్పర్చి పరిశీలించడాన్ని ఏమంటారు?
    1) వివేరియం 2) అక్వేరియం
    3) హెర్బేరియం 4) టెర్రేరియం
32. కీటకాల జీవిత చరిత్రను బోధించేందుకు దేన్ని ఉపయోగించవచ్చు?
    1) అక్వేరియం 2) వివేరియం
    3) హెర్బేరియం 4) టెర్రేరియం
33. భూచరాలయాన్ని ఏ విధంగా పిలుస్తారు?
    1) వివేరియం 2) హెర్బేరియం
    3) అక్వేరియం 4) టెర్రేరియం
34. అక్వేరియంలో ఉండే జీవులు?
    1) కీటకాలు 2) చేపలు
    3) వృక్షాలు 4) మానవులు
35. అక్వేరియంలో ఏ మొక్కలను పెంచుతారు?
    1) గులాబీ మొక్కలు 2) కాక్టస్
    3) హైడ్రిల్లా 4) గడ్డి మొక్కలు

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4) 1; 5) 2; 6) 2; 7) 4; 8) 3; 9) 3; 10) 1; 11) 2; 12) 4; 13) 1; 14) 4; 15) 2; 16) 3; 17) 3; 18) 1; 19) 2; 20) 4; 21) 3; 22) 3; 23) 2; 24) 1; 25) 3; 26) 2; 27) 1; 28) 3; 29) 4; 30) 2; 31) 1; 32) 2; 33) 4; 34) 2; 35) 3..

అనియత విజ్ఞాన శాస్త్ర విద్య

1. ఏ రకమైన నియమ నిబంధనలు లేకుండా సైన్స్‌పై అవగాహన ఏర్పర్చి, శాస్త్రీయ వైఖరులను అభివృద్ధి చేయడానికి పాటించే పద్ధతులేవి?
   1) విద్యా సాంకేతిక శాస్త్ర కార్యక్రమాలు
   2) నిర్బంధ విద్యా కార్యక్రమాలు
   3) అనియత విజ్ఞాన శాస్త్ర కార్యక్రమాలు
   4) పాఠ్యేతర విజ్ఞాన శాస్త్ర కార్యక్రమాలు
2. వైజ్ఞానిక సంఘాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, మ్యూజియాలు, సైన్స్ కమ్యూనిటీ సెంటర్‌లు.. సైన్స్ ఫెయిర్స్ (ప్రదర్శన)ల ద్వారా అందించే విజ్ఞాన శాస్త్ర విద్య?
   1) నియత విజ్ఞాన శాస్త్ర విద్య
   2) నిర్బంధ విజ్ఞాన శాస్త్ర విద్య
   3) విద్య సాంకేతిక శాస్త్రం
   4) అనియత విజ్ఞాన శాస్త్ర విద్య
3. వైజ్ఞానిక సంఘాలు ఏ రంగాలను ప్రభావితం చేస్తాయి?
   1) జ్ఞానాత్మక - భావావేశ
   2) భావావేశ, మానసిక చలనాత్మక
   3) మానసిక చలనాత్మక, జ్ఞానాత్మక
   4) జ్ఞాన, భావావేశ, మానసిక చలనాత్మక
4. వైజ్ఞానిక సంఘాలు విద్యార్థులకు పని - అనుభవం కలిగించే ప్రక్రియలు అని తెలిపిన వారు?
   1) మొదలియార్ 2) కొఠారీ
   3) తారాదేవి 4) రాధాకృష్ణన్
5. కిందివాటిలో ఏది వైజ్ఞానిక సంఘ లక్ష్యం కాదు?
   1) విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను పెంపొందించడం
   2) అనాదిగా వస్తున్న ఆచారాలను నమ్మడం
   3) విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, పెంపొందించడం
   4) విరామకాలాన్ని సద్వినియోగపర్చుకునేలా చేయడం
6. సాధారణ సంఘాలు, ప్రత్యేక అభిరుచి సంఘాలు అనేవి ఏ సంఘంలో రకాలు?
   1) వైజ్ఞానిక సంఘం
   2) విహార యాత్ర సంఘం
   3) సేవా సంఘం
   4) శాస్త్రవేత్తల సంఘం
7. ఫొటోగ్రాఫర్ క్లబ్ ఏ రకమైన సంఘం?
   1) సాధారణ సంఘం
   2) సాంస్కృతిక సంఘం
   3) ప్రత్యేక అభిరుచి సంఘం
   4) సేవా సంఘం
8. పాఠశాలలో వైజ్ఞానిక సంఘానికి మార్గదర్శి లేదా ప్రతిపాదకుడుగా వ్యవహరించాల్సిన వారు?
   1) ప్రధానోపాధ్యాయుడు
   2) డీఈవో
   3) ఆ ప్రాంతంలోని శాస్త్రవేత్త
   4) విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు
9. కిందివాటిలో వైజ్ఞానిక సంఘం ఏర్పాటుకు పరిగణనలోకి తీసుకోని అంశం ఏది?
   1) ప్రభుత్వ గుర్తింపు
   2) కమిటీల ఏర్పాటు
   3) నియమాలు
   4) సమావేశాలు, కార్యక్రమాలు
10. NCERT సూచనల ప్రకారం వైజ్ఞానిక సంఘంలో ప్రధానోపాధ్యాయుని పాత్ర?
    1) మార్గదర్శి 2) నియంత
    3) పోషకుడు 4) సేవకుడు
11. సంఘం ఉద్దేశాలను, సంఘ కార్యక్రమాలను, ప్రదర్శనలు, వైజ్ఞానిక నాటకాల గురించి పరిసర సమాజానికి తెలియజేసే వైజ్ఞానిక సంఘ నిర్వాహక కమిటీ వ్యక్తి?
    1) అధ్యక్షుడు 2) కార్యదర్శి
    3) పోషకుడు 4) ప్రచారాధికారి
12. కిందివాటిలో ఏది వైజ్ఞానిక సంఘ కార్యక్రమం కాదు?
    1) క్షేత్ర పర్యటన
    2) మాక్ పార్లమెంట్ నిర్వహణ
    3) బడి తోట నిర్వహణ
    4) పర్యావరణ దినోత్సవ నిర్వహణ
13. విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు, తగిన నైపుణ్యాలు పెంపొందించి వారు భావి శాస్త్రవేత్తలుగా రూపుదిద్దుకొనేందుకు ప్రతి ఏటా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసేవారు?
    1) మండల విద్యాశాఖ
    2) రాష్ట్ర విద్యాశాఖ
    3) NCERT 4) CBSE
14. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిల వైజ్ఞానిక ప్రదర్శనలు ఎవరి ఆర్థిక సహాయంతో జరుగుతాయి?
    1) NCERT– SCERT
    2) విద్యా శాఖా మంత్రి
    3) ముఖ్యమంత్రి 4) డీఈవో
15. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కమిటీ చైర్మన్‌గా వ్యవహరించేవారు?
    1) కలెక్టర్ 2) డీఈవో
    3) డైట్ ప్రిన్సిపాల్
    4) జిల్లాలో అవార్డు తెచ్చుకున్న సైన్స్ టీచర్
16. లైబ్రరీ అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
    1) గ్రీకు 2) పర్షియా
    3) ఇంగ్లిష్ 4) లాటిన్
17. 'లైబర్' అనే మాటకు అర్థం?
    1) పుస్తకం 2) రాయడం
    3) జ్ఞానం 4) సేకరించడం
18. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలయం ఎవరి ఆధీనంలో ఉంటుంది?
    1) ప్రధానోపాధ్యాయుడు
    2) జిల్లా విద్యాశాఖాధికారి
    3) తరగతిలో, సైన్స్‌లో తెలివి కలిగిన విద్యార్థి
    4) విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు
19. వేటి నిర్వహణలో ఇండెక్స్ కార్డ్, క్యాటలాగ్‌లను తప్పనిసరిగా ఏర్పర్చాలి?
    1) సైన్స్ క్లబ్ 2) సైన్స్ లైబ్రరీ
    3) సైన్స్ ఫేర్ 4) ఫీల్డ్ ట్రిప్
20. ప్రతి పాఠశాలలో ప్రత్యేక విజ్ఞాన శాస్త్ర గ్రంథాలయం ఉండాలి అని ప్రతిపాదించిన వారు?
    1) కొఠారీ కమిషన్
    2) మొదలియార్ కమిషన్
    3) ఆలిండియా సైన్స్ సెమినార్
    4) రాధాకృష్ణన్ కమిషన్
21. హైదరాబాద్‌లోని ప్లానిటోరియం పేరు?
    1) బిర్లా 2) టాటా
    3) గెలాక్సీ 4) గెలీలియో
22. విక్రం సారాభాయ్ సమాజ విజ్ఞాన కేంద్రాన్ని 1966లో ఎక్కడ ప్రారంభించారు?
    1) అహ్మదాబాద్ 2) ముంబై
    3) లక్నో 4) అలహాబాద్
23. అంతర్జాతీయ సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర ప్రభుత్వం ఎక్కడ నిర్వహిస్తుంది?
    1) హైదరాబాద్ 2) కోల్‌కతా
    3) చెన్నై
    4) న్యూఢిల్లీ

సమాధానాలు

1) 3; 2) 4; 3) 4; 4) 2; 5) 2; 6) 1; 7) 3; 8) 4; 9) 1; 10) 3; 11) 4; 12) 2; 13) 3; 14) 1; 15) 2; 16) 1; 17) 1; 18) 4; 19) 2; 20) 3; 21) 1; 22) 1; 23) 2.

థర్మామీటర్‌లో ఉపయోగించే లోహం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

రసాయన శాస్త్రం

మాదిరి ప్రశ్నలు

1. మానవ శరీరంలో అత్యధిక శాతం ఉండే మూలకం ఏది?
 1) కార్బన్ 2) ఆక్సిజన్
 3) నైట్రోజన్ 4) సోడియం
2. ఎత్తైన పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో ఎక్కువగా కనిపించే వ్యాధి ఏది?
 1) కంటి శుక్లాలు 2) రక్తహీనత
 3) గాయిటర్ 4) ఫ్లోరోసిస్
3. అయోడిన్‌కు సంబంధించి సరికాని వాక్యం ఏది?
 1) సముద్రపు ఆహారంలో ఎక్కువగా లభిస్తుంది
 2) ఎత్తైన ప్రదేశాల్లోని నీటిలో అయోడిన్ లభ్యత తక్కువగా ఉంటుంది
 3) పిల్లల ఆహారంలో అయోడిన్ లోపిస్తే మందకొడిగా ఉండటంతో పాటు పెరుగుదల లోపిస్తుంది
 4) అయోడిన్ ఫ్లోరోసిస్ వ్యాధికి కారణమవుతుంది
4. కింది వాటిలో నీటిని శుద్ధి చేయడానికి దేన్ని ఉపయోగించవచ్చు?
 1) అయోడిన్ 2) ఫ్లోరిన్
 3) ఆక్సిజన్ 4) క్లోరిన్
5. కింది వాటిలో కాల్షియం ఉపయోగం కానిది ఏది?
 1) ఆరోగ్యవంతమైన ఎముకలు, దంతాల కోసం కాల్షియం అవసరం
 2) కండరాల సంకోచానికి అవసరం
 3) రక్తం గడ్డకట్టడానికి అవసరం
 4) ఆక్సిజన్ రవాణాకు అవసరం
6. రక్తంలోని హిమోగ్లోబిన్‌లో ఉండే లోహ అయాన్ ఏది?
 1) మాంగనీస్ 2) కాపర్
 3) ఐరన్ 4) జింక్
7. రక్తహీనతతో సంబంధం ఉన్న లోహం ఏది?
 1) ఐరన్ 2) జింక్
 3) అయోడిన్ 4) కార్బన్
8. కింది వాటిలో మాంసకృత్తుల తయారీకి అవసరం లేని మూలకాలేవి?
 i. కార్బన్ ii. నైట్రోజన్
 iii. ఆక్సిజన్ iv. హైడ్రోజన్
 v. ఐరన్ vi. కాల్షియం
 1) i, ii మాత్రమే 2) iii, iv మాత్రమే
 3) v, vi మాత్రమే 4) ii, iv మాత్రమే
9. కిరోసిన్‌లో ఏ లోహాన్ని నిల్వ చేస్తారు?
 1) సోడియం 2) మెగ్నీషియం
 3) ఐరన్ 4) ఫాస్ఫరస్
10. సిలికాన్ మూలకం ప్రధానంగా దేనిలో లభిస్తుంది?
 1) బొగ్గు 2) ఇసుక
 3) సున్నపురాయి 4) ఉప్పు
11. అయోడిన్ కలిగి ఉండే హార్మోన్ ఏది?
 1) ఇన్సులిన్ 2) టెస్టోస్టిరాన్
 3) థైరాక్సిన్ 4) ప్రొజెస్టిరాన్
12. కింది ఏ విటమిన్‌లో కోబాల్ట్ ఉంటుంది?
 1) B_1 2) B_6 3) B_{12} 4) B_2
13. కింది వాటిలో ఫెర్రో అయస్కాంత లోహాలని వేటిని అంటారు?
 1) ఐరన్, కోబాల్ట్, నికెల్
 2) ఐరన్, నికెల్, జింక్
 3) కాపర్, క్రోమియం, జింక్
 4) కాపర్, నికెల్, జింక్
14. గోర్లు, వెంట్రుకల పెరుగుదలకు అవసరమయ్యే లోహం ఏది?
 1) కాల్షియం
 2) మాంగనీస్
 3) జింక్
 4) క్రోమియం
15. విటమిన్ B_1 (థయమిన్)లో ఉండే ప్రత్యేక మూలకం ఏది?
 1) ఫాస్ఫరస్ 2) క్లోరిన్
 3) అయోడిన్ 4) సల్ఫర్
16. కింది వాటిలో దేనిలో ఇనుము అధికంగా లభిస్తుంది?
 1) బెల్లం 2) కాలేయం
 3) తోటకూర 4) పైవన్నీ
17. కేన్సర్ చికిత్సలో ఉపయోగించే కోబాల్ట్ - 60 నుంచి విడుదలయ్యే వికిరణాలేవి?
 1) ఆల్ఫా కిరణాలు 2) బీటా కిరణాలు
 3) ఎక్స్ కిరణాలు 4) గామా కిరణాలు
18. సమయాన్ని కచ్చితంగా కొలవడానికి ఉపయోగించే పరమాణు గడియారాల్లో ఏ లోహాన్ని వాడతారు?
 1) కాడ్మియం 2) సీజియం
 3) టైటానియం 4) ఐరన్
19. గుండె కొట్టుకోవడంలో ముఖ్య పాత్ర పోషించే లోహం ఏది?
 1) పొటాషియం 2) కాల్షియం
 3) సీజియం 4) కాపర్
20. థర్మామీటర్‌లో ఉపయోగించే లోహం?
 1) పొటాషియం 2) ఐరన్
 3) కాపర్ 4) మెర్క్యురీ
21. జతపరచండి.

జాబితా – I
 a) హిమోగ్లోబిన్‌లో ఆక్సిజన్ వాహకం
 b) క్లోరోఫిల్‌లోని ఆకుపచ్చ పదార్థం
 c) రబ్బర్ వల్కనైజేషన్
 d) కండరాల కదలిక

జాబితా – II
 i) ఫాస్ఫరస్ ii) ఐరన్
 iii) మెగ్నీషియం iv) సల్ఫర్

	a	b	c	d
1)	iv	iii	ii	i
2)	iii	iv	i	ii
3)	ii	iii	iv	i
4)	i	iii	ii	iv

22. కింది వాటిలో కందెనగా వాడే పదార్థాలేవి?
 i. గ్రీజు ii. గ్రాఫైట్
 iii. టెఫ్లాన్ iv. డైమండ్
 1) i మాత్రమే 2) i, ii మాత్రమే
 3) i, ii, iii మాత్రమే 4) i, ii, iii, iv
23. కింది వాటిలో ఎమల్షన్ ఏది?
 1) పాలు 2) మీగడ
 3) వెన్న 4) పైవన్నీ
24. ఆక్వాడాగ్ (Aquadag) అంటే ఏమిటి?
 1) డాగ్ వాటర్
 2) గ్రాఫైట్ కొల్లాయిడల్ ద్రావణం
 3) గోల్డ్ కొల్లాయిడ్ 4) లేటెక్స్
25. ఆక్వాడాగ్‌ను ప్రధానంగా వేటి తయారీలో ఉపయోగిస్తారు?
 1) కాథోడ్ రే ట్యూబ్ (CRT)
 2) థర్మామీటర్ 3) పెయింట్
 4) పైవన్నీ
26. కింది వాటిలో సరికాని జత ఏది?
 1) పచ్చి కాయలను పక్వానికి తీసుకురావడం – ఇథిలీన్
 2) నీటిశుద్ధి – బ్లీచింగ్ పౌడర్
 3) మత్తు మందు – క్లోరోఫామ్
 4) దంతాల్లో ఎనామిల్ ఏర్పర్చడం – సోడియం క్లోరైడ్
27. టీ, కాఫీలను ఎక్కువగా తాగేవారిలో ఏ లోహం శోషణ తక్కువగా ఉంటుంది?
 1) కోబాల్ట్ 2) ఇనుము
 3) సోడియం 4) మెగ్నీషియం
28. వాణిజ్యపరంగా తయారు చేసే ఇన్సులిన్‌లో ఉండే లోహం ఏది?
 1) జింక్ 2) ఐరన్
 3) సెలీనియం 4) మెర్క్యురీ
29. రక్తం గడ్డకట్టడానికి అవసరమయ్యే విటమిన్ ఏది?
 1) ఎ 2) కె 3) డి 4) ఇ
30. ఏ విటమిన్ లోపిస్తే కండరాల బలహీనత, వంధ్యత్వం కలుగుతుంది?
 1) ఎ 2) బి 3) సి 4) ఇ
31. కింది వాటిలో కృత్రిమ తీపికారిణి కానిదేది?
 1) సుక్రలోజ్ 2) ఆస్పార్టేమ్
 3) సుక్రోజ్ 4) శాకరీన్
32. జతపరచండి.

జాబితా – I	జాబితా – II
a) విటమిన్ – సి	i) స్కర్వీ
b) విటమిన్ – డి	ii) రికెట్స్
c) విటమిన్ – ఎ	iii) రేచీకటి
d) విటమిన్ – బి12	iv) రక్తహీనత

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iv	iii	ii	i
3)	iii	iv	i	ii
4)	ii	i	iv	iii

33. ఏ విటమిన్ లోపం వల్ల పెదాల మూలల్లో ఉండే చర్మం పగిలి పుండ్లు ఏర్పడతాయి?
 1) రైబోఫ్లేవిన్ (B_2)
 2) థయమిన్ (B_1) 3) పిరిడాక్సిన్ (B_6)
 4) సయనోకోబాలమిన్ (B_{12})
34. కింది వాటిలో దేనికి యాంటీసెప్టిక్ ధర్మం ఉండదు?
 1) అయొడోఫామ్ 2) టించర్ అయోడిన్
 3) బోరిక్ ఆమ్లం 4) క్లోరోఫామ్
35. ఎసిటైల్ శాలిసిలిక్ ఆమ్లం ఏ ఔషధంగా ప్రసిద్ధి చెందింది?
 1) ఓమిప్రజోల్ 2) ఆస్పిరిన్
 3) క్లోరోక్విన్ 4) డెట్టాల్
36. కింది వాటిలో ఆస్పిరిన్ ఉపయోగం కానిదేది?
 1) నొప్పులను తగ్గిస్తుంది
 2) రక్తం త్వరగా గడ్డకట్టకుండా పనిచేస్తుంది
 3) కీళ్ల వాతానికి సంబంధించిన నొప్పులను తగ్గిస్తుంది
 4) ఆమ్ల విరోధిగా పనిచేస్తుంది
37. కింది వాటిలో ఆమ్ల విరోధి కానిదేది?
 1) బేకింగ్ సోడా
 2) మెగ్నీషియం హైడ్రాక్సైడ్
 3) అల్యూమినియం హైడ్రాక్సైడ్
 4) ఆస్పిరిన్
38. కింది వాటిలో కొల్లాయిడ్ ఏది?
 i. పాలు ii. రక్తం
 iii. జున్ను iv. పెయింట్
 1) i, ii మాత్రమే 2) ii, iv మాత్రమే
 3) i, ii, iii మాత్రమే 4) i, ii, iii, iv
39. జతపరచండి.

జాబితా – I	జాబితా – II
a) బాక్సైట్	i) థోరియం
b) హెమటైట్	ii) యురేనియం
c) పిచ్‌బ్లెండ్	iii) ఐరన్
d) మోనోజైట్	iv) అల్యూమినియం ఇసుక

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iv	iii	i	ii
3)	iv	iii	ii	i
4)	iii	iv	i	ii

40. కింది వాటిలో ఫెర్మెంటేషన్ ప్రక్రియ ద్వారా దేన్ని తయారు చేస్తారు?
 i. ఆల్కహాల్ ii. వెనిగర్ iii. టీ
 1) iii మాత్రమే 2) ii మాత్రమే
 3) ii, iii మాత్రమే 4) i, ii మాత్రమే
41. గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉండే లోహం ఏది?
 1) ఐరన్ 2) మెర్క్యురీ
 3) జింక్ 4) అల్యూమినియం
42. జతపరచండి.

జాబితా – I	జాబితా – II
a) హిమోగ్లోబిన్	i) కోబాల్ట్
b) క్లోరోఫిల్	ii) సిలికాన్
c) సయనోకోబాలమిన్	iii) ఐరన్
d) ఇసుక, శిలలు	iv) మెగ్నీషియం

	a	b	c	d
1)	ii	iii	i	iv
2)	iii	i	ii	iv
3)	i	iv	iii	ii
4)	iii	iv	i	ii

43. కింది వాటిలో సరికాని జత ఏది?
 1) నూనె నుంచి డాల్డా తయారీ – హైడ్రోజన్
 2) వెల్డింగ్ – ఎసిటిలీన్
 3) మంటలు ఆర్పడం – ఆక్సిజన్
 4) భోపాల్ గ్యాస్ దుర్ఘటన – మిథైల్ ఐసోసయనేట్
44. బెరిబెరి (ఆకలి మందగించడం) వ్యాధి ఏ విటమిన్ లోపం వల్ల వస్తుంది?
 1) B_{12} 2) B_1 3) B_6 4) B_2
45. కింది వాటిలో నీటిలో కరిగే విటమిన్లు ఏవి?
 i. ఎ ii. బి iii. సి iv. డి v. ఇ
 1) i, iv, v మాత్రమే 2) ii, iii మాత్రమే
 3) iii, iv మాత్రమే 4) i, ii, iii, iv, v
46. జతపరచండి.

జాబితా – I
 a) డీఎన్ఏ అణు నిర్మాణం
 b) రేడియోధార్మికత
 c) పెన్సిలిన్
 d) సల్ఫాడ్రగ్స్

జాబితా – II
 i) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
 ii) జేమ్స్ డేవీ వాట్సన్
 iii) డోమాక్
 iv) హెన్రీ బెక్వరల్

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iv	iii	i	ii
3)	ii	iv	i	iii
4)	iv	ii	iii	i

47. వాహనాల్లో ఉండే ఎయిర్ బ్యాగుల్లో ఏ రసాయనాన్ని ఉపయోగిస్తారు?
 1) సోడియం బై కార్బొనేట్
 2) సోడియం ఎజైడ్
 3) సోడియం పెరాక్సైడ్
 4) సోడియం క్లోరైడ్
48. కన్వేయర్ బెల్ట్, గాస్కెట్, హోజ్‌పైపుల తయారీలో వాడే రబ్బర్ ఏది?
 1) సహజ రబ్బర్ 2) బ్యూన – S
 3) బ్యూన – N 4) బ్యూన – E
49. కింది వాటిలో దేని తయారీలో PVC ని ఉపయోగించరు?
 1) నీటి పైపులు
 2) రెయిన్ కోట్‌లు
 3) క్యారీ బ్యాగులు
 4) స్విచ్ బోర్డులు
50. కింది వాటిలో ట్రాంక్విలైజర్ ఏది?
 1) స్ట్రెప్టోమైసిన్ 2) డయజీపామ్
 3) క్లోరాంఫెనికాల్ 4) క్లోరోమైసిటిన్
51. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
 1) గాలిలో కార్బన్ మోనాక్సైడ్ గాఢత పెరిగితే తలనొప్పి, దృష్టి మందగించడం లాంటి దుష్పరిణామాలు కలుగుతాయి
 2) గాలిలో సల్ఫర్ డైఆక్సైడ్ అధికమైతే చారిత్రక కట్టడాలు దెబ్బతింటాయి
 3) కార్బన్ డైఆక్సైడ్ ఆమ్లవర్షానికి కారణం
 4) గాలిలో లెడ్ (Pb) గాఢత పెరిగితే మానసిక వ్యాధులు కలుగుతాయి
52. కింది వాటిలో 'భౌతిక మార్పు' ఏది?
 i. పాలు పెరుగుగా మారడం
 ii. మంచు కరిగి ద్రవ నీరుగా మారడం
 iii. ఇనుము తుప్పు పట్టడం
 iv. అయోడిన్ స్ఫటికాలు ఉత్పతనం చెందడం
 1) iii మాత్రమే 2) ii, iv మాత్రమే
 3) i, ii మాత్రమే 4) i, iii మాత్రమే
53. జతపరచండి.

జాబితా – I	జాబితా – II
a) క్వినైన్ క్లోరోక్విన్	i) బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌లు
b) ఎరిత్రోమైసిన్	ii) మలేరియా
c) సిప్రోఫ్లోక్ససిన్	iii) టైఫాయిడ్
d) AZT	iv) HIV/AIDS

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iii	iv	i	ii
3)	ii	i	iii	iv
4)	iv	i	ii	iii

54. జతపరచండి.

జాబితా – I	జాబితా – II
a) ఫ్లోరైడ్	i) ఎంజైమ్ ఉత్తేజకం
b) క్లోరిన్	ii) దంతక్షయాన్ని నివారిస్తుంది
c) అయోడిన్	iii) నీటిశుద్ధి
d) పొటాషియం	iv) గాయిటర్ వ్యాధి

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	iv	i
3)	iv	i	ii	iii
4)	ii	iii	i	iv

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 4	5) 4
6) 3	7) 1	8) 3	9) 1	10) 2
11) 3	12) 3	13) 1	14) 2	15) 4
16) 4	17) 4	18) 2	19) 1	20) 4
21) 3	22) 3	23) 4	24) 2	25) 1
26) 4	27) 2	28) 1	29) 2	30) 4
31) 3	32) 1	33) 1	34) 4	35) 2
36) 4	37) 4	38) 4	39) 3	40) 4
41) 2	42) 4	43) 3	44) 2	45) 2
46) 3	47) 2	48) 2	49) 4	50) 2
51) 3	52) 2	53) 3	54) 2	

How many rooms are there of the west..

BANK EXAMS

REASONING

Model Questions

Directions (Q.No.1-5): Read the following information carefully to answer the given questions.

In a global environment summit, eight representatives, viz P, Q, R, S, T, V, W and Z are representing different countries, viz Australia, Canada, France, Iran, China, Korea, Nepal and Britain, but not necessarily in the same order. All of them are sitting around a circular table facing the center. V sits third to the left of T. R and Z and also their immediate neighbours do not represent France. Only one person sits between W and the representative of France. The representatives of Iran and Canada are immediate neighbours of each other. R represents neither China nor Iran. Only one person sits between P and the one who represents Korea. P does not represent either France or Canada. R sits third to the right of Z. Z represents Britain. T is not an immediate neighbour of either R or Z. The one who represents Australia is an immediate neighbour of T. Three people sit between Z and the representative of Nepal. Q is not representing either France or Australia. W is not representing Korea.

1. Who among the following represents Canada?
 1) Q 2) R 3) T 4) V
 5) Cannot be determined
2. Who among the following represent immediate neighbours of V?
 1) P, Q 2) P, S
 3) T, W 4) P, R
 5) P and the representative of China
3. Which of the following is true regarding W?
 1) W sits second to the right of P.
 2) W represents Iran.
 3) W sits between Q and the representative of Britain.
 4) Only one person sits between W and the representative of Canada.
 5) None is true
4. How many persons sit between S and the representative of Iran, when counted anti clockwise from S?
 1) None 2) One 3) Two
 4) Three 5) Four
5. Which of the following is true?
 1) S represents France.
 2) Only one person is sitting between the representatives of Iran and China.
 3) The representative of Canada is an immediate neighbour of W.
 4) One person sits between Z and the representative of France.
 5) None is true

Directions (Q.No.6-10): Study the information carefully and answer the questions given below.

There are three floors in a given building such that floor 2 is above floor 1 and floor 3 is above floor 2. In the building there are two flats in each floor such that A is in the west of Flat B. In the building each Flat has an area of 1200 ft and each flat has certain number of rooms and no two flats have same number of rooms. The area of each room of one of the flats on the even number floor is 120ft. Total rooms on floor number three is seven. The flat which has rooms of area of 150 ft is on odd number floor. Area of room in the flat which is exactly below 10 rooms flat is 600 ft. There is only one floor between the flats whose each room area is 400 ft and the flat whose room's area is 150 ft. There is no flat on the west of the flat having 6 rooms.

6. What is the area of a room in Flat A on floor 2?
 1) 300 ft 2) 200 ft 3) 600 ft
 4) either (1) or (3)
 5) None of these
7. What is the total number of rooms on floor 2?
 1) 12 2) 14 3) 13
 4) 16 5) None of these
8. Which of the following statement is true?
 1) Total number of rooms on floor 2 is 16
 2) Area of each room is 150 ft of flat A on floor 1
 3) Total rooms in Flat A of all three floors is 17.
 4) All are correct
 5) None is correct
9. What is the area of room of flat B on floor 3?
 1) 200 ft 2) 600 ft 3) 300 ft
 4) 400 ft 5) None of these
10. How many rooms are there of the west of the flat whose each room area is 600 ft?
 1) 6 2) 4 3) 3
 4) 8 5) None of these

Directions (Q.No.11-15): The following questions are based on the following three-digit numbers given below:

571 863 427 654 912

11. If all the three digits of each of the numbers are multiplied together, the product of which of the following numbers will be the second highest?
 1) 571 2) 863 3) 427
 4) 654 5) 912
12. If all the digits of each of the numbers are arranged in ascending order within the number, how many numbers thus formed will be divisible by three?
 1) None 2) One 3) Two
 4) Three 5) More than three
13. If one is subtracted from each even digit of each of the numbers, in how many numbers thus formed will a digit appear twice within the number?
 1) One 2) Two 3) Three
 4) Four 5) Five
14. If the positions of the first and the second digits of each of the numbers are interchanged, what will be the product of the first and the third digits of the second highest number thus formed?
 1) 14 2) 16 3) 12
 4) 18 5) None of these
15. What will be the product of the second digit of the second lowest number and the third digit of the second highest number?
 1) 21 2) 12 3) 24
 4) 16 5) None of these

(Q.No.16-17): Read each question carefully and choose the appropriate answer:

16. If the alphabet is written in the reverse order and every alternate letter starting with Y is dropped, which letter will be fourth to the right of the ninth letter from the left end?
 1) B 2) N 3) Z
 4) Z or A 5) None of these
17. In a certain code, 'COMPATIBLE' is written as MXUWGYMENF. How is BENEFICIAL written in that code?
 1) LNVLLNGLMC
 2) LVNLLNGLCM
 3) LNVLVNGLCM
 4) LNVLLNGLCM
 5) None of these

(Q.No.18 -20): In a row of children facing North, Tagore is fifth to the right of Amar who is twentieth from the right end of the row. Pavan is tenth to the left of Tagore and is twentysixth from the left end.

18. How many children are there in the row ?
 1) 49 2) 50 3)51
 4) Cannot be determined
 5) None of these
19. What is Amar's rank from the left end of the row?
 1) 29th 2) 30th 3) 31st
 4) Cannot be determined
 5) None of these
20. How many children are there in the row between Amar and Pavan?
 1) 4 2) 5
 3) 3 4) 6
 5) None of these

SOLUTIONS

(1-5)



1) 4; 2) 4 3) 5
4) 3; Only two persons, i.e W and Z
5) 2

(6-10):

Floor	A	B
3rd	Room area = 400ft Number of Rooms = 3	Room area = 300ft Number of Rooms = 4
2nd	Room area = 200ft Number of Rooms = 6	Room area = 120ft Number of Rooms = 10
1st	Room area = 150ft Number of Rooms = 8	Room area = 600ft Number of Rooms = 2

6) 2; 7) 4; 8) 4;
9) 3; 10) 4;

(11-15):

11) 4;
$8\times6\times3 = 144$; $6\times5\times4 = 120$. Therefore, second highest number is 654.

12) 3;
654 when arranged in ascending order, becomes 456 which is divisible by 3.
912 when arranged in ascending order, becomes 129 is also divisible by 3.

13) 2;
In 654, if one is subtracted from each even digit, it becomes 553. The digit '5' appears twice.
In 912, when one is subtracted from the even digit, it becomes 911 where the digit '1' appears twice

14) 4;
In the given numbers,
571 863 427 654 912
after interchanging the first two digits, the numbers appear as follows:
751 683 247 564 192
Hence, the second highest number is 683. The product of the first and the third digits is 18.

15) 1;
second lowest number is 571, and the second digit is '7'
Second highest number is 863, and the third digit is '3'
The product of 7 and 3 is 21.

16) 1;
Step No: 1
ZYXWVUTSRQPONMLKJIHGFEDCBA
Step No: 2 ZXVTRPNLJHFDB (all the odd numbered position letters which amount to thirteen are dropped)
Step No: 3 4th letter to the right + 9th letter from left end = 13th from the left end which is 'B'

17) 4;
Each letter in the word 'COMPATIBLE' is coded in the alphabetical order in the forward direction , but in the descending order.
C+ 10 = M, O + 9 = X, and so on.

18) 2;
Tagore is 15th from the right end. Pavan is 25th from the right end. We know that Pavan is 26th from the left end.
Hence, number of children in the row
= 25 + 26 – 1 = 50

19) 3;
Left position of Amar + Right position of Amar –1 = number of children in a row
Left position
= 50 + 1 –20 = 31st

20) 1;
Pavan is 25th from the right end. Amar is 20th from the right end. Hence, there are four children between Amar and Pavan.